ముహూర్తం

శ్రీ హేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం, తిథి: శుద్ధ దశమి సా. 5.40 వరకు, అనంతరం ఏకాదశి; నక్షత్రం: మృగశిర ఉ. 7.00 వరకు, అనంతరం ఆరుద్ర తె. 5.58 వరకు; అమృతకాలం: రా. 8.35 నుండి 10.05 వరకు; వర్జ్యం: మ. 3.29 నుండి 4.59వరకు; దుర్ముహూర్తం: సా.4.24 నుండి 5.12 వరకు; రాహుకాలం: సా. 4.30 నుండి 6.00 వరకు; యమగండం: మ. 12.00 నుండి 1.30 వరకు;

Estd 1938

ఆంధ్రప్రభ

www.prabhanews.com

Journalism first!

సంపుటి:56 • సంచిక:315 • ఆదివారం 25 ఫిబ్రవరి 2018 • హైదరాబాద్ ✻ పేజీలు:12+4 • వెల: 6.00 • Published from: Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad



గూగుల్ బంపరాఫర్

13 ఏళ్ల కుర్రాడికి రూ.8 కోట్లు వేతనం

ఒట్టావా: పిల్లలు సరదాగా చేసే పనులు కొన్నిసార్లు చిత్ర విచిత్రంగా ఉంటాయి. వారు చేసే పనులు ఒక్కోసారి కోపం తెప్పించినా.. మరికొన్ని సార్లు మాత్రం పెద్దవాళ్లను కూడా ఆలోచింపజేస్తాయి. సాధారణంగా చదువుకునే వయసులో పిల్లలు ప్రాజెక్టులు, క్విజ్‌లకు పోటీపడి మెడల్స్ సాధిస్తుంటారు. కానీ చదువుకునే వయస్సులోనే కంప్యూటర్ టీచర్ గా మారి కోట్లు సంపాదిస్తున్నాడు 13 ఏళ్ల తన్మయ్ బక్షి. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఈ భారత సంతతికి బుడతలు ఏడాదికి

5వ పేజీలో...



(ఫైల్)



పేలుడు ఘటన ప్రాంతం

గిఫ్ట్ ప్యాక్‌లో బాంబ్

వరుడు, వృద్ధురాలు దుర్మరణం

వధువుకు తీవ్రగాయాలు, పరిస్థితి విషమం

భువనేశ్వర్: ఒడిశాలోని బొలాంగిర్ జిల్లాలో ఓ పెళ్లి ఇంట జరిగిన విషాద ఘటన వెలుగులోకి వచ్చింది. కొత్తగా పెళ్లైన యువకుడు తనకు వచ్చిన పెళ్లి కానుకను తెరిచి చూసిన కారణంగా ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రమాదంలో

5వ పేజీలో...

5రోజుల బిడ్డతో భర్త అంత్యక్రియలకు..



న్యూఢిల్లీ: తన ఐదు రోజుల బిడ్డను ఎత్తుకుని ఆర్మీ యూనిఫారంలో భర్త అంత్యక్రియలకు హాజరైన మేజర్ కుముద్ డోగ్రా ఫొటో ఇప్పుడు సామాజిక మాధ్యమంలో వైరల్ అయ్యింది. ఆమె ధీరత్వానికి, మనోధైర్యానికి నెటిజన్లు జేజేలు పలుకుతున్నారు. డోగ్రా భర్త, ఆర్మీ వింగ్ కమాండర్ డివాట్స్ ఎగువ అసోంలో ఈ నెల 15న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. ఆయన అంత్యక్రియలు బుధవారం జరిగాయి. భర్తను పోగొట్టుకుని పుట్టెడు దుఃఖంలో ఉన్న డోగ్రా.. భర్తకు అంతిమ వీడ్కోలు

5వ పేజీలో...

డబుల్ బెడ్‌రూం ఇళ్లకు

హడ్కో బెస్ట్ డిజైన్ అవార్డ్

నాణ్యత, సృజనాత్మకత, పారదర్శకతకు పెద్దపీట

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు హడ్కో అభినందనలు

హడ్కో వ్యవస్థాపక దినోత్సవం నాడు ప్రదానం

స్వాగతించిన తెలంగాణ ప్రభుత్వం



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ పథకానికి మరో అరుదైన గౌరవం దక్కింది. పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ అవసరాలు తీర్చుకునే విధంగా రెండు బెడ్‌రూమ్‌లు, ఒక హాలు, ఒక కిచెన్‌తో అద్భుతంగా రూపొందించిన ఈ పథకం ఇండ్లకు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హడ్కో) 'బెస్ట్ డిజైన్-2017' అవార్డును ప్రకటించింది. హడ్కో వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ నెలాఖరులో ఢిల్లీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేస్తారు. ఇళ్ల నిర్మాణంలో మెరుగైన పనితీరు, నాణ్యత, సృజనాత్మకతకు పెద్దపీట వేస్తున్నందుకు తెలంగాణ ప్రభుత్వాన్ని హడ్కో అభినందించింది. దీనిపై స్పందించిన రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి గుర్తింపు వచ్చిందన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచనల మేరకు ప్రారంభించిన ఈ పథకానికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు లభిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని మంత్రి తెలిపారు. అదే సమయంలో అన్నివర్గాల ప్రజలనుంచి డబుల్ బెడ్‌రూమ్ పథకానికి ఆశించిన స్పందన లభిస్తోందన్నారు.



భూప్రక్షాళన దిగ్విజయం చేసినందుకు

రెవెన్యూ ఉద్యోగులకు కేసీఆర్ కానుక

ఒక నెల మూలవేతనం • త్వరలోనే మిగతా ఉద్యోగులకు

అధికారుల చిత్తశుద్ధి, నిబద్ధతకు సీఎం కేసీఆర్ ప్రశంసలు

భూరికార్డుల ప్రక్షాళన గడువులోగా పూర్తిచేయడం ప్రశంసనీయం

అన్నిశాఖల్లోనూ ఉద్యోగుల పనితీరు ఎంతో మెరుగుపడింది

భవిష్యత్తులో వారికి కూడా తగిన ప్రోత్సాహకాలు ఇస్తాం

మరింత మెరుగైన జీతభత్యాలు ఇవ్వాలన్నదే నా అభిమతం

వైద్యశాఖ ఉద్యోగుల నిబద్ధతతో ప్రజారోగ్యం మెరుగుపడింది

ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన

హైదరాబాద్, ఆంధ్రప్రభ: భూ రికార్డుల ప్రక్షాళన విజయవంతంగా పూర్తి చేసేందుకు రెవెన్యూ ఉద్యోగులకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు కానుక ప్రకటించారు. ఒకనెల మూల వేతనాన్ని వారికి ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు ఆదేశాలు కూడా ఇచ్చారు. నిబద్ధతతో, పట్టుదలతో ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా వ్యవసాయ భూములన్నింటినీ సర్వే చేసి వివాదరహితంగా రికార్డులను పునరుద్ధరించడం పట్ల సీఎం సంతృప్తి వ్యక్తంచేశారు. భూముల రికార్డుల ప్రక్షాళన, కొత్త పాసుపుస్తకాల పంపిణీ, అందుకు చేపడుతున్న చర్యలు, పాసుబుక్‌ల ముద్రణ తదితర అంశాలపై శనివారం ప్రగతి భవన్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల వ్యవధిలోనే రెవెన్యూ యంత్రాంగమంతా రేయింబవళ్లు పనిచేసి భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పూర్తిచేశారని ప్రశంసించారు. దీంతో తెలంగాణ రాష్ట్రం చేపట్టిన భూ ప్రక్షాళన కార్యక్రమం పొరుగు

10వ పేజీలో...

పట్టాదారు పాస్‌బుక్‌ల ముద్రణ

టెండర్ రద్దు

కొత్త టెండర్ నోటిఫికేషన్ విడుదల • దరఖాస్తులకు మార్చి 2 ఆఖరు • ఫొటోలు, ఆధార్ అనుసంధానం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పాస్ పుస్తకాల ముద్రణా టెండర్‌ను ప్రభుత్వం రద్దు చేసింది. నూతన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, ముద్రణ ప్రస్తుతానికి నిలిచిపోయినట్లయింది. దీంతో మార్చి 11న పాస్ పుస్తకాల పంపిణీ జరిగే అవకాశాలు సన్నగిల్లాయి. తాజాగా టెండర్ దక్కించుకున్న సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ ఒక్కో పాస్ పుస్తకం ధరను రూ.200నుంచి రూ.250కి పెంచాలని, గడువును ఏప్రిల్ 30కి పెంచాలన్న షరతును ప్రభుత్వం నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. మార్చి 11న రాష్ట్రమంతటా ఏకకాలంలో 71.75లక్షల మంది రైతులకు పాస్ పుస్తకం కం టైటిల్ డీడ్ అందించాలన్న సర్కార్ మహోన్నత లక్ష్యానికి ఈ నిర్ణయం తూట్లు పొడిచేదిగా ఉండటంతో నిర్దేశిత ఎంఓయూను ప్రభుత్వం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తొలుత ఒక్కో పాస్‌పుస్తకాన్ని రూ. 200లతో (అదనపు పన్నులు కాకుండా) ముద్రించేందుకు ముందుకు వచ్చిన ప్రభుత్వ సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ కొత్తగా పెట్టిన మెలికకు సర్కార్ నో చెప్పింది. దీంతో ఈ సంస్థ కొత్త షరతులకు

10వ పేజీలో...

సీఎం కేసీఆర్ ప్రగతి యాత్ర

• 27న ఆదిలాబాద్, మంచిర్యాలలో పర్యటించే ఛాన్స్ • అధికార యంత్రాంగానికి సంకేతాలు • చనాకా–కొరాటా ప్రాజెక్టు పనుల పరిశీలన • శ్రీరాంపూర్ సింగరేణి గనులకు అంకురార్పణ • ఆ తర్వాత పాలమూరు, భద్రాద్రి జిల్లాల పర్యటనకు ముఖ్యమంత్రి పయనం

3లో

పీఎన్‌బీ స్కాం

నీరవ్ మోడీ 19 ఆస్తులు సీజ్

ఇప్పటివరకు రూ. 6 వేల కోట్ల మేర ఆస్తులు ఈడీ అటాచ్

2లో



నకిలీ నోట్లకు ముకుతాడు వేయాలంటే...

పాలిమర్ కరెన్సీ మేలు!





ఆస్ట్రేలియా ఇప్పటికే సత్ఫలితాలు పొందింది

రిజర్వు బ్యాంకు గతంలోనే ప్రతిపాదన

భారీ వ్యయమంటూ కొట్టిపారేసిన కేంద్రం

పునరాలోచించాల్సిన సమయమిది

(న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ ప్రత్యేక ప్రతినిధి)

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక రంగం నకిలీ నోట్ల బెడద ఎదుర్కొంటోంది. దాదాపు అన్ని దేశాల్లోనూ నకిలీ కరెన్సీ నోట్ల చలామణి జోరుగానే ఉంది. ఉత్పాదకత కంటే నగదు విలువ ఎక్కువగా ఉండడంతో ఆర్థికమాంద్యం, ద్రవ్యోల్బణాలకు పలు దేశాలు గురౌతున్నాయి. దీన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ కరెన్సీ నోట్ల వైపు దృష్టి పెడుతున్నాయి. వస్తుమారక విధానం అంతరించి నగదు మారక వ్యవస్థ ఆవిర్భవించిన అనంతరం దీర్ఘ కాలంపాటు లోహపు నాణాలే చలామణిలో ఉండేవి. సుమారుమూడొందలేళ్ళ క్రితం పేపర్ నోట్లు చలామణిలోకొచ్చాయి. ఆరు దశాబ్దాలుగా నకిలీ నోట్ల ముద్రణ జోరందుకుంది. గత 20 ఏళ్ళలో ఇది ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థల్ని అతలాకుతలం చేసే స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో కాగితపు నోట్లకు ప్రత్యామ్నాయంగా తొలుత ప్లాస్టిక్ నోట్లను ప్రవేశపెట్టిన దేశంగా ఆస్ట్రేలియా గుర్తింపు పొందింది. అక్కడ 1996లోనే ప్లాస్టిక్ నోట్లను చలామణిలోకి తెచ్చారు. రెండేళ్ల క్రితం నుంచి ప్లాస్టిక్‌కి బదులు మరింత అత్యాధునికమైన పాలిమర్ నోట్ల తయారీని చేపట్టారు.

లోహపు నాణేల కాలంలో దాదాపు అన్ని దేశాలు బంగారు, వెండి, రాగి, ఇత్తడి తదితర లోహాలతో నాణాల్ని ముద్రించారు. వాటిపై ఆయా దేశాల చక్రవర్తులు, రాజులు, ప్రార్థనాస్థలాలు, పర్యాటక కేంద్రాల బొమ్మల్ని ముద్రించారు. కాగితపు నోట్లకొచ్చేసరికి వాటిని అందంగా, ఆకర్షణీయంగా రంగురంగుల్లో ముద్రించడం మొదలెట్టారు. వీటిపై కూడా దేశ నాయకులు, జాతీయ జంతువులు, వృక్షాలు, తదితర బొమ్మల చిత్రీకరణ చేపట్టారు. వీటిని దీర్ఘకాలం మన్నేలా తయారు చేశారు. భారత్ వంటి దేశాల్లో నగదుమారకం అధికం. దీంతో ఈ నోట్లు దశాబ్దాల పాటు చలామణిలో ఉండేవి. అవి చినిగి, నలిగిపోయి, శిథిలావస్థకు చేరుకునేవరకు చేతులు మారుతూనే ఉండేవి. కొందరు అమాయకులు ఈ నోట్లపై గీతలు, రాతలు, బొమ్మలు కూడా వేసేవారు. ఇలా చినికి చినికి ఇక ఎందుకూ కొరగాని స్థితిలో వాటిని రిజర్వ్‌బ్యాంక్‌కు తరలిస్తున్నారు. వాటికి బదులుగా కొత్తనోట్లను ముద్రిస్తున్నారు.

ఎప్పటికప్పుడు అధ్యయనాలు జరిపి మరింత మెరుగైన రక్షణ వ్యవస్థలతో కూడిన నోట్ల ముద్రణ జరుగుతున్నా ఎప్పటికప్పుడు దొంగనోట్ల తయారీ కూడా పెరుగుతూనే ఉంది. పరిసరాల్లోని బంగ్లాదేశ్, పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్‌లో నకిలీ కరెన్సీని ముద్రించి దేశంలోకి విచ్చలవిడిగా విడుదల చేస్తున్నారు. మారకంలో ఉన్న నోట్లలో


3వ పేజీలో...

తెలంగాణ స్ఫూర్తితో...

దేశమంతటా 24 గంటల కరెంట్..!

కేంద్రం సుముఖం

సీఎండీ రఘుమారెడ్డి వెల్లడి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ సరఫరాను దేశమంతటా అమలు చేయాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు వెల్లడించారు. శనివారం ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎండీ జి. రఘుమారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించి 50రోజులు పూర్తయిందన్నారు. రాష్ట్రమంతటా 24గంటల సరఫరాను విజయవంతంగా కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇది ఎలాసాధ్యపడిందని కేంద్రప్రభుత్వం వివరాలు అడిగిందన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయరంగానికి 24గంటల విద్యుత్ సరఫరాను అమలు చేయాలన్న అభిప్రాయంతో ఉన్నట్టు తెలిపారు. 24గంటల

5వ పేజీలో...

ట్రంప్ టవర్‌కు జెట్ సేవలు



ముంబైలో 78 అంతస్తుల ట్రంప్ టవర్ • జూనియర్ ట్రంప్ కంపెనీ భారీ ప్రాజెక్ట్ నిర్మాణం • ఒక్కో ఫ్లాట్ ధర రూ.12 కోట్లు పైమాటే • సహ భాగస్వామిగా లోధా గ్రూప్ • 2019 జూన్ నాటికి అందుబాటులోకి భవంతి

6లో



అన్నదాతకు జలఝురి బార్షా పంపు

- సుస్థిర సాగునీటి పరిష్కారానికి ఊతం
- కరెంట్, చమురుతో పనిలేదు
- నీటి అవసరాలకు చవకైన తోడు

సాగునీటి కోసం తహతహలాడే రైతన్న పాలిట వరదాయిని బార్షా పంపు. వినడానికి కొత్తగా ఉన్నప్పటికీ దీని మూలాలు పురాతన ఈజిప్టు కాలానివి. నేపాలీస్ భాషలో బార్షా అంటే వర్షం అని అర్థం. ప్రపంచవ్యాప్తంగా రైతులకు సుస్థిర సాగునీటి పరిష్కారం సమకూర్చాలనే దృక్కోణం నుంచి బార్షా పంపు పుట్టుకొచ్చింది. ఈ జలచక్రం నదులు, కాలువల ప్రవాహ శక్తి ఆధారంగా నీటిని పంపు చేస్తుంది. ఇది ఎలాంటి యాంత్రిక విడిభాగాలతో పనిలేకుండా జలచక్రం తాలూకు చాలన శక్తి(కైనెటిక్ ఎనర్జీ) ఆధారంగా ఎత్తయిన ప్రాంతాలకు నీటిని పంపు చేస్తుంది. బార్షా పంపులో సర్పిలాల వద్ద వాయువు నీటి దొంతరల మధ్య కుంచించుకుపోతుంది. ఫలితంగా ఏర్పడిన వాయు ఒత్తిడి నీటిని పైకి తీసుకువెళుతుంది. ప్రస్తుతం 1.5 మీటర్ల వ్యాసంతో రూపొందిన బార్షా పంపు పీఠ భూముల్లో 20 మీటర్ల ఎత్తుకు, 2 కి.మీ.ల విస్తీర్ణంలో నీటిని తోడుతుంది. నీటి ప్రవాహ వేగం ప్రాతిపదికగా రోజుకు గరిష్ఠంగా 40,000 లీటర్ల నీటిని అందించగలదు. బార్షా పంపు ద్వారా పంట పొలాలు, రిజర్వాయర్లు, స్ప్రింక్లర్ లాంటి సాగునీటి వ్యవస్థలకు నీటిని అందించవచ్చు.చవకైన నిర్వహణ ఖర్చుతో కూడుకున్న ఈ బార్షా పంపు అంత సులువుగా నీరు అందని ప్రాంతాలకు ఎంతగానో ఉపయుక్తమైనది. ఇంతటి ఉపయోగకరమైన బార్షా పంపు 2016లో ప్రజలకు సాధికారత పురస్కారాన్ని గెలుచుకుంది.

ఫార్మా హబ్‌గా హైదరాబాద్

- మంత్రి కేటీఆర్
- ఫార్మారంగంలో తెలంగాణతో కలిసి పనిచేస్తాం
- కేంద్ర మంత్రి సురేష్ ప్రభు
- ఆసక్తిగా సాగిన ఇష్టాగోష్టి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రాణికోటి ఆయురారోగ్యాలను పెంచుతూ అధునాతన పరిశోధనల ద్వార వైద్యరంగంలో వినూత్న ఆవిష్కరణలకు వేదికగా నిలిచిన బయోఆసియా -2018 సదస్సు లో వివిధ దేశాల నిపుణులతో ఉపన్యాసాలు జోరుగా సాగాయి . ఇదే వేదికపై చివరిరోజున కేంద్ర మంత్రి సురేశ్ ప్రభు, రాష్ట్ర పారిశ్రామిక ఐటి శాఖల మంత్రి కేటీఆర్‌కు మధ్యన ఇష్టాగోష్టి ఆసక్తిగా సాగింది. ఇరువురి మధ్య తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగింది. మంత్రి కేటీఆర్ కేంద్రమంత్రిని ఫార్మారంగంలోని పలు సాంకేతిక పరమైన అంశాలగురించి ఎంతో ఆసక్తిగా ప్రశ్నలు అడుగుతూ పాత్రికేయుడిగా మారి ముఖాముఖిగా ఇంటర్వ్యూ చేస్తున్నారా అని పించారు. ఇరువురి మధ్య ఉత్సాహంగా సాగిన ముఖాముఖి వివరాలు..

మంత్రి కేటీఆర్ ..

దేశంలో ఫార్మా పారిశ్రామిక రంగం ఎలావుంది!

కేంద్రమంత్రి సురేశ్ ప్రభు:

గత ఇరైవే ఏళ్లలో దేశంలో పరిశ్రమలు ఎంతో అభివృద్ధి చెందాయి. భవిష్యత్ అసరాలను దృష్టిలో ఉంచుకుని పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందాలి. ఫార్మారంగంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వంతో కలిసి పనిచేయాలన్న ఆలోనలో ఉన్నాం

కేటీఆర్ : వైద్యరంగంలో ఆధునాతన పరిశోధనల ద్వారా మనిషి జీవిత కాలం పెరిగిందా!

ప్రభు: ప్రతిఒక్కరూ ఎక్కువ కాలం జీవించాలని , ఉన్నంతకాలం అందంగా ఉండాలని మీలా యువకులుగా ఉండాలని కోరుకుంటారు

కేటీఆర్: దేశంలో మౌలిక సదుపాయాల మాటేమిటి!

ప్రభు:వాజ్‌పేయ్ ప్రధానిగా ఉన్నపుడు గ్రామీణ సడక్ యోజన ప్రారంభించాం..దీంతో రవాణా సదుపాయాలు పెరిగాయి.

కెటీఆర్ : ఫార్మారంగం ఎలావుంది!

ప్రభు:దేశంలో ఫార్మారంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది.

కేటీఆర్ : ఇతర దేశాల్లో ఫార్మా!

ప్రభు: అధివృద్ధి చెందిన దేశాలు సైతం మనం తయారు చేసిన మెడిసిన్ వినియోగించేందుకు ఆసక్తి చూపుతున్నాయి

కేటీఆర్: చిన్న కంపెనీల మాటేమిటి!

ప్రభు: చిన్నచిన్న కంపెనీలు సైతం సొంతంగా మందులు తయారు చేసి అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ చేయాలనుకుంటున్నాయి. ఇది ఆహ్వానించదగ్గ పరిణామం

కేటీఆర్ : మన మార్కెట్ వాటా ఎంత!

ప్రభు: ప్రపంచ దేశాల్లో ఉన్న జనాభాను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ పొటెన్షియల్ పెంచుకోవాలి. చాలా దేశాలు ఇపుడు ఫార్మా ఇండస్ట్రీవైపు దృష్టి పెడుతన్నాయి. ఆ మార్కెట్లను మనం టార్గెట్ చేయాలని చూస్తున్నాం

కేటీఆర్ : వెల్‌నెస్ సెంటర్లకు ఆదరణ ఎలా ఉంది!

ప్రభు: దేశప్రజల ఆరోగ్యంపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. లక్షవెల్ నెస్ సెంట ర్లను ఏర్పాటు చేస్తాం

కేటీఆర్ : వైద్యంలో పోటీతత్వం ఉందా!

ప్రభు: ఆయుర్వేద , సిద్దా వంటి సాంప్రదాయ వైద్యంపైనా దృష్టి సారిస్తున్నారు. ఆ పోటీని తట్టుకుని నిలబడే సామర్థ్యం తెచ్చుకోవాలి

కేటీఆర్: ఫార్మారంగానికి కేంద్రం చేయూత ఇస్తోందా!

ప్రభు: ఫార్మారంగం అభివృద్ధి కోసం కేంద్రం అవసరమైన సాయం చేస్తుంది. ఫార్మారంగంలో మనదేశం ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలవాలి.

కేటీఆర్: తెలంగాణకు ఏవిధంగా సాయమందిస్తారు!

ప్రభు: తెలంగాణ రాష్ట్రంతో కలిసి పనిచేయడంతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాలతో కలిసి ఫార్మారంగం అభివృద్ధికి కేంద్రం చేయూత నిస్తుంది.

కేటీఆర్: మందుల ధరలు !

ప్రభు: హెల్త్‌కేర్ కంటే ఫార్మా ధరలు ఎక్కువగా ఉండవు .అయినా వీటిని కంట్రోల్ చేసేందుకు కొంత సమయం పడుతుంది. పోటీ వల్ల కొన్ని మందుల ధరలు తగ్గాయి

కేటీఆర్: ఫార్మా పరిశ్రమకు భారీపెట్టుబడి కావాలి!

ప్రభు: మందుల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ఎంతో పెట్టుబడి అవసరం. అందుకు తగిన సాయం అందించాల్సివుంది.

కేటీఆర్: హైదరాబాద్ బల్క్‌డ్రగ్‌గా ప్రసిద్ధి గాంచింది, వ్యాక్సిన్ తయారీలో ప్రపంచంలోనే మొదటినగరంగా అభివృద్ధి చెందింది. కాస్మోప్రాడక్ట్సు‌కు మంచి మార్కెట్ ఉంది రీసెర్చ్ అభివృద్ధికి కేంద్రం ఇవ్వాల్సిన నిధులు ఇవ్వటం లేదు. అనేక ఫార్మా విభాగాల్లో పెట్టుబడులకోసం కేంద్రం ఎందుకు చొరవ చూపకూడదు! ఇతర విభాగాలనుంచి పెట్టుబడులు వచ్చేలా చర్యలు తీసుకోవచ్చుకదా!

ప్రభు: కేంద్రం కొన్ని ఆలోచనలు చేస్తుంది. ఆర్‌అండ్‌డీ కీలక పాత్ర పోషిస్తుంది. ప్రజలకు మెడిసిన్ అందజేయడానికి

కేటీఆర్: స్థానిక ఫార్మా తయారీదారులపై అధిక భారం వేస్తున్నారని ఇండస్ట్రీ నుంచి ఆరోపణలు ఉన్నాయి! మేం కేంద్రానికి ఓ రిపోర్టు అందచేయాలనుకుంటున్నాం. మీరు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు!

ప్రభు: ఇందుకు కొంత ఫండ్‌ను ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఇండస్ట్రీ కోసం కాకపోయినా ప్రజలకోసం చేస్తాం

కేటీఆర్: ఫార్మా పరిశ్రమాభివృద్ధికి ఎక్స్‌పోర్ట్‌కు కేంద్రం సహకారం కావాలి!

ప్రభు: ప్రాడక్ట్ అమ్మకాలు చేయాలంటే డబ్ల్యుటీవోతో కంపేర్ కావాలి. లేదంటే బయట మార్కెటం ఉండదు. అందుకు అనుగుణంగా తయారుచేస్తే సహకారం ఉంటుంది

కేటీఆర్: స్టార్టప్‌లకు ఏమైనా ఆర్థిక సాయం చేయ గలుగుతారా!

ప్రభు: అలాంటి ఆలోచన లేదు. ఇది అభివృద్ధి చెందిన రంగం కావున ఈ రంగంలోకి వచ్చే వారు అన్నీ ఆలోచించుకుని హెల్త్‌కేర్‌లో ఉన్నగ్యాప్‌లను అర్థం చేసుకుని వారి మందులను తయారు చేసుకోవాల్సి ఉంటుంది.

రాజ్యసభలో రెట్టింపుకానున్న తెరాస బలం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాజ్యసభలో టిఆర్ఎస్ బలం రెట్టింపు కానుంది. మునుపెన్నడూ సాధించని బలాన్ని సొంతం చేసుకోనుంది. ప్రస్తుతం టిఆర్ ఎస్‌కు రాష్ట్రంలో ముగ్గురు సభ్యులుండగా, తాజాగా ఖాళీకానున్న మూడు స్థానా లతో టిఆర్ఎస్ బలం ఆరుకు పెరగనుంది. ప్రస్తుతం ఖాళీ కాగా, ఈ మూడూ టిఆర్ఎస్‌కే దక్కనున్నాయి. ధర్మపురి శ్రీనివాస్, కెప్టెన్ లక్ష్మీకాంతరావు తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తుండగా, కె.కేశవరావు ఎపి కోటాలో రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. ఎపిలో 11స్థానాలున్నా.. తాజా బలాబలాల ప్రకారం టిడిపి బలం కూడా 6గానే ఉండ నుంది. 245మంది సభ్యులున్న రాజ్యసభలో 30పార్టీలకు ప్రాతినిధ్యం ఉండగా, ఆరు స్థానాలతో టిఆర్ఎస్ బలీయ ప్రాంతీయశక్తిగా నిలవనుంది. ప్రస్తుతం టిఆర్ఎస్‌కు ఉన్న ముగ్గురు రాజ్యసభ సభ్యులకు విశేష రాజకీయ అనుభవం ఉండగా, ముగ్గురిలో ఇద్దరు బిసిలు, ఒకరు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారు. ఈసారి జరిగే ఎంపికలో కొత్త సామాజికవర్గాలకు అవకాశం కల్పించ నున్నారు. టిఆర్ఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి జోగినిపల్లి సంతోష్‌తో పాటు యాదవ వర్గానికి చెందిన ఒకరికి, రెడ్డి లేదా మైనారిటీ వర్గానికి చెందిన ఒకరికి చోటు దక్కే అవకాశం ఉన్నట్లు పార్టీవర్గాల ద్వారా తెలిసింది.

ఫార్మారంగంలో దేశాన్ని అగ్రగామిగా నిలుపుదాం

కేంద్ర మంత్రి సురేష్ ప్రభు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఆశించిన దానికంటే మిన్నగా 15వ బయోఆసియా 2018 అంతర్జాతీయ సదస్సు విజయవంతం అయింది. 52 దేశాలకు చెందిన 1757మంది ప్రతినిధులతో జరిగిన సదస్సులో వంద మంది అత్యున్నత వక్తలు , 500మంది కార్పోరేట్లతో పలు సమావేశాలు జరిగాయి. ఆసియాలోనే బయో టెక్నాలజి, లైఫ్ సైన్సెస్ రంగంలో అత్యున్నత ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సుకు తెలంగాణ ప్రభుత్వం మూడు రోజుల పాటు ఆతిథ్యం ఇచ్చింది. ఈ సదస్సుకు హెల్త్‌కేర్ ,బయోటెక్ ఫోరం , లైఫ్ సెన్సెస్ , ఐటి అకాడమి, స్టార్టప్‌లకు చెందిన 1757మంది ప్రతినిధులు 52 దేశాలనుంచి పాల్గొన్నారు. ఈ సదస్సులో అనేక వ్యూహాత్మక నిర్ణయాలను తీసుకున్నారు. చివరిరోజు సమావేశంలో కేంద్రవాణిజ్య పరిశ్రమల శాఖల మంత్రి సురేశ్ ప్రభు, రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ పాల్గొని భవిష్యత్ ఫార్మారంగం తీరుపై చర్చించారు. ఈ రంగానికి ఉన్న అవకాశాలను, అంతర్జాతీయ మార్కెట్ తీరును వారు ప్రస్తావించారు. భారతదేశం ప్రపంచలోనే ఫార్మా రాజధానిగా ఎదగనుందని కేంద్ర మంత్రి సురేశ్ ప్రభు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనేక దేశాల్లో మందులు వ్యాకిన్ల తయారీకి భారత్ ఎంతగానో సహాయ సహకారాలను అందిస్తోందన్నారు. అనేక కొత్త సాంకేత అంశాలను అందిపుచ్చుకుంటు ముందుకు సాగుతోందన్నారు. ఈ సద్సులో మంత్రి కేటీఆర్ అనేక దేశాల ప్రతినిధులతో వేర్వేరుగా భేటీలు జరిపారు. మార్క్ అండ్ కో, బయోకాన్ , జీఇ హెల్త్ , కీమోగూర్ వంటి సంస్థలతో సమావేశాలు జరిపారు. చివరిరోజున సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి సురేశ్ ప్రభును రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఘనంగా సత్కరించారు. అంతకు ముందు కేంద్రమంత్రి ఏసీ హెల్మెట్ ను ఆవిష్కరించారు.

ఆరవ తరగతి విద్యార్థిపై పీఈటీ ప్రతాపం

హైదరాబాద్, ఆంధ్రప్రభ: చైతన్యపురి జీనియస్ గ్రామర్ స్కూల్‌లో క్లాస్‌లో మాట్లాడుతున్నాడన్న స్వల్ప కార ణంతో ఆరవ తరగతి విద్యార్థి సాయి కిరణ్‌పై పీఈటీ తన ప్రతాపాన్ని చూపాడు. సదరు విద్యార్థిని చితకబాదాడు. సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు ఈ ఘటనపై చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మరోవైపు స్కూలు వద్ద విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టి.. కారకుడైన పీఈటీని అరెస్టు చేయాలని డిమాండ్ చేశాయి.

డ్యాన్స్ శిక్షణలో విరిగిన చెయ్యి

పరిహారం ఇచ్చిన స్కూల్ యాజమాన్యం

ఉప్పల్‌లోని సృజన హైస్కూల్‌లో ఒకటవ తరగతి విద్యార్థి రాహుల్ స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డ్యాన్స్‌లో శిక్షణ పొందుతున్న క్రమంలో రాహుల్ కిందపడి పోయాడు. దీంతో అతడి చెయ్యి విరిగింది. అయితే విద్యార్థి రాహుల్ చేయి విరిగినా స్కూల్ యాజమాన్యం సదరు విద్యార్థికి చికిత్సలు నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించిడంతో రాహుల్ తల్లి దండ్రులు, బీజేవైఎంలు కలిసి సదరు పాఠశాల ఆవరణలో ధర్నా చేశాయి. దీంతో యాజమాన్యం దిగొచ్చి విద్యార్థి తల్లిదండ్రులతో జరిగిన చర్చల్లో విద్యార్థి చికిత్స నిమిత్తం 35వేల రూపాయలు చెల్లిస్తానని హామీనివ్వడంతో ధర్నాను విరమించారు.



స్కాం గుట్టు ఎలా విప్పారు?

- సీబీఐ విచారణలో పీఎన్‌బీ ఎండీ, ఈడీ
- తొలిసారిగా ఉన్నతాధికారులపై నజర్
- నిందితులుగా చూడలేదని వివరణ
- ఇప్పటిదాకా 12 మంది అరెస్ట్



న్యూఢిల్లీ: రూ.11,400 కోట్ల పిఎన్‌బి కుంభ కోణానికి సంబంధించి పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనే జింగ్ డైరెక్టర్, సిఇఒ సునీల్ మెహతా, బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.వి.బ్రహ్మాజీరావులను సిబిఐ శనివారం విచారించిందని అధికారులు తెలిపారు. బ్యాంక్ కుంభకోణాన్ని కనిపెట్టిన వైనం, ఇతర విధానపరమైన అంశాలు, వాటి ఉల్లంఘనలు అర్థం చేసుకోవడంపైన దృష్టి పెడుతూ బ్యాంక్ సిఇఒ, ఈడీలను విచారించినట్టు చెప్పారు. వారిద్దరిని నిందితులుగా చూడలేదని అధికారులు తెలిపారు. కేసుకు సంబంధించి ఉన్నతాధికారులను ఇదే మొదటిసారి అని చెప్పారు. అంతక ుమించి వివరాలు ఇవ్వడానికి అధికారులు నిరాకరించారు.

పిఎన్‌బి వెబ్‌సైట్ ప్రకారం సునీల్ మెహతా 1982లో విజయ బ్యాంక్ ప్రొబెషనరీ ఆఫీసర్‌గా తన బ్యాంకింగ్ కెరీర్ ప్రారంభించారు.

కె.వి.బ్రహ్మాజీరావు 1982లో అలహాబాద్ బ్యాంక్ వ్యవసాయ ఫీల్డ్ ఆఫీసర్‌గా తన బ్యాంకింగ్ కెరీర్ ప్రారంభించారు. పిఎన్‌బిలో ఇంటిగ్రేటెడ్ రిస్క్ మేనేజ్‌మెంట్ డివిజన్, క్రెడిట్(ఆపరేషన్స్), రూ.50 కోట్లకుపైబడిన అకౌంట్ల ఇన్‌చార్జ్‌గా రావు ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు. స్టాక్ ఆడిట్, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీస్(పిఎమ్ఎస్) కూడా ఆయన అధీనంలో ఉన్నాయి. కుంభకోణం చోటు చేసుకున్న ముంబై బ్రాంచ్‌లో రుణ మోసాలపై రావు చర్యలు తీసుకున్నారు.

స్కామ్‌కు సంబంధించి ఇప్పటిదాకా అరెస్టయిన 12 మంది నిందితులను సిబిఐ ప్రశ్నిస్తున్నదని వారు చెప్పారు. ఫైర్‌స్టార్ డైమండ్ ప్రెసిడెంట్(ఫైనాన్స్) విపుల్ అంబానీ, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ కవిత మన్‌కికర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ అర్జున్ పాటిల్, నక్షత్ర గ్రూప్ మరియు గీతాంజలి గ్రూప్ సిఎఫ్ఒ కపిల్ ఖండేవాల్, గీతాంజలి గ్రూప్ మేనేజర్ నితెన్ షాహి, నీరవ్ మోడీ కంపెనీ అధీకృత చేవ్రాలుదారును సిబిఐ మంగళవారం అరెస్టు చేసింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి జనరల్ మేనేజర్ రాజేశ్ జిందాల్, రిటైర్డ్ అధికారి గోకుల్‌నాథ్ షెట్టి, సింగిల్ విండో ఆపరేటర్ మనోజ్ ఖారత్, మరో ముగ్గురు అధికారులు బెచ్చు తివారి, యశ్వంత్ జోషి, ప్రఫుల్ సావత్‌లను సిబిఐ అరెస్టు చేసింది.

నీరవ్, మెహుల్ పాస్‌పోర్టులపై రద్దు ఎత్తివేత





న్యూఢిల్లీ: పిఎన్‌బి కుంభకోణంలో ప్రధాన నింది తులైన నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ పాస్‌పోర్టులపై విధిం చిన తాత్కాలిక రద్దును ఉ ప సం హ రిం చు కున్నట్టు విదేశీ వ్యవ హారాల మంత్రిత్వ శాఖ వర్గాలు శనివారం వెల్లడించాయి. ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సూచన మేరకు ఫిబ్రవరి 16నుంచి తక్షణం అమల్లోకి వచ్చేలా మంత్రిత్వ శాఖ వారి పాస్‌పోర్టులను నాలుగు వారాల కాలానికి తాత్కా లికంగా రద్దు చేసింది. దీనిపై స్పందించడానికి ఇద్దరికి వారం రోజులు సమయం ఇచ్చింది. కానీ వారు ఇప్పటిదాకా స్పం దిం చకపోవడంతో వారి పాస్‌పోర్టులపై రద్దు ను ఉపసం హరించు కున్నట్టు ఉన్నతాధికారి ఒకరు తెలి పారు. దర్యాప్తు ఏజెన్సీల సూచన మేరకు భవిష్యత్ కార్యాచరణ ఉంటుదని వెల్లడించారు.

ఏప్రిల్ 30 లోగా స్విఫ్ట్ లింకేజీ

బ్యాంకులకు ఆర్‌బీఐ డెడ్‌లైన్



ముంబై: బ్యాంకులు వాటి కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్(సిబిఎస్) ను సొసైటీ ఫర్ వరల్డ్‌వైడ్ ఇంటర్ బ్యాంక్ ఫైనాన్షియల్ టెలికమ్యునికేషన్స్ (స్విఫ్ట్)తో ఏప్రిల్ 30 లోగా అనుసంధానం చేసుకోవాలి. ఈ మేరకు భారతీయ రిజర్వు బ్యాంకు(ఆర్‌బిఐ) అన్ని బ్యాంకులకు గడువు విధించిందని భారతీయ బ్యాంకుల సంఘం (ఐబిఎ) చైర్‌పర్సన్ ఉషా అనంతసుబ్రమణియన్ తెలి పారు. లింకేజీ లేని కారణంగానే పిఎన్‌బి అధికారుల సహకారంతో వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ నకిలీ ఎల్‌ఓయూలతో రూ.11,400 కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడని తేలింది. భవిష్యత్తులో కుంభకోణాల నివారణకు లింకేజ్ ఏకైక శరణ్యమని భావించిన ఆర్‌బిఐ సదరు ప్రక్రియ పూర్తి చేయడానికి ఏప్రిల్ 30 వరకు గడువు విధించింది.

రూ.523 కోట్ల నీరవ్ స్థిరాస్తులు జప్తు

ముంబై/న్యూఢిల్లీ: రూ.11,400 కోట్ల పిఎన్‌బి కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నీరవ్ మోడీ, ఆయన గ్రూప్‌నకు చెందిన రూ.523 కోట్ల విలువైన 21 స్థిరాస్తులను శనివారం జప్తు చేసింది. వాటిలో ఆరు రెసిడెన్షియల్ ప్రాపర్టీలు, 10 ఆఫీస్ ప్రాంగణాలు, పూనెలో రెండు ఫ్లాట్‌లు, అలిబాగ్‌లో ఒక సోలార్ పవర్ ప్లాంట్, అహ్మద్ నగర్ జిల్లాలోని కర్జత్‌లో 135 ఎకరాల భూమి ఉందని ఈడీ తెలిపింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద జప్తు చేసిన వాటిలో ముంబైలో వర్లీ ప్రాంతంలో సాగర తీరాన సముద్ర మహల్ అపార్ట్‌మెంట్స్‌లో రూ.81.60 కోట్ల విలువైన ఒక పెంట్ హౌస్, రూ.15.45 కోట్ల విలువైన ఒక ఫ్లాట్ ఉన్నాయి. తాజా జప్తుతో ఈడీ ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న స్థిర, చరాస్తుల విలువ రూ.6,393 కోట్లకు చేరుకుంది.

ప్రజాచైతన్య యాత్ర విజయవంతం చేయాలి

- సోషల్ మీడియా ద్వారా పార్టీ కేడర్‌కు ఉత్తమ్ పిలుపు



హైదరాబాద్,ఆంధ్రప్రభ: కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ తీసుకునే కార్యక్రమాల అమలతీరుపై టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి సోషల్ మీడియా ద్వారా పార్టీ కేడర్‌తో నేరుగా మాట్లాడుతున్నారు. శనివారం ఆయన ఫేస్ బుక్ లైవ్ ద్వారా వివిధ జిల్లాలకు చెందిన పార్టీ కార్యకర్తలతో బస్సుయాత్ర, పార్టీ బలోపేతానికి తీసుకునే అంశాలతో పాటు జిల్లాలలో నెలకొన్న సమస్యలను తెలుసు కున్నారు. పార్టీ కేడర్ అడిగిన ప్రశ్నలకు ఉత్తమ్ సమాధానమిచ్చారు. ప్రజా చైతన్యయాత్ర విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచిం చారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మానుకొం డూరు నియోజక వర్గానికి చెందిన మల్లారెడ్డి అనే రైతు ఉత్తమ్‌తో మాట్లాడారు. వ్యవసాయానికి ప్ర భుత్వం ఇస్తున్న 24 గంటల వల్ల రైతుకు లాభానికి కంటే నష్టమే ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేశారు. 24 గంటల విద్యుత్ వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని, దీంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. 9 గంటల విద్యుత్ ఇస్తే చాలని, ఎస్సారెస్పీ నీళ్లను కూడా వరంగల్, హుజురాబాద్ ప్రాంతాలకు మళ్లిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ఉత్తమ్ స్పందిస్తూ ఈ విషయంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సమాధానమిచ్చారు. రాష్ట్రంలోని మిగులు విద్యుత్‌కు కారణం గత యూపీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే కారణమన్నారు. అయితే టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం తమ ఘనతగా చెప్పుకుని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నదని ఉత్తమ్ వివరించారు. వివిధ జిల్లాల నుంచి కూడా చాల మంది ఉత్తమ్‌తో మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చి న ఏ ఒక్క హామీని ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.


జన్‌ధన్ లూటీ యోజన..

మోడీపై రాహుల్ ధ్వజం



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని జన్ ధన్ లూటీ యోజన కింద మరో కుంభకోణం వెలుగులోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శిం చారు. ప్రభుత్వం దిక్కులు చూస్తుం డగా నీరవ్ మోడీ, విజయ్ మాల్యా తరహాలో మరో కుంభకోణ సూత్ర ధారి, ఢిల్లీకి చెందిన వజ్రాల వ్యాపారి పత్తా లేకుండా పోయారని రాహుల్ ఆరోపించారు. ఓరియెంటెల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్(ఒబిసి) బ్యాంకుకు సంబంధించి రూ.389.95 కోట్ల కుంభకోణంలో సిబిఐ బుక్ చేసిన ద్వారకాదాస్ సేథ్ ఇంటర్నేషనల్ ప్రమోటర్ నీరవ్ మోడీ తరహాలో నకిలీ ఎల్‌ఓయూలతో మోసానికి పాల్పడ్డారని ఆయన ట్వీట్ చేశారు. ట్వీట్‌కు మోడీరోబ్స్‌ఇండియా అని హాష్ ట్యాగ్ చేశారు. ఒబిసికి సంబంధించి రూ.398.85 కోట్ల రుణ కుంభకోణంలో ద్వారకాదాస్‌సేథ్ ఇంటర్నేషనల్ ప్రయివేట్ లిమిటెడ్‌ను సిబిఐ శుక్రవారం బుక్ చేసింది. ఒబిసి ఒక ఫిర్యాదు దాఖలు చేసిన ఆరు నెలల తర్వాత సిబిఐ కంపెనీ, కంపెనీ డైరెక్టర్లు సభ్య సేథ్, రీటా సేథ్, కృష్ణకుమార్ సింగ్, రవి సింగ్, ద్వారకాదాస్ సేథ్ సెజ్ కార్పొరేషన్ పేరిట మరో కంపెనీని బుక్ చేసింది. సదరు కంపెనీ 2007-12 మధ్య కాలంలో ఒబిసి నుంచి పొందిన పలు రుణ సదుపాయాలు రూ.389 కోట్లకు చేరుకుంది.

మోడీ ఖరీదైన కాపలాదారుడు



న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కపిల్ సిబల్ ప్రధానిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పెద్దపెద్ద బ్యాంక్ స్కామ్ లు జరుగుతున్న ప్రధాని నోరు మెదపడ కపోవడంపై విమర్శలు ఎక్కుపెట్టారు. మోడీ ఖరీదైన కాపలాదారుడు అంటూ సెటైర్లు వేశారు. మోడీజీ ప్రతీరోజు కాంగ్రెస్‌పై వ్యాఖ్యలు చేసేందుకు యూపీఏ హయాంలో లక్షా 76వేల కోట్ల 2జీ కుంభకోణం జరిగిందని చెబుతుంటారు. 2జీ స్కామ్ పై కోర్టులే క్లీన్ చిట్ ఇచ్చాయి. మరి మీ హయాంలో నీరవ్ మోడీ అనే వ్యాపారి 11వేల 300 కోట్లు బ్యాంకులకు ఎగవనామం పెట్టి కుంభకోణానికి తెరతీస్తే, రోటోమాక్ పెన్నుల కంపెనీ అధినేత కొఠారి 3వేల కోట్లు బ్యాంకులకు ఎగ్గొడితే మీరెం దుకు పెదవి విప్పడం లేదు. అని ప్రధానిపై విమర్శలు చేశారు. అక్రమాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్లోబల్ సదస్సులో ప్రధాని పేర్కొనడంపై కాంగ్రెస్ నాయకుడు సిబల్ పై విధంగా విమర్శించారు. నరేంద్ర మోడీకి ఇల్లుంది. విమానముంది.. ఆయన ప్రపంచలోనేఅత్యంత ఖరీదైన కాపలాదారుడు అని అభివర్ణించారు. ఈ స్కామ్ తో బీజేపీ నాయ కులతో సంబంధమున్న నేపథ్యంలోనే ప్రభుత్వం సరిగ్గా స్పందించడం లేదని సిబల్ ఆరోపించారు. బ్యాంక్ కుంభకోణాలపై 60 రోజుల్లో పరిష్క రించి..దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆర్బీఐతో సమగ్ర విచారణ జరిపించి.. ఆర్థిక శాఖపై నమ్మకం పెంచాలన్నారు.

నకిలీ నోట్లకు ముకుతాడు వేయాలంటే...
పాలిమార్ కరెన్సీ మేలు!



(మొదటిపేజీ తరువాయి)

33శాతం వరకు నకిలీవేనంటూ పలువురు ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. నకిలీ నోట్ల జోరుతో భారత ఆర్థిక వ్యవస్థ తరచూ ద్రవ్యోల్బణానికి గురవుతోంది. ధరల సూచి అనూహ్యంగా పైకి ఎగబాకుతోంది. దీన్ని అరికట్టే లక్ష్యంతోనే 2016 నవంబర్ 8న రూ. 1000, రూ. 500నోట్లను రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అప్పటికి చలామణిలో ఉన్న రూ.14.60 లక్షల కోట్ల మారకపు విలువగల కరెన్సీ నోట్లలో 20 శాతం వరకు రిజర్వ్‌బ్యాంక్‌కు తిరిగొచ్చే అవకాశాల్లేవని భావించారు. కానీ రద్దయిన నోట్లన్నీ యదావిధిగా తిరిగొచ్చేశాయి. అంతేకాక ఏడాదిన్నరైనా ఇంకా విస్తారంగా రద్దయిన నోట్లు పలు చోట్ల పట్టుబడుతూనే ఉన్నాయి. భారతీయ సంపదకంటే చలామణిలో ఉన్న నోట్ల మారకం విలువ పెరిగింది. ఈ క్రమంలో పాతనోట్ల బదులు కొత్తనోట్ల ముద్రణకు రూ.12 వేల కోట్లు వ్యయమయ్యాయి. వీటి రవాణాకు మరో రూ.12 వేల కోట్లు ఖర్చయ్యాయి. ఇంతచేసినా నకిలీ నోట్లను అరికట్టడం సాధ్యపడలేదు.

ఈ నకిలీలు ఒక్క భారత్‌కే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పెద్ద ముప్పుగా పరిణమించాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా నకిలీ నోట్లు తమ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తున్నాయని గుర్తించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం 1996లోనే తొలిసారిగా ప్లాస్టిక్‌నోట్ల తయారీని ప్రారంభించింది. ఇందులో సాధారణ కాగితపు నోట్లకంటే మెరుగైన రక్షణ ప్రమాణాలు ఉన్నాయి. దీంతో ఆస్ట్రేలియా ఆర్థిక పరిస్థితి కుదుటపడింది. ఐదేళ్ళ క్రితం వీటికి కూడా నకిలీలు తయారయ్యాయి. దీంతో బయాక్సియల్లీ ఓరియంటెడ్ పోలి ప్రొపైలెన్ (బీఓపీపీ) అనే పదార్థంతో పాలిమార్ నోట్ల తయారీ 2016లో ప్రారంభించారు. దీన్ని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఆస్ట్రేలియా, కామన్‌వెల్త్ సైంటిఫిక్ మరియు ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, యూనివర్శిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌లు సంయుక్తంగా అభివృద్ధిపర్చాయి. ఇప్పుడు ఇలాంటి నోట్లనే కెనడా, వియత్నాం, ఇజ్రాయెల్, న్యూజిలాండ్, రుమేనియా, కువైట్, ఫిజి, బ్రూనే, తదితర దేశాల్లో కూడా వినియోగిస్తున్నారు. వీటికి నకిలీలు తయారు చేయడం చాలా కష్టం. అప్పటికీ కొద్దిశాతంలో నకిలీలు పుట్టుకొచ్చాయి. అయితే కాగితపు నోట్ల తరహాలో ఆర్థిక వ్యవస్థను ఈ నకిలీలు అతలాకుతలం చేసే పరిస్థితిలేదు. భారత్ వంటి దేశాల్లో ఎప్పటికప్పుడు నకిలీ నోట్ల ఏరివేత విస్తృతంగానే సాగుతోంది. అయితే ఇలా అధికారులు వివిధ మార్గాల్లో వలపన్ని పట్టుకున్న నోట్లన్నీ దేశంలోకి తరలొస్తున్న ప్రతి వెయ్యి నోట్లలో 61మాత్రమేనంటూ ఇండియా స్పెండ్ అనే సంస్థ కేంద్ర ఆర్థిక శాఖ కోసం చేసిన అధ్యయనంలో తేల్చింది. భారత ఆర్థిక వ్యవస్థను కృంగదీస్తున్న నకిలీలకు చెక్‌పెట్టేందుకు ఇక్కడ కూడా పాలిమార్ నోట్ల తయారీ చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ దిశగా భారత రిజర్వ్‌బ్యాంక్ గతంలోనే ఓ ప్రతిపాదన చేసింది. పెద్దనోట్ల సమయంలో ప్రత్యామ్నాయంగా పాలిమార్ నోట్ల తయారీ మంచిదంటూ సూచించింది. అయితే ఇందుకోసం ఒకేసారి రూ.48 వేల కోట్లు అవసరమని అంచనాలేశారు. పైగా ప్రస్తుతమున్న యంత్రాలతో పాలిమార్ నోట్ల తయారీ సాధ్యం కాదు. కొత్తవి ఏర్పాటు చేసుకోవాలి. అలాగే ప్రస్తుత ఏటీఎమ్‌ల ద్వారా వీటి విడుదల కుదరదు. వాటి స్థానంలో కొత్తవి నెలకొల్పాలి. ఇదంతా దీర్ఘకాల కార్యక్రమం. కానీ పెద్దనోట్ల రద్దు నిర్ణయాన్ని కేంద్రం ఆకస్మాత్తుగా ప్రకటించడంతో ప్రత్యామ్నాయ నోట్ల ముద్రణను రాత్రికి రాత్రే చేపట్టాల్సి వచ్చింది. పైగా ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో రూ.48 వేల కోట్ల పెట్టుబడి కష్టమంటూ కేంద్ర ఆర్థిక శాఖ అభ్యంతరం వ్యక్తంచేయడంతో ఈ ప్రతిపాదనను రిజర్వ్‌బ్యాంక్ విరమించుకుంది.

ఇప్పటికైనా పాలిమార్ నోట్ల తయారీని భారత్ చేపట్టాలి. తద్వారా నకిలీలకు చెక్‌పెట్టాలి. అప్పుడే ఆర్థికాభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరతాయి. ఆర్థిక వ్యవస్థ పరిపుష్టవుతుంది. ద్రవ్యోల్బణం తగ్గుతుంది. నకిలీ నోట్లతో సమాంతర ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న అక్రమార్కులను నిలువరించే వీలేర్పడుతుందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ దిశగా ఆస్ట్రేలియా చేసిన ప్రయోగం సత్ఫలితాలను ఇచ్చింది. కెనడా, ఇజ్రాయెల్‌తో పాటు అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు కూడా ఆస్ట్రేలియా బాటలోనే నడిచి ఫలితాలు అందుకుంటున్నాయి. వీటన్నింటికంటే కూడా భారత్‌కు ఇది అత్యంత అవసరం. ఇక్కడ నగదు రహిత లావాదేవీలపై ఎంతగా ఒత్తిళ్ళు తెచ్చినా అందుకు ప్రజలు అలవాటుపడటంలేదు. నగదు మారకానికే ఆసక్తి చూపుతున్నారు. ప్రతి కరెన్సీ నోటు భారత్‌లో సగటున రోజుకు 8చేతులు మారుతుందని ఇండియా స్పెండ్ అధ్యయనం తేల్చిచెప్పింది. ఇంతగా చేతులు మారినా చినగకుండా, నలగకుండా దీర్ఘకాలం మన్నేందుకు కూడా పాలిమార్ కరెన్సీయే మేలని వీరు సూచిస్తున్నారు.



కమనీయం.. యాదాద్రీశుని కల్యాణం

యాదగిరికొండ, ప్రభ న్యూస్ : వేద మంత్రోచ్చరణలు...మంగళ వాయిద్యాలు...భక్తుల జయ జయ ధ్వానాల మధ్య యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. గతంలో యేడాది మాదిరి గానే కొండ పైన బాలాలయంలో, కొండ దిగువన పుణ్యక్షేత్ర పట్టణంలోనూ శ్రీ స్వామి వారి కల్యాణం ఒకే రోజు నిర్వహించి మరోమారు యాదాద్రి దేవస్థానం సరికొత్త చరిత్రకు నాంది పలికింది. ఉదయం 11.00 గంటలకు కొండపైన బాలాలయంలో, రాత్రి 10 గంటలకు కొండ దిగువన పుణ్యక్షేత్ర పట్టణంలో ముక్కోటి దేవతలు ఆశీర్వదించగా...జనకోటి భక్తుల మధ్య శ్రీ స్వామి వారు అమ్మ వారి మెడలో మంగళ సూత్రధారణ చేశారు. పంచారాత్ర ఆగమశాస్త్ర రీత్యా యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీనివాసాచార్యులు, ఆలయ ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనర్సింహాచార్యులు, కారంపూడి నర్సింహాచార్యులు, అర్చక బృందం కల్యాణ తంతు నిర్వహించారు. అంతకు ముందు దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, హోం శాఖ మంత్రి నాయిని , ప్రభుత్వ విప్ సునీతారెడ్డి ప్రభుత్వ పక్షాన శ్రీ స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

నిరుద్యోగ భృతిపై అధ్యయనం చేయండి!

- అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశం
- కేంద్రం నిధుల సాధ్యాసాధ్యాలపై సమీక్ష
- బడ్జెట్ కేటాయింపులపై కసరత్తు



హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : కేంద్రం నిధుల కేటాయింపుల తర్వాతే బడ్జెట్ కు సమగ్ర స్వరూపం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర కేటాయింపుల తర్వాతే కొత్త పథకాలను బడ్జెట్‌లో చేర్చడంపై ఆలోచించాలని భావిస్తోంది. 2018 -19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు శనివారం ప్రగతి భవన్‌లో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాధాన్యతలు , నిధుల కేటాయిం పులు, గత బడ్జెట్ కేటాయింపులు , వ్యయం, రాబడులు, కేంద్రం నుంచి వచ్చే నిధులు తదితర అంశాలపై సమీక్షించారు. అంతేగాక ఇటీవల జరిగిన ఎంపీల సమావేశంలో తెరపైకి వచ్చిన నిరుద్యోగ భృతి సాధ్యాసాధ్యాలపై కూడా ఆర్థిక శాఖాధికారులతో చర్చించినట్లు తెలిసింది. ఈ సమీక్షలో ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్,ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి ఎస్‌కె జోషీ, ప్రభుత్వ సలహాదారు రాజీవ్‌శర్మ, ఆర్థిక సలహాదారు జీఆర్ రెడ్డి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కె రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానంగా కొత్త పథకాలైన రైతులకు పంటల పెట్టుబడి, నిరుద్యోగ భృతిపైనే ఎక్కువ సేపు చర్చ జరిగినట్లు తెలిసింది.

పంటల పెట్టుబడికి ఏడాదికి రూ,12,000కోట్లు అవసరమవుతాయని అంచనా వేసిన సర్కార్ దానికి నిధుల కేటాయింపుపై ఒక నిర్ణయానికి వచ్చింది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం, కళ్యాణలక్ష్మి, డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఫీజుల రీయింబర్స్‌మెంట్, ఆదర్శ పాఠశాలలతో పాటు నిరుద్యోగ భృతి అంశంపై కూడా చర్చించారు. నిరుద్యోగ భృతిపై చర్చ సందర్భంగా రాష్ట్రంలో ఎంత మంది నిరు ద్యోగులు ఉన్నారు ? సమగ్ర సర్వేలో ఎంత మంది నిరుద్యోగులు ఉన్నట్లు గుర్తించారు ? నిరుద్యోగులుగా ఏ వయ స్సుల వారిని గుర్తించాలి ? విద్యార్హతలను ఏ విధంగా పరిగణించాలి ? ఎంత మొత్తం ఖర్చవుతుందనే అంశాలను అధ్యయనం చేయాలని ఆర్థిక శాఖాధికారులను సీఎం ఆదేశించినట్లు తెలిసింది. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 15 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నట్లు సమాచారం ఉందని అధికారులు సీఎంకు చెప్పారు.

ఒక్కొక్కరికి రూ.2,000 చెల్లిస్తే ప్రభుత్వంపై నెలకు రూ.240కోట్ల చొప్పున ఏడాదికి రూ. 2,400 కోట్ల భారం పడుతుందని అధికారులు వివరించారు. ఇందుకు సంబం ధించిన మార్గదర్శకాలు, విధి విధానాలు రూపొందించాలని సీఎస్‌ను సీఎం ఆదేశించినట్లు సమా చారం. 2019 శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు మరో 15 నెలలు గడువు మాత్రమే ఉండడంతో ఈ సారి ప్రవేశపెట్టే పూర్తి స్థాయి బడ్జెట్‌లోనే నిరుద్యోగ భృతికి నిధుల కేటాయింపులు జరపాలని ముఖ్య మంత్రి భావిస్తున్నారు. అన్ని వర్గాలకు ఏదో కార్యక్రమం చేపడుతున్న ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో భృతి ఇచ్చేందుకు వెనుకాడరాదని సీఎం గట్టిగా భావిస్తున్నారు. సీఎంకు అందిన ఒక సర్వే నివేదిక ప్రకారం నిరుద్యోగులు ప్రభుత్వం పట్ల కొంత అసంతృప్తితో ఉన్నట్లు తేలటంతో ఆ దిశలో వారి కోసం నిరుద్యోగ భృతి ఇవ్వాలనే పట్టుదలతో సీఎం ఉన్నట్లు సమాచారం. అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యతలను సీఎం మరోమారు వివరించారు.

వ్యవసాయం, ఇరిగేషన్ , ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనారిటీ సంక్షేమం, రైతులకు పంటల పెట్టుబడి, కళ్యాణ లక్ష్మి తదితర అంశాలను కేసీఆర్ సమీక్షించారు. కేంద్రం ఏఏ పద్దుకు ఎన్ని నిధులు కేటాయిస్తుందో తేలకుండా బడ్జెట్‌కు సమగ్ర స్వరూపం ఇవ్వలేమని ఆర్థిక శాఖాధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ప్రతియేటా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లోనే రాష్ట్రా లకు కేటాయింపులు ఉండేవని, తద్వారా రాష్ట్రా లు కూడా బడ్జెట్‌లు రూపొందించుకునేందుకు వీలయ్యేదని, ఈ సంవత్సరం కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తన ప్రసంగంలో రాష్ట్రా లకు నిధుల కేటాయిం పుల విషయం ప్రస్తావించలేదు. అందువల్ల బడ్జెట్లను రూపొం దించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మార్చి 5 నుంచి పార్లమెంట్ సమావేశాలు మళ్లీ మొదలవుతున్నందున ఈ ఆర్థిక సంవత్సరం కేటాయింపులపై స్పష్టత వస్తుంది. కేంద్ర ప్రాయోజిత పథకాలు, పన్నుల వాటా, గ్రాంట్ ఇన్ ఎయిడ్ వివరాలు తేలిన తర్వాత బడ్జెట్‌కు సమగ్ర స్వరూపం ఇవ్వాలని కేసీఆర్ అధికారులను ఆదేశించారు.



నిరుద్యోగ అగ్ని పర్వతం ఎప్పుడు బద్దలవుతుందో!

- పేదల సంక్షేమం పెడచెవిన
- ప్రాధాన్యతా రంగాలు పక్కకి
- కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి చిదరంబరం ధ్వజం

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ప్రభుత్వాలు ఏవైనా పేదల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌ను రూపొందించాలని కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి. చిదంబరం అన్నారు. దురదృష్టవశాత్తు ప్రస్తుత ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, ఒక్క మాటలో చెప్పాలంటే ప్రాధా న్యతా రంగాలను పట్టించు కోలేదని పేర్కొన్నారు. హైదరా బాద్‌లో మంథన్ అనే సంస్థ ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిదంబరం మాట్లాడారు.

రైతు, విద్యార్థి, యువత, పేదలు, చిన్న వ్యాపారులు తదితర వర్గాల వారికి ఈ బడ్జెట్‌లో ఏ మాత్రం ప్రాధాన్య మివ్వలేదన్నారు. ఉద్యోగాల కల్పనలో బడ్జెట్‌లో స్పష్టత ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే దేశం ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారంలో బడ్జెట్ పూర్తిగా విఫలమైందన్నారు. ఫలితంగా నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళనతో ఉన్నారన్నారు.

పెద్ద నోట్ల రద్దుతో ఏదో సాధిస్తామని, నకిలీ నోట్లను నివారిస్తామని, అవినీతిని అరికడతామని, నల్లధనం వెలికి వస్తుందని చెప్పినా రద్దయినపుడు ఎన్ని నోట్లు చెలామణిలో ఉన్నాయో ఇప్పుడు కూడా అన్ని నోట్లే చెలామణిలో ఉన్నాయన్నారు. పైగా అవినీతి విచ్చలవిడిగా పెరిగింద న్నారు. చిన్న పరిశ్రమలు అనేకం మూత పడి ఉద్యోగాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.వృద్ధి రేటు తగ్గుతుందని మేం 2016 నుంచి చెబుతున్నా పట్టించుకోని ప్రభుత్వం 2017లో వాస్తవాలను గ్రహించి అంగీకరిం చిందన్నారు. అభివృద్ధిలో మంత్రులు, అధికారులు, పౌరులు భాగస్వాములైనపుడే సాధ్యమవు తుందని, ప్రస్తుతం ఈ ఐక్యత లోపించిందని వివరించారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్‌ధన్ యోజనషదీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ విద్యుదీకరణ, ఎల్‌పిజి పంపిణీ తదితర కార్యక్రమాలు వినేందుకు బాగా ఉన్నప్పటికీ ఆచరణలో సరైన విధంగా లేవని పెదవి విరిచారు.

మా జిఎస్‌టి ఆలోచన ఇది కాదు

మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్‌టిని వ్యాపారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తాను ఆర్థిక మంత్రిగా పని చేసిన సమయంలో 2005 బడ్జెట్ సందర్భంగా జిఎస్‌టి ప్రతిపాదనపై ప్రస్తావించానని, అయితే తాము ప్రతిపాదించిన జిఎస్‌టి వేరు ప్రస్తుతం అమలు చేస్తున్న జిఎస్‌టి వేరని చిదంబరం పేర్కొన్నారు. ఈ వే బిల్లలను కూడా వ్యాపారులు వ్యతిరేకిస్తున్నారని, ఆదాయపు పన్ను, అమ్మకపు పన్ను, స్థానికపన్నులు, కేంద్ర పన్నులు ఇలా అన్ని పనులను రద్దు చేసి ఆ స్థానంలో జిఎస్‌టిని ప్రవేశపెట్టాలని కాంగ్రెస్ భావించిందని వివరించారు.

బ్యాంకుల ప్రైవేటీకరణకు అంతర్జాతీయ లాబీయింగ్

దేశంలోని బ్యాంకులను ప్రైవేటీకరించాలంటూ అంతర్జాతీయంగా లాబీయింగ్ జరుగుతోందని చిదంబరం పేర్కొన్నారు. బ్యాంకులను అజమాయిషీ చేయడంలో మోడీ ప్రభుత్వం వైఫల్యం చెందడం వల్లే నిరర్ధక ఆస్తులు (ఎన్‌పిఎ) పేరుతోందన్నారు. 31 మార్చి 2014 వరకు అన్ని బ్యాంకులలో రూ. 2 లక్షల కోట్లుఎన్‌పిఎ గాఉంటే డిసెంబర్ 2017 నాటికి అవి రూ. 9 లక్షలకు పెరిగాయని వివరించారు.

బ్యాం కుల రుణాలను తీసుకున్న గ్రామీణ ప్రజలు జాగ్రత్తగా వాటిని చెల్లిస్తున్నారని, చెల్లించకుండా ఉండటం అంటే పరువును పోగొట్టుకోవడమేనని గ్రామీణ ప్రజలు భావిస్తున్నారన్నారు. సమస్య మొత్తం కార్పొరేట్ రంగంతోనే వస్తుందన్నారు. బ్యాంకులను ప్రైవేటీకరిస్తే తమ ప్రభావాన్ని చూపించేందుకు అంతర్జాతీయంగా లాబీ పని చేస్తోందని వివరించారు.

పౌర సమాజం చర్చించాలి

దేశంలో జరుగుతున్న మార్పులు, సమాజంలో ఎదురవుతున్న సవాళ్ళు, ఇబ్బందులు, పాలకుల తీరుపై పౌర సమాజం చర్చించాల్సిన అవసరం ఉందని చిదంబరం అన్నారు. వేర్వేరు వేదికలపై, ఫేస్‌బుక్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా చర్చించాలని కోరారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అనుసరిస్తున్న తీరును వివరిస్తూ లేఖలను రాయాలని, ప్రచార మాధ్యమాలలో ఎడిటర్‌లకు లేఖలు పంపించాలని సూచించారు.

రైతు సమన్వయ సమితి సభ్యులతో నేడు ముఖ్యమంత్రి సమావేశం

- సమాఖ్యలకు మార్గనిర్దేశం
- ప్రభుత్వ లక్ష్యాలు వెల్లడి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : వ్యవ సాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ఏర్పాటు చేసిన రైతు సమన్వయ సమితి సభ్యులతో ముఖ్య మంత్రి కె.చంద్రశేఖరరావు ఆది వారం సదస్సు నిర్వహిస్తున్నారు. ఆచార్య జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో ఉదయం 10 గంటలకు ఈ సదస్సు ప్రారంభం కానుంది. ప్రభుత్వం ఎంచుకున్న లక్ష్యాలు, అందుకు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వాటిద్వారా ప్రజలకు చేకూర్చాల్సిన లబ్ధి, రైతు కుటుంబాలకు మరింత మేలు చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహం, రైతు సమన్వయ సమితిల బాధ్యతలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఉదయం ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం మొదలుకొని ముగింపు వరకు ఈ సదస్సులో మీడియాకు అనుమతిస్తారు. అనంతరం రోజంతా సదస్సును కొనసాగిస్తారు. సీఎం స్వయంగా మండల రైతు సమాఖ్యల సభ్యులతో మాట్లాడి క్షేత్రస్థాయి స్థితిగతులు, వాస్తవ పరిస్థితులను తెలుసుకుంటారు. ప్రతిష్టాత్మకమైన పెట్టుబడి మద్దతు పథకం త్వరలో ప్రారంభమయ్యే ఖరీఫ్ మొదలుకొని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో లక్ష్యాలను నిర్దేశిస్తారు.

ఈ పథకానికి సుమారు రూ.6వేల కోట్లు ఖర్చు చేస్తున్నందున ఎక్కడా నిధుల దుర్వినియోగం జరగకుండా బాధ్యతా యుతంగా వ్యవహరించాలన్న అంశంపై సీఎం మార్గ దర్శకాలు ఇస్తారు. సంక్షేమ కార్యక్రమాల అమల్లో గ్రామ రైతు సమాఖ్యల బాధ్య తలను మండల సమా ఖ్యలు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి గుర్తుచేసేందు కు, తద్వారా ఫలితాలు సాధించేందుకు ఎలాంటి వ్యూహాన్ని అను సరిస్తే బాగుం టుందన్న అంశంపై కూడా సీఎం వారితో చర్చించే అవకాశాలు ఉన్నాయి.

27న సీఎం సింగరేణి యాత్ర

- షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఈనెల 27న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు సింగరేణి యాత్రకు వెళ్ళనున్నారు. ఈ మేరకు సీఎంవో అధికారులు షెడ్యూల్‌ను ఖరారు చేశారు. మంచిర్యాలలోని శ్రీరాంపూర్ గనుల ప్రాంతంలో ఆయన పర్యటించనున్నారు. అదేరోజు ప్రగతి మైదానంలో మధ్యాహ్నం జరిగే సమావేశంలో సీఎం కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. కేసీఆర్ పర్యటన నేపథ్యంలో బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ గనులు, రామగుండంలోని 1, 2, 3 గనుల్లో పనిచేసే కార్మికులకు 27న సెలవు ప్రకటించారు. ఈ పర్యటనకు సంబంధించి సీఎం కేసీఆర్ శనివారం ప్రగతి భవన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, కేటీ రామారావు, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, సింగరేణి సీఎండి శ్రీధర్, ఎంపీలు కవిత, బాల్క సుమన్ తదితరులతో సమాలోచనలు జరిపారు.

మార్చి 5న ధర్మపురి, నిర్మల్‌లలో పర్యటన

మార్చి 5న సీఎం కేసీఆర్ ధర్మపురి, ముదోల్, నిర్మల్ నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. ఉదయం కొప్పుల ఈశ్వర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మపురి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో సమావేశమవుతారు. అనంతరం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ముదోల్ నియోజకవర్గంలో పర్యటనకు షెడ్యూల్ ఖరారు చేశారు. బాసర సరస్వతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశమవుతారు. సాయంత్రం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నిర్మల్ నియోజకవర్గంలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. పోలీసు హెడ్‌క్వార్టర్‌తో పాటు వివిధ జిల్లా అధికారుల కార్యాలయ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు.

ముదిరాజ్ సంఘ భవనానికి నిధులివ్వండి

తెలంగాణ ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి నగరంలో స్థలం కేటాయించడంతో పాటు నిధులు కూడా ఇవ్వాలని ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బండ ప్రకాశ్ శనివారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిశారు. ఇందుకు సంబంధించి వినతిపత్రం సమర్పించారు. ఆయనతో పాటు మంత్రి ఈటల రాజేందర్ కూడా ఉన్నారు.



కేసీఆర్ ప్రగతి యాత్ర

- జిల్లాలకు ముఖ్యమంత్రి
- 27 ఆదిలాబాద్, మంచిర్యాలలో పర్యటించే అవకాశం
- అధికార యంత్రాంగానికి సంకేతాలు
- చనకా–కొరాటా ప్రాజెక్టు పనులు పరిశీలించే అవకాశం
- శ్రీరాంపూర్‌లో సింగరేణి గనులకు అంకురార్పణ
- త్వరలో పాలమూరు, భద్రాద్రి జిల్లాలకు సీఎం
- కార్యక్రమాలపై చర్చిస్తున్న ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జిల్లాల బాట పడుతున్నారు. ఒకేసారి కాకుండా.. అసెంబ్లీ సమావేశాల్లోపు మూడు, నాలుగు జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటించాలని భావిస్తున్నారు. అభివృద్ధి పనుల పర్యవేక్షణ, భారీ ప్రాజెక్టుల శంఖుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు తన పర్యటన సందర్భంగా సిఎం కెసిఆర్ చేసే అవకాశముంది. ముందుగా ఈ నెల 27న సిఎం కెసిఆర్ పూర్వ ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈమేరకు ఇప్పటికే అధికారులకు సమాచారమందించినట్లు తెలిసింది. పర్యటనలో భాగంగా చనాకా-కొరాటా బ్యారేజీని సిఎం పరిశీలించనున్నారు. మహారాష్ట్రతో ఒప్పందం కారణంగా చనాకా-కొరాటా బ్యారేజీ పనులు అడ్డంకులు అధిగమించి జరుగుతుండగా, ప్రస్తుతం పనులు వేగంగా సాగుతున్నాయి. వచ్చే ఖరీఫ్‌కు ఈ ప్రాజెక్టు ద్వారా నీళ్ళివ్వాలని ప్రభుత్వం భావిస్తుండగా, ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా పర్యటించి ప్రాజెక్టు పనుల తీరును పరిశీలించనున్నారు. నిర్మాణ పనులపై అంచనాకొచ్చి.. అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సిఎం కెసిఆర్ పర్యటన తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు పనుల్లో వేగం పెరగ్గా, ఇపుడు చనాకా-కొరాటా బ్యారేజీని సందర్శిస్తే అనుమానం లేకుండా ఇదే ఏడాది అందుబాటులోకి వస్తుందని రైతులు ఆశపడుతున్నారు. దీనితో పాటు జిల్లాలో నిర్మాణంలో ఉన్న మధ్యతరహా ప్రాజెక్టులు, వాటి పురోగతిపై సిఎం ఆరా తీసే అవకాశం ఉన్నట్లు సమాచారం. తుమ్మిడిహట్టి వద్ద నిర్మిస్తున్న ప్రాణహితకు సంబంధించిన వివరాలు కూడా అధికారయంత్రాంగం నుండి ఆయన తీసుకునే అవకాశం ఉంది. సిఎం నేరుగా బ్యారేజీని సందర్శించడం కాకుండా.. ఆదిలాబాద్ ప్రాజెక్టులు, సమస్యలపై సమగ్రంగా అవగాహనకు వచ్చే అవకాశం ఉంది. ఒక్కరోజు కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు రోజులు సిఎం పర్యటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

సింగరేణిలో సందడి

ముఖ్యమంత్రి కెసిఆర్ పూర్వ ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా శ్రీరాంపూర్ సింగరేణి డివిజన్‌నూ సందర్శించనున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి సింగరేణి అధికారయంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. సిఎం పర్యటన సందర్భంగా ఆరు నూతన గనుల ప్రారంభానికి ఒకే చోట శిలాఫలకాలు ఆవిష్కరించనున్నారు. మణుగూరు కొండాపురం ఖని, కొత్తగూడెంఏరియాలోని రాంపురం షాఫ్ట్, మందమర్రి ఏరియాలోని కెకె-6, కాసిపేట-2, భూపాలపల్లి ఏరియాలోని కెటికె-5, కెటికె-3 గనులను సిఎం ప్రారంభించనుండగా, ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సిఎం మాట్లాడనున్నారు. కార్మికులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వారసత్వ ఉద్యోగాలపై తన పర్యటన సందర్భంగా సిఎం స్పష్టతనిస్తారని కార్మిక కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి. సిఎం పర్యటన సమాచారం కోల్‌బెల్ట్‌లో కొత్త ఉత్సాహాన్నిస్తోంది. ఇక బొగ్గుగనుల ప్రైవేటీకరణ వ్యవహారంపైనా సిఎం ఈ సందర్భంగా స్పందించే అవకాశముందని పరిశీలకులు భావిస్తున్నారు.

పాలమూరు, భద్రాద్రి జిల్లాల్లో కూడా..

పాలమూరు, భద్రాద్రి జిల్లాల్లో కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటించే అవకాశం ఉంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించి పలు ప్యాకేజీల పనులు పురోగతిలో ఉండగా.. సిఎం కెసిఆర్ వీటిని పరిశీలించే అవకాశం ఉంది. నీటిపారుదల శాఖా మంత్రి హరీష్‌రావు శనివారం పాలమూరు జిల్లాల్లో పర్యటించి ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించడంతో పాటు పనుల పూర్తికి పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి తన పర్యటన సందర్భంగా ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను కాకుండా.. పాలమూరు-రంగారెడ్డికి సంబంధించిన ప్యాకేజీలను మాత్రమే పరిశీలించి, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు.. పథకాల అమలుపై చర్చించే అవకాశం ఉంది. మార్చి మొదటివారంలో సిఎం పాలమూరు జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. మంత్రి హరీష్ కూడా సిఎం పాలమూరు జిల్లాల్లో పర్యటిస్తారని వెల్లడించారు. ఇక భద్రాద్రి జిల్లాలోనూ సిఎం పర్యటించే అవకాశముంది. మార్చిలోనే సిఎం భద్రాద్రిని సందర్శించే అవకాశం ఉంది. ఇప్పటికే భద్రాద్రి ఆలయ నమూనాలు ఫైనల్ చేసిన నేపథ్యంలో.. సీతారామచంద్రస్వామి ఆలయ నవీకరణ పనులకు సిఎం శంఖుస్థాపన చేసే అవకాశముంది. నమూనాలపై.. మరింత పరిశీలన అవసరమని భావిస్తే నిపుణులతో కలిసి ఆలయాన్ని పరిశీలించవచ్చన్న చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు కూడా పర్యటనపై అదికార యంత్రాంగంతో చర్చిస్తున్నట్లు సమాచారం. ఒక్కరోజు పర్యటన ఉంటే.. సిఎం ఆలయ పర్యటనకు పరిమితమయ్యే అవకాశముందని, రెండు రోజుల షెడ్యూల్ ఉంటే వేగంగా పనులు జరుగుతున్న 800మెగావాట్ల కొత్తగూడెం ఏడోదశ ధర్మల్‌ప్లాంట్, మణుగూరు భద్రాద్రి ధర్మల్ కేంద్రాల పనులనూ సిఎం పరిశీలించే అవకాశం ఉందని సమాచారం. ఈ రెండు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు

ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం తీసుకుని, శంఖుస్థాపన చేశారు. షెడ్యూల్‌పై స్పష్టత రావాల్సి ఉన్నా.. ఆయా జిల్లాలకు సిఎం వస్తున్నారని, ఇప్పటికే అధికారయంత్రాగానికి మాత్రం సంకేతాలు అందినట్లు తెలిసింది.


ఆ వ్యాధికి కొత్త వ్యాక్సిన్లు రావాలి!



ఎం. వెంకయ్యనాయుడు,
భారత ఉప రాష్ట్రపతి

కుష్టు వ్యాధి నిర్మూలనకు, రోగుల బాధను ఉపశమింపజేయడానికి నిస్వార్థంగానూ, మానవతా విలువలతోనూ కూడిన సేవలందించిన డాక్టర్ ఎమ్.డి. గుప్తా, డాక్టర్ అతుల్ షాలను అంతర్జాతీయ గాంధీ అవార్డు-2017తో ఈరోజు సత్కరించుకుం టున్నాం. సుదీర్ఘ కాలం నుంచి కుష్టు వ్యాధి భారత దేశంలో వ్యాపించి ఉంది. క్రీస్తు పూర్వం 500 సంవత్సరాలకు ముందే ప్రాచీన భారతంలోని వైద్య రచనలు శుశ్రుత, చరక, వాగభట్టలలో ఈ వ్యాధికి సంబంధించిన ప్రస్తావనలు ఉన్నాయి. వ్యాధి గురించి చాలా తక్కువే తెలుసు.. 1950 సంవత్సరం వరకూ దాని నివారణకు మందులే లేవు. వ్యాధికి సంబంధించిన పరిజ్ఞానం, చికిత్స లేకపోవడానికి తోడు దానివల్ల సంప్రాప్తించే వికార రూపం కుష్టును ప్రాణాంతకంగా ప్రజలు భావించేలా మార్చేసింది. ఇది మరింత భయాన్నీ, మూఢత్వాన్నీ, కళంకాన్నీ వ్యాధికి జోడించింది. ఈ భయమూ, సామాజిక రుగ్మతలు కుష్టు వ్యాధిగ్రస్తులను సమాజం నుంచి బహిష్కరించేలా చేశాయి. వారిపట్ల వివక్ష పెరిగేలా చేశాయి. సమాజంలో వారికి స్థానం లేకుండా మార్చాయి. కుష్టు వ్యాధిగ్రస్తులను సమాజం అనుమ తించిందని పౌరాణిక, చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. సామ్రాట్ అశోక్, బౌద్ధ రాజు ఉపటిస్ కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం ఆరోగ్యస్థలాలు, పుణ్యస్థలాలనూ నిర్మింపజేశారు. దీనిని మిగిలిన పాలకులు పాటించలేదు. అప్పటి నుంచి కుష్టు రోగులు తమకోసం స్వీయ నివాస ప్రాంతాలను ఏర్పరచుకోవడం ప్రారంభించారు. వ్యాధిపై అవగాహన లేమి వల్ల ఈ పరిస్థితులు కూడా ఎక్కువ కాలం కొనసాగలేదు. రోగులు సామాజిక బహిష్కరణకు వెలికి గురయ్యారు. సమాజం నుంచి గెంటివేయబడ్డారు. ఫలితంగా దిక్కులేనివారయ్యారు. సమాజం వైఖరి కారణంగా కుష్టు రోగులు బలయ్యారు. గాంధీజీకి వారంటే ప్రత్యేకమైన వ్యాకులత ఉండేది. దక్షిణాఫ్రికాలోనూ, భారత దేశంలో గాంధీజీ కుష్టు వ్యాధిగ్రస్తులకు బాసటగా నిలిచారు. మద్దతు పలికారు. పర్చూర్ శాస్త్రి అనే గొప్ప సంస్కృత పండితుడు కూడా ఈ వ్యాధిబారిన పడ్డారు. గాంధీ ఆయనకు సేవాగ్రామ్ ఆశ్రమంలో ఆశ్రయం కల్పించారు. కుష్టు వ్యాధి ఒకరినుంచి ఒకరికి సోకే వ్యాధనడానికి ఎటువంటి ఆధారాలు లేవనీ, ఆ వ్యాధిగ్రస్తులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతో ఉందనీ చెప్పడానికి గాంధీ ఈ పనిచేశారు. 1947 నవంబర్‌లో హరిజన్ పత్రికలో గాంధీ ఓ వ్యాసం రాశారు. కుష్టు వ్యాధికి వైద్య సౌకర్యం కల్పిస్తే చాలదనీ, వారి జీవితంలో ఏర్పడిన నిరాశ, నిస్పృహలను పారదోలి ఆ స్థానంలో ఆనందంగా ఉంచడానికి దీక్షబూనాలనీ, వ్యక్తిగత కోరికల స్థానంలో నిస్వార్థ సేవలను అందించాలనీ అందులో పేర్కొన్నారు. ఒకరోగి జీవితాన్ని మీరు మార్చగలిగితే, అతని జీవిత విలువలను మార్చగలిగితే.. మీరు ఒక గ్రామం లేదా దేశాన్ని మార్చవచ్చని గాంధీజీ తెలిపారు. కుష్టు నిర్మూలనకు ఇదమిత్థమైన పద్ధతులు లేని రోజుల్లోనే గాంధీజీ ఆ రోగుల సంక్షేమంపై అపరిమితమైన శ్రద్ధ చూపారు. ఈ రోగులను ప్రత్యేక కాలనీల్లో ఉంచి, ఒంటరులను చేయడం పరిష్కారం కాదని గాంధీ భావించేవారు. 1945లో కస్తూర్బా కుష్టు నిలయం భవనాన్ని ప్రారంభించాలని ప్రొఫెసర్ జగదీశన్ విజ్ఞప్తి చేసినప్పుడు అందుకోసం వేరెవరినైనా పిలవాలనీ, ఆ భవనాన్ని మూసేయ డానికి నేను వస్తాననీ గాంధీజీ బదులిచ్చారట. కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక కాలనీలు పరిష్కారం కాదని ఈవిధంగా ఆయన స్పష్టంచేశారు. వారిని సమాజం నుంచి వెలివేయకుండా మరింత అభిమానం చూపాలనేది గాంధీజి దృక్కోణం. కుష్టు ప్రబలంగా ఉన్న దేశాలలో సైతం దాని అదుపు చర్యలు గణనీయంగా మెరుగయ్యాయి. విస్తృతంగా సాగిన ప్రచారం, వైద్య విధానాలు దీనికి కారణమయ్యాయి. కుష్టును సామాజిక ఆరోగ్య సమస్యగా భావించడం దీనికి హేతువైంది. బహుళ ఔషధ చికిత్సా విధానం అందుబాటులోకి రావడంతో ఇది సాధ్యమైంది. వ్యాధిని తొలిదశ లోనే గుర్తించేందుకు అనువైన ఆధునిక పరిజ్ఞానమూ అందుబా టులోకి వచ్చింది. వ్యాధికారణంగా ఏర్పడే వికార రూపాన్ని సరిచేయడానికి అనువైన చికిత్స కూడా వచ్చింది. వికార రూపం ఏర్పడకుండా నివారణ విధానం నిజంగా వరదాయినే. అన్నిటికీ మించి, కుష్టు వ్యాధి పట్ల సమాజంలో అవగాహన పెరగడమూ దీనికి కారణం.

1950లో స్థాపించిన గాంధీ మెమోరియల్ లెప్రసీ ఫౌండేషన్ కుష్టు వ్యాధి నిర్మూలనకు మార్గదర్శకమైన కృషి చేసింది. వ్యాధితో అనుబం ధంగా ఏర్పడే అనుమా నాలను తుడిచివేసింది. ఈ రోగులు సమాజం నుంచి తిరస్కా రాన్ని ఎదుర్కొని ఒంటరు లుగా మారిన సమ యం లో ఫౌండేషన్ వారికి చికిత్స నందించిం ది. పున రావా సాన్ని కల్పించింది. సాధార ణ జీవనంలో వారు కలిసి పోయేలా కృషి చేసింది. తోడుగా నిలిచింది. 2012-13 సంవత్స రంలో భారత్‌లో 83వేల కుష్టు వ్యాధి కేసులు నమోద య్యాయి. ప్రతి పదివేల జనాభాలో .86శాతం మందికి ఈ వ్యాధి ఉన్నట్లు వెల్లడైంది. 2012 ఏప్రిల్ 1నాటికి 33 రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాం తాలు సైతం పదివేల మం దికి ఒక్క కేసు కంటే తక్కువ మాత్రమే నమోదు చేసి, కుష్టును సమాజం నుంచి తొలగించే స్థాయికి చేరాయని చెప్పడా నికి నేను సంతోషప డుతున్నా ను. 640 జిల్లాల్లోని 542 జిల్లాలు మార్చి 2012నాటికి కుష్టును పూర్తిగా తొలగిం చాయి. ఇంకా అక్కడక్కడా కొత్త కేసులు బయటప డుతుం డడమూ, వ్యాధి ఎక్కువగా ఉన్న ప్రాంతాలు అలాగే ఉండడమూ ఆందో ళనకలిగిస్తున్న అంశం. చత్తీస్ ఘడ్, కేంద్ర పాలిత ప్రాంతా లైన దాద్రా, నాగర్ హవేలీలో పదివేల జనాభాలో 2 నుంచి 4 కుష్టు కేసులు ఇంకా బయట పడుతున్నాయి. గతంలో వ్యాధిని సమూ లంగా తుడిచిపెట్టేసిన బీహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఈ ఏడాది కుష్టు కేసులు మళ్లీ కనిపిస్తున్నా యి. 209 జిల్లాల్లో వ్యాధి మూ లాలు అత్యధికంగా ఉన్నట్లు 2012-13లో గుర్తించారని నాకు సమా చారం అందింది. ఈ జిల్లా లపై దృష్టిని కేంద్రీకరిం చాల్సుంది. కుష్టు వ్యాధిని ప్రారంభద శలోనే గుర్తిం చేం దుకు మన ప్రయత్నా లను ముమ్మరం చేయాల్సి న అవసరమున్న సమయ మిది. గుర్తించిన వారికి తగిన వైద్య చికిత్స అందుబా టులో ఉండేలా చూడా లి. ఏకీకృతసేవలను అందించాలి. సామాజి కంగా వివక్షకు గురవు తున్న వారికి మనోధై ర్యాన్ని కల్పిం చా ల్సిన అవసరం కూడా ఉంది. వారి తరఫున నిలబ డాల్సుంది. కుష్టు రోగులు ఏళ్ళ తరబడి పడిన బాధ, మానవత్వంపై మచ్చలా మిగిలిపోయింది. శారీరకపరిస్థితి కంటే సామాజి కంగా వ్యాధికి అనుబం ధమైన అనుమా నం ఆందో ళనకు ముఖ్యకా రణం. చికిత్సపై ఉన్న అజ్ఞానం వ్యాధిపై ఉన్న కల్పనలను రెట్టింపు చేశాయి. అవి వ్యాధిగ్రస్థు లను వెలివేయడానికి దారితీ శాయి.



> కుష్టు నిర్మూలనకు ఇదమిత్థమైన పద్ధతులు లేని రోజుల్లోనే గాంధీజీ ఆ రోగుల సంక్షేమంపై అపరిమితమైన శ్రద్ధ చూపారు. ఈ రోగులను ప్రత్యేక కాలనీల్లో ఉంచి, ఒంటరులను చేయడం పరిష్కారం కాదని గాంధీ భావించేవారు. 1945లో కస్తూర్బా కుష్టు నిలయం భవనాన్ని ప్రారంభించాలని ప్రొఫెసర్ జగదీశన్ విజ్ఞప్తి చేసినప్పుడు అందుకోసం వేరెవరినైనా పిలవాలనీ, ఆ భవనాన్ని మూసేయ డానికి నేను వస్తాననీ గాంధీజీ బదులిచ్చారట. కుష్టు వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక కాలనీలు పరిష్కారం కాదని ఈవిధంగా ఆయన స్పష్టంచేశారు. వారిని సమాజం నుంచి వెలివేయకుండా మరింత అభిమానం చూపాలనేది గాంధీజి దృక్కోణం.

ఈ పరిస్థితులు ఆ రోగులలో వ్యాకులతను పెం పొందింపజేశాయి. కుష్టుపై సామాజిక సవాళ్ళు అలాగే ఉండిపోయాయి. కుష్టు వ్యాధిగ్రస్థులపై వివక్షకు వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి ఈ దశలో ఒక తీర్మానాన్ని చేసింది. వ్యాధిగ్రస్థులను సామాజిక కార్యక్రమాలలో పాల్గొనకుండా నిరోధించేవారికి అడ్డుకట్ట వేసేలా చట్టాలను సవరించేందుకు నిర్ణయించింది. 2000 సంవత్సరానికి విధించుకున్న లక్ష్యాన్ని చేరుకున్న తరవాత కుష్టు వ్యాధి నిర్మూలన చర్యలను కొనసాగించడమే ప్రస్తుతం మనముందున్న అతి పెద్ద సవాలు. ప్రపంచంలో ప్రతి ఏడాది రెండు లక్షల 50వేల కొత్త కేసులు బయటపడుతున్నాయి. వీటిలో 60 శాతం మన దేశంలోనే ఉంటున్నాయి. వ్యాధిని గుర్తించడంలో ఆరోగ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి. చర్మంపై గాయాలు, స్పర్శ లో మార్పులు ఉన్న వారిని గుర్తించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న వారికీ, స్పెషలిస్ట్ సర్వీసులలో ఉన్న వారికీ వ్యాధిని గుర్తించడంలోనూ, అదుపులో ఉంచే అంశంలోనూ శిక్షణ ఇవ్వాలి. ప్రారంభ దశలోనే దీనిని గుర్తించేలా సమాజంలో అవగాహన పెంపొందించాలి. వ్యాధి వల్ల కలిగే భయాలను తగ్గించేలా చేయడం అత్యంత ప్రధానం. కుష్టును గుర్తించే పరీక్షలకు రోగులు వ్యతిరేకించకుండా ఉండేందుకు ఇది దోహదపడుతుంది. వ్యాధి ద్వారా సంక్రమించే అవకాశాల్ని నిరోధించడం, సమాజంలో పునరావాసం కల్పించడం ప్రస్తుత సవాళ్ళు. 2020నాటికి కుష్టు కారణంగా వైకల్యం కలిగేవారి సంఖ్యను మిలియన్‌కు ఒక్కరు మాత్రమే ఉండేలా చూసేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎక్స్‌పర్ట్ కమిటీ లక్ష్యాన్ని విధించింది. ఇది సాధించాలంటే వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించాలి. అప్పుడే వైకల్యాన్ని నిరోధించగలం. వ్యాధి నిర్మూలనకు బహుముఖమైన, సమైక్య కృషి అవసరం. వ్యాధి గుర్తింపు నూతన విధానాలనూ, కొత్త వ్యాక్సిన్లను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. ఈ సందర్భంగా దేశ ప్రజలంతా సమైక్యంగా ముందుకొచ్చి, కుష్టు సమగ్ర నిర్మూలనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గాంధీ మెమోరియల్ లెప్రసీ ఫౌండేషన్ తన కార్యక్రమాలలోనూ, ప్రయత్నాలలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కుష్టు వ్యాధిని ప్రపంచం నుంచి తరిమేసేందుకు అసాధారణమైన కృషి చేసిన వారిని గుర్తించాం. కుష్టు వ్యాధితో సతమతమయ్యే వారికి పునరావాస సేవలం దించిందిన ఒక సంస్థనూ గుర్తించాం. వారిని అంతర్జాతీయ గాంధీ అవార్డు 2017తో సత్కరిస్తున్నాం. ఇలాంటి వారి అనన్యమైన సేవలు కొనసాగాలి. వ్యాధి తగ్గిన వ్యక్తులకు అనంతర సేవలు కూడా కొనసాగాలి. ఇలా చేస్తేనే, కుష్టు వ్యాధి సమగ్ర నిర్మూలన లక్ష్యం సుసాధ్యమవుతుంది.

జైహింద్


కొత్తబాటలో కమల్...!

> నిన్నమొన్నటిదాకా ఆయన ఓ అందాల నటుడు. సకల కళా వల్లభన్.. ఆయనకు తెలియని కళ లేదు. భరత నాట్యం చేస్తారు. కూచిపూడిలో నర్తిస్తారు.. కథక్‌లో తాండవమా డతారు..కథానాయికలతో రొమాన్సూ చేస్తారు. ప్రేక్ష కుల్ని ఏడిపిస్తారు.. నవ్విస్తారు.. ఒక్క పదంలో చెప్పాలంటే కట్టిపడే స్తారు. ఆకలి రాజ్యమైనా.. వసంత కోకిలైనా.. సాగర సంగమ మైనా.. స్వాతిముత్యమైనా.. శుభప్రదమైనా ఆయన మాత్ర మే చేయగలిగిన పాత్రలు. యావద్భారతదేశాన్నీ ఆకట్టుకు న్న నటుడాయన. ఆయనే కమల్ హాసన్. ఇప్పుడాయన దృష్టి రాజకీయాలపై పడింది. కొరియోగ్రాఫర్‌గా సినీ జీవితాన్ని ప్రారంభించిన కమల్ నటుడయ్యారు.. నిర్మాతయ్యారు. అనూహ్య విజయాలు ఆయన జీవితంలో ఎలా సంభవిస్తున్నాయో రాజకీయమూ అలాగే ప్రవేశిం చింది.. రాజకీ యాల్లో ఆయన హిట్టవు తాడా.. ఫ్లాపవుతాడా అనే అంశాల ను ఓటర్లు నిర్ణయిస్తారు. రాజకీయాల్లోకి రావడానికి ఆయన అర్హతలేమిటి? బలాలేమిటి? బలహీనతలేమిటి?

మక్కల్ నీతి మైయ్యం.. కమల్ హాసన్ పార్టీ పేరు. ప్రజలందరికీ న్యాయ కేంద్రం.. దాని అర్థం. ఆర్య ద్రవిడులకు వ్యతిరేక సిద్ధాంతమే దాని పునాది. తమిళనాట రాజకీయా లను మేలి మలుపు తిప్పడమే తన ధ్యేయమని ప్రకటించు కుంటున్న కమల్ జన్మతః బ్రాహ్మణుడు. దేవుణ్ణి నమ్మనని చెబుతారు. ఒక్క ఏఐఏడీఎంకే నేతలను తప్ప అన్ని పార్టీల నేతలను ఆయన కలుసుకున్నారు. సినీ రంగంలో తన సమకా లికుడు రజనీ కాంత్‌తో కూడా సమావేశమయ్యారు. రజనీ మొగ్గు కాస్త బీజేపీ వైపు ఉన్నట్లు కనిపిస్తోంది. మనమిద్దరం కలిస్తే అద్భుతాలు సృష్టించవచ్చనేది కమల్ హాసన్ అంతరంగం. 48ఏళ్ళ వయసులోనే ఎంజీఆర్, జయలలిత తమిళనాడు ముఖ్యమంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. ముందునుంచి వారు రాజకీయాల్లో ఉండి.. ఆరితేరారు. కమల్ విషయానికి వస్తే ఆ వయసులో ఆయన సినీ రంగాన్ని ఏలుతున్నారు. దక్షిణాదిలో కమల్ తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు. ఆయన తొలి చిత్రం మలయాళం. తమిళ, కన్నడ, తెలుగు భాషలు ఆయనకు కొట్టినపిండి. హైస్కూ లుతోనే చదువును ఆపేసినా ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడతారు. తరచూ ఫ్రాన్స్, అమెరికాలను సందర్శిస్తూ ఉంటారు. ఈ పర్యటన వల్లనేమో ఆయన జీవన విధానంలో పాశ్చాత్య శైలి కనిపిస్తుంది. ఇప్పటిదాకా అనుభవించాం.. ఆనందంగా గడిపాం.. ఇప్పుడు రాజకీయాల్లో ప్రజా సేవ చేద్దామంటున్న కమల్ తాను అద్భుతాలను సృష్టించగలననే భావిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్టీ రామారావు మాదిరిగా దిగ్విజయకేతనం ఎగరేసే పరిస్థితులు ప్రస్తుతం కనిపించవు. ఆనాడంటే వెండితెర వేలుపు కళ్ళెదుట నిలిచేసరికి జనం మురిసిపోయారు. నీరాజనాలు పట్టారు. సింహాసనంపై కూర్చొబెట్టారు. ప్రస్తుతం తమిళ రాజకీయ వాతావరణంలో శూన్యత ఆవరించి ఉంది. ఓజోన్ పొరకు రంధ్రం పడి.. వేడిమి పుడమిని ఉడుకెత్తిస్తున్నట్లుగా అవినీతి తమిళ రాజకీయాలను కుతకుతలాడిస్తోంది. తమిళ ప్రజలు సరైన ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూస్తున్నారు. రజనీ కాంతా.. కమల్ హాసనా.. ఇద్దరూ కాదా.. ఇద్దరు కలిస్తేనే మార్పు సాధ్యమా.. అంతా గజిబిజి గందరగోళంగా ఉంది. ఒకవంక ఎప్పుడెప్పుడు అధికారం చేపడదామా

అనే తపన డీఎంకెలో కనిపిస్తోంది. అన్నా డీఎంకే శశికళ వర్గం నేత టిటివి దినకరన్ ఆర్కే నగర్ ఉప ఎన్నికల్లో గెలిచిన తరవాత మూడు నెలల తరవాత ఈ ప్రభుత్వముండదని చేసిన ప్రకటన బహుశా డీఎంకె తపనకు కారణమై ఉండొచ్చు. జయలలిత మరణానంతరం, ఏర్పడిన రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకు బీజేపీ కొంత ప్రయత్నించింది. అది ఆడిన నాటకంలో పన్నీర్ సెల్వం ఓ పావులా మారారు. తిరిగి ఉప ముఖ్యమంత్రయ్యారు. ఈ క్రమంలో అధికారపక్ష ఎమ్మెల్యేలకు గాలం వేయాలని డీఎంకే చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. రాజకీయాల్లోకి వచ్చేస్తున్నానంటూ అప్పటి కే రెండుమూడు సార్లు ఊరించిన తమిళ సూపర్‌స్టార్ రజనీ కాంత్ డిసెంబర్ 31న తాను వచ్చేస్తున్నాననంటూ స్పష్టం చేశారు. తదనంతరం కమల్ గొంతు సవరించుకుని రేసులో తానూ ఉన్నానని ప్రకటించారు.

రాజకీయాల్లో ఉండేవారికి అందరి ఓట్లూ అవసరం. నేను నాస్తికుడిని అని బల్లగుద్ది చెప్పుకున్నందున కమల్‌కు ఆ మేరకు ఆస్తికుల ఓట్లు పడతాయా అనేది సందేహమే. పైగా ఆయన తీసిన ఏ సినిమాలోనూ కమల్ నాస్తిక పాత్ర ధరించలేదు. అన్నీ దేవుడిని నమ్మే పాత్రలే. ఇలాంటి పాత్రలతో కమల్ ఆస్తికుల గుండెల్లో తనకంటూ ఓ ముద్ర వేసుకున్నారు. అది కాస్తా ఇప్పుడు చెరిగిపోయింది. వ్యక్తిగతంగా ఏ ఒక్కరికైనా సొంత అభిప్రాయాలుం డవచ్చు. వాటిని ఇంటికే పరిమితం చేయాలి. ప్రజా జీవితంలోకి ముఖ్యంగా ఓట్లతో ముడిపడి ఉన్న రాజకీయాల్లో వ్యక్తిగత విషయాల్ని వెల్లడించకూడదు. అది మైనస్ అవుతుంది. ద్రవిడియన్ పార్టీలు సైతం తమ వైఖరిని చెప్పుకున్నాయే తప్ప తాము నాస్తికులమని ఎన్నడూ బహిరంగంగా అనలేదు. రాజకీయాల్లో ఇది చాలా ముఖ్యం. పథకాలు.. ప్రయోజనాలు గురించి చెప్పడం మాని నేను నాస్తికుణ్ణి అనడం కమల్‌ను తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఎన్నికల పోరు ఆ విషయాన్ని తేలుస్తుంది. ఆ మాట అటుంచితే.. కమల్‌కు యూత్‌లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. అవినీతితో కుళ్ళిపోయిన తమిళనాడును సంస్కరిస్తానంటున్న ఆయన మాటలు ఓటర్ల మనసులోకి ఎక్కుతున్నట్లే కనిపిస్తోంది. రజనీ రంగంలోకి వస్తేగానీ కమల్ బలమెంతనేది తేలదు. రజనీ మాస్ హీరో. వ్యక్తిగతంగా క్రమశిక్షణ గల నటుడు. గెలవాలంటే యూత్ ఓట్లు మాత్రమే చాలవు. మాస్ ఓట్లూ అవసరం. అవి రజనీ దగ్గర పుష్కలంగా ఉన్నాయి. ఆయన రాజకీయాల్లోకి వస్తానన్నారు కానీ.. ఇంతవరకూ పార్టీని ప్రకటించలేదు. సిద్ధాంతం తెలియదు. కమల్-రజనీ ఆ తరువాత రెండుసార్లు సమావేశమయ్యారు. ఏం మాట్లాడుకున్నారన్నది రాజకోట రహస్యం. అందరికీ తెలుసు కానీ ఎవరికీ తెలియదంటారు. కమల్ సినిమాలలో పాత్రల మాదిరిగానే ఆయన వ్యక్తిగత జీవితమూ కనిపిస్తుంది. వాణి, సారిక, గౌతమిలను ఆయన పెళ్ళాడారు. సారికకు ఇద్దరు కుమార్తెలు.. శృతి, అక్షర. వ్యక్తిగత జీవితంలో విలువలు పాటించలేని వాడు రేపు ప్రజలకు ఏం విలువలు నేర్పుతారనే ప్రశ్న కూడా కమల్ విషయంలో ఉత్పన్నం కావచ్చు. రజనీ కాంత్ ఈ విషయంలో పూర్తి భిన్నం. ఆధ్యాత్మికత ఎక్కువ. హిమాలయాల్లో ఉండే గురువును చూసేందుకు ఆకస్మికంగా ఆయన వెళ్ళిపోతుం టారు. రాజకీయాల్లోకి వచ్చిన తరవాత కూడా ఆయన ఇదేమాదిరి చేస్తారేమోననే సందేహం అభిమానుల్లో లేకపోలేదు. కమల్ విషయంలో ఈ భయం లేదు. ఎందుకంటే తాను నాస్తికుడనని చెప్పేశారు కాబట్టి. ఈ విధంగా చెప్పడం వెనుక రజనీని టార్గెట్ చేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది.



రాజకీయ పార్టీని పెడుతున్నానని ప్రకటించిన తరవాత ఆయన ప్రతి అడుగూ ఆచితూచి వేస్తున్నారు. అవినీతి పార్టీగా ముద్రపడిన అన్నా డీఎంకే మినహా అన్ని పార్టీల నేతలనూ కలవడం..భారత మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం స్మారక మందిరాన్ని సందర్శించడం ద్వారా తానేమిటో ప్రజలకు సంకేతాలు పంపారు.

నేనిక నుంచి సినిమా నటుణ్ణి కాదు.. మీ ఇంట్లో దీపాన్ని అని ప్రకటించి, అందరి ఇళ్ళలో తాను వెలుగులు నింపుతానని చెప్పారు.

మంచి తమిళనాడు నా లక్ష్యమని అబ్దుల్ కలాం చెప్పిన మాటలను ఉద్ఘాటించారు. తాను మంచి కోసం మాత్రమే పాటుప డతానని ఈ సందర్భంగా కుండబ ద్దలు కొట్టారు. పేదలను ఇక్కట్ల పాలుచేసే ధనికుల పాలిట యముడిలా మారిన నాయకుడులా కమల్ తొలి రోజు వ్యవహరించారు. అవినీతి పాలిట సింహస్వ ప్నంలా మెలిగే భారతీయుడిన వుతానని ఆయన ప్రసంగాలు చెబుతున్నాయి.

కమల్ దూకుడులో తమిళులకు ఒక భవిష్యత్ రాజకీయ శక్తి కనిపిస్తోంది. డీఎంకే, ఏఐఏ డీఎంకే పార్టీలతో వారు విసిగిపోయినట్లు కనిపిస్తోంది. 1983లో ఆంధ్రులు మార్పు కోసం ఎన్టీఆర్ వైపు చూసినట్లు.. ఇప్పుడు తమిళులు కమల్ హసన్ వైపు చూసే అవకాశముంది. ఆధ్యాత్మిక రాజకీయాలను నడుపుతానన్న రజనీకాంత్‌తో ఆయన ఇప్పుడే కాకున్నా.. ఎప్పటికైనా పొత్తు కుదుర్చుకునే అవకాశముంది. కులాలు, వర్గాలు, పార్టీలు, హామీల వారీగా చీలికపీలికలైపోయిన ఓటర్లు కమల్-రజనీ కలిస్తే వారికే ఓటేయవచ్చు. ఫలితంగా కొత్త ప్రభుత్వం కొలువుదీరవచ్చు. ప్రస్తుత అన్నాడీఎంకే ప్రభుత్వం ఎన్నాళ్ళుంటుందో తెలియని పరిస్థితి. బహుశా 2019 సాధారణ ఎన్నికల నాటికి తమిళనాడును అందుకు సిద్ధం చేసేలా బీజేపీ పావులు కదిపితే కమల్ లక్ష్యం నెరవేరే రోజు ఎంతో దూరంలో లేనట్లే.

నరుడి బతుకు నటన.. ఈశ్వరుడి తలపు ఘటన.. ఆ రెంటి నట్టనడుమ నీకెందుకింత తపన... అంటూ సాగరసంగమం సినిమాలో కమల్ నర్తించిన పాట ఈ సందర్భంగా విశ్లేషించుకోవచ్చు. సరిగ్గా ఇదే కూడలిలో కమల్ రాజకీయ జీవితం నిలిచి ఉంది. చెన్నై నుంచి వెలువడే ఓ తమిళ పత్రిక ఎడిటర్ ముత్తుకుమార్.. అభిప్రాయం ప్రకారం కమల్ ముఖ్యమంత్రయ్యే అవకాశాలు చాలా ఉన్నాయి. ఎందుకంటే.. ఆయన సినిమాల్ని విడిచిపెట్టేశాడు. ఓ పక్కన వామపక్ష భావజాలాన్ని పుష్కలంగా ఒంటబట్టించుకున్నారు.

పినరాయి విజయన్‌తో ఆయనకు సత్సంబంధాలున్నాయి. కేజ్రీవాల్ ఎటూ ఉండనే ఉన్నాడు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కమల్‌కు శుభాశీస్సులను అందజేశారు. కమల్ రాజకీయ అడుగులను తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తనయుడూ, ఐటీ శాఖ మంత్రీ అయిన కె. తారకరామారావు ఆహ్వానించారు. పరోక్షంగా కమల్‌కు కాంగ్రెస్ మద్దతు కూడా ఉంటుంది. శత్రువుకు, శత్రువు మిత్రుడనే నానుడిని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవచ్చు. తను బాగుపడకున్నా..పక్కవారిని పాడు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది. ప్రస్తుతం దాని ప్రత్యర్థి బీజేపీని దెబ్బ కొట్టేందుకు రకరకాల శస్త్రాస్త్రాలను సమకూర్చుకుంటున్న హస్తం.. కమల్ పార్టీ ఆరు చేతుల గుర్తులో ఒక చేయి అవుతుందా అనేది కాలం నిర్ణయిస్తుంది.

కమల్ చేసిన ప్రకటనలలో అతి ముఖ్యమైనది దక్షిణాది అంతా కలిసి, ఉత్తరాదిపై పోరాటానికి సిద్ధం కావాలనే పిలుపు. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలలో ముగ్గురు ముఖ్యమంత్రులు ఆయనను స్వాగతించినందున తమ లక్ష్యాల సాధనకు ఒక బృందంగా ఏర్పడినా ఆశ్చర్యం లేదు. ఆ బృందానికి ఎవరు నేతృత్వం వహిస్తారనేది ప్రశ్న. 65 ఏళ్ళ కమల్ హాసన్‌లో చురుకెక్కువ. రాజకీయానుభవం తక్కువ. రజనీలో ఆధ్యాత్మికత పాలు ఎక్కువ. ఆయన మాత్రం దక్షిణాదంటూ ఎలాంటి పిలుపూ ఇవ్వలేదు. ఎవరు రాజకీయాల్లోకి వచ్చినా.. అధికారమే అంతిమ లక్ష్యం. దాన్ని చేరుకోవడానికి ఎంతటి ఎత్తులైనా వేస్తారు. ఆఎత్తులు ఫలిస్తే నాయకుడవుతారు. మరి కమల్ రాజకీయాల్లో నాయగన్ అవుతారా?

♦ సుబ్రహ్మణ్యం వివిఎస్ కూచిమంచి

నిస్వార్థయోధుడు అయ్యదేవర



రేపు వర్ధంతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్‌గా (1956-62) శాసనసభను సమర్థవంతంగా నడుపుతూ కీర్తి గడించారు. అయ్యదేవర కాళేశ్వరరావు జనవరి 22, 1881లో కృష్ణా జిల్లా నందిగామలో జన్మించారు. జాతీయోద్యమంలో పాల్గొన్న వారిలో అయ్యదేవర ప్రముఖులు. స్వాతంత్ర్య సంగ్రామంలో భాగంగా స్వదేశీ ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం తదితర అనేక ఆందోళనలతోపాటు, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం కూడా ఆయన అవిరళంగా కృషి చేశారు. రాజమండ్రి, తిరుచునాపల్లి, కడలూరు, వెల్లూరు, గంగపూరు, తదితర జైళ్ళలో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1922 - 47 మధ్యకాలంలో స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా అనేక ఉద్యమాలు నిర్వహించినందుకు, బ్రిటిష్‌వారి ఆగ్రహానికి గురై అనేకమార్లు ఆయన జైలు శిక్ష అనుభవించారు. చైర్మన్, విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ (1925-30) ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభ సభ్యునిగా (1937 - 39, 1946 - 51) మధ్యకాలంలో రెండుసార్లు ఎన్నికయ్యారు. స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని తనయావత్తు జీవితాన్ని ధారపోసిన నిస్వార్థ నాయకుడు ఆయన మహాత్మాగాంధీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూలు విజయవాడ వచ్చిన సందర్భంలో, వారు అయ్యదేవర ఇంటనే ఆతిథ్యం పొందేవారు. 1948లో హైదరాబాద్ రాష్ట్రం ఇండియన్ యూనియన్‌లో విలీనం కావడానికి అయ్యదేవర చేసిన కృషి కూడా ఉంది. వేదాంతం -రాజకీయాలపై ఆయన అనేక రచనలు చేశారు. ఆయన రాసిన నా జీవిత కథను

ఆనాటి ఆంధ్రోద్యమం యొక్క ప్రతిబింబంగా అభివర్ణించవచ్చు. 1920, 1923, 1930 లలో జైలు శిక్ష అనుభవిస్తూ చైనా జాతీయోద్యమ చరిత్ర, ఈజిప్టు చరిత్ర, ఫ్రెంచి విప్లవ చరిత్ర, అమెరికా సంయుక్త రాష్ట్రాల చరిత్ర రాశారు. గొప్ప కర్మ యోగి గ్రంథాలయోద్యమంలో, విజ్ఞాన చంద్రిక మండలి ఏర్పాటులో ఆయన ప్రముఖ పాత్ర వహించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్ సభ్యునిగా, నేషనల్ ఎడ్యుకేషన్ కమిటీ ప్రెసిడెంట్ (విజయవాడ) ప్రముఖ సంఘసంస్కర్తగా హిందీ భాషాభివృద్ధి సంఘ ఉపాధ్యక్షునిగా, హరిజన సేవకుడిగా ఎనలేని సేవలు అందించారు. గాంధీజీ పిలుపుమేరకు లక్షలాది రూపాయలు ఆర్జించే తన న్యాయవాద వృత్తిని వదులుకుని స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని తనయావత్తు జీవితాన్ని ధారపోసినారు. భారత స్వాతంత్ర్య పోరాటంతోపాటు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు సైతం అహర్నిశలు అవిరళ కృషి చేసిన అయ్యదేవర కాళేశ్వరరావు గొప్ప దేశభక్తుడు, సంఘ సంస్కర్త.

♦ కుమారస్వామి
9963720669

దేశమంతటా 24 గంటల కరెంట్..!



(మొదటిపేజీ తరువాయి)

సరఫరా వల్ల వర్క్ ప్రోగ్రెస్ పెరగిందన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకూ వ్యవసాయరంగానికి విద్యుత్ డిమాండ్ అధికంగా ఉందన్నారు. శుక్రవారం 9,996మెగావాట్ల పీక్ డిమాండ్ ఉన్న విద్యుత్ సరఫరా శనివారం 10,002 మెగావాట్లకు పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధిక రికార్ట్ అని వెల్లడించారు.

ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ 10,700 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశామన్నారు. అయినప్పటికీ రాష్ట్రంలో విద్యుత్ సరఫరా డీమాండ్ 11,500 మెగావాట్లకు తగ్గట్టుగా సరఫరా వ్యవస్థను పటిష్టపరిచామన్నారు. రాష్ట్రంలో 23లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, ప్రతినెల ఇవి లక్షదాకా పెరుగుతూ వస్తున్నాయన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి విద్యుత సరఫరాలో 2,700 మెగావాట్ల లోటు ఉండేదన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఆరు నెలల్లో విద్యుత్ సరఫరాను చక్కదిద్దాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. సీఎం ఇచ్చిన స్వేచ్ఛతో ఆరు నెలల్లోపే పరిస్థితిని గాడిలో పెట్టామన్నారు. 2017 నవంబర్ నాటికి రాష్ట్రంలో విద్యుత్ కోత అనే మాటే లేకుండా చేశామన్నారు. విద్యుత్ వ్యవస్థ పటిష్టతకు రూ.12,136కోట్లు ఖర్చు చేశామన్నారు. సోలార్ విద్యుత్ రంగంలో వికేంద్రీకరణ విధానం చేపట్టి 3,200 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయగలుగుతున్నామన్నారు. అదనంగా మరికొన్ని సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచామన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ కూడా అవార్డు ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ సోలార్ విధానంపై దేశమంతటా చర్చ జరుగుతోందన్నారు. 24గంటల విద్యుత్ సరఫరా ద్వారా ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్స్ 50శాతం తగ్గినట్టు తెలిపారు. ఆర్ఇసి ద్వారా పొందిన రుణాలకు వడ్డీని 12నుంచి 9.65 శాతానికి తగ్గించుకున్నట్టు తెలిపారు. గతేడాది ప్రభుత్వం డిస్కంలకు రూ.15,000 కోట్లు సబ్సిడీగా అందచేసిందన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకూ రూ.7000కోట్లు సబ్సిడీ కింద ఇచ్చినట్టు తెలిపారు. పవర్ ప్రాజెక్ట్ కింద 11వేల కోట్ల రూపాయల విలువ మేరకు విద్యుత్ కొనుగోలు చేశామన్నారు. ఏపీకి చెందిన ఉద్యోగుల సమస్యను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. రాష్ట్రంలో రెండు విద్యుత్ పంపిణీ సంస్థలు ఆర్థికంగా పటిష్టంగానే ఉన్నాయని సీఎండీ రఘుమారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్పీడీసీఎల్ సీఎండీ గోపాల్ రావు, డైరెక్టర్లు శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, మీర్ కమాలుద్దీన్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గూగుల్ బంపరాఫర్

(మొదటిపేజీ తరువాయి)





అక్షరాల రూ. 8 కోట్లు సంపాదిస్తున్నాడు. గూగుల్ కంపెనీకి తన్మయ్ కు ఏడాదికి ఇంత పెద్దమొత్తంలో జీతం చెల్లిస్తోంది. సాఫ్ట్ వేర్ డెవలపర్ అయిన తన్మయ్ బక్షి తండ్రి 2004లో కుటుంబంతో సహా కెనడాకు వలసవెళ్లాడు. సరిగ్గా ఏడాది తర్వాత తన్మయ్ పుట్టాడు. పుట్టిన రెండేళ్ల ప్రాయం నుంచే కంప్యూటర్ పై చిత్ర, విచిత్ర గేమ్స్ ఆడటం నేర్చు కున్నాడు. ప్రస్తుతం కెనడాలో ఉంటున్న తన్మయ్ భక్షి, చిన్నప్పటి నుంచి కంప్యూటర్‌నే ఆటవస్తువుగా మార్చుకుని.. ఐదేళ్ల వయసులోనే కంప్యూటర్ కోడింగ్ భాషలో మెలకు వలు నేర్చుకున్నాడు. తన ఆలోచనలకు పదు నుపెంచి ప్రపంచంలోనే అతి పిన్న వయస్సుఉన్న ఐబీఎం వాట్సన్ ప్రోగ్రామర్ గా ఎదిగిపోయాడు. 9 ఏళ్ల వయసులోనే ఐఓఎస్ యాప్ ను అభివృద్ధి చేసిన తన్మయ్ ఓ యూట్యూబ్ ఛానల్ ను ప్రారం భించి కంప్యూటర్ టీచర్ గా మారిపోయాడు. తన్మయ్ టీచెస్ పేరుతో ఛానల్ ను నడుపుతున్న బక్షి.. గత ఆరేళ్లుగా ప్రోగ్రామింగ్,అల్గ రిథమ్, కంప్యూటింగ్, మ్యాథ్స్, సైన్స్, ఐబీఎన్ వాట్సన్ టెక్నాలజీ లను తన వీడియో ద్వారా పాఠాలు చెబుతున్నాడు. తన్మయ్ ఛానల్ కు 22వేల మంది సబ్ స్క్రైబర్లు న్నారు.ఇప్పటి వరకు 144 వీడియో లను అప్ లోడ్ చేసి కంప్యూటర్ గురుగా పేరు సంపా దించాడు. ప్రస్తుతం దూరవిద్య ద్వారా 9 వ తరగతి చదువుతున్న తన్మయ్ టెక్ కాన్ఫరెన్స్ ల ద్వారా అపార జ్ఞానాన్ని సము పార్జించుకుని నలుగురికి పంచు తానంటున్నాడు. ఇప్పటికే ఓ బుక్ రాసి అందరి మన్ననలు పొందిన తన్మయ్... భవిష్యత్ లో మరిన్ని పుస్తకాలను రచించి కోడింగ్, కంప్యూటింగ్ పై ప్రజల్లో అవగహన పెంచుతానని చెబుతున్నాడు. ఖాళీ సమయంలో టేబుల్ టెన్నిస్ ఆడటం ఇష్టపడే తన్మయ్ ఎప్పుడూ ఏదో ఒక కొత్త విషయాన్ని తెలుసుకునేందుకు ఇష్టపడతాడు. తన్మయ్ డెవలప్ చేసిన యాప్స్ ద్వారా గూగుల్ - ఐబీఎం సంయుక్తంగా తయారు చేస్తున్న ఎన్నో అప్లికేషన్లకు ఉపయోగపడుతున్నాయి. అందుకే ఈ బుడతడికి ఏడాదికి రూ. 8 కోట్ల జీతం ఇస్తున్నారు.

ఈ-పరిపాలనపై నగరంలో
రేపు జాతీయ సదస్సు

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : హైదరాబాద్ మహానగరం మరో జాతీయ సదస్సుకు వేదిక కానుంది. ఇప్పటికే ఐటి, మినరల్, బయో ఏషియా జాతీయ, అంతర్జాతీయ సదస్సులను నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26,27 తేదీలలో ఈ - పరిపాలన 21వ జాతీయ సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించనుంది . భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించనున్నట్లు కేంద్ర పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ (డిఎఆర్‌పిజి)సంయుక్త కార్యదర్శి వసుధా మిశ్రా వెల్లడించారు. శనివారం సచివాలయంలో సీనియర్ ఐఎఎస్ అధికారి శాలినీమిశ్రాతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 26 న జరిగే ప్రారంభోత్సవ సదస్సుకు కేంద్ర శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక విజ్ఞానం, భూశాస్త్రాల శఆక సహాయ మంత్రి వై సుజనా చౌదరి అధ్యక్షత వహిస్తారని, రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కె తారకరామారావు ముఖ్య అతిథిగా హాజరవుతారని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషీ విశిష్ట అతిథిగా హాజరవుతారని వసుధామిశ్రా పేర్కొన్నారు. డిఎఆర్‌పిజి శాఖ కార్యదర్శి కెవి ఇయాపెన్, యుఐడిఎఐ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి అజయ్ భూషణ్ పాండే, కేంద్ర సమాచార,విజ్ఞానశాఖ కార్యదర్శి అజయ్ ప్రకాష్ సహానీ ముఖ్య వక్తలుగా హాజరవుతారని చెప్పారు. అభివృద్ధిని వేగవంతం చేయడం ఈ సదస్సులో ప్రధాన ఇతివృత్తంగా ఉంటుందని, ప్రారంభోత్సవం రోజు మూడు సర్వసభ్య సమావేశాలు, ఈ - పరిపాలన ను అజ మాయిషీ చేయడం, ఈ - పరిపాలన సార్వత్రీకరణ, ఈ - పరిపాలన పద్ధతులు, పద్ధతులు,ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు

గిఫ్ట్ ప్యాక్‌లో బాంబ్

(మొదటిపేజీ తరువాయి)

వరుడితో పాటు అతని బామ్మ కూడా మృతిచెందింది. వధువు తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.ఫిబ్రవరి 21న జరిగిన వివాహ రిసెప్షన్‌లో గుర్తుతెలియని వ్యక్తి నూతన దంపతులకు పెళ్లి కానుకగా ఒక పార్సిల్ ఇచ్చాడు. దాన్ని శుక్రవారం వారు ఇంట్లో తెరిచారు. తెరిచిన వెంటనే అది పేలింది. దీంతో అక్కడ ఉన్న వరుడు, వధువు, వారి బామ్మ తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. వరుడు, అతడి బామ్మ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. తీవ్రంగా గాయపడిన వధువు బుర్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుగున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పతాన్‌గఢ్ సబ్ డివిజనల్ పోలీసు అధికారి సెసాదేవ బరిహా తెలిపారు. అయితే పోలీసులు ఆ గిఫ్ట్ ఇచ్చిన వ్యక్తిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

పసిబిడ్డతో భర్త అంత్యక్రియలకు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పేందుకు తన ఐదు రోజుల బిడ్డను తీసుకుని మిలిటరీ యూనిఫారంలో వచ్చారు. బిడ్డను ఎత్తుకొని ఆమె మార్చ్‌లో పాల్గొని.. తన భర్తకు నివాళులర్పించారు. బిడ్డను ఎత్తుకొని వెళ్తున్న ఆమె ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ దృశ్యాలను చూసిన నెటిజన్లు మేజర్ డోగ్రాకు సెల్యూట్ చేస్తున్నారు.

మౌనం వీడని పురుషోత్తంరెడ్డి


● ఏసీబీ అధికారుల ప్రశ్నలకు జవాబులు లేవు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : అక్రమాస్తులు కూడబెట్టిన కేసులో ప్రస్తుతం ఎసిబి కస్టడీ విచారణను ఎదుర్కొంటున్న హెచ్‌ఎండిఎ అధికారి పురుషోత్తం రెడ్డి రెండవ రోజు కూడా మౌనాన్ని వీడలేదు. దాడులలో స్వాధీనం చేసుకున్న నగలు, వాటికి సంబంధించిన రసీదులు, కూతురు పెళ్ళి సిడిలలో గుర్తించిన నగల వివరాలు, కొనుగోళ్ళపై అధికారులు సంధించిన ప్రశ్నలకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదని తెలిసింది. కూతురు వివాహాన్ని ఘనంగా నిర్వహించిన పురుషోత్తంరెడ్డి కోట్ల విలువ చేసే బంగారు ఆభరణాలను కానుకలుగా ఇచ్చారన్న విషయాన్ని అధికారులు గుర్తించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో డైమండ్ నెక్లెస్‌ను కొనుగోలు చేసినట్లున్న రసీదులపై స్పష్టత తీసుకునేందుకు ఎసిబి అధికారులు ఎన్ని కోణాలలో ప్రశ్నించినప్పటికీ ఫలితం లేదని తెలిసింది. విచారణ మొదటి రోజు కొన్ని విషయాలపై కొంత మేర స్పందించినప్పటికీ రెండవ రోజు ఏమాత్రం సహకరించలేదని అధికారులు అంటున్నారు. ఆదివారం విచారణలో ఏ మాత్రం పురోగతి లేకపోతే కోర్టుకు వివరించి మరిన్ని రోజులు కస్టడీకి కోరాలని అధికారులు భావిస్తున్నారు. వాస్తవానికి పురుషోత్తంరెడ్డి కస్టడీ గడువు మరో నాలుగు రోజులున్నప్పటికీ సేకరించాల్సిన సమా చారం చాలా ఉండటంతో వ్యూహాత్మకంగా వ్యవ హరిస్తే తప్ప పురోగతి సాధించలేమని అధికారులు అంటున్నారు.

పాత కేసును పరిశీలిస్తున్న అధికారులు

పురుషోత్తంరెడ్డిపై గతంలోనూ ఎసిబి కేసు నమోదు చేసింది. అయితే ఆ కేసు తర్వాత మూసివేశారు. ప్రస్తుతం పురుషోత్తంరెడ్డి సహాయ నిరాకరణ చేస్తుండటంతో పాటు కేసును తిరగదోడి అందులోని అంశాలను కూడా ప్రశ్నించాలని అధికారులు భావిస్తున్నారు. కేసు మూసివేతకు కారణాలేమిటన్న అంశాలను కూడా పరిశీలిస్తున్నారు.

● కాంగ్రెస్ చాయ్ పే చర్చ



బెంగళూరుః విజయపురాలో ఓ టీస్టాల్ వద్ద కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఇతర నేతలతో కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీ చర్చా కార్యక్రమం.

ఆఫ్రికాలో తెరాస ఎన్ఆర్ఐ శాఖ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆఫ్రికా ఖండంలో టిఆర్ఎస్ ఎన్ఆర్ఐ శాఖను జాంబియా దేశంలో ఎన్ఆర్ఐ టిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ మహేష్ బిగాల ప్రారంభించారు. జాంబియాలో స్థిరపడ్డ తెలంగాణ యువకులకు కండువాలు కప్పి టిఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. జాంబియా టిఆర్ఎస్ తాత్కాలిక కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్ కుందూరు, మహేందర్, రాహుల్ కంచర్ల, అరవింద్ ఆంటోని పిట్టా తదితరులను ఎన్నుకున్నారు.

స్త్రీస్వేచ్ఛపై వైజాగ్‌లో మీటింగ్

జీఎస్టీ వెబ్ సిరీస్ కేసులో ఉక్కిరి బిక్కిరవుతున్న వర్మ తాజాగా మరో సంచలనానికి తెరలేపుతున్నారు. సోషల్ మీడియా అకౌంట్స్‌లో స్త్రీ స్వేచ్ఛ గురించి, భావజాల స్వేచ్ఛ గురించి మార్చి 8న బహిరంగ మీటింగ్‌కు పిలుపునిచ్చారు.

FORM-C
NOTIFICATION

(Under Section 11 of the Act where 10A Exemption is given)
(See rule 6/12)

Government of Telangana
Revenue (LA) Department

Collector, Khammam file No.G1/804/2018 Date: 24-02-2018
RDO/LAO KMM File No.C1/236/2018. Date: 24 -02-2018

Whereas it appears to the Government of Telangana/Collector that a total of **Acs. 15.30 ¼ Gts.** of land is required in Venkatapuram Village of Mudigonda Mandal, KHAMMAM District for public purpose, namely for NHAI-PIU-Kodada - to Khammam-365A.

Therefore it is notified that for the above said project in Venkatapuram Village of Mudigonda Mandal, KHAMMAM District land measuring, more or less **Acs. 15.30 ¼ Gts.** of standard measurement, whose detail description is as following, is proposed for acquisition:

Village: Venkatapuram				Mandal: Mudigonda		District: KHAMMAM	
Sl. No	Survey No. as per SSDR	Type of Title	Type of Land	Area under Acquisition (Ac. Gts)	Name and Address of Person interested	Boundaries	Structures /Trees /Etc., if any
1	54/అ	patta	Dry	0.29	Samineni Rathamma W/o Nagaiah	N : 54/1 S : 59/2 E : 54/2p W : 60/2	Nil
2	54/అ	patta	Dry	0.33½	Koti Anantha ramulu S/o Narsaiah	N : 54/1 S : 54/3 E : 55/2 W : 54/2p	Toddy - 6 pipe line
3	55/అ	patta	Dry	0.02	Koti Sudarshan S/o Narsaiah	N : 55/2p S: 55/1 E : ... W : 54/2	Pipe line
4	55/అ	patta	Dry	1.25	Nelavelli Uma Rani W/o Koteswar Rao	N: 53, 56/2 S : 55/1 E : 57/2 W : 54/2	Pipe line
5	56/అ	patta	Dry	0.29 ½	Ainala Rama Rao S/o Venkata Narsaiah	N:56/1, 56/2p S : 55/2 E : 57/2 W :	Nil
6	56అ2	patta	Dry	0.02	Koti Shanker Rao S/o Babu Rao	N : 56/1 S :56/2p E : 57/2 W :	Nil
7	57/అ1	patta	Dry	1.08	Rayala Srinivasa Rao S/o Pedda Kotaiah	N : 57/3 S : 57/1 E : 57/2p W : 55/2, 56/2	Subabul
8	57/అ 2/2	patta	Dry	0.02	Rayala Srinivasa Rao S/o Pedda Kotaiah	N : 57/3 S : 57/1 E : 57/2p W : 55/2, 56/2	Nil
9	57ఇ	patta	Dry	1.00	Ravoori Atchamma W/o Venkateswarlu	N : 57/3 S : 57/1 E : 57/2p W : 57/2p	Subabul
10	57/అ	patta	Dry	1.03 ¾	Ravoori Krishna Rao S/o Venkateswarlu	N : 57/3 S : 57/1 E: VB of mudigonda W:57/2p	Subabul
11	59/అ	patta	Dry	0.14 ½	Rayala Lokendra W/o Venkateswarlu	N : 54/2 S : 59/1 E : .... W : 60/2	Subabul
12	73ఉ3	patta	Dry	0.14	Kandula Bhasker Rao S/o Venkaiah	N:75/3/2p S : VB of Gokinepalli E : 75/3/1 W:75/3/2p	Nil
13	75/ఇ1	patta	Dry	0.05½	Kandula Venkateswarlu S/o Kanakaiah	N :75/2/2 S:75/3/2p E:75/3/1 W:75/3/2p	Nil
14	75/అ1	patta	Dry	0.23	Tulluri Koteswar Rao S/o Veeraiah	N:73, 74/2 S:75/2/2 E :75/1/1 W:75/1/2p	Nil
15	73/అ	patta	Dry	0.14 ½	Tulluri Koteswar Rao S/o Veeraiah	N:73/p S:75/1/2 E : 74/2 W : 73/p	Nil
16	73/అ	patta	Dry	0.14	Koti Poorna chander Rao S/o Rajaiah	N : 72 S : 73/p E : 74/2 W :73/p	Nil
17	74ఉ	patta	Dry	0.06 ½	Tulluri Koteswar Rao S/o Veeraiah	N :74/2p S :75/1/2 E : 74/1 W : 73	Nil
18	74అ1	patta	Dry	0.08	Koti Poorna chander Rao S/o Rajaiah	N :70/2 S : 74/2p E : 74/1 W : 73	Nil
19	70/అ	patta	Dry	0.02½	Koti Poorna chander Rao S/o Rajaiah	N :70/2p S : 74/2 E : 70/1 W : 73	Nil
20	70అ1	patta	Dry	0.10 ½	Koti Adinarayana S/o Lakshamaiah	N :71/2 S : 70/2p E : 70/1 W : 73/72	Nil
21	72/1	patta	Dry	0.06	Koti Adinarayana S/o Lakshamaiah	N : 72/p S: 73 E : 71/2 W : 72/p	Nil
22	72/1	patta	Dry	0.03 ½	Om Manipadma Granites Prop:Koti Adinarayana S/o Lakshamaiah	N : 61/2 S : 72 /p E : 71/2 W : 72/p	Nil
23	76/ఉ1	patta	Dry	0.03 ¼	Kandula Srinivasa Rao S/o Venkaiah	N :76/3/2p S : VB of Gokinepalli E :76/3/2p W :76/3/1	Nil
24	76/ఇ1	patta	Dry	0.01 ¼	Charugundla Udaya lakshmi W/o Ramesh	N :76/2/2 S:76/3/2p E:76/3/2p W :76/3/1	Nil
25	76/అ1	patta	Dry	0.03 ¼	Samineni Madhuri W/o Bhavani Prasad	N:76/1/2p S: 76/2/2 E:76/1/2p W :76/1/	Nil
26	76అ1	patta	Dry	0.03 ¼	Kandula Balachander Atchaiah	N :77/2 S:76/1/2p E:76/1/2p W :76/1/1	Nil
27	77/1అ1	patta	Dry	0.09	Nagasai Granites Prop : Desireddy Kesava Reddy S/o Raghavareddy	N:77/2p S :76/1/2 E : 77/2p W : 77/1	Nil
28	77/1అ2	patta	Dry	0.03	Bejawada Ravi S/o Appa Rao	N : 79/2 S : 77/2p E : 77/2p W : 77/1	Nil
29	79ఇ1/1	patta	Dry	0.01 ½	Gadipathi Laxmi narayana S/o Mallaiah	N :78/2 S : 77/2 E : 79/2p W : 79/1	Nil
30	78/అ1	patta	Dry	0.03	Gadipathi Laxminarayana S/o Mallaiah	N :78/2p S :77/2 E : 78/2p W : 78/1	Nil
31	78/అ	patta	Dry	0.04 ½	Gadipathi Rajani W/o Paparao	N :79/3 S : 78/2p E : 78/2p W : 78/1	Nil
32	79ఇ/2	patta	Dry	0.04	Gudipathi Venkata Ramarao S/o Mallaiah	N :79/1 S : 78/2 E : 79/2p W : 79/1	Nil
33	71/అ1	patta	Dry	0.12 ¼	Koti Adinarayana S/o Lakshamaiah	N :71/2p S :70/2 E : 71/1 W : 72	Guva Trees
34	71/అ2	patta	Dry	0.09	Om Manipadma Granites Prop:Koti Adinarayana S/o Lakshamaiah	N : 71/2 S :71/2p E : 71/1 W : 72	Nil
35	62	patta	Dry	0.15	Thatha Laxmi W/o Hanumaiah	N :60/2 S : ..... E : ..... W : 91/2	Pipe line
36	61/అ	patta	Dry	1.10 ½	Rayala Venkateswarlu S/o Ramanadam	N :61/2p S:71/2, 72 E : 61/3 W :61/2p	Nil
37	61అ	patta	Dry	0.28 ¼	Rayala Kotaiah S/o Tirapaiah	N : 60/2 S : 61/2p E : 62/2 W : 61/1	Nil
38	60ఇ	patta	Dry	0.21	Rayala Kotaiah S/o Tirapaiah	N : 60/2p S :61/2, 62/2 E : 60/3 W : 60/1	Nil
39	60ఇ2/2	patta	Dry	0.36 ¼	Vakadani Bharathi W/o Radhakrishna	N :60/2p S : 60/3 E : 59/2 W : 60/1	Nil
40	60అ1/1	patta	Dry	0.05 ¼	Rayala Pedakotaiah S/o Sangaiah	N : 60/1 S :60/2p E : 542 W :	Jamail
	Total			15.30¼			

This notification is made under the provisions of Section-11(1) of The Right to Fair Compensation and Transparency in Land acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (Central Act No.30/2013), as amended by the Right to Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Telangana Amendment) Act, 2016 (Act No.21 of 2017) to all whom it may concern.

A plan of the land may be inspected in the office of the District Collector & Land Acquisition Officer & Revenue Divisional Officer, Khammam on any working day during the working hours. The Government of Telangana / Collector-cum-Appropriate Government are pleased to authorize Officer Land Acquisition Officer & Revenue Divisional Officer, Khammam and his staff to enter upon and survey land, take levels of any land, dig or bore into the sub-soil & do all other acts required for the proper execution of their work as provided and specified in section-12 of the said Act.

Under section 11(4) of the Act, no person shall make any transaction or cause any transaction of land i.e. sale/purchase, etc., or create any encumbrances on such land from the date of publication of such notification without prior approval of the Collector.

Objections to the acquisition if any, and claims from all the persons interested/affected for settlement by negotiation of the compensation, may be filed by the person interested in the land within 60 (sixty days) from the date of publication of this notification as provided under section 15 of the Act before District Collector./Authorized officer

Sd/-
Land Acquisition Officer & Revenue Divisional Officer Khammam

Sd/-
Joint Collector Khammam


Sd/-
District Collector Khammam



భారతీయ రిఫైనరీలపై సౌదీ సంస్థ గురి



న్యూఢిల్లీ: ప్రపంచ దిగ్గజ చమురు సంస్థ సౌదీకి చెందిన అరంకో భారతీయ చమురు శుద్ధి సంస్థలపై దృష్టి సారించింది. ఇండియన్ రిఫైనరీల్లో వాటాలు కొనుగోలు చేయడం, ప్రాజెక్టుల విస్తరణ చేపట్టడం గురించి అరంకో వ్యూహరచన చేస్తున్నది. ఈ విషయాన్ని సౌదీ అరేబియా చమురు శాఖ మంత్రి ఖలీద్ అల్-ఫాలిహ్ ధ్రువీకరించారు. ఇప్పటికే మహారాష్ట్రలోని వెస్ట్‌కోస్ట్ రిఫైనరీ సంస్థలో 1.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుందని తెలుస్తోంది. యేటా 60 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుంది. ఇదే క్రమంలో మరికొన్ని రిఫైనరీల్లో వాటాల కొనుగోలుకు సంప్రదింపులు జరుగుతున్నాయి. ఇరాక్ తర్వాత సౌదీ అరేబియాయే ఇండియాకు అతిపెద్ద చమురు ఎగుమతి దేశంగా ఉంది.



ట్రంప్ టవర్‌కు.. ప్రైవేట్ జెట్ సేవలు

ముంబై: ట్రంప్ టవర్.. దేశ ఆర్థిక రాజధాని నగరం ముంబైకి ప్రత్యేక ఆకర్షణ కానుంది. సముద్ర మట్టానికి 800 అడుగుల ఎత్తులో, 78 అంతస్తులతో నిర్మితం అవుతోంది. విలాసవంతమైన, ఖరీదైన ప్రాంతం వర్లీలో 7 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. మరో ఏడాదిలోగా నివాసితులకు అందుబాటులోకి వస్తుందని అంచనా. ఈ అల్ట్రా లగ్జరీ ట్రంప్ టవరన్ నిర్మాణ బాధ్యతలను ముంబైకి చెందిన లోధా గ్రూపు చేపట్టింది. దీని ఇంటీరియర్ డిజైన్‌ను హిర్చ్ బెండర్ అసోసియేటెడ్ రూపొందించింది. ఆధునిక హంగులు, లగ్జరీ సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్న ఈ టవర్‌లో, నివాసితులకు ప్రైవేటు జెట్ సేవలు కూడా అందు బాటులోకి తెస్తున్నారు. ఈ విధమైన సేవలు అందించడం దేశంలో ఇదే తొలిసారి కావడం విశేషం. జెట్‌సేవలపై పూర్తిస్థాయి వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. అత్యున్నత నిర్మాణ విలువలతో ట్రంప్ టవర్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని చెప్పేందుకు గర్వపడుతున్నామని నిర్మాణ సంస్థ తెలిపింది. లగ్జరీ రియల్ ఎస్టేట్‌కు ముంబై అత్యంత అనుకూలమైన ప్రదేశమని జూనియర్ ట్రంప్ కితాబిచ్చారు. బంగారు తాపడంతో మిరుమిట్లు గొలిపే, ఈ ఆకాశ హర్మ్యంలో విశాలమైన పార్కు ఉంటుంది. దీంతోపాటు స్పా, ప్రైవేటు పూల్, లాంజ్, జిమ్నాజియం, సెంట్రల్ ఎయిర్ కండిషన్, పై అంతస్తుల్లో పెంట్ హౌజ్ ఉంటాయి. మొత్తం 400 ఫ్లాట్లు ఇందులో ఉంటాయి. మూడు పడకల ఫ్లాట్ ఖరీదు 9 కోట్ల రూపాయల నుంచి ప్రారంభం అవుతుంది. అదేవిధంగా, నాలుగు పడకల ఫ్లాట్ ఖరీదు రూ. 12 కోట్లుగా ప్రకటించారు. దీని నిర్మాణం 2014లో ప్రారంభమైంది. ఏడాదిలోగా నిరాణ పనులు పూర్తవుతాయి.


'ఆర్బీఐ గవర్నర్ రాజీనామా చేయాల్సిందే'

చెన్నై: పంజాబ్ నేషనల్ బ్యాంకును నిండా ముంచేసి విదేశాలకు చెక్కేసిన నీరవ్ మోడీ వ్యవహారంలో భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్ ఉర్జిత్ పటేల్ రాజీనామా చేయాలని బ్యాంకు ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తోంది. రూ.11 వేల కోట్ల మేర పంజాబ్ నేషనల్ బ్యాంకును ముంచేసినట్టు నీరవ్ మోదీపై ఆరోపణలున్నాయి. ఈ కుంభకోణానికి ఉర్జిత్ పటేల్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) జనరల్ సెక్రటరీ సీహెచ్ వెంకటాచలం డిమాండ్ చేశారు.

బ్యాంకుల ఆడిటింగ్‌లో

దశలవారీ తనిఖీలు

పీఎన్‌బీ కుంభకోణానికి పర్యవేక్షణ లోపమే కారణం



- ఏడేళ్లుగా మోసం జరుగుతున్నా గుర్తించలేక పోయారు
- దోషులపై చర్యలకు కఠిన చట్టాలు
- మొండి బకాయిల్లో ఉద్దేశ్యపూర్వక ఎగవేతలే అధికం
- ఇలాంటి తప్పులకు నేతలు బాధ్యులు కావాల్సివస్తోంది : అరుణ్ జైట్లీ

న్యూఢిల్లీ: పంజాబ్ నేషనల్ బ్యాంకులో చోటుచేసుకున్న భారీ కుంభకోణానికి నియంత్రణ వ్యవస్థలు, ఆడిటర్ల నిర్లక్ష్యమే కారణమని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీ చెప్పారు. అక్రమార్కులను కఠినంగా శిక్షించేందుకు అవసరమైతే చట్టాన్ని మరింత పకడ్బందీ చేస్తామని అన్నారు. కుంభకోణంపై వారం రోజుల్లో జైట్లీ స్పందించడం ఇది రెండవసారి. బ్యాంకుల్లో ఆడిటింగ్‌లో సహజ ప్రక్రియ స్థానంలో బహుళ ఆడిటింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా ఇలాంటి తప్పులను ప్రాథమిక దశలోనే గుర్తించొచ్చు. బ్యాంకు కార్యకలాపాల విభాగాల్లో అనైతిక చర్యలే కుంభకోణాలకు కారణం అవుతున్నాయి. ఏడేళ్లుగా ఎగవేత చర్య నిరాటంకంగా కొనసాగుతున్నా, చిన్నపాటి హెచ్చరిక కూడా బ్యాంకు నుంచి రాకపోవడం విచారకరం. అంతేకాదు, ఈ వ్యవహారాన్ని ఉన్నత అధికారుల దృష్టికిరాకపోవడం, ఏం జరుగుతున్నదో తెలుసుకునే స్థితిలో వారు లేకపోవడం బాధాకరం. అందుచేత ఇప్పుడున్న ఆడిటింగ్ వ్యవస్థ స్థానంలో బహుళ గణింపు వ్యవస్థ ఉండాలి' అని జైట్లీ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా నీరవ్ మోడీ లేదా పంజాబ్ బ్యాంకు పేరును గానీ ఆయన ప్రస్తావించక పోవడం విశేషం. కుంభకోణంలో ఎక్కడ ఏం జరిగింది? ఎవరి పాత్ర ఏమిటి? అన్నది దర్యాప్తులో తెలుస్తుందన్నారు. బ్యాంకు ఆడిటింగ్‌లో నియంత్రకాల పనితీరు చాలా కీలకం. నియమ నిబంధనల రూపకల్పనలో వాటిదే తుదినిర్ణయం. ఎక్కడ ఏం జరుగున్నదో పరిశీలించే మూడో కన్ను తెరిచివుంచేది కూడా నియంత్రణ సంస్థలే. దురదృష్టవశాత్తు భారతీ వ్యవస్థలో, నియంత్రకాలకు బదులు, రాజకీయ నాయకులే బాధ్యత వహించాల్సి వస్తున్నది అని జైట్లీ వ్యాఖ్యానించారు. అవకతవకలు వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతు న్నాయి. నిబంధనలు కఠినం చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తున్నాయి. దోషులపై చట్టప్రకారం గరిష్ట చర్యలు చేపడతాం. అవసరమైతే అక్రమార్కుల ఆచూకీని గుర్తించేందుకు చట్టానికి పదును పెడతాం. నైతిక విలువలతో కూడిన వ్యవహారాల ప్రాధాన్యాన్ని భారతీయ వ్యాపారులు గుర్తించాలి. ఆ దిశగా అలవాట్లను పెంపొం దించుకోవాలి. తప్పుడు చర్య అనంతర పరిణామాలు కమర్షి యల్, సివిల్ చర్యలకే పరి మితం కావన్న విష యాన్ని ఉల్లంఘనులు తప్పకుండా గుర్తించుకోవాలి. దివాళ- బ్యాంకు రప్టసీకోడ్ ప్రాథమిక నిబంధనల ద్వారా, రుణదాత-రుణగ్రహీత మధ్య అనైతిక సంబంధంలో ఉద్దేశ పూర్వక ఎగవేతకు ముగింపు పలకాలి. ఎగవేత దారుల నుంచి సొమ్మును తిరిగి రాబట్టే ప్రక్రియలో భాగంగా, చేపట్టే ఆస్తుల అమ్మకాలు పారదర్శకంగా, హేతుబద్ధంగా ఉంటా యి. నైతిక విలువల అంశం ఇండియాలో ప్రధాన సమస్యగా ఉంది. ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించే ముందు, వ్యాపారులు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి అని జెట్లీ హితవు పలికారు. బ్యాంకుల్లో పేరుకు పోతున్న నిరర్ధక ఆస్తులు, మొండి బకాయిలపై మాట్లాడుతూ, వాణిజ్య నిర్వహణ నష్టాల కంటే, ఎగవేత దారుల రుణాలే మొండి బకాయిల్లో సింహభాగం ఉన్నాయి. ఒక వైపు సులభతర వ్యాపారానికి సంస్కరణలు చేస్తున్నా, మోసపూరిత వ్యక్తుల కారణంగా ఆర్థిక వ్యవస్థపై మాయని మచ్చలు ఏర్పడుతున్నాయని జైట్లీ ఆవేదన వ్యక్తంచేశారు. పీఎన్‌పీ కుంభకోణంపై నాలుగు రోజుల కిందట మొదటిసారి స్పందించినపుడు, ఇలాంటి మోసపూరిత చర్యలు పునరావృతం కాకుండా దర్యాప్తు సంస్థలు, అందుబాటులో ఉన్న అదనపు వ్యవస్థను పూర్తిస్థాయిలో ఉపయోగించాలని సూచించారు.

స్విఫ్ట్-సీబీఎస్ అనుసంధానం

ముంబై: పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణం నేపథ్యంలో, బ్యాంకులు కొత్త ప్రతిపాదన చేశాయి. సొసైటీ ఫర్ వరల్డ్‌వైడ్ ఇంటర్నల్ ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్స్ (స్విఫ్ట్)ను కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్‌తో అనుసంధానం చేయాలని బ్యాంకర్ల సంఘం సూచిస్తోంది. తక్షణమే స్విఫ్ట్ - సీబీఎస్ లింకింగ్ చేపట్టాల్సిన అవసరం ఉందని ఇండియన్ బ్యాంకర్స్ అసోసియేషన్ (ఐబీఏ) చైర్‌పర్సన్ ఉషా అనంతసుబ్రమణియన్ పేర్కొన్నారు. వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ, మెహుల్ చోక్సి తప్పుడు పత్రాలతో బ్యాంకుకు వేల కోట్లు టోపీ పెట్టడంతో, లోపాల నియంత్రణ చర్యలపై అటు ఆర్బీఐ, ఇటు బ్యాంకర్ల అసోసియేషన్ దృష్టిసారించింది. ఈ క్రమంలో ఐబీఏ విలువైన సూచనలు చేసింది. పీఎస్‌యూ రుణదాతల పుస్తకంలో లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ రికార్డు కాలేదు. అందువల్ల ఏళ్లు గడుస్తున్నా తప్పును గుర్తించ లేకపోయారని ఈ సందర్భంగా సుబ్రమణియన్ చెప్పారు. స్విఫ్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దుర్వినియోగాన్ని నియంత్రించేందుకు 2016 నుంచి ఆర్బీఐ మూడు సార్లు హెచ్చరికలు చేసిందని ఆమె గుర్తుచేశారు. సుబ్రమణియన్ ప్రసుత్తం అలహాబాద్ బ్యాంకుకు సీఈవోగా వ్యవహరిస్తున్నారు.



మోడీ అంటే అభిమానం

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై ఉబర్ సీఈవో దారా ఖోస్రోషాహి ప్రశంసలు కురిపించారు. తన అభిమాన పారిశ్రామికవేత్త మోడీ అంటూ కొనియాడారు. ఆయనలోని పారిశ్రామిక నైపుణ్యాలు తనను ఆకట్టుకున్నాయని, అంకితభావం, ప్రగతిశీల ఆర్థిక సంస్కరణలు అద్భుతమని కితాబిచ్చారు. కొత్త తరం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తున్న తీరు బాగుంది. 2025 నాటికి ఇండియాను ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తయారు చేయాలన్న దిశగా చేపడుతున్న చర్యలు బాగున్నాయి. అంతర్జాతీయ కోణంలో ఇండియాకు ఆయన మార్గదర్శకం చేస్తున్నారు. ప్రగతిశీల సంస్కరణలను ప్రోత్సహిస్తున్నారు. సానుకూల ధోరణిలో ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్తున్నారు. పారిశ్రామిక వేత్తకు నైపుణ్యమే కొలమానం.. ఈ కోణంలోనే ఉబర్‌ను ముందుకు నడిపిస్తాను. వారం రోజుల భారత పర్యటన పట్ల సంతృప్తి వ్యక్తంచేశాడు. షేరింగ్ రైడింగ్, ఆహారం డెలివరీ వ్యాపారాల్లో రాణిస్తామని భవిష్యత్ లక్ష్యాలను వివరించారు.

మరో వంద బ్రాంచీలు

ESAF ALL FINANCE BANK

చెన్నై: కేరళకు చెందిన ఈఎస్ఏఎఫ్ బ్యాంక్ దేశవ్యాప్తంగా 100 శాఖలను ప్రారం భించనుంది. విస్తరణ ప్రణాళికలో భాగంగా మార్చి నాటికి ఈ ప్రక్రియను పూర్తిచేయాలని సంకల్పించింది. ప్రస్తుతం బ్యాంకు వాణిజ్య సామర్థ్యం ఆరు వేల కోట్లకు చేరిందని ఈఎస్ఏఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో కే పాల్ థామస్ వెల్లడిం చారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపునకు మొత్తం వ్యాపారం 9వేల కోట్లను చేరుతుందని చెప్పారు. దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 388 బ్రాంచీలను కలిగివుంది. ఇటీవల కాలంలో తమిళ నాడులో నాలుగవ శాఖను ప్రారంభించింది. ఆర్బీఐ నుంచి బ్యాంకింగ్ కార్యకలాపాల అనుమతులు సాధించిన పది కంపెనీలలో ఈఎస్ఏఎఫ్ ఒకటని థామస్ వివరించారు.

విశాఖ సదస్సులో 77 ఒప్పందాలు

- పెట్టుబడుల విలువ రూ. 31546 కోట్లు
- రూ. 7వేల కోట్లతో ఎలక్ట్రికల్ వాహనాల తయారీ పరిశ్రమ
- రూ. 4వేల కోట్లతో భావనపాడులో గ్రీన్‌ఫీల్డ్ ఫోర్టు
- రూ. 1500 కోట్లతో కన్వెన్షన్
- 98,291 మందికి ఉపాధి



విశాఖపట్నం, ప్రభన్యూస్ బ్యూరో: విశాఖలో శనివారం ప్రారంభమైన అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు 2018లో పలు సంస్థలు ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. తొలిరోజు మొత్తం 77 ఒప్పం దాలు చేసుకోగా, వాటి పెట్టుబ డుల విలువ రూ. 31,546 కోట్లు. వీటి ద్వారా 98,291 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఆటోమోటివ్ రంగంలో 14, టూరిజంలో 56, పరిశ్రమల రంగంలో నాలుగు, మార్క్యాలో 3 ఒప్పందాలు చేసుకోవడం జరిగింది. ఎస్ఎల్ గ్రూప్, మహేంద్ర హాలిడేష్ అండ్ రిసార్ట్స్ ఇండియా, ఐసినావల్ ఆర్కిటెక్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ వంటి ప్రముఖ సంస్థలు ఒప్పందాలు చేసుకున్న వాటిలో ఉన్నాయి. పర్యాటక రంగంలో గోల్డ్ షిప్ ఎడోబ్ సంస్థ రూ.రెండువేల కోట్లతో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు ఎంవోయూ చేసుకోగా మౌలిక వసతుల రంగంలో ఆదాని పోర్ట్స్ అండ్ సెజ్‌లిమిటెడ్ భావనపాడులో రూ.4వేలు కోట్లు పెట్టుబడులతో గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణానికి ఎంవోయూ కుదిరింది. ఇదే రంగంలో లూలూ షాపింగ్ మాల్ ప్రయివేట్ లిమిటెడ్ రూ.1500 కోట్లతో విశాఖలో కన్వెన్షన్స్ నిర్మాణానికి ఎంవోయూ కుదుర్చుకోగా , ఆటోమోటివ్ సెక్టార్‌లో రూ.2650 కోట్లు పెట్టుబడులతో ఎలక్ట్రికల్ మొబిలిటి, సోలార్ పవర్‌జనరేషన్, ఆటో కాంపొనెంట్స్ యూనిట్లు ఏర్పాటుకు జెబిఎమ్ గ్రూపు ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.1020 కోట్లు పెట్టుబడులతో అల్యూమినియం అలాయ్‌వీల్స్ తయారీ యూనిట్ ఏర్పాటుకు సినర్జీ కాస్టింగ్స్ ఎంవోయూ కుదు ర్చుకుంది. రూ.7వేల కోట్ల పెట్టుబడులతో ఎలక్ట్రికల్ వాహనాల తయారీ పరిశ్రమ నెలకొల్పేందుకు మిత్రా మొబిలిటి ఎంవోయూ కుదుర్చుకోవడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సమక్షంలో ఆయా సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, సంబంధిత మంత్రులు ఈ ఒప్పందాలు మార్చుకునే ప్రక్రియలో పాల్గొన్నారు.

ఏప్రిల్ 1 నుంచి ఈ-వే బిల్లులు



న్యూఢిల్లీ: జీఎస్టీ చట్టం ప్రకారం అంతర్రాష్ట్ర వస్తు రవాణాలో ఈ-వే బిల్లులు అనివార్యం కానున్నాయి. ఏప్రిల్ 1 నుంచి రవాణా యాజమాన్యం తప్పనిసరిగా ఈ- వేబిల్లుల ద్వారానే వస్తువుల రవాణా చేపట్టాలని రాష్ట్రాల ఆర్థిక మంత్రుల బృందం (జీవోఎం) స్పష్టంచేసింది. ఈ మేరకు జీవోఎం అధ్యక్షుడు, బీహార్ డిప్యూటీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ మోడి శనివారం వెల్లడించారు. 50 వేల రూపాయలు ఆపై విలువ కలిగిన సరకు రవాణాకు ఈ - వే బిల్లులను దశలవారీగా ప్రవేశ పెడుతున్నామని, కొద్దికాలం తర్వాత దీని పర్యవసానాలను సమీక్షిస్తామని చెప్పారు. గతేడాది జులై 1 నుంచే వస్తు సేవల పన్ను అమల్లోకి వచ్చినప్పటికీ, సాంకేతిక నెట్‌వర్క్ సిద్ధం కానందున ఈ - వే బిల్లుల అంశాన్ని వాయిదా వేయడం జరిగింది. తర్వాత ఫిబ్రవరి 1 నుంచి ఆచరణలోకి తీసుకు రావాలని భావించినా, సాంకేతిక కారణాలతో మళ్లీ బ్రేక్ పడింది. కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలో, మార్చి 10న జరగనున్న జీఎస్టీ కౌన్సెల్ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్యానల్ పరిశీలించి, ఆమోదం తెలుపుతుందని సుశీల్ మోడీ చెప్పారు. ఈ-వే బిల్లు అమల్లోకి వచ్చినా, జీఎస్టీఆర్-3 కొంతకాలం పాటు కొనసాగుతుందన్నారు. పన్ను ఎగవేతను తాజా ప్రక్రియతో నియంత్రించ వచ్చు. తద్వారా ఆర్థిక వ్యవస్థకు 15-20 శాతం రెవెన్యూ వసూళ్లు పెరుగుతాయి. ఈ-వే బిల్లును ఒక్క ఎస్ఎంఎస్ తో పునరుద్ధరించుకోవడం లేదా రద్దు చేసుకోవడం వీలవుతుంది. ఈ - వేబిల్లు జారీ అయిన తర్వాత, బిల్లుకు సంబంధించిన విశిష్ట సంఖ్య పంపిణీదారుకు, సరకు గ్రహీత, రవాణాదారుకు క్షణాల్లో చేరుతుంది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 7.28 కోట్ల రిటర్నులు దాఖలయ్యాయి. ఈయేడాది ప్రారంభం నుంచి 56.71 లక్షల రిటర్నులు వచ్చాయి.

ఈ-వేబిల్లుల కార్యాచరణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని జీఎస్టీఎన్ సీఈవో ప్రకాశ్ కుమార్ చెప్పారు. అదనపు లోడ్‌ను అనుమతించేలా మౌలిక వ్యవస్థను పునరుద్ధరించామని అన్నారు. ప్రతినిత్యం 26-50 లక్షల ఈ-వేబిల్లులు జారీచేసేందుకు వీలుగా వ్యవస్థ సిద్ధం చేశామన్నారు. ఇప్పటి దాకా ఈ పోర్టల్‌లో 9 లక్షల మంది వ్యాపారులు తమ వివరాలను నమోదు చేసుకున్నారు. అదే సమయంలో 8500 మంది ట్రాన్స్‌పోర్టు యాజమాన్యాలు రిజిస్టర్ చేసుకున్నాయి.

పారదర్శక ఆడిటింగ్‌కు ఐసీఎస్ఐ కొత్త ప్రమాణాలు



కోల్‌కతా: కొత్తగా రంగంలోకి వచ్చిన కంపెనీ సెక్రటరీల కోసం నూతన ఆడిటింగ్ ప్రమాణాలు సిద్ధం చేసినట్లు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) అధ్యక్షుడు మకరానంద్ లెలె చెప్పారు. వీటికి సంబంధించి త్వరలో నాలుగు ఆడిటింగ్ ప్రమాణాలను ప్రకటిస్తామని అన్నారు. ప్రస్తుత విధానాలను మెరుగుపరుస్తూ, నూతన కంపెనీల చట్టం పాలన అవసరాలను చేరుకునే విధంగా నూతన ప్రమాణాలు రూపొందించామని అన్నారు. లిస్టెడ్ కంపెనీలు ఈ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాల్సిందేనని తెలిపారు. నాలుగు ప్రమాణాల్లో రెండింటిని ఆయా బోర్డు సమావేశాలు, సాధారణ సమావేశాల్లో కంపెనీ సెక్రటరీలు విధిగా పాటించాల్సి ఉందన్నారు. సంస్థల స్వతంత్ర డెరెక్టర్ల నియామకంలోనూ కొత్త నిబంధనలు వర్తిస్తాయని, వీటి అమలులో ఐసీఎస్ఐ సహాయకారిగా వ్యవహరిస్తుందని చెప్పారు. పాలనా వితరణ కోడ్‌తో, పారదర్శకత, వివరాల బహిర్గతం లక్ష్యాలతో తొమ్మిది మార్గదర్శక విధానాలు, ఉన్నాయన్నారు. వీటితోపాటు, ముడుపుల నియంత్రణ కోడ్‌ను రూపొందించామని, కార్పొరేట్ సెక్టార్ దీనిని స్వచ్ఛందంగా అందిపుచ్చుకోవాలని లెలె సూచించారు.

శాంసంగ్ ధరలు లీక్!



ముంబై :ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీదారు శాంసంగ్ తన నూతన స్మార్ట్‌ఫోన్లు 'గెలాక్సీ ఎస్9, ఎస్9 ప్లస్'లను రేపు విడుదల చేయనున్న విషయం విదితమే. బార్సిలోనాలో జరగనున్న మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ) 2018 ప్రదర్శనలో శాంసంగ్ వాటిని విడుదల చేయనుంది. అయితే ఈ ఫోన్లకు చెందిన ఫీచర్లు, ధర నెట్‌లో ప్రస్తుతం లీకయ్యాయి. వాటి ప్రకారం గెలాక్సీ ఎస్9 ధర రూ.67,125 వరకు ఉండవచ్చని తెలుస్తుంది. ఇక గెలాక్సీ ఎస్9 ప్లస్ ధర రూ.79,560 వరకు ఉంటుం దని సమాచారం. ఈ ఫోన్లు భారత్‌లో ప్రత్యేకంగా ఫ్లిప్‌కార్ట్ సైట్‌లో మొదట లభ్యం కానున్నాయి. ఇప్పటికే వీటి విడుదల తేదీలను ఫ్లిప్‌కార్ట్ తమ సైట్‌లో తెలియజేస్తున్నది. ఇక వీటిల్లో ఫీచర్లు ఇలా ఉండనున్నట్లు తెలిసింది.

గెలాక్సీ ఎస్9, ఎస్9 ప్లస్ లీకైన ఫీచర్లు...

గెలాక్సీ ఎస్9 ఫోన్‌లో 5.8 ఇంచ్ క్వాడ్ హెచ్‌డీ ప్లస్ సూపర్ అమోలెడ్ ఇన్ఫినిటీ డిస్‌ప్లే, 2960 ఇం 1440 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్, గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్షన్, ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 845 ప్రాసెసర్/శాంసంగ్ ఎగ్జినోస్ 9 సిరీస్ 9810 ప్రాసెసర్, 4 జీబీ ర్యామ్, 64 జీబీ స్టోరేజ్, ఆండ్రాయిడ్ 8.0 ఓరియో, 12 మెగాపిక్సల్ బ్యాక్ కెమెరా, 8 మెగాపిక్సల్ సెల్ఫీ కెమెరా, ఐపీ 68 వాటర్, డస్ట్ రెసిస్టెన్స్, బారో మీటర్, ఫింగర్‌ప్రింట్ సెన్సార్, హార్ట్ రేట్ సెన్సార్, ఐరిస్ స్కానర్, ప్రెషర్ సెన్సార్, 4జీ వీవోఎల్‌టీఈ, డ్యుయల్ బ్యాండ్ వైఫై, బ్లూటూత్ 5.0, ఎన్ఎఫ్‌సీ, 3000 ఎంఏహెచ్ బ్యాటరీ, ఫాస్ట్ చార్జింగ్, వైర్‌లెస్ చార్జింగ్ ఫీచర్లు ఉండనున్నట్లు సమాచారం. గెలాక్సీ ఎస్9 ప్లస్ ఫోన్‌లో 6.2 ఇంచ్ క్వాడ్ హెచ్‌డీ ప్లస్ సూపర్ అమోలెడ్ ఇన్ఫినిటీ డిస్‌ప్లే, 2960 ఇం 1440 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్, గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్షన్, ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 845 ప్రాసెసర్/శాంసంగ్ ఎగ్జినోస్ 9 సిరీస్ 9810 ప్రాసెసర్, 6 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజ్, ఆండ్రాయిడ్ 8.0 ఓరియో, 12 మెగాపిక్సల్ డ్యుయల్ బ్యాక్ కెమెరాలు, 8 మెగాపిక్సల్ సెల్ఫీ కెమెరా, ఐపీ 68 వాటర్, డస్ట్ రెసిస్టెన్స్, బారో మీటర్, ఫింగర్‌ప్రింట్ సెన్సార్, హార్ట్ రేట్ సెన్సార్, ఐరిస్ స్కానర్, ప్రెషర్ సెన్సార్, 4జీ వీవోఎల్‌టీఈ, డ్యుయల్ బ్యాండ్ వైఫై, బ్లూటూత్ 5.0, ఎన్ఎఫ్‌సీ, 3500 ఎంఏహెచ్ బ్యాటరీ, ఫాస్ట్ చార్జింగ్, వైర్‌లెస్ చార్జింగ్ ఫీచర్లు ఉండనున్నట్లు సమాచారం.



న్యూఢిల్లీ: ఐరాస యంగ్ చేంజ్ మేకర్స్ సదస్సులో అభివాదం చేస్తున్న కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో

ఐఓఎస్ ఎడ్జ్ బ్రౌజర్‌కు 3డీ టచ్

న్యూఢిల్లీ: సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ తన ఐఓఎస్ ఎడ్జ్ బ్రౌజర్ యాప్‌లో పలు కొత్త ఫీచర్లను యూజర్లకు అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌లో ప్రస్తుతం యూజర్లకు 3డీ టచ్ ఫీచర్ లభిస్తున్నది. దీంతోపాటు ఈ యాప్‌లో ఇతర ఫీచర్లు కూడా లభిస్తున్నాయి. అవేమిటంటే... బ్రౌజర్‌లో కొత్త ట్యాబ్ ఓపెన్ చేస్తే అందులో కనిపించే న్యూస్ ఫీడ్ పేజెస్‌ను నిర్దిష్టమైన ప్రదేశంలో సెట్ చేసుకోవచ్చు. దీంతోపాటు సదరు న్యూస్ ఫీడ్‌లో ఉండే వెబ్‌సైట్లలో కనిపించే కంటెంట్‌ను కస్టమైజ్ కూడా చేసుకోవచ్చు. ఏదైనా లింక్‌పై లాంగ్ ప్రెస్ చేస్తే న్యూ ట్యాబ్‌లో అది ఓపెన్ అయ్యే విధంగా ఏర్పాటు చేశారు.

ఇతర యాప్స్ నుంచి ఎడ్జ్ బ్రౌజర్‌కు లింక్స్‌ను సులభంగా షేర్ చేసుకునే వీలు కల్పించారు. ఇక ఔట్‌లుక్ యాప్‌లో ఉండే లింక్స్ ఎడ్జ్ బ్రౌజర్‌లో ఓపెన్ అయ్యేలా సెట్ చేసుకోవచ్చు. ఈ ఫీచర్లన్నింటినీ పొందాలంటే ఐఓఎస్ యూజర్లు తమ డివైస్‌లలో ఉన్న ఎడ్జ్ బ్రౌజర్ యాప్‌ను కొత్త వెర్షన్‌కు అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కొత్త వెర్షన్ ఎడ్జ్ బ్రౌజర్ యాప్ ప్రస్తుతం యూజర్లకు యాపిల్ యాప్ స్టోర్‌లో లభిస్తున్నది.

పబ్లిక్ ఇష్యూకు సర్వేశ్వర్ ఫుడ్స్

శ్రీనగర్: జమ్ముకు చెందిన ఆహారశుద్ధి కంపెనీ త్వరలో క్యాపిటల్ మార్కెట్‌లోకి అడు గు పెట్టబోతున్నది. 64లక్షల షేర్లను జారీ చేసేం దుకు సెబీ ఆమోదం తీసుకున్నట్లు సర్వేశ్వర్ ఫుడ్స్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. కాగా, జమ్ము కాశ్మీర్ బ్యాంక్ తర్వాత ఈ రాష్ట్రం నుంచి లిస్టింగ్‌కు వస్తున్న రెండవ కంపెనీ ఇదే. బ్రాండెడ్, అన్ బ్రాండెడ్ బాస్మతి, ఇతర రకాల బియ్యాన్ని శుద్ధిచేసి, మార్కెటింగ్ చేసే కంపెనీగా సర్వేశ్వర్ ఫుడ్స్ గుర్తింపు పొందింది. 10 రూపాయల ముఖ విలువతో మొత్తం 64, 67, 200 ఈక్విటీ షేర్లను జారీచేస్తుంది. ఒక్కో షేరు విలువ రూ. 83-85 మధ్య ఉంటుందని కంపెనీ ఎండీ రోహిత్ గుప్తా చెప్పారు. జాతీయ స్టాక్ ఎక్స్చేంజీలో సర్వేశ్వర ఫుడ్స్ లిమిటెడ్ చిన్న మధ్య తరహా సంస్థ జాబితాలో ఉంటుందని అన్నారు. నిర్వహణ మూలధన సమకూర్పు కోసమే పబ్లిక్ ఇష్యూకు వస్తున్నామని తెలి పారు.

మాజీ సైనికుల సమస్యలకు పరిష్కారం

● రాష్ట్ర హోం మంత్రి నాయిని హామీ



హైదరాబాద్, ఆంధ్రప్రభ : దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేసిన పారా మిలిటరీ, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ,ఎస్ఎస్బీ, అస్సాం రైఫిల్స్ సైనికుల సేవలు మరువలేనివని రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహా రెడ్డి అన్నారు. శనివారం సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంట్‌లో నిర్వహించిన పారా మిలిటరీ, మాజీ సైనిక ఉద్యోగులు వారి కుటుంబసభ్యులకు చెందిన భారీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. రిటైర్డ్ అయిన పారా మిలిటరీ, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్బీ, మాజీ సైనిక ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సెంట్రల్ ఆర్మీ ఫోర్స్, మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం విజ్ఞప్తులపై మంత్రి సానుకూలంగా స్పందించారు. సంఘం చేసిన విజ్ఞప్తులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని నాయిని హామీ ఇచ్చారు.

అంతకు ముందు సంఘం జాతీయ కార్యదర్శి తుమ్మల రాజేష్ కుమార్ మాట్లాడుతూ మాజీ జవాన్లకు విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలలో రిజర్వేషన్లు అమలు చేయాలనీ, అన్ని జిల్లా కేంద్రాలలో రిటైర్డ్ పారా మిలిటరీ సిబ్బందికి ఉచిత వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో హోంమంత్రికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర సచివాలయంలో సైనిక బోర్డ్ కార్యాలయం మాదిరిగా రిటైర్డ్ పారామిలిటరీ సిబ్బందికి వారి సేవా నిమిత్తం కార్యాలయం ఏర్పాటు చేయాలనీ, కేంద్ర ప్రభుత్వం రిటైర్డ్ పారామిలిటరీ సిబ్బంది కోసం జారీ చేసిన జీ.ఓ.లను అమలు చేయాలని, ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని కేటాయించాలని ప్రొఫెషనల్ టాక్స్, ఇంటి పన్ను రద్దు చేయాలని కోరారు. వీటిపై స్పందించిన నాయిని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న జీ.ఓ.లను ప్రభుత్వం దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్.పి.ఎఫ్ అదనపు డీజీ పంకజ్ కుమార్, సీఐఎస్ఎఫ్ ఐజీ జగ్బీర్ సింగ్ ఎస్డీ పాండే, ఆర్.పి.ఎఫ్ డీఐజీ తదితరులు ప్రసంగించారు. జాతీయ అధ్యక్షులు అహమ్మద్ అలీ, జాతీయ అదనపు కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులు జి.వి.రామకృష్ణ, రాష్ట్రకార్యదర్శి కే.సి సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై నిలదీసిన ఈశ్వరీబాయి

సమాజ శ్రేయస్సుకు చిత్తశుద్ధితో పనిచేసిన వ్యక్తులను గౌరవించటం మనందరి బాధ్యత అని రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఈశ్వరీబాయి 27వ వర్ధంతి సందర్భంగా మారేడుపల్లిలో ఉన్న ఆమె విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈశ్వరీబాయి శాసనసభ్యురాలిగా ప్రజల సమస్యలపై ప్రభుత్వాలను నిలదీశారని హోంమంత్రి కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో ధైర్యంగా పాల్గొన్నారని, ఎమర్జెన్సీ కాలంలో తనను జైలుకు పంపినప్పుడు పెరోల్‌పై విడిపించినట్లు గుర్తు చేసుకున్నారు. 1960లలోనే స్వయంగా కారు నడిపిన మహిళ అని ప్రశంసించారు. ప్రజలు.. ముఖ్యంగా దళితులకు సంక్షేమానికి పాటుపడినట్లు తెలిపారు. వేరే మహిళలు ఈశ్వరీబాయిని స్ఫూర్తిగా, ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మంత్రి పదవులను తిరస్కరించిన నిస్వార్థపరురాలన్నారు. మురికివాడలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశా రన్నారు. బహుభాషా కోవిదులన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు, శాసనసభ్యులు డాక్టర్ జె.గీతారెడ్డి, బి.వెంకటేశ్వరరావు, బాలనాగం, గెడ్డం ఝాన్సీ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడుల పండుగ

● విశాఖపట్టణంలో ప్రారంభమైన మూడో అంతర్జాతీయ సదస్సు
● 60 దేశాల నుంచి 230 విదేశీ ప్రతినిధులు హాజరు ● పెట్టుబడులకు గ్యారంటీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



విశాఖపట్నం, ప్రభ న్యూస్ బ్యూరో: ప్రపంచం భారత్ వైపు చూడాలి, భారత్ వచ్చిన వారు ఆంధ్రప్రదేశ్ వైపు చూడాలన్నదే నా ఆకాంక్ష... ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రపంచంలోనే తొలి ఐదు స్థానాల్లో ఉండాలన్నదే నా లక్ష్యం. హైదరాబాద్‌ను నాలెడ్జ్ ఎకనామిక్‌గా తీర్చిదిద్దినట్లే కొత్త రాష్ట్రాన్ని పోర్టు ఆధారిత ఎకానమీగా మారుస్తాను.,, ఏడాది వ్యవధిలోనే రెండు నదులను అనుసంధానం చేశాను... విద్యుత్‌లో ఏపీకి తిరుగులేదు... నా దగ్గర డబ్బులేదు... అయినప్పటికీ ఉన్న వనరులతోనే అవసరమైన అందరి సహకారం తీసుకొని ప్రపంచంలోనే ఐదు ఉత్తమ నగరాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే నా లక్ష్యమని ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన మనసులో మాట చెప్పుకొచ్చారు.

విశాఖ వేదికగా మూడోసారి పెట్టుబడుల పండుగ శనివారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. సుమారు 40 దేశాల నుంచి 2500 మందికిపైగా విదేశీయ ప్రతినిధులు హాజరయ్యారు. సదస్సు ప్రారంభోత్సవానికి ఉప రాష్ట్రపతి ఎమ్.వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి సురేష్ ప్రభు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సీఐఐ సౌజన్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ పేరిట ఏర్పాటు చేసిన ఈ పెట్టుబడుల భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి అంతా తానై వ్యవహరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలను తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రారంభించానన్నారు. ఇప్పుడు రెండో తరం విద్యుత్ సంస్కరణలను తీసుకువచ్చానన్నారు. సౌర విద్యుత్, పవనవిద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామన్నారు. విద్యుత్‌ను నిల్వచేసే పద్ధతులను తీసుకువచ్చే ప్రయత్నాల్లో నిమగ్నమై ఉన్నామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భారత్ ఎంతో పురోగతి సాధించిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉందన్నారు. గత రెండేళ్లుగా దేశంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రానికి వరల్డ్ బ్యాంక్ నెంబర్‌వన్ ర్యాంకు కేటాయించిందన్నారు. ప్రభుత్వ పాలనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నామన్నారు. ఏపీలో రియల్‌టైమ్ గవర్నెన్స్ పటిష్టంగా ఉందన్నారు. ఆదాని గ్రూప్ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందే భావనపాడు భారతదేశంలోనే అత్యుత్తమ నౌకాశ్రయంగా రూపుదిద్దుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెడితే ఎటువంటి ఆటంకాలు ఉండవన్నారు. తక్షణమే ఆయా పరిశ్రమలకు అవసరమైన భూమిని కేటాయిస్తామని, మంచినీటితో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులను తాను సమకూర్చగలనన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే వారందరికి తాను అభయమిస్తున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

త్వరలోనే రెండోవిడత విద్యుత్ సంస్కరణలు అమలులో భాగంగా విద్యుత్ ధరలు పెంచకపోగా భవిష్యత్తులో మరింత తగ్గిస్తామన్నారు. ఒక్క ఫోన్‌కాల్‌తో వెంటనే సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. 21 రోజుల్లో పరిశ్రమల స్థాపనకు సంబంధించి అన్ని అనుమతులు సింగిల్ విండో కింద మంజూరు చేస్తున్నామన్నారు. ఏ ఒక్కరైనా సూర్యుడిని చూడాలంటే ఏపీకి రావాల్సిందేనన్నారు. రానున్న కాలంలో ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా మార్చడానికి సిఐఐ తమకు మంచి భాగస్వామిగా నిలుస్తుందన్నారు.


పెట్టుబడుల ప్రక్రియ సరళంగా ఉండాలన్నదే తన ప్రభుత్వ ఆలోచన అన్నారు. టెక్నాలజీ పరంగా ప్రధానంగా ఐటి రంగంలో భారతదేశం పటిష్టంగా ఉండడమే మనకు కలిసి వచ్చిన అంశమన్నారు. రాజధాని నిర్మించాలని తనతో కలిసి రావాలని రైతులను కోరగా వారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ పూలింగ్ ఆలోచన మెచ్చి ముందుకు వచ్చారన్నారు. రాజధాని అంటే పాలనా నగరంగానే కాకుండా ప్రపంచంలోని ఐదు ఉత్తమ నగరాల్లో ఒకటి నిర్మించడానికి తాను ఇప్పటికే అన్ని దేశాలు పర్యటించి రావడం జరిగిందన్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిర వృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి సాధిస్తున్నామన్నారు. వ్యవసాయ రంగంలో ఇప్పటికే అద్భుతమైన ఫలితాలు సాధించామన్నారు. ఇప్పుడు పరిశ్రమలు, సేవా రంగంపై దృష్టిపెట్టామన్నారు. కేంద్రం సహకారంతో రెండు పారిశ్రామిక కారిడార్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు.

మూడున్నరేళ్లలో 1946 ఎంఓయూలు, రూ.13లక్షల 54వేల కోట్లు పెట్టుబడులు

గడచిన మూడున్నరేళ్లలో ఇప్పటి వరకు 1946 ఎంవోయూలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. వాటి విలువ రూ. 13లక్షల 54వేలకోట్లుగా ముఖ్యమంత్రి వివరించారు. అయితే అవన్నీ అమల్లోకి వస్తే 31 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కలుగుతాయన్నారు. ఇప్పటి వరకు 59 శాతం ఒప్పందాలు వాస్తవ రూపం దాల్చాయన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన, పది లక్షల కోట్ల పెట్టుబడులు సాధన దిశగా పని చేస్తున్నామన్నారు. విశాఖ వేదికగా మూడోసారి భాగస్వామ్య సదస్సు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతీ ఏడాది భాగస్వామ్య సదస్సు విశాఖలోనే నిర్వహించాలని తాను కోరుతున్నట్లు తెలిపారు. సిఐఐ ఇంత వరకు దేశ వ్యాప్తంగా 23 ఈవెంట్లు నిర్వహిస్తే అందులో ఏపీలోనే ఏడు సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. 60 దేశాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలు ఈసదస్సులో పాల్గొన్నట్లు ముఖ్యమంత్రి వివరించారు.

తొర్రూర్‌లో ఖాకీ కాఠిన్యం

● అమాయకుడిని చితకబాదిన ఎస్ఐ
● నడవలేని స్థితిలో బాధితుడు



మోకాలుపై లాఠీతో కొట్టిన దృశ్యం
ఎస్సై తహెరబాబా

వరంగల్ క్రైం, ప్రభన్యూస్ : వరంగల్ ఉమ్మడి జిల్లాపరిధిలోని తొర్రూర్ పట్టణంలో అన్యం పున్యం ఎరుగని అమాయకుడైన వ్యక్తిని స్థానిక ఎస్సై చితకబాదిన సంఘటన స్థానికులకు విస్మయం కలిగిస్తుంది. పోలీసులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రభుత్వ ఔనత్యాన్ని ప్రజలకు తెలియచెప్పడమే కాకుండా ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పిస్తూ 24 గంటలు అందుబాటులో ఉండాల్సిన పోలీస్ వ్యవస్థ ఇలాంటి సంఘటనలు జరుగడంతో పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోతుంది. అందుకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ ఎస్సై తహెర్‌బాబా ఆ పట్టణానికి చెందిన అనుకుల కృష్ణంరాజును అకాలంగా నడిరోడ్డుపై అమానుషంగా చితకబాదగా ఒళ్లంత వాతలతో కందిపోయింది. పరిస్థితి విషమించగా ఆయన ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈ నెల 21న రాత్రి జరిగిన ఈ సంఘటన జిల్లాలో చర్చ ప్రధానాంశనమైంది. విమర్శలకు దారితీసిన ఆ ఖాకీ క్రౌర్యం పట్ల ఆప్రాంతంలో సర్వత్ర నిరసన వెల్లువైంది. ఆ రోజు రాత్రి సుమారు 11 గంటల సమయంలో బాధితుడు మిత్రుడితో కలిసి టిఫిన్ చేయడానికివెళ్లగా అందులో టిఫిన్‌లేదని హోటల్ నిర్వాహకులు తెలుపగా ఆయన రోడ్డుపైకి వచ్చి నిల్చున్నాడని బాధితుడు సోదరుడు కరుణాకర్ తెలిపారు. ఆ సమయంలో అటువైపు పెట్రోలింగ్‌కు వచ్చిన ఎస్సై అతనివద్దకు వెళ్లి అకారణంగా లాఠీతో చితకబాధాడని కరుణాకర్ చెప్పారు. ఎలాంటి నేరం చేయని తన సోదరుడ్ని ఎందుకు ఈ విధంగా కొట్టాల్సి వచ్చిదని ఎస్సైని ఫోన్‌లో అడగగా ఆయన పొంతనలేనివిధంగా తాను ఊరికనే కొట్టలేదని ఏదైనా ఉంటే స్టేషన్‌కు వచ్చి మాట్లాడుకోవాలని దురుసుగా సమాధానం ఇచ్చారు. తాము కనీసం రోడ్డుపై నిల్చునే స్వేచ్ఛా కూడా లేదా అని బాధితుడి సోదరుడు కరుణాకర్ ప్రశ్నించాడు. ప్రజలకు కౌన్సెలింగ్ ఇవ్వాల్సిన అధికారులే ఈ విధంగా వ్యవహరిస్తున్నారని ఇలాంటి అధికారుల వల్ల అమాయక ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం కరువయ్యాయని ఈ సంఘటనతో సామాన్య ప్రజలు రోడ్డుపై తిరుగాలంటే భయపడుతున్నారు. సామాన్య జీవితం గడుపుతున్న కృష్ణం రాజు కూలీ చేసుకుంటేనే రోజు గడవని స్థితి ఉన్నప్పటికి ఎస్సై దెబ్బలకు ఆసుపత్రుల పాలై నడవలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా బాధిత కుటుంబానికి ఉన్నతాధికారులు న్యాయం చేయాలని లేనిచో దీక్షలకైన వెనుకాడమని కుటుంబసభ్యులు వాపోయారు. ఇప్పటికైన అధికారులు స్పందించి సంఘటన పుర్వాపరాలపై దర్యాప్తు నిర్వహించి ఎస్సైపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి ఆందోళన తెలియచేస్తామని కరుణాకర్ తెలిపారు.

లంబాడాలు ఎస్టీ జాబితాలో వద్దు

● అదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో ఆదివాసుల ర్యాలీలు



ఎడ్లబండ్ల ర్యాలీ దృశ్యాలు

ఆదిలాబాద్, ప్రభన్యూస్ బ్యూరో : లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ కొత్త తరహాలో ఆందోళనలకు శ్రీకారం చుట్టారు. ర్యాలీలు, ధర్నాలతో ఆందోళన ఉధృతం చేసిన ఆదివాసులు శనివారం ఉమ్మడి జిల్లాలో ఊరురా ఎడ్లబండ్లతో ర్యాలీలు నిర్వహించారు. అడవి ఒడి నుంచి గ్రామాల బాట పట్టిన ఎడ్ల బండ్లు తహసీల్దార్ కార్యాలయాల ఎదుట తమ నిరసనలు వ్యక్తం చేశారు. ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో అత్యధికంగా ఉన్న ఆదివాసులు ఎడ్లబండ్లతో కదం తొక్కారు. ఊరురా ఎడ్లబండ్ల సందడి కనిపించింది. తారు రోడ్లపై ఎడ్ల బండ్లు బారులు తీరి ప్రయాణించాయి. తెలంగాణ ఉద్యమం తరహాలో కొత్త పంథాలో ఆందోళనలు వ్యక్తం చేసి తమ డిమాండ్లను పరిష్కరించుకునే వరకు వ్యూహాత్మకంగా ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్న ఆదివాసులు ఉద్యమానికి క్షేత్ర స్థాయి నుంచి ఆదివాసులను సమీకరిస్తున్నారు. శనివారం ఆదిలాబాద్, ఉట్నూర్, జైనూర్, సిర్పూర్ యు, నార్నూర్, గుడిహత్నూర్, నేరడిగొండ, తాంసి, తలమడుగు, మావల, కెరమెరి, వాంకిడి , తిర్యాని, ఇంద్రవెల్లి మండలాలతోపాటు ఆదివాసుల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ఎడ్ల బండ్ల ర్యాలీలు జరిగాయి.

కేంద్రంపై ఒత్తిడి పెంచుదాం


● ఏపీ ముఖ్యమంత్రి

అమరావతి, ఆంధ్రప్రభ : విభజన హామీల అమలు విషయంలో కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలని ఆ దిశగా పోరాటం కొనసాగించాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. కర్నూలు డిక్లరేషన్ పేరుతో తనపై విమర్శలు చేసున్నవారు తాను కూడా సీమ బిడ్డనే అన్న విషయాన్ని గుర్తు ఎరగాలని పరోక్షంగా బీజేపీ నేతలకు చురకలు వేశారు. శనివారం విశాఖ భాగస్వామ్య సదస్సుకు వెళ్ళే ముందు చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసం నుంచి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు బీజేపీ రాయలసీమకు అన్యాయం జరుగుతోందంటూ కొత్తగా తెరపైకి తెచ్చిన కర్నూలు డిక్లరేషన్ అంశాన్ని అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రప్రయోజనాల కోసం ఒకవైపు తాము పోరాటం చేస్తుంటే రాయలసీమను అడ్డం పెట్టుకొని బీజేపీ నాటకాలు ఆడుతోందన్నారు. ఇన్నాళ్లు మౌనంగా ఉన్న ఆ పార్టీ నేతలకు రాయలసీమ ఇప్పుడు గుర్తుకు వచ్చిందని సుప్రీంకోర్టు బెంచ్ కర్నూలులో, దేశ రెండవ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తే బీజేపీ చిత్తశుద్ధి ఏమిటో అర్ధమవుతుందని అన్నారు. దీనిపై స్పందించిన అధినేత చంద్రబాబు గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి రాయలసీమలో జరిగిందని ఈ విషయం ప్రజలందరికీ తెలుసు అన్నారు. కనీవినీ ఎరుగని రీతిలో రాయలసీమకు నీళ్లు అందించామని చెప్పారు. అనంతపురంలో కియా కార్ల కంపెనీ, చిత్తూరులో ఫ్యాక్స్ కాన్ కంపెనీలను తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఎవరి ప్రయోజనాలు ఎలా ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఇది పక్కదారి పట్టేలా వ్యవహరించవద్దని నేతలకు చంద్రబాబు హితవు పలికారు. బీజేపీ నేతలపై వ్యక్తిగత విమర్శలకు దిగవద్దని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలే ప్రధాన అజెండాగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడంతో పాటు పోరాటాన్ని ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏ పోరాటం చేసినా రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని దీనిలో ఎలాంటి రాజకీయం లేదన్నారు.

2నుంచి ఏఈవో సర్టిఫికెట్ల పరిశీలన

హైదరాబాద్,ఆంధ్రప్రభ: వ్యవసాయ శాఖలోని అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్టులకు ఎంపికయిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను మార్చి 2 నుంచి చేపడుతున్నట్టు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి ఏ వాణి ప్రసాద్ తెలిపారు. అభ్యర్థులను 1 నిష్పత్తి3లో ఎంపిక చేసిన నేపథ్యంలో అభ్యర్థులు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్-2 పోస్టుకు దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 10 వరకు అవకాశం కల్పించినట్టు కార్యదర్శి మరో ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

బోన్సాయి కాన్ఫరెన్స్‌కు మంత్రి తలసాని



హైదరాబాద్, ఆంధ్రప్రభ : పూణెలో ఈనెల 22 నుంచి జరుగుతున్న అంత ర్జాతీయ బోన్సాయి ముగింపు ఉత్సవంలో ప్రధాన అతిథిగా పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ పాల్గొననున్నారు. ఆదివారం జరిగే ఈ సద స్సులో దేశంలోని బోన్సాయి మొక్కల పెంపకందారులే కాకుండా, ఇటలీ, అమె రికా, తైవాన్, జపాన్, వియత్నాం తదితర దేశాలకు చెందిన బోన్సాయి మొక్కల నిపుణులు పాల్గొంటున్నారు. ఈ సదస్సులో భాగంగా జరిగే ప్రదర్శనను కూడా మంత్రి సందర్శిస్తారు.

ఇద్దరు రైతుల ఆత్మహత్య

ఆదిలాబాద్, ప్రభన్యూస్ బ్యూరో : ఆదిలాబాద్ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా, నిపాని గ్రామానికి చెందిన గోస్కుల మల్లేష్, గంగమ్మ ల రెండవ కుమారుడు గోస్కుల ప్రవీణ్ (23) శనివారం గ్రామ శివారులోని ఒక రైతుకు చెందిన వ్యవసాయ బావిలో శవమై ఉన్న విషయం శనివారం ఉదయం కుటుంబ సభ్యులు గమనించారు. కొన్నాళ్లుగా తండ్రి పక్షపాతంతో మంచానికే పరిమితం కాగా పెద్ద కుమారుడు పెళ్లి చేసుకుని వేరుగా ఉన్నాడు.

నాలుగు ఎకరాల భూమి సాగు చేసుకుంటూ జీవనం గడిపేవాడు. కొన్నేళ్లుగా వరుస నష్టాలు రావడంతో ఈ ఏడాది గులాబీ రంగు పురుగ ఉధృతితో పత్తి పంట పెట్టుబడి మిగలక పోవడంతో మనోవేదనకు గురయ్యాడు. బ్యాంకులో రూ. 1.0 లక్షలు, ప్రైవేటుగా రెండు లక్షల అప్పు ఉండటంతో ఎలా తీర్చాలో అనే తల్లితో చెపుతూ బాధపడుతుండేవాడని, ఈక్రమంలో శుక్రవారం రాత్రి ఇంట్లో అందరితో పాటు కలిసి భోజనం చేసి బయటకు వెళ్లాడు. రాత్రి నుంచి కొడుకు ఇంటికి రాకపోవడంతో తల్లి బంధువులకు తెలిపి ఆచూకి కోసం తిరగగా శనివారం ఉదయం బావిలో మృతుడై కనిపించాడు.

అదే విధంగా ఆదిలాబాద్ జిలా బోథ్ మండలంలోని సాకెర గ్రామానికి చెందిన రాథోడ్ మోహన్ (45) శుక్రవారం తన పంటపొలంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే మృతుడు మోహన్ కొన్ని సంవత్సరాల క్రితం వరకు ఆర్టీసీ కండక్టర్‌గా విధులు నిర్వహిస్తుండేవాడు. కొన్నికారణాల వల్ల విధుల నుంచి తొలగించబడి తన సొంత వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు.

రెండు మూడు సంవత్సరాల నుంచి సొనాల తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుంచి తీసుకున్న అప్పులు సుమారు రెండు లక్షల 50 వేలు, ఇతరుల నుంచి చేసిన అప్పు సుమారు మూడు లక్షల 50వేల వరకు, కుమా రుడి చదువు నిమిత్తం తీసుకున్న అప్పు సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని మృతుని భార్యతో తరుచు చెప్పి బాదపడే వాడని ఈనెల 23వ తేదీన ఉదయం ఇచ్చోడ మండలంలోని సుంకిడి గ్రామానికి వెళ్లి వస్తానని చెప్పిన మోహన్ రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఆరా తీయగా కొట్టం లో ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకుని కనిపించాడు.

పెట్రోల్‌తో దాడి కేసులో బాధితుడి మృతి



మృతుడు యాకయ్య

● కంచనపల్లి గ్రామంలో విషాదచ్ఛాయలు
● రఘునాథపల్లిలో జాతీయ రహదారిపై రాస్తారోకో



జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న గ్రామస్థులు

రఘునాథపల్లి, ప్రభ న్యూస్ : ఈనెల 18వతేదీన రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో కాబోయే భార్య ప్రియుడితో కలిసి పెట్రోల్ దాడికి గురైన వరుడు గొంగళ్ల యాకయ్య హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. వరంగల్ జిల్లా, రఘునాథపల్లి మండలంలోని మాదారం గ్రామానికి చెందిన అరూరి యాదగిరి బుచమ్మల పెద్దకుమార్తె అరూరి అరుణతో కంచనపల్లి గ్రామానికి గొంగళ్ల సామేలు, యాదమ్మల ఒక్కగానొక్క కుమారుడు గొంగళ్లయాకయ్యతో ఈనెల 21న వివాహం జరగాల్సి ఉంది. పెళ్లికి మూడు రోజుల ముందే పెళ్లిపీటలు ఎక్కాల్సిన అరుణ అనైతిక సంబంధం ఏర్పరచుకున్న అరూరి బాలస్వామి ఇద్దరు కలిసి పథకం ప్రకారం వరుడు యాకయ్యపై 18న రాత్రి పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో గాయపడి యాకయ్య వారం రోజులుగా కాలిన గాయాలతో నరకయాతన అనుభవిస్తూ గాంధీ ఆసుపత్రిలో శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. యాకయ్య మృతి చెందాడని తెలియగానే కంచనపల్లి గ్రామంలో ఒక్కసారిగా తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి.

కంచనపల్లి గ్రామస్థులు, మృతుని బంధువులు మండల కేంద్రమైన రఘునాథపల్లికి చేరుకొని వరంగల్, హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారిపై ఉదయం మూడు గంటల పాటు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ధర్నాతో పది కిలోమీటర్ల వరకు వాహనాలు నిలిచిపోయాయి. రంగంలోకి దిగిన ఏసీపీ వెంకటేశ్వరబాబు, సీఐలు తిరుపతి, రావుల నరేందర్, ఎస్సై రంజిత్‌రావు సంఘటన స్థలానికి చేరుకొని యాకయ్యపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయినప్పటికి గ్రామస్థులు వినకపోగా నిందితులైన అరూరి బాలస్వామి, అరూరి అరుణలతో పాటు మరికొందరు నిందితులు ఉన్నారని, వారిని వదిలి కేవలం ఇద్దరిని మాత్రమే రిమాండ్‌కు తరలించడంపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తూ దాడికి పాల్పడిన మిగతా నిందితులను పోలీసులు పట్టుకోవడంలో పూర్తిగా విఫలం చెందారని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు దీంతో వారికి నచ్చజెప్పడంతో శాంతించి ధర్నా విరమించారు.

'భగీరథ'కు కేంద్రమంత్రి ప్రశంసలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : గ్రామీణ ప్రాంతాల్లో మౌలికవసతుల కల్పన - అభివృద్ధిపై ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో జరిగిన జాతీయ సెమినార్‌లో మిషన్ భగీరథపై పలువురు అధికారులు ప్రశంసలు కురిపించారు. నాబార్డు నిర్వహించిన ఈ సెమినార్‌ను కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి శివప్రతాప్ శుక్లా ప్రారంభించి స్వాగతోపన్యాసం చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల అధికారులు, రాష్ట్రాల కార్యదర్శులు పాల్గొన్న ఈ సెమినార్‌కు ప్రత్యేక ఆహ్వానితుడిగా ఇఎన్‌సి సురేందర్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ ప్రజల దాహం తీర్చడానికి చేపట్టిన మిషన్ భగీరథపై అరగంట ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రాజెక్టు లక్ష్యం, స్వరూపంతో పాటు పనులు జరుగుతున్న తీరును వివరించారు. మూడున్నరేళ్ళ క్రితం ప్రారంభించిన మిషన్ భగీరథ ఫలాలు ఇంకొన్ని రోజుల్లోనే ప్రతీ గ్రామానికి చేరుతాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం, అధికారుల పట్టుదలతో మిషన్ భగీరథను రికార్డు సమయంలో పూర్తి చేయనున్నామన్నారు. 2030 నాటికి ప్రతీ ఇంటికి సురక్షిత తాగునీరు అందించాలని ఐక్యరాజ్య సమతి నిర్దేశించిన లక్ష్యాన్ని తెలంగాణ ప్రభుత్వం 2018లోనే పూర్తి చేస్తోందని ప్రశంసించారు.

ఏపీలో పెట్టుబడులు పెట్టండి

● ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపు



విశాఖపట్నం, ప్రభ న్యూస్ బ్యూరో: సమర్థవంతమైన పాలనతో అభివృద్ధిపథంలో పయనిస్తున్న భారత్, ఆంధ్రప్రదేశ్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు అంతర్జాతీయ పెట్టుబడిదారులు విశ్వాసంతో ముందుకు రావాలని భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కోరారు. శనివారం విశాఖపట్నం ఏపీఐఐసీ గ్రౌండ్స్‌లో సీఐఐ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న 24వ భాగస్వామ్య సదస్సుకు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ అంతర్జాతీయంగా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే విశాఖలో ఏర్పాటైన భాగస్వామ్య సదస్సు అత్యంత కీలకం కానున్నదన్నారు. ఇప్పటి వరకు ఇతర దేశాలు నిర్ధేశిస్తున్న విధానాలను అనుసరిస్తూ వస్తున్న భారతదేశం త్వరలోనే తానే విదానాలను శాసించే స్థాయికి చేరనుందన్నారు. 2.3 ట్రిలియన్ల భారత ఆర్థిక వ్యవస్థ రానున్న ఐదేళ్లలో 10 ట్రిలియన్లస్థాయికి చేరుకోనుందన్నారు.

బలమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

● కేంద్ర మంత్రి సురేష్ ప్రభు



విశాఖపట్నం, ప్రభన్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత బలమైన రాష్ట్రంగా ఎదుగుతోందని కేంద్ర మంత్రి సురేష్ ప్రభు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి స్థాయిలో సంపూర్ణ సహకారం ఇస్తుందని చెబుతూ చంద్రబాబు ఏపీనీ సన్‌రైజ్ రాష్ట్రంగానూ, మేకిన్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు నిత్యం తపనపడుతున్నారని అభినందించారు. శనివారం విశాఖపట్నంలో సీఐఐ ఆధ్వర్యంలో జరిగిన 3వ భాగస్వామ్య సదస్సు తొలి రోజు కార్యక్రమంలొ కేంద్ర మంత్రి సురేష్‌ప్రభు మాట్లాడుతూ ఆద్యంతం ప్రోత్సాహకరంగా సాగిన సురేష్ ప్రభు ప్రసంగంలో తూర్పుతీరంలో అతిపెద్ద ఆటో కాంపొనెంట్ సెంటర్‌ను అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తుందని చెప్పారు. అది ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి పట్టుబడుతున్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగానూ, ఆర్థికంగానూ అభివృద్ధి చేసి పూర్తి స్థాయి ఉద్యోగితను ఇచ్చే రాష్ట్రంగా కూడా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చంద్రబాబు నాయుడు ఉన్నారని పేర్కొన్నారు. తనకు కూడా ఆంధ్రప్రదేశ్‌ను పూర్తి స్థాయి ఉద్యోగ కల్పన రాష్ట్రంగా చూడాలని ఉందన్నారు.

గుజరాత్‌ని ఆంధ్ర మించిపోతుంది

● భావనపాడును ఉత్తమ పోర్టుగా మలుస్తా: ఆదానీ

విశాఖపట్నం, ప్రభ న్యూస్: ఒకప్పుడు దేశంలో గుజరాత్ రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో ముందంజలో ఉండేదని అదాని గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదాని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో సీఐఐ ఆధ్వర్యంలో జరిగిన 3వ భాగస్వామ్య సదస్సు తొలి రోజు కార్యక్రమంలొ అదాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ గుజరాత్‌ను మించిపోతుందని అన్నారు. ప్రపంచంలో అత్యుత్తమ పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఉద్భవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇక్కడి వారు కూడా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో సహాయం అందిస్తున్నదని చెప్పారు. తమకు అప్పగించిన భావనపాడు పోర్టును ప్రపంచంలోనే అతి పెద్ద ఉత్తమ పోర్టుల్లో ఒకటిగా తీర్చిదిద్దగలమని ఆయన ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ కార్యదర్శి రమేష్ అభిషేక్ మాట్లాడుతూ డైనమిక్ లీడర్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఇక్కడ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పన శరవేగంగా జరుగుతుందన్నారు.

రాజ్యసభ ఎన్నికలు రసవత్తరం

● మేజిక్ ఫిగర్‌పై పార్టీల్లో ఉత్కంఠ ● వెలగపూడిలోనే పోలింగ్

● ఓట్ల సంఖ్య ఆధారంగా మారనున్న ఫలితం ● బరిలో నలుగురు అభ్యర్థులు

అమరావతి, ఆంధ్రప్రభ: రాజ్యసభ ఎన్నికల నగారా మోగడంతో ఎవరికి వారే సీట్ల కోసం ఎత్తుకుపై ఎత్తులు వేస్తున్నారు. ఒక పార్టీ సీట్ల కోసం కసరత్తు చేస్తుండగా, మరోపార్టీ మాత్రం పోలింగ్‌పై దృష్టిపెడుతోంది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు రాజ్యసభ ఎన్నికలపై రసవత్తర చర్చ జరుగుతోంది. ఏప్రిల్ 2న పదవీకాలం ముగియనున్న రాజ్యసభ స్థానాలకు మార్చి 23న ఎన్నికలు జరుగనున్నాయి. మార్చి 5న నోటిఫికేషన్ విడుదల కానుండడంతో ప్రధాన పక్షాలలో ఉత్కంఠ నెలకొంది. ఒక ఎమ్మెల్యే పార్టీ మారినా ఫలితం తారుమారయ్యే విచిత్రమైన పరిస్థితులు ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న నేపథ్యంలో తాజాగా పరిస్థితులు ఉత్కంఠభరితగా మారాయి. ఇదిలా వుండగా తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 18 రాజ్యసభ స్థానాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు 11, తెలంగాణకు 7సీట్లు వచ్చాయి. ఏప్రిల్ 2వ తేదీ తరువాత ఆంధ్ర ప్రదేశ్ నుంచి అధికారికంగా ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్‌కు చెందిన చిరంజీవి, రేణుకాచౌదరి, టి.దేవేందర్‌గౌడ్ రిటైర్ కాబోతున్నారు. అదే విధంగా తెలంగాణ నుంచి అధికారికంగా ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ సభ్యుడు రాపోలు ఆనందభాస్కర్, టీడీపీ సభ్యుడు సీఎం రమేష్‌ల పదవీకాలం ముగియనుంది. కాంగ్రెస్ సభ్యుడు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి మృతితో మరో సీటు ఖాళీ అయినప్పటికీ ఇంకా భర్తీ కాలేదు. ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చే 3సీట్లలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను దింపే అవకాశం లేకపోలేదు. 1 సీటు దక్కే అవకాశం ఉన్న వైఎస్సార్‌సీపీ కూడా పోటీలో దిగనున్నది. ఆ పార్టీ తరపున వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీలో దింపేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. రాజ్యసభ స్థానాన్ని గెలుచుకునేందుకు ఆంధ్ర ప్రదేశ్‌లో 43.75 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంటే సరిపోతుంది. ఇప్పుడు ఉన్న సంఖ్యను బట్టిచూస్తే ఏపీలో అధికార పక్షానికి 2 సీట్లు, ప్రతిపక్షానికి 1 సీటు దక్కాల్సి ఉంది.

ఫిరాయింపుల భయం

ఇదిలా వుండగా ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏపీలో ఫిరాయింపుల భయం పట్టుకుంది. ప్రస్తుతం వైసీపీకి ఏపీలో 44మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో ఒక్క ఎమ్మెల్యే పార్టీ మారినా రాజ్యసభ ఎన్నికల్లో ఫలితంపై గణనీయమైన ప్రభావం చూపుతుంది. తెలుగుదేశం మూడు స్థానాలను గెలవాలంటే ఇద్దరు సభ్యులు తక్కువగా వుండగా, ఇటీవల ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి టిడిపిలో చేరడంతో మూడవ స్థానం గెలిచేందుకు తెలుగుదేశం ఇంకా ఒక స్థానం దూరంలో ఉన్నది. పార్టీ ఫిరాయింపులపై రాష్ట్రంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో రాజ్యసభ ఎన్నికలు రావడం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలోనే కనీసం మరో ఇద్దరు సభ్యులైనా తమ పార్టీలో చేరే అవకాశాలున్నాయని పాలకపక్షం ఆశాభావంతో ఉన్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రాజ్యసభ ఎన్నికలు రక్తికట్టనున్నాయి. తెలుగుదేశం మాత్రం మూడు సీట్లను కైవసం చేసుకోవాలని ఆశిస్తున్నప్పటికీ, అధికారపక్ష వ్యూహాలకు చెక్ పెట్టేందుకు వైఎస్సార్‌సీపీ వ్యూహరచన చేస్తోంది. ఐఏఎస్ అధికారులపై విమర్శలు, బీజేపీ వర్సెస్ టిడిపితో అట్టుడుకుతున్న రాష్ట్ర రాజకీయం తాజాగా రాజ్యసభ ఎన్నికల రాకతో మరింతగా వేడెక్కింది.

భాగస్వామ్య సదస్సు తరువాత ఎంపిక

ఇదిలా వుండగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ఎంపిక విశాఖ భాగస్వామ్య సదస్సు తరువాత జరుగనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి సంకేతాలు ఇచ్చారు. రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో తాజాగా మాజీ రాజ్యసభ సభ్యుడు కంభంపాటి రామ్మోహన్‌రావు, టిడిఎల్‌పి కార్యదర్శి కోనేరు సురేష్‌లు ముఖ్యమంత్రితో భేటీ అయిన నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికను ప్రస్తావించినట్టు సమాచారం. కాగా సామాజికవర్గాల ప్రాతిపదికన, ఎన్నిసీట్లుగెలుస్తామనే అంశాలనే బేరీజు వేసుకుని అభ్యర్థులను ఎంపిక చేయాలని టీడీపీ అధినేత భావిస్తున్నారు. ఎన్నికల మేనేజ్‌మెంట్‌లో దిట్ట అయిన ముఖ్యమంత్రి మూడో సీటు విషయంలో ఎలాంటి కార్యాచరణ అమలు చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. కాగా టీడీపీ మద్దతుతో ఆంధ్రప్రదేశ్ నుంచి ఒకసారి కేంద్రమంత్రి సీతారామన్, రెండవ.సారి మరో కేంద్రమంత్రి సురేష్‌ప్రభు భారతీయ జనతా పార్టీ తరపున ఎన్నికయ్యారు. రాష్ట్రంలో సంభవించిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మూడవసీటు గెలవాలంటే నలుగురు సభ్యులు భారతీయ జనతాపార్టీ మద్దతు కీలకం కానున్నది. అయితే ఎడమోహం పెడమోహం మాదిరిగా ఉన్న బీజేపీ, టీడీపీ సంబంధాలు రాజ్యసభ ఎన్నికలపై ఏలాంటి ప్రభావం చూపుతుందనేది రాజకీయ వర్గాలలో ఆసక్తికరంగా మారింది.



నిఘా పెట్టిన వైఎస్సార్‌సీపీ

ఇదిలా వుండగా ఇప్పుడున్న సంఖ్యాబలంతో ఒక్క సీటైనా దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకత్వం ఆ పార్టీ సభ్యులతో టచ్‌లో ఉంది. ఇందుకోసం ప్రత్యేకంగా సీనియర్ నేతలను రంగంలోకి దింపింది. మరోవైపు టీడీపీ, బీజేపీ మధ్య సంబంధాలు క్షీణించడం వైఎస్సార్‌సీపీకి కలిసివచ్చే అంశంగా మారింది.ఫిరాయింపులను వ్యతిరేకిస్తున్న బీజేపీ వల్ల టీడీపీ తమ వైఖరినీ మార్చుకోక తప్పదు అనే అభిప్రాయం లేకపోలేదని వైఎస్సార్‌సిపి ఆశిస్తోంది.కానీ టిడిపి మాత్రం ఈ వాదనను కొట్టిపారేస్తోంది. తాము కలిసి రాజ్యసభ ఎన్నికలో బరిలో వుంటామనే ధీమాను వ్యక్తంచేసింది.

బలాబలాలు

కాగా ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో బీజేపికి నలుగురు సభ్యులున్నారు. నంద్యాల ఎన్నికతో తెలుగుదేశం పార్టీ బలం 103 కు చేరింది. పిఠాపురం నుంచి ఇండిపెండెంట్‌గా గెలిచిన వర్మ తో పాటు చీరాలలో నవోదయం పార్టీ తరపున విజయం సాధించిన ఆమంచి కృష్ణమోహన్‌లు అనంతరం టిడిపిలో చేరారు. వైఎస్సార్‌సిపికి అధికారికంగా 66 మంది సభ్యులు వున్నప్పటికీ, వారిలో 22 మంది టిడిపికి మద్దతునిస్తున్నారు. ఒక నామినేటెడ్ సభ్యుడు వున్నారు. అయితే కౌన్సిల్‌లో తప్ప రాజ్యసభ ఎన్నికలలో నామినేటెడ్ సభ్యుడికి ఓటు హక్కు లేదు.

సీసీ కెమెరాలు లేకుండానే ఇంటర్ పరీక్షలు

● రాష్ట్ర వ్యాప్తంగా1294 కేంద్రాలు ● 9,63,546మంది దరఖాస్తులు

● 25,395మంది ఇన్విజిలేటర్లు ● 28నుంచి పరీక్షలు ప్రారంభం



హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఈ ఏడాది కూడా సీసీ కెమెరాలు లేకుండానే ఇంటర్ పరీక్షలను నిర్వహించనున్నారు. గత ఏడాదే అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని సర్కార్ ప్రకటించినప్పటికీ ఈ ఏడాది కూడా అటువంటి ప్రయత్నం చేయకుండానే పరీక్షలను నిర్వహించనుంది. పరీక్షా కేంద్రం ప్రవేశ ద్వారం, పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ ఆఫీసులో మాత్రం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్షలు జరిగే అన్ని గదుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు 28 నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి 19 వరకు కొనసాగుతాయి. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. పరీక్షల కోసం 31 జిల్లాల్లో 1294 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 527 ప్రభుత్వ కాలేజీల్లో సెంటర్లు ఉండగా, 767 ప్రైవేటు కాలేజీల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ కోసం1294 మంది సీఎస్‌లను, మరో 1294 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను నియమించారు. పరీక్షలకు 25,395 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. వారిలో 19,307 మంది జూనియర్ లెక్చరర్లు ఉండగా 6,088 మంది స్కూల్ టీచర్లు ఉన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 9,63,546 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో మొదటి సంవత్సరం వారు 4,55,635 మంది ఉండగా వారిలో 2,26,235 మంది బాలురు, 2,29,400 మంది బాలికలు ఉన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5,07,911 మంది ఉన్నారు. వారిలో బాలురు 2,59,095 మంది ఉండగా, బాలికలు 2,48,816 మంది ఉన్నారు.

పకడ్బందీగా ఏర్పాట్లు

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేసినట్టు బోర్డు కార్యదర్శి డాక్టర్ ఏ అశోక్ తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను సోమవారం నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. హాల్ టికెట్ల కోసం కాలేజీకి వెళ్లాల్సిన అవసరం లేద న్నారు. ప్రిన్సిపాల్ సంతకం లేకున్నప్పటికీ పరీక్షా కేంద్రం లోనికి అనుమతిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షల పర్యవేక్షణ కోసం 50 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్, మరో 200 సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్లు, నిర్వహణపై ఆయన శనివారం పరీ క్షల నియంత్రణాధికారి సుశీల్ కుమార్‌తో కలిసి నాంపల్లిలోని బోర్డు కార్యాలయంలో మీడియాకు వివరాలు తెలిపారు. పరీ క్షా కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు చేస్తున్నట్టు అశోక్ చెప్పారు. పరీక్షలు జరిగే వరకు దగ్గరలోని జీరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆదేశించామన్నారు. పరీక్ష హాల్‌లోకి విద్యార్థులను గంట ముందుగానే 8గంటలకే అనుమతి ఇస్తామన్నారు. 8.45 నిమిషాలకు జవాబుపత్రం అందిస్తామని చెప్పారు. పరీక్ష సమయం ముగిసే వరకు 12 గంటల వరకు ఎవరిని కేంద్రం నుంచి బయటికి పంపించబోమని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రంలోనికి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించబోమని, సీఎస్, డివోలతో సహా ఎవరికి సెల్‌ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు.

కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో బాంబుల కలకలం

● రెండు బాక్సులుగుర్తింపు ● రంగంలోకి దిగిన క్లూస్‌టీం



మధిర, ప్రభన్యూస్ : భువనేశ్వర్ నుంచి ముంబయి వెళ్లే కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలు 11020లో అనుమానస్పదంగా ఉన్న రెండు ఇనుప బాక్సులు ప్రయాణికుల్లో కలకలాన్ని రేపాయి. శనివారం ఈ రైలు మధిర మీదుగా ముంబయి వెళ్తోంది. రైలు విజయవాడ దాటిన తరువాత ఎస్11 బోగిలో 57వ సీటు కింద విజయవాడలో ఎక్కిన ప్రయాణికులు తమ లగేజీ బ్యాగ ులను కిందపెట్టేందుకు చూడగా విద్యుత్ వైర్లు కల్గిన రెం డు ఇనుప బాక్సులు కనిపించాయి. దీంతో సదరు ప్రయా ణికులు రైల్వే టీటీకి సమాచారం అందించగా ఆయన మధిర రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ తుమ్మల బాలస్వామి మధిర టౌన్ ఎస్సై తిరుపతిరెడ్డికి సమాచారం అందించారు. రైల్వే, సివిల్ పోలీసులు రైలులో అనుమానస్పందంగా రెండు బాక్సులు ఉన్నాయని తెలిపారు. దీంతో ఆరైలు ఆగిన వెంటనే ఎస్ 11లోని 57వ సీటు కింద ఉన్న బాక్సులను బయటకు తీసుకొచ్చి నిర్జీవమైన ప్రదేశానికి తీసుకెళ్లారు. బాక్సుల్లో ఏమైనా పేలుడు పదార్థాలు ఉన్నాయని తెలుసుకునేందుకు బాంబు స్క్వాడ్, క్లూస్ టీంలను మధిరకు రప్పించి పేలుడు పదార్థాలు ఉన్న బాక్సులను పరిశీలించారు.

ఈ బాక్సులపై ఎనామిల్ రంగ్ వేసి ఉండటంతో రంగువాసన అధి కంగా రావడంతో డాగ్ స్క్వాడ్ కూడా ఆ బాక్సుల్లో ఉన్నది పేలుడు పదా ర్థాలా.. కాదా అనేది గుర్తిం చలేకపోయాయి. ఓ దశలో వాటిని గట్టిగా బాధడంతో పోలీసులు సైతం ఈ బాక్సుల్లో పేలుడు పదార్థాలు ఉండవచ్చునని అనుమానం కల్గింది. డాగ్ స్క్వాడ్ వ్యవహరించిన తీరును ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. విషయం క్లిష్టంగా ఉండటంతో ఈ బాక్సులను ఊరి చివరన ఉన్న చెరువు సమీపంలోని పొలాల్లోకి తీసు కెళ్లారు. హైదరాబాద్ నుంచి శిక్షణ పొందిన ప్రత్యేక టీంను రప్పించి ఈ బాక్సుల్లో పేలుడు పదార్థాలు ఉన్నాయా.. లేవా అనేది అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ బాక్సులు వచ్చి న సంచిపై శ్రీలలిత ఎంటర్ ప్రైజెస్ అనంతపురం అని ఉంది. అనంతపురం ఉన్న సంచిలో అనుమానస్పదంగా ఉన్న బాక్సులు కోణార్క్ ఎక్స్ ప్రెస్‌లో ఉండటంతో ఎక్కడకు వెళ్తున్నాయనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

ఇదిలా ఉండగా ఎస్11బోగిలో 57సీటు రిజర్వేషన్ ప్రకారం ఎవరిది.. ఆ సీటులో ఎవరు ప్రయాణిస్తున్నారనే దానిపై ఆరా తీస్తున్నారు. లేక ప్రయాణికులు ఎవరైనా ఇక్కడ పెట్టారా అనే ది ప్రాథమికంగా విచారణ చేస్తున్నారు. ఏదిఏమైనా ఈ బాక్సు ల్లో ఉన్నది బా ంబులా.. కాదా అనే విషయం తెలియ కపోవడంతో ప్రజల్లో వీపరీతమైన ఆసక్తి నెలకొంది. ఈ ప్రాంతంలో తొలిసారిగా అనుమానస్పదంగా బాక్సులు రైలు నుండి రావడంతో వాటిని చూసేందుకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. సంఘటన స్థలాన్ని సత్తుపల్లి ఏసీపీ రాజేష్, ఖమ్మం రైల్వే సీఐ చంద్రపాల్, మధిర సీఐ శ్రీధర్, ఎస్సై తిరుపతిరెడ్డి, ఖమ్మం ఆర్‌పీఎస్ ఎస్సైలు వెంకటరెడ్డి, రవికుమార్, తదితరులు ఉన్నారు.

రాజ్యసభలో బీసీలకు రెండు సీట్లు

● బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: త్వరలో జరగబోయే రాజ్యసభ ఎన్నికల్లో బీసీలకు రెండు సీట్లను కేటాయించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు బీసీ ఎంపిలు రాపోలు ఆనంద్‌భాస్కర్, టి దేవేందర్‌గౌడ్ పదవీ విరమణ చేస్తున్నందున వారి స్థానంలో మరో ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ శనివారం డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు రాజ్యసభ సీట్లలో ఒకటి యాదవ సామాజిక వర్గానికి కేటాయిస్తామని ప్రకటించడాన్ని ఆయన స్వాగతించారు. ఇదే సమయంలో మరో సీటును ఇప్పటి వరకు పార్లమెంటులో అడుగుపెట్టని అత్యంత వెనుకబడిన తరగతులు లేదా సంచార జాతుల్లో ఒకరికి ఇవ్వాలని జాజుల సీఎంకు విజ్ఞప్తి చేశారు. రైతు సమన్వయ సమితుల్లో జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని వెంటనే సరిదిద్ది రైతు సమన్వయ సమితుల నియామకాల్లో సామాజిన న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. జనాభా తక్కువగా ఉండి రాజకీయ ప్రాతినిధ్యం ఎక్కువగా ఉన్న అగ్రకులాలకు చెందిన ఎమ్మెల్యేలు తమ సామాజిక వర్గానికి చెందిన వారినే ఎక్కువగా సమన్వయ కర్తలుగా నియమించారని జాజుల ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సమన్వయం సమితి చైర్మన్‌గా బీసీని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎస్‌జీటీలకు ఓటుహక్కు కల్పించాలి

● ఉపాధ్యాయ సంఘం డిమాండ్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కును కల్పించాలని సెకండరీ గ్రేడు ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. తర గతి గదికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంకినేని మధుసూదన రావు, ప్రధాన కార్యదర్శి కొల్లి పద్మారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం జరగగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులుగా బి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా పి మురళీధర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో సంబంధం లేకుండా ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని మధుసూదనరావు, పద్మా రెడ్డి డిమాండ్ చేశారు. ప్రతి 10 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండా లన్నారు. ప్రతిపాఠశాలకు ఒక పిఎస్‌హెచ్‌ఎమ్‌ని, పిఈటీని నియ మించాలన్నారు. సీపీఎస్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేశా రు. ఉపాధ్యాయులకు వేతనాల్లో ఉన్న వ్యత్యాసాలను తగ్గించాలన్నారు. దీర్ఘకాలిక సెలవులో వెళ్లిన ఉపాధ్యాయుల స్థానంలో విద్యా వాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు.

భాజపాపై విమర్శలు మానుకోండి

● ఏపీ యువమోర్చా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి


హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఏపీకీ చేసిన సహాయంపై అధికారికంగా లెక్కలతో సహ ప్రకటించామని, ఇందులో తప్పుంటే తమను నిలదీయాలని తెదేపాకు భాజపా రాష్ట్ర యువమోర్చా అధ్యక్షుడు ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి సవాల్ విసిరారు. అంతే తప్ప విపక్షాల విమర్శలకు భయపడి భాజపాపై అబండాలు వేయడం సరైనది కాదన్నారు. తెదేపా తన మిత్రధర్మాన్ని పాటించకుండా ప్రజల్లో భాజపాను దోషిగా నిలబట్టే చర్యలకు పాల్పడుతోందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.శనివారం నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, తెదేపాపై నిప్పులు చెరిగారు. ఆంధ్రరాష్ట్రా నికి చేసిన సహాయంపై కేంద్ర, రాష్ట్ర పార్టీ నేతలు అధికారింగా ముసాయిదాను విడుదల చేశామన్నారు. తాము చేసిన ప్రకటనల్లోగానీ, చెప్పిన అంకెల్లోగానీ ఏ మాత్రం అబద్ధాలు ఉన్నా తెదేపాకు ధైర్యం ఉంటే చెప్పాలన్నారు. కేంద్రం నిధులు ఇచ్చిందని ఒకవైపు చెబుతున్నా...మరోవైపు తెదేపా నేతలు రాష్ట్రా నికి నిధులు రావడం లేదని చెప్పడం ప్రజల్లోఒక రకమైన కన్ఫ్యూజన్ నెలకొన్నదని అన్నారు. ఈ విషయంలో తెదేపా నేతలు అనవసరంగా వ్యక్తిగత విమర్శలకు చేస్తుండడం సిగ్గుచేటన్నారు. అమరావతి నిర్మాణం కోసం కేంద్రం ఇచ్చిన నిధుల్లో రూ.3500 కోట్ల కేవలం షెడ్‌ల కోసమే తెదేపా ప్రభుత్వం ఖర్చు చేసిందని విమర్శించారు. చెట్లు, షెడ్ల కోసం ఎవరైనా ఇంతా పెద్దమొత్తంలో ఖర్చు చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ప్రజలను సొమ్మును కాపాడాల్సిన వారే పెద్దఎత్తున దుబారా చేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ...ఇప్పుడు కూడా రాయలసీమ జరుగుతున్న అన్యాయంపై తాము అడిగితే తప్పా? అని ఆయన నిలదీశారు. రాష్ట్రా నికి రాయలసీమ రెండవ రాజధానిగా చేయాలని, అదే విధంగా రాయలసీమలోనే రాష్ట్ర హైకోర్టును నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది తన వ్యక్తిగత డిమాండ్ కాదని.... రెండు కోట్ల మంది ఆ ప్రాంత వాసులు కోరుకుంటున్నదే తాను చెప్పానని అన్నారు. ఇప్పటికైనా తెదేపా నేతలు భాజపాపై లేనిపోని విమర్శలు చేయడం మానుకుని రాష్ట్రా భివృద్ధిపై దృష్టిసారిస్తే మంచిందని ఆయన సూచించారు. ఆ పార్టీతో పొత్తుల విషయంపై ప్రస్తుతం ఇక్కడ మాట్లాడడం మంచిది కాదని....అదంతా పార్టీ జాతీయ నాయకత్వం చూసుకుంటుందని అన్నారు.

హెచ్‌సీఏ నిధుల దుర్వినియోగంపై నివేదిక

హైదరాబాద్,ఆంధ్రప్రభ: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిధుల దుర్వినియోగం, అక్రమాలపై నిధులు విచ్చలవిడిగా ఖర్చు చేసిన వ్యవహారంలో పరిపాలకుల కమిటీ హైకోర్టుకు నివేదికను సమర్పించింది. అయితే హెచ్‌సీఏ నూతన అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారు జి.వివేక్ నేతృత్వంలోని నూతన కమిటీ కూడా సుప్రీంకోర్టు ఆమోదించిన జస్టిస్ లోధా కమిటీ సిద్ధం చేసిన బైలాస్ వ్యవహారంలో వెనుకంజ వేసినట్లు ఆ కమిటీ తన ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ కమిటీ హైకోర్టుకు ఫిర్యాదు చేసింది.తేది.7.1.2018న జరిగిన సర్వసభ్య సమావేశంలో జస్టిస్ లోధా కమిటీ సిఫారసుల మేరకు బైలాస్‌ను ఆమోదించినట్లు పరిపాలకుల కమిటీకి వివేక్ నేతృత్వంలోని కమిటీ తెలిపింది. అయితే సీఈవో నియామకం, ప్రత్యేక కార్యక్రమాలు, అర్హతల వ్యవహారంలో మాత్రమే నూతన బైలాస్ ను ఆమోదించినట్లు పరిపాలకుల కమిటీ పరిశీలనలో తేలింది. క్రికెట్ సంఘంలో ఏమైనా నియమ, నిబంధనల్లో మార్పులు - చేర్పులు చేయాలంటే 3/4 మెజారిటీ సభ్యుల ఆమోదం కావాలని జస్టిస్ లోధా కమిటీ స్పష్టం చేసింది.కానీ హెచ్‌సీఏ మాత్రం సమావేశానికి మెజారిటీ సభ్యులు హాజరైతే చాలని సరిపెట్టినట్లు పరిపాలకుల కమిటీ తన నివేదికలో పేర్కొంది. .హెచ్‌సీఏ గత పాలకవర్గాలు జరిపిన లావాదేవీల్లో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నట్లు అన్ని ప్రాంతాల్లో నిర్వహించిన ఆడిట్ వల్ల తేలింది.కొన్ని ఫోరెన్సిక్ ఆడిట్ పరీక్షల ఫలితాలను కూడా కమిటీ తన మధ్యంతర నివేదికలో పేర్కొంది. ఉప్పల్ స్టేడియంలో నిర్వహించిన ఐపీఎల్ మ్యాచ్ ల పర్యవేక్షణ నిమిత్తం హైకోర్టు ఇద్దరు విశ్రాంత న్యాయమూర్తులను పరిపాలకులుగా నియమించింది.సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అనిల్ ఆర్.దవే, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జీవి. సీతాపతి లను పరిపాలకులుగా నియమిస్తూ హైకోర్టు గతంలో ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.

బడ్జెట్ సమావేశాల్లో అసెంబ్లీని ముట్టడిస్తాం

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్



హైదరాబాద్, ఆంధ్రప్రభః ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో అనేక మంది యువత ప్రాణ త్యాగాలు చేశారని, తమకు కొలువులు వస్తాయని ఆశించిన నిరుద్యోగులకు చివరకు నిరాశే మిగిలిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె. లక్ష్మణ్ అన్నారు. తెలంగాణ కోసం బలిదానాలకు పాల్పడ్డ అమరవీరులకు త్యాగాలు...తెలంగాణ ద్రోహులకు భోగాలు మిగిలాయని అన్నారు.శనివారం సనత్‌నగర్‌లోజరిగిన నిరుద్యోగ యవగర్జన సభలో పాల్గొన్న లక్ష్మణ్‌మాట్లాడుతూ, తెరాస ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని కేసీఆర్ హామి ఇచ్చి నిండా ముంచారని మండిపడ్డారు. ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా కేసీఆర్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. ఉద్యమ సందర్భంగా, ఎన్నికల ముందు ప్రస్తావించిన ఉద్యోగాలు భర్తీ ఛేసేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నో ఉద్యమాలు చేసి ఆనాడు జీవోనెంబర్ 36 ద్వారా ముల్కీ నిబంధనలు తీసుకొచ్చారని, ఆ తరువాత ఎన్టీఆర్ హయంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన ఉద్యోగాలు తెలంగాణ వారికే దక్కాలని 610 జీవో తీసుకొచ్చారని లక్ష్మణ్ గుర్తు చేశారు. అయితే అదే జీవో అమలు ఉద్యంతోనే తెలంగాణ ఉద్యమం ఉధృతం అయిందన్నారు. అనేక ఉద్యోగ సంఘాలు, యుత ఉద్యోగాల కోసం 610 ఉద్యమాన్ని ప్రారంభిస్తే...ఇవాళా ఇంటికో ఉద్యోగం కాదు....కదా కనీసం ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డిగ్రీలు, పీజీలు పూర్చి చేసిన ఉన్నత విద్యావంతులు ఉద్యోగాల కోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని ఎదురు చూపులు చూస్తున్నారన్నారని అన్నారు. రాష్ట్రంలో ఎంతమంది నిరుద్యోగులున్నారన్న అంశంపై కూడా ప్రభుత్వం కాకిలెక్కలు చెబుతోందని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వమే ప్రకటించిందని, 46వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేశారని, జిల్లాలు, మండలాలు పెంచారన్నారు. ఏ విధంగా చూసిన రాష్ట్రంలో దాదాపు 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ కోర్సుగా డిగ్రీ,బిఈడీ

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఇంటిగ్రేటెడ్ డిగ్రీ, బిఈడీ కోర్సు అమలుపై యూనివర్సిటీల అభిప్రాయాలను అధికారులు సేకరిస్తున్నారు. 2019-20 నుంచి ఇంటిగ్రేటెడ్ డిగ్రీ, బిఈడీ కోర్సును అమలు చేయాలని జాతీయ సాంకేతిక విద్యా మండలి ఆలోచిస్తోంది. అందులో భాగంగా రాష్ట్రా ల అభిప్రాయాలను సేకరిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని యూనివర్సిటీల అభిప్రాయాలను తీసుకుని ఎన్‌సిటిఈకి పంపించాలని ఉన్నత విద్యా శాఖ అధికారులు భావిస్తున్నారు. త్వరలో యూనివర్సిటీల అభిప్రాయాలు వచ్చిన అనంతరం నివేదికను ఎన్‌సిటిఈకి పంపించనున్నారు. అయితే నాలుగు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సులో మూడు సంవత్సరాలు పూర్తి అయిన తరువాత వారికి డిగ్రీ కోర్సు పూర్తయినట్టు సర్టిఫికెట్ ప్రధానం చేస్తారా లేకపోతే కోర్సు మొత్తం పూర్తయిన తరువాత అంటే నాలుగేళ్లు పూర్తయిన తరువాత రెండింటికి కలిపి ఇంటిగ్రేటెడ్ కోర్సు సర్టిఫికెట్‌ను ఇస్తారా అనే దానిపై స్పష్టత లేదు. ఈ అంశాలను కూడా యూనివర్సిటీల నుంచి అభిప్రాయాలు వచ్చిన అనంతరం జత చేసి ఎన్‌సిటిఈకి పంపంచనున్నారు.

ప్రశాంతంగా 'టీఆర్‌టీ'

● టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణి ప్రసాద్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీ కోసం నిర్వహిస్తున్న ఉపాధ్యాయ నియామక పరీక్షలు(టిఆర్‌టి) శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 52 కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో పరీక్షలు జరిగాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి ఏ వాణిప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు భాషా పండితులు(తెలుగు) పరీక్ష జరిగింది. పరీక్షకు 17970 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 17333 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 92.8 శాతం మంది హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారిలో 95 శాతం మంది హాజరయ్యారని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్(తెలుగు) పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. దీనికి 16,827 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 15,473 మంది హాజరయ్యారు.శనివారం హెచ్‌ఎండీఏ పరిధిలోని 34 కేంద్రాలు, కరీంనగర్‌లో 4, వరంగల్‌లో 7, ఖమ్మంలో 4, నల్గొండలో 2, మెదక్‌లో ఒక కేంద్రంలో పరీక్షలు జరిగాయి. పరీక్షల తీరును టిఎస్‌పిఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ సెంటర్ నుంచి అధికారులు పరిశీలించారు.

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయండి

● సీఎంకు 12 బీసీ సంఘాల వినతి

హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రంలో విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కాబోతున్నందున వెంటనే ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని 12 బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లను జారీ చేయడం లేదని, ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు జోక్యం చేసుకొని విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసేలా ఆదేశాలు జారీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం బీసీ భవన్‌లో జరిగిన 12 బీసీ సంఘాల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమావేశంలో వివిధ బీసీ సంఘాల నేతలు ఎర్ర సత్యనారాయణ, గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, సి రాజేందర్, కె నర్సింహాగౌడ్, జి కృష్ణ, గొరిగే మల్లేష్ యాదవ్, టిఆర్ చందర్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఫీజురీయింబర్స్‌మెంట్ పొందుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు సుమారు 15 లక్షల మంది ఉన్నారని ఆర్ కృష్ణయ్య తెలిపారు. వారికి గత ఏడాది రీయింబర్స్‌మెంట్ నిధులు రూ. 1600 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. ఈ ఏడాదికి సంబంధించి మరో రూ. 2000 కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు.

28న సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ అధ్వర్యంలో నడపబడుతున్న బాలురు, బాలికల పాఠశాలల్లో పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్‌గా ఎంపిక కాబడిన అభ్యర్థులు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌తోపాటు పోస్టింగుల కోసం 28న నాంపల్లిలోని సంస్థ కార్యాలయంలో హాజరు కావాలని కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో అభ్యర్థులకు సూచించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గణితం, సాంఘిక శాస్త్రం సబ్జెక్టులకు చెందిన వారు ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు.

పెట్రోల్ ట్యాంకర్ బోల్తా

హైదరాబాద్, ఆంధ్రప్రభః ఓ పెట్రోల్ ట్యాంకర్ నడిరోడ్డు మీద బోల్తాపడింది. దీంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. రాజేంద్రనగర్ పరిధిలోని శివరాం పల్లి వద్ద శని వారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. పిల్లర్ నెంబర్ 273 వద్ద ఫుల్ లోడ్‌తో ఉన్న ట్యాంకర్ బోల్తాపడటంతో రోడ్డు నిండా పెట్రోల్ వెదజల్లుతోంది. ఘటనపై స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది తక్షణ చర్యగా పెట్రోల్ పారిన చోట నీళ్లు చల్లారు. అంతేకాదు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసు కున్నారు. ఘటనాస్థలికి సమీపంలోని కాలనీవాసులను ఖాళీ చేయించారు. ట్రాఫిక్‌ను సైతం దారి మళ్లించారు. దీంతో మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ రూట్‌లో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పీవీ ఎక్స్‌ప్రెస్‌పైనా తాత్కాలికంగా రాకపోకలను నిలిపేశారు. విమానాశ్రయానికి వెళ్లాల్సిన వారిని ఇతర రూట్లలో పంపించే ఏర్పాట్లు చేశారు. ఈ విధంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న తదుపరి పోలీసులు, సహా యక సిబ్బంది బోల్తాపడిన ట్యాంకర్‌ను తొలగించారు. ఆ మార్గంలో ట్రాఫిక్‌ని క్లియ ర్ చేశారు. పోలీసులు, సహాయక సిబ్బంది చేసిన ముందస్తు జాగ్రత్త చర్యల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఏదేమైనా పెను ప్రమాదం తప్పినట్లైందని అక్కడి స్థానిక ప్రజానీకం తెలిపారు.

అబద్ధాలు చెప్పడంలో కేసీఆర్ దిట్ట

● మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,ఆంధ్రప్రభ : ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అబద్ధాలు చెప్పడంలో దిట్ట అని మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. పద్మ అవార్డుల జాబితాలో తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన జాబితాలో తెలంగాణ ప్రముఖుల పేర్లు లేవని ఆయన పేర్కొన్నారు. మీడియాకు మాత్రం మరో జాబితాను విడుదల చేశారని ఆయన విమర్శించారు. ఆర్టీఐ చట్టం ద్వారా ప్రభుత్వం చేసిన తప్పిదం బయటకు వచ్చిందన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. విజయాలను తన ఖాతాలో వేసుకుని, వైఫల్యాలను ఇతరులకు అంటగట్టే నేర్పరి తనం ఉన్న కేసీఆర్ పద్మ అవార్డుల విషయంలోనూ అదే జరిగిందన్నారు. పద్మా అవార్డుల విషయంలో కేంద్రానికి 25 మంది పేర్లతో కూడిన పంపిన జాబితాలో మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు, జయశంకర్, అందే శ్రీ, గోరెటి వెంకన్న, చెన్నమనేని హనుమంతరావు తదితర పేర్లు లేవన్నారు. అయితే మీడియాకు విడుదల చేసిన జాబితాలో వీరు పేర్లు ఉన్నాయని ఆయన చెప్పారు.

టీఎస్‌కాప్ మొబైల్ యాప్‌కు యన్‌సీఆర్‌బీ ఉత్తమ అవార్డు

హైదరాబాద్, ఆంధ్రప్రభః టీఎస్ కాప్ మొబైల్ యాప్‌కు నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ఉత్తమ అవార్డు దక్కింది. టీఎస్ కాప్ మొబైల్ యాప్ ద్వారా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో పోలీసు సాధికారత కింద ఎన్‌సీఆర్‌బీ ట్రోఫీని తెలంగాణ రాష్ట్ర పోలీస్‌ను వరించింది. ఇందుకోసం నవంబర్ 2017లో నామినేషన్‌ల ప్రక్రియ మొదలైంది. ఇందులో ఆంధ్రప్రదేశ్, చండీగఢ్, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరాఖండ్‌లు పోటీ పడ్డాయి. ఈ పోటీలో బెస్ట్ ఐటీ ప్రాజెక్టు ఫర్ 2017 కింద టీఎస్‌కాప్ రియల్‌టైమ్ పోలీసింగ్‌లో తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఎన్‌సీ ఆర్‌బీ ట్రోఫీని కైవసం చేసుకుంది. చెన్నైలో ఈ నెల 28న ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో ఈ ట్రోఫీని బహుకరిస్తారు. ఎన్‌సీఆర్‌బీ ట్రోఫీని తెలంగాణ రాష్ట్ర పోలీస్ పొందడం వరుసగా ఇది రెండోసారి. హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో హైదరాబాద్ కాప్ మొబైల్ యాప్ సక్సెస్ సాధించడంతో మొత్తం రాష్ట్రవ్యాప్తంగా టీఎస్‌కాప్ మొబైల్ యాప్‌ను జనవరి 1,2018న డీజీపీ మహేందర్‌రెడ్డి ప్రారం భించారు. పోలీసు శాఖలో సంస్కరణల అమలులో డీజీపీ మహేందర్‌రెడ్డి కృషి చేశారు. చేస్తున్నారు కూడా. ఈ టీఎస్‌కాప్ మొబైల్‌యాప్‌లో 54 రకాల సర్వీసులను అందుబాటులోకి తెచ్చారు. మరిన్ని సర్వీసులను ఇందులో అప్‌లోడ్ చేసే విధంగా ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ టీఎస్‌కాప్ మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టడం వల్ల ఒనగూరే ప్రయోజనాలు ఈ విధంగా ఉన్నాయి. హోంగార్డు నుంచి డీజీ వరకూ ఈ టీఎస్‌కాప్ మొబైల్ యాప్ అందుబాటులోకి వచ్చింది. అయితే, వారి వారి పరిధిలో వారికి కావాల్సిన సర్వీసులను మాత్రమే ఇందులో అప్‌లోడ్ చేస్తారు.

ప్రాజెక్టులు పూర్తయ్యేవరకు
విశ్రమించను
మంత్రి హరీష్‌రావు సుడిగాలి పర్యటన



మహబూబ్‌నగర్, ప్రభన్యూస్ బ్యూరో : ప్రాజెక్టులను పూర్తి చేసే వరకు విశ్రమించేది లేదని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రాజెక్టుల పనులను పరిశీలించే కార్యక్రమంలో భాగంగా శుక్ర, శనివారాలు ప్రాజెక్టుల పనులను ఆయన పర్యవేక్షించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కెఎల్ఐ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు వేగవంతం చేయాలని అధికారులను ఉరుకులు, పరుగులు పట్టించారు. శుక్రవారం రాత్రి నాగర్‌కర్నూల్‌లో ప్రాజెక్టుల పనులకు సంబంధించి అధికారులకు రాత్రి 1 గంటల వరకు సమీక్షనిర్వహించారు. అనంతరం శనివారం ఉదయం నాగర్‌కర్నూల్ పట్టణంలోని ట్యాంక్ బండ్‌పై మార్నింగ్ వాక్ నిర్వహించి అక్కడ చేపట్టవాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం మార్కెట్ యార్డును సందర్శించి అక్కడ రైతులతో మద్దతు ధర విషయమై మంత్రి హరీష్‌రావు మాట్లాడారు. మార్కెట్‌లో రైతులకు వేరుశనగకు ఎలాంటి ధర ఉందని అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి కొల్లాపూర్‌కు బయలుదేరుతూ కెఎల్ఐ పనులను ఆయన పరిశీలించి అక్కడ రైతులతో మాట్లాడారు. కెఎల్ఐ కెనాల్ మీదుగా బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి వనపర్తి జిల్లా బల్జపల్లిలో సాయినాథ దేవాలయం విగ్రహ పతిష్టపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజాచైతన్య యాత్రకు
నాలుగు కమిటీలు
సీనియర్లకు బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ



హైదరాబాద్,ఆంధ్రప్రభ : టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం నుంచి చేపట్టే ప్రజా చైతన్య బస్సుయాత్రకకు సంబంధించి వివిధ కమిటిలను నియమించారు. బస్సుయాత్ర విజయవంతానికై పార్టీకి చెందిన సీనియర్లతో కలసి నాలుగు కమిటిలను ఏర్పాటు చేశారు. టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టివిక్రమార్క ఆధ్వర్యంలో 18 మంది సీనియర్లతో కలిసి సలహాకమిటి, మండలిలో విపక్ష నేత షబ్బీర్‌అలీ నేతృత్వంలో కార్యనిర్వహక (ఆర్గనైజింగ్) కమిటి, టీ పీసీసీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి ఆధ్యక్షతన ఆర్థిక కమిటి, టీ పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవితో పాటు మరికొంత మందికి మీడియా కమిటి బాధ్యతలు అప్పగించారు.

సలహా సంఘం : భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సలహా సంఘంలో పీసీసీ మాజీ అధ్యక్షులు వి. హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, ఏఐసీసీ కార్యదర్శులు చిన్నారెడ్డి, మధుయాష్కీగౌడ్, ఎంపీ నంది ఎల్లయ్య, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, మాజీమంత్రులు గీతారెడ్డి, డీకే అరుణ, సబితా ఇంద్రారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, కోదండరెడ్డి, అనిల్, కె లక్ష్మారెడ్డి, పార్టీ నేత పి. విజయ్‌కుమార్‌లు ఉన్నారు.

ఫైనాన్స్ కమిటీ : ప్రజా చైతన్యయాత్రకు సంబంధించి ఆర్థిక వ్యవహారాలు చూసేందుకు గాను టీ పీసీసీ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటిలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్. జగదీశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బిక్షపతియాదవ్, బి కైలాష్, ఎం.ఏ పహీమ్, ఎన్ శరత్‌రెడ్డి, సయ్యద్‌సాజిద్ పాషా, మామిడి గోపిలు ఉన్నారు.

కార్యనిర్వహణ కమిటి : మండలిలో విపక్ష నేత షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యనిర్వహణ కమిటిలో మాజీ మంత్రి దానం నాగేందర్ కో చైర్మన్‌గా అదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. సభ్యులుగా ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, సంపత్‌కుమార్, టి రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఆకుల లలిత, కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్, మాజీ ఎంపీలు మల్లు రవి, పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి ఆర్ దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, బూడిద బిక్షమయ్యగౌడ్, కూన శ్రీశైలంగౌడ్, ఆరెపల్లి మోహన్, చిత్తరంజన్‌దాసు, దయాసాగర్, పక్రుద్ధిన్, నేరెళ్ల శారద, జగన్నాయక్, అనిల్‌కుమార్‌యాదవ్, క్యామ మల్లేష్, జంగా రాఘవరెడ్డి, పి. కార్తిక్‌రెడ్డి, ఆదం సంతోష్, కౌశిక్‌రెడ్డి, రవి యాదవ్, రాజ్‌ఠాకూర్, నిరంజన్, గోసుల శ్రీనివాస్‌యాదవ్, చరణ్‌యాదవ్, మానవతరాయ్‌లు ఉన్నారు.

మీడియా కమిటి : మీడియా కమిటి చైర్మన్‌గా మాజీ ఎంపీ మల్లు రవికి అప్పగించగా సభ్యులుగా మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, దాసోజ్ శ్రవణ్, కొనగాల మహేశ్, హర్షవర్ధన్‌రెడ్డి, కమలాకర్‌రావు, సుధాకర్‌గౌడ్, ఏబీ శ్రీనివాస్, తిరునగరి సురేందర్, సుజాత్‌అలీ, హనుమంతరావు, సునితారావు, ఇందిరా, రమ్యారావు, కైలాష్‌నేత, శ్యామ్‌మోహన్, కిరణ్‌యాదవ్, సంధ్యారెడ్డిలను సభ్యులగా నియమించారు.

ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకే యాత్ర



టీఆర్ఎస్ పాలనలోని ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే టీ పీసీసీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్యయాత్రను చేపడుతున్నట్లు టీ పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరని ఆయన విమర్శించారు. రాష్ట్ర విభజన సమయంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ నాలుగేళ్లలోనే రూ. 2 లక్షల కోట్ల అప్పుల్లోకి వెళ్లిందని ఆయన ఆరోపించారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో టీ పీసీసీ ప్రతినిధులతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా చైతన్యయాత్ర ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతామన్నారు.

సీనియర్లకు దక్కని అవకాశం

టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం నుంచి చేపట్టే ప్రజా చైతన్య యాత్రకు సంబంధించి ప్రకటించిన నాలుగు కమిటిల్లో కొంత మంది సీనియర్లకు చోటు దక్కకపోవడంపై చర్చనీయాశంగా మారింది. యాత్రకు సంబంధించిన సలహా కమిటిలో సీఎల్పీ నేత జానారెడ్డిని పరిగణలోకి తీసుకోకపోవడంపై చర్చగా మారింది. అంతేకాకుండా మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనరసింహ, మాజీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీ విజయశాంతితో పాటు టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన రేవంత్‌రెడ్డికి కూడా చోటు కల్పించలేదు.

'డబుల్ బెడ్‌రూమ్' వేగవంతం
టర్కీ సాంకేతిక పరిజ్ఞానంతో ఇళ్ల నిర్మాణాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా నిర్మాణ పనుల్లో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని తలపెట్టింది. దీని వల్ల తక్కువ కాలంలోనే ఎక్కువ ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసేందుకు అవ కాశం ఉంటుందని భావిస్తోంది. అలాగే లబ్దిదారులకు కూడా త్వరగా ఇళ్ళను కేటాయించేందుకు అవకాశముంటుంది. ఈ నేపథ్యంలో టర్కీ దేశంలో అమలు చేస్తున్న టన్నెల్ ఫాం పద్దతిలో స్లాబ్‌ల నిర్మాణాన్ని డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళ పనుల్లో అమలు చేయాలని తలపెట్టారు. ఈ విధానాన్ని ఇప్పటికే బెంగళూర్, పూణ నగరాల్లో చేపట్టారు. ఆశించిన విధంగా ఫలితాలు కూడా ఉండడంతో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణంలో ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని నిర్ణయించింది.గ్రేటర్ పరిధిలో లక్షాఇరవైఐదువేల డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ళను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. అయితే అనేక కారణాల వల్ల ప్రభుత్వం ఆశించిన విధంగా పనులు వేగంగా జరగడం లేదు. కొన్ని ప్రాంతాల్లో స్థలం సమస్యలు తలెత్తుతుండగా...మరికొన్ని ప్రాంతాల్లో నిర్మాణా పనుల్లో వివిధ కారణాల వేగంగా బాగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో ఇళ్ళ నిర్మాణంలో వేగం పెంచేందుకు అవసరమైన అన్ని కోణాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగానే గ్రేటర్ పరిధిలోని రాంపల్లి ప్రాంతంలో నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మాణాల్లో ప్రయోగాత్మకంగా టన్నెల్ పాం పద్దతిలో స్లాబుల నిర్మాణం చేపట్టే విధానాన్ని జీహెచ్ఎంసీ అధికారులు అమలు చేస్తున్నారు.

కీలక ఐఏఎస్‌ల బదలీ?
కీలక బాధ్యతలకు పలువురు సీనియర్లు

ఆంధ్రప్రభ, హైదరాబాద్ : కొత్త పథకాలు, ఎన్నికల ఏడాది, ప్రభుత్వ ప్రాధావ్యాలు లక్ష్యాలుగా భేరీజు వేసుకుని ముందుకు సాగుతున్న ప్రభుత్వం అందుకు అనువుగా ఐఏఎస్‌ల కూర్పుపై సమీక్షిస్తోంది. ఎన్నికల ఏడాదిలో అనువైన టీమ్ కోసం సీఎం కేసీఆర్ దృష్టిసారించారు. బడ్జెట్‌కు ముందా లేక బడ్జెట్ తర్వాతా అనే అంశంపై ఇంకా స్పష్టత రాకపోయినా ఐఏఎస్ అధికారుల బదలీలు తప్పవనే సంకేతాలు వస్తున్నాయి. కొత్త ఏడాది రెండో రోజునే 25 మంది ఐఏఎస్ అధికారుల బదలీలతో పాలను ప్రక్షాళన చేసిన ప్రభుత్వం మరోసారి బదలీలకు యోచిస్తోంది. ఈ దఫా ఐఏఎస్‌లతోపాటు సీనియర్ ఏపీఎస్‌లకు స్థాన చలనం తప్పకపోవచ్చని తెలుస్తోంది.

రాజకీయ అవసరాలు, అధికారుల సమర్థతను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లుగా తెలియవచ్చింది. ఈ ఏడాది జనవరి 2న 25 మంది సీనియర్ ఐఏఎస్‌లను బదలీ చేసిన ప్రభుత్వం మరో నలుగురు జూనియర్లకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగులను ఇచ్చిన సంగతి తెలిసిందే. సీనియర్ ఐఏఎస్, స్పెషల్ సీఎస్‌లుగా ఉన్న ఇద్దరికి అప్రధాన్య పోస్టులనూ కేటాయించిన సంగతి విధితమే.

ఇంచార్జీలతో ఇబ్బందులు...

ఇప్పుడున్న పలువురు అధికారులకు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పర్యాటక శాఖ కార్యదర్శిగా ఉన్న బి వెంకటేశం బిసి సంక్షేమ శాఖ కార్యదర్శిగా, రెవెన్యూ, వాణిజ్య పన్నుల ముఖ్య కార్యదర్శి సోమేష్‌కుమార్ ఆబ్కారీ కమిషనర్‌గా, జలమండలి ఎండీ దానకిషోర్ మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా, యాదాద్రి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్ జనగామ కలెక్టర్‌గా, మంచిర్యాల కలెక్టర్ కర్నన్ జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్‌గా, సంగారెడ్డి కలెక్టర్ మానిక్యరాజ్ కన్నన్ మెదక్ కలెక్టర్‌గా, ఖమ్మం కలెక్టర్ లోకేష్ కుమార్ మహబూబాబాద్ కలెక్టర్‌గా, శాంతి కుమారి సీఎం ముఖ్య కార్యదర్శిగా, మహిళా శిశు సంక్షేమ శాఖతోపాటు వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా ఇంచార్జి విధులను నిర్వహిస్తున్నారు.

పలువురికి పదోన్నతులు...

రాష్ట్రంలోని 2002 బ్యాచ్‌కు చెందిన నలుగురు ఐఏఎస్‌లకు ఇప్పటికే కార్యదర్శులుగా పదోన్నతి దక్కింది.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు, జ్యోతి బుద్ధప్రకాశ్, హెచ్ఎండీఏ కమిషనర్ చింజీవులు, కేంద్ర రక్షణశాఖలో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న సుదర్శన్‌రెడ్డిలకు కార్యదర్శులుగా పదోన్నతులు దక్కాయి. ఈ దఫా బదలీల్లో వీరికి కీలక స్థానాలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

ఓట్లను తొలగిస్తున్నారు
ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

హైదరాబాద్,ఆంధ్రప్రభ : అధికార టీఆర్ఎస్ పార్టీ వారికి అనుకూలంగా లేని వారి ఓట్లను ప్రభుత్వం తొలగిస్తోందని మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి విమర్శించారు. శనివారం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల అవకతవకలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరపాలని ఎన్నికల కమిషన్‌ను కోరినట్లు వివరించారు.ఎన్నికల సంఘం స్పందించకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ఇటీవల జరిగిన వివిధ గ్రామాల్లో జరిగిన పంచాయితీ ఉప ఎన్నికల్లో జరిగిన అక్రమాలను ఆధారాలతో సహా ఎన్నికల కమిషన్‌కు వివరించినట్లు తెలిపారు.

అదిలాబాద్ జిల్లా దంతాలపల్లి గ్రామానికి ఉప ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు 2 వేల 701 ఓట్లు ఉన్నట్లు ప్రకటించి.. చివరకు 742 ఓట్లను తొలగించి 1959 ఓట్లతోనే ఎన్నికలు నిర్వహించారని ఆయన తెలిపారు. ఇలా రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో అధికార పార్టీకి అనుకూలంగా లేని ఓట్లను తొలగించారని ఆయన వివరించారు. ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో మర్రి శశిధర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు జి. నిరంజన్, శ్యామ్‌మోహన్, వినోద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'మూసీ' అభివృద్ధిపై డిజైన్ కాంపిటీషన్

- గండిపేట చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దండి
- అధికారులను ఆదేశించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: మూసీనది అభివృద్ధీ సుందరీకరణపై అంతర్జాతీయ స్థాయి డిజైన్ కాంపిటీషన్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు. అదే విధంగా 2020 నాటికి గండిపేట చెరువును నిర్మించి వంద సంవత్సరాలు పూర్తి అవుతున్న నేపథ్యంలో దీనిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.శనివారం మూసీ, గండిపేట్ చెరువు అభివృద్ధిపై కేటీఆర్ సమీక్షించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ కార్యాలయంలో జరిగిన మూసీ అభివృద్ధీ, సుందరీకరణ కార్యక్రమాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.మూసీ చుట్టూ ఏర్పాటు చేయనున్న ఎక్స్‌ప్రెస్ వేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంపై మొదట చర్చించారు. మూసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఫీజిబిలిటీ రిపోర్టు తయారైందని, సాగునీటి శాఖ చేపట్టే హైడ్రాలిక్ సర్వే కూడా త్వరలోనే పూర్తి అవుతుందని మంత్రికి అధికారులు వివరించారు. ఇప్పటికే మూసీ అభివృద్ధి కోసం అవసరమైన పర్యావరణ అనుమతుల కోసం దరఖాస్తు చేసినట్లు తెలిపారు. మూసీ నీటిని శుద్ధిపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వాటర్‌వర్క్స్, పీసీబీ, టీఎస్ ఐఐసీ అధికారులతో ఒక జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లో ఈ అంశంపై ప్రాథమిక నివేదిక ఇవ్వాలని సూచించారు. మూసీ సుందరీకరణ కోసం ఇప్పటికే ప్రభుత్వ ప్రాథమికంగా పలు ప్రణాళికలు రూపొందించిందని, మూసీ సుందరీకరణలో చేపట్టాల్సిన



కార్యక్రమాలు, వంతెనల నిర్మాణం, ఎస్‌టిపీసీల నిర్మాణం వంటి అంశాలను అత్యంత సుందరంగా తీర్చిద్దాలన్నారు. ఇందుకోసం త్వరలోనే ఒక డిజైన్ కాంపిటీషన్ ప్రారంభించబోతున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. స్థానికంగా ఉన్న నగర పౌరుల నుంచి నదుల సుందరీకరణలో పాలు పంచుకున్న ప్రపంచస్థాయి సంస్థల సూచనలు తీసుకునేందుకు ఈ డిజైన్ కాంపిటీషన్ ఉపయోగపడుతుందన్నారు. మూసీ సుందరీకరణ కోసం నదిలో నిరంతరం మంచినీరు ప్రవహించేలా చేసేందుకు ఉన్న అవకాశాలపై ఆయన చర్చించారు. తదనంతరం వందేళ్ళు పూర్తి చేసుకుంటున్న గండిపేట్‌ను చెరువును కూడా అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. పర్యాటకులను ఆకర్శించే విధంగా ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో టూరిజం, జీహెచ్ఎంసీ, హెచ్ఎండిఏ, జలమండలి, సాగునీటి శాఖ, రెవిన్యూ శాఖకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

బాబ్లీపై కొత్త పేచీ
నీటిని ఎగ్గొట్టేందుకు మహారాష్ట్ర ఎత్తులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: బాబ్లీ నుండి మార్చిలో తెలంగాణకు రావాల్సిన 0.6టిఎంసిల నీటిని ఎగ్గొట్టేందుకు మహారాష్ట్ర కొత్త ఎత్తులు వేస్తోంది. ఈ నీటిని విడుదల చేయలేమంటూ మహారాష్ట్ర రాసిన లేఖపై తెలంగాణ ప్రభుత్వవర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ఎగువ ప్రాజెక్టుల్లో చెప్పుకోదగ్గ నిల్వలు ఉన్నందున బాబ్లీ నుండి రాష్ట్రానికి దక్కాల్సిన నీటిని విడుదల చేయాల్సిందేనని తెలంగాణ కోరింది. సుప్రీంకోర్టు తీర్పు ఉన్నా.. మహారాష్ట్ర నీటివిడుదల విషయంలో తిరకాసుకు దిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా 0.6టిఎంసిల నీటిని విడుదల చేయాలంటూ తెలంగాణకు చెందిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు అధికారులు నాందేడ్ సిఈకి తిరిగి లేఖ రాశారు.

ఎస్సారెస్పీలో అడుగంటిన జలాలు..

ప్రస్తుతం ఎస్సారెస్పీలో 90.31టిఎంసిల సామర్థ్యానికి గాను 26.98టిఎంసిల జలాలే ఉన్నాయి. ఇందులో డెడ్‌స్టోరేజీని పరిగణనలోకి తీసుకుంటే పది టిఎంసిలు మించి ఉండవు. 0.6టిఎంసిల నీరు వస్తే తాగునీటికి దోహదపడతాయని అధికారులు భావిస్తున్నారు. సుప్రీం తీర్పు ప్రకారం ప్రతి ఏటా జూలై1న గేట్లు తెరిచి అక్టోబర్ 28వరకు సహజ ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని మహారాష్ట్రను ఆదేశించింది.

అక్టోబర్ 29నుండి మరుసటి ఏడాది జూన్ 30వరకు ప్రాజెక్టు గేట్లు మూసి ఉంచాలని సూచించింది. మార్చి1న గేట్లు ఎత్తి 0.6టిఎంసిలను దిగువకు వదలాలని



సూచించింది. ఈ ఆదేశాల మేరకు అక్టోబర్ 29న ప్రాజెక్టు 14గేట్లు దింపింది. మళ్ళీ మార్చి1న గేట్లు తెరిచి 0.6టిఎంసిలు వదలాల్సి ఉంది. అయితే ప్రస్తుతం బాబ్లీలో 0.48టిఎంసిల నీరు మాత్రమే ఉన్నందున విడుదల సాధ్యంకాదని మహారాష్ట్ర లేఖ రాసింది. అయితే బాబ్లీ ఎగువన ఉన్న గైక్వాడ్ ప్రాజెక్టులో ప్రస్తుతం 102.73టిఎంసిలకు గాను 77టిఎంసిల నీళ్లు, దిగువన విష్ణుపురిలోనూ 2టిఎంసిల నీళ్ళున్నందున విడుదల చేయమని తెలంగాణ అధికారులు కోరినట్లు సమాచారం. దీనిపై మహారాష్ట్ర ఇంకా నిర్ణయం ప్రకటించలేదు. తెలంగాణ ప్రాజెక్టులకు మహారాష్ట్ర సహకరిస్తున్న దృష్ట్యా సామరస్యంగానే అధికారులు వ్యవహరిస్తున్నారు. నీటి విడుదలపై ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత రానుంది.

విపక్షాల కట్టడికి కేసీఆర్ స్కెచ్
సొంత సెగ్మెంట్లలోనే బంధించే ప్లాన్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: విపక్ష నేతలను కట్టడి చేసేందుకు తెలంగాణ రాష్ట్రసమితి నయావ్యూహాన్ని రచిస్తోంది. రాష్ట్రంలోని ప్రధాన పక్షాలు.. వచ్చే ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా ఇప్పటి నుండే వ్యూహాలకు పదునుపెడుతుండగా, ఎన్నికల వ్యూహాల్లో ఆరితేరిన సిఎం కెసిఆర్ విపక్షనేతలకు చెక్ చెప్పేందుకు మరో ప్లాన్ రెడీ చేశారు. సీనియర్ నేతలను వారి సొంత నియోజకవర్గాల్లోనే.. అష్టదిగ్బంధనం చేసి ఓడించే లక్ష్యంతో వ్యూహం రూపొందిస్తున్నారు. బలమైన నేతలను ప్రత్యర్థులుగా నిలిపి.. సొంత నియోజకవర్గాల్లోనే చెమటలు పట్టించాలని భావిస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో అంచనాలను తల్లకిందులు చేసి ఒంటిచేత్తో టిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్.. అధికారం నిలుపుకునే దిశగా, వరుసగా రెండోసారి గులాబీజెండా ఎగురవేసేదిశగా పకడ్బందీ వ్యూహాలు రూపొందిస్తున్నారు.

రాష్ట్రంలోని 119అసెంబ్లీ నియోజకవర్గాల్లో వందకు పైగా సీట్లు గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేస్తున్న టిఆర్ఎస్, పలువార్లు నిర్వహించిన సర్వేలలో ప్రజాదరణే తమకే ఉన్నట్లు ప్రకటించింది. ఇటీవల కాలంలో విపక్షనేతలు కార్యక్రమాల జోరు పెంచగా, కీలక నేతలుగా భావిస్తున్న వారు.. వివిధ కార్యక్రమాల పేరుతో తమ నియోజకవర్గాలు దాటి ఇతర ప్రాంతాల్లో బాగా తిరుగుతున్నారు. విపక్ష కాంగ్రెస్‌కు పూర్వ నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలు బలమైన స్థావరాలుగా ఉండగా, ఆ రెండు జిల్లాల నుండే ప్రస్తుతం 8మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. నల్లగొండ ప్రాంతం నుండి సిఎం పోటీచేయడం ఖాయమన్న ప్రచారం గతంలో జరగ్గా.. ఆ తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి హరీష్‌రావు కూడా దీనిని ప్రస్తావించారు. సిఎం గారిని.. నల్లగొండ ప్రజలు పోటీచేయాలని కోరుకుంటున్నారు అంటూ ఫీలర్ వదిలారు. నల్లగొండ రాజకీయాల్లో ఇది కలకలం రేపింది. అయితే సిఎం నల్లగొండ నుండి బరిలోకి దిగకపోయినా... కాంగ్రెస్‌కు చెమటలు పట్టించే బలమైన అభ్యర్థులు బరిలో నిలవడం ఖాయమని టిఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. నల్లగొండలో బలమైన నేతలుగా ఉన్న జానారెడ్డి నాగార్జునసాగర్‌కు, టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ నియోజకవర్గానికి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మూడు నియోజకవర్గాల్లో బలమైన నేతలను రంగంలోకి దింపే ప్లాన్ చేస్తున్నారు. కొత్తనేతలను తెరపైకి తీసుకురావడం.. లేదా నేతల స్థానాలు మార్చడం వంటి బహుముఖ వ్యూహాలపై టిఆర్ఎస్ కసరత్తు చేస్తోంది.

ప్రతిష్ఠాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టు

- సాగునీరు. తాగునీరు కోసమే ఎత్తిపోతల ప్రాజెక్టు
- ఉపముఖ్యమంత్రి మహముద్ అలీ, మండలి చైర్మన్ స్వామిగౌడ్

పెద్దపల్లి భూపాలపల్లి, ప్రభన్యూస్ : కాళేశ్వరం ఎత్తి పోతల ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా తీసుకుందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మహముద్‌అలీ, శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్ అన్నారు. శనివారం కాళేశ్వరం ఎత్తి పోతల ప్రాజెక్టు నిర్మాణం పనులను పరిశీలించడానికి శాసన మండలీ చైర్మన్ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రితో పాటు 25 మంది ఎమ్మెల్సీలు రెండవ రోజు శనివారం అన్నారం బ్యారేజీని సందర్శించి అనంతరం సుందిళ్ళ బ్యారేజీకి తరలి వెళ్ళారు. అంతకు ముందు ఎమ్మెల్సీల బృందం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వారిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టు బ్యారేజి నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెనుకాడకుండా ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం నిర్మాణానికి పూనుకోవడం జరిగిందని అన్నారు. ప్రాజెక్టుకు అయ్యే వ్యయం ప్రధానం కాదని ప్రాజెక్టు మూలంగా కోటి 20వేల ఎకరాలకు పైగా వ్యవసాయ భూములకు రెండు పంటలకు గాను నీటిని సరఫరా చేసే విధంగా మన ఇంజనీర్లు ప్రాజెక్టు నిర్మాణాన్ని రూపకల్పన చేశారని అన్నారు. గోదావరి నదిలో నీటి ప్రవాహాన్ని దారి మళ్ళించి నిర్మాణ పనులను శరవేగంగా జరిగే విధంగా కాంట్రాక్టు కంపెనీలను అనుక్షణం అప్రమత్తం చేయడం జరుగుతున్నన్నారు. ప్రతిపక్షాలు మొదట కొంత విమర్శలు చేసినా ప్రాజెక్టు నిర్మాణం, దాని వలన ఉపయోగాలను చూసి ప్రాజెక్టుకు జాతీయ హోదా కావాలని కోరుతున్నారన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో ప్రతిపక్షాలు నిర్మా ణాత్మకమైన సూచనలు ఇస్తే స్వీకరించడం జరు గుతుందన్నారు. ప్రాజెక్టు నిర్మానానికి ఎదురైన అడ్డం కులన్నీ తొలిగిపోయాయన్నారు. చైనా సాంకేతికతతో అపార్టుమెంట్ నిర్మాణం చేశారని ఇలాంటివే రాష్ట్రంలో పలు చోట్ల చేపట్టే విధంగా ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతామన్నారు. శుక్రవారం మేడిగడ్డ బ్యారేజి చూడటం జరిగిందని ఈ రోజు అన్నారం, సుందిళ్ల తదితర బ్యారేజీలను



సందర్శించామని ఈ రెండు రోజుల కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శన ఎమ్మెల్సీలందర్నీ సంతృప్తి పరిచిందని అన్నారు.

నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

కాళేశ్వరం ప్రాజెక్టు మహాఅద్భుతం అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమ్మూద్‌అలీ పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా , మంథని మండలం సిరిపురం వద్ద నిర్మిస్తున్న సుందిళ్ల బ్యారేజీ, పంప్‌హౌస్ పనులతోపాటు ధర్మారం మండలం షాయంపేట వద్ద ప్యాకేజీ 6 పనులను ఎమ్మెల్సీల బృందంతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంజనీర్లకు ఇంజనీర్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని, గోదావరి జలాలను ఒడిసి పట్టుకొని నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు రూపుదిద్దుకున్నదే కాళేశ్వరం ప్రాజెక్టు అని అన్నారు.

కాదేది కవితకు అనర్హం అన్నాడు మహాకవి శ్రీశ్రీ. చూడబోతే ఈ మాట కవితకు మాత్రమే కాదు కరెన్సీ నోట్లకు సైతంవర్తిస్తుందని కొన్ని దేశాలు తేటతెల్లం చేస్తున్నాయి. ఆయా దేశాలకు కరెన్సీ నోటు కేవలం ఆర్థిక లావాదేవీలకు వాడుకునే ఉపకరణం మాత్రమే కాదు. దేశ చారిత్రక, ప్రాకృతిక, వైజ్ఞానిక, సాంస్కృతిక, సాహితీ అంశాలను ప్రతిబింబించే ఒక వేదిక కూడా. పక్షులు, జంతువులు, స్మారక చిహ్నాలు, చిరస్మరణీయ సాహితీవేత్తలు, పోరాట యోధులు, ఘనమైన కట్టడాలు కరెన్సీ నోటుపై కొలువుదీరుతుంటాయి. ఇలా వారందరికీ చోటు ఇస్తూనే చెరిగిపోని, చిరిగిపోని విధంగా కలకలం ఉండిపోయేలా నాణ్యమైన ముడిసరకుతో కరెన్సీ నోటును ముద్రిస్తున్నాయి. చూపుతిప్పుకోలేని విధంగా వర్ణశోభితంగా కనువిందు చేయడం వాటి నైజం. అలాంటి 19 దేశాల అందమైన కరెన్సీ నోట్లు మీ కోసం...

కరెన్సీ నోట్లే... కళాఖండాలు



ఫ్రెంచ్ వెస్ట్ ఆఫ్రికా

ఈ ఫ్రాంక్ కరెన్సీ నోటు 1960లో చలామణీలోకి వచ్చింది.



నార్వే

నార్వే దేశం తన క్రోన్ నోటు కొత్త డిజైన్‌ను 2017లో ప్రపంచం ముందుకు తీసుకువచ్చింది.



ఐస్‌ల్యాండ్

దేశానికి చెందిన పలువురు రాజకీయ నేతలు, కళాకారులు క్రోనుర్ నోటుపై కొలువుదీరి ఉంటారు.



మంగోలియా

20వేల టుగ్రిక్ కరెన్సీ నోటుపై 13వ శతాబ్దపు యోధుడు చెంగిజ్ ఖాన్ చిత్రం ఉంటుంది.



ఆస్ట్రేలియా

1988లో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టిన తొలిదేశంగా పేరు తెచ్చుకుంది. యుక్త వయస్సులో రెండవ ఎలిజబెత్ రాణి, తదితర ప్రముఖులు నోట్లపై కనిపిస్తుంటారు.



భూటాన్

గుల్‌ట్రుమ్ కరెన్సీ నోటు1974 నుంచి చలామణీలో ఉంది.



అరుబా

ఫ్లోరిన్ నోటును 1986లో ప్రవేశపెట్టారు.

నెథర్లాండ్స్

2002లో యూరోలోకి మారడానికి ముందు డచ్ గిల్డర్ అనే కరెన్సీ 17వ శతాబ్దం నుంచి చలామణీలో ఉన్నది.





ఇజ్రాయెల్

ఎన్ఐఎస్ 200 షెకెల్ నోటు 2015, డిసెంబర్‌లో చలామణీలోకి వచ్చింది. దీనిపై హిబ్రూ కవి నాథన్ అల్టెర్మ్యాన్ కనిపిస్తారు. అంతేకాక అంధులు సైతం గుర్తించేలా ఈ నోటును రూపొందించారు.



సింగపూర్

1976 నుంచి 1984 మధ్య చలామణీకి తీసుకువచ్చిన ఈ నోట్లపై పసుపు పచ్చని సన్ బర్డ్, సింగపూర్ ఛాంగి అంతర్జాతీయ విమానాశ్రయం కనువిందు చేస్తుంటాయి.



కెనడా

ఈ దేశం మరింత భద్రత, మన్నికతో పాటుగా రీసైకిల్ చేసే విధంగా ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు చలామణీ చేస్తున్నది.

ఉజ్బెకిస్తాన్

1993 దాకా చలామణీలో ఉన్న రష్యన్ రూబెల్ స్థానంలో సొమ్ రంగప్రవేశం చేసింది.





చెక్ రిపబ్లిక్

ఐరోపా యూనియన్‌లో భాగంగా యూరోను చలామణీలోకి తీసుకువద్దామని చెక్ రిపబ్లిక్ భావించింది. కానీ ఈ ప్రతిపాదనపై అంతర్గతంగా వ్యతిరేకత, ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి రావడంతో ఎప్పటిలాగానే కొరునా కరెన్సీ నోట్లు చలామణి అవుతున్నాయి.



ట్రినిడాడ్ అండ్ టొబాగో

సెంట్రల్ బ్యాంక్ స్వర్ణోత్సవం సందర్భంగా జారీ చేసిన 50 డాలర్ల నోటుపై ఎరుపు రంగు పుష్పం, కార్నివాల్ దుస్తుల్లో మహిళ సందడి.

మాల్దీవులు


ఈ 100 రుఫియా కరెన్సీ నోటుపై కొలువుదీరిన అబు-అల్ బరకాత్ సమాధి.





జపాన్

ఈ 5,000 యెన్ నోటుపై దేశ తొలి మహిళా రచయిత్రి ఇచియో హిగుచి చిత్రం ఉంది.



ఉగాండా

2010లో చలామణీలోకి వచ్చిన ఈ 50వేల షిల్లాంగ్ నోటుపై దేశ స్వతంత్ర స్మారకం, బివిండి వర్షారణ్యం, వీపుపై వెండి రంగుతో పర్వత గొరిల్లా కనువిందు.

ఈజిప్టు

20 పౌండ్ల నోటుపై ముహమ్మద్ అలీ మసీదు, యుద్ధ రంగంలో రథం.



కజక్‌స్థాన్

2012లో చెలామణీలోకి వచ్చిన ఈ టెంగె కరెన్సీ నోటుపై కజల్ ఎలి స్మారకం, దేశ పటం, చిరుతపులి ఆకారం.



రెవెన్యూ ఉద్యోగులకు కేసీఆర్ కానుక

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10,809 మంది రెవెన్యూ ఉద్యోగులు 24,410 మంది వీఏవోలు, 530 మంది సర్వే విభాగం ఉద్యోగులు, మొత్తం 35,749 మంది ఉద్యోగులకు అదనంగా ప్రభుత్వం ఇచ్చే ఈ మూల వేతనం వర్తిస్తుందని తెలిపారు. విధి నిర్వహణపట్ల చిత్తశుద్ధి, అంకితభావం కలిగిన ఉద్యోగులందరినీ గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్రంపట్ల, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపట్ల నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులు తెలంగాణలో ఉండడం ఇక్కడి ప్రజలు, రైతులు అదృష్టంగా భావించాలని ముఖ్యమంత్రి అభివర్ణించారు.

ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలయ్యేలా చూస్తూ సకాలంలో ఆ ఫలితాలను లబ్ధిదారులకు చేరవేస్తున్న ఉద్యోగులందరికీ రాష్ట్ర ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. దాదాపు 80 సంవత్సరాల క్రితం భూ రికార్డుల ప్రక్షాళన జరిగిందని, తదనంతర ప్రభుత్వాలు ఈ విషయాన్ని పట్టించుకోకపోగా అస్తవ్యస్తంగా, గందరగోళంగా భూముల నిర్వహణ కొనసాగిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు, అధికారుల మధ్య తేడాలు, ప్రభుత్వంతో గొడవలు, చిక్కులను పరిష్కరించుకోలేని పరిస్థితుల్లో న్యాయస్థానాలను సంప్రదించడం లాంటి అనేక సందర్భాలను గుర్తించామన్నారు. భూముల క్రయ విక్రయాలు, యాజమాన్యంలో వచ్చిన మార్పులు ఎప్పటికప్పుడు నమోదు చేయకపోవడంతో భూ తగాదాలు వేలాది కుటుంబాలను నాశనంచేసే స్థాయికి చేరుకుందన్నారు.

ప్రస్తుతం తాము చేపట్టిన పారదర్శకమైన ప్రక్షాళన కార్యక్రమంతో ప్రతి అంగుళం భూమి ఆన్‌లైన్‌లో నమోదు చేయబడిందని తెలిపారు. తద్వారా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ప్రతి గ్రామీణ కుటుంబానికి సాధ్యమవుతుందన్నారు. ఏ భూమికి ఎవరు యజమానులో క్షణాల్లో తెలుసుకుని సమస్యలు పరిష్కరించే వెసులుబాటు రెవెన్యూ అధికారులకు కూడా కలిగిందన్నారు.

ఇకనుంచి కాగితాలు, సంతకాలు లేకుండానే బ్యాంకు రుణాలు

అదే సమయంలో పంట రుణాలు, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాల కోసం కాగితాలు పట్టుకుని బ్యాంకుల చుట్టూ తిరగకుండా, అధికారుల సంతకాలు అవసరం లేకుండా ఆన్‌లైన్ డాటా ఆధారంగా సకాలంలో రుణం పొందేందుకు వెసులుబాటు కలిగిందన్నారు. ఈ ప్రక్షాళన కార్యక్రమంలో ప్రతి రైతు కుటుంబాన్ని పలకరించిన రెవెన్యూ ఉద్యోగులు యాజమాన్య హక్కులు, తగాదాలపై స్పష్టమైన సమాచారాన్ని సేకరించి నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందజేసినట్టు చెప్పారు. అసైన్డ్ భూములను అనుభవిస్తున్న వారి విషయంలో కూడా స్పష్టమైన సమాచారం ప్రభుత్వానికి అందిందన్నారు. ఆ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 22.5 లక్షల ఎకరాల భూమిని పేదలకు ప్రభుత్వం పంచినట్టు వెల్లడైందన్నారు. పంచిన ఈ భూముల్లో 20 లక్షల ఎకరాలు మాత్రమే లబ్ధిదారుల చేతుల్లో ఉన్నాయని, మిగతా రెండున్నర లక్షల ఎకరాలు ఆక్రమణదారులు అనుభవిస్తున్నారని సీఎం కేసీఆర్ వివరించారు.

ఆన్‌లైన్ విధానంతో మెరుగైన పౌర సేవలు

కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు ఏ విధమైన మెరుగైన పౌర సేవలు పొందుతున్నారో, అదే స్థాయిలో భూ రికార్డుల ప్రక్షాళన ద్వారా కూడా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సీఎం కేసీఆర్ అభిప్రాయపడ్డారు. జిల్లాల్లో కొత్తగా నియమితులైన కలెక్టర్ల ప్రతిభకు ఈ ప్రక్షాళన కార్యక్రమం ఓ గీటురాయి అని వ్యాఖ్యానించారు. కలెక్టర్లంతా తమ విధులను గొప్పగా నిర్వహిస్తున్నారన్న ప్రశంసలు వినిపిస్తున్నాయన్నారు. గతంలో పోలిస్తే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికార యంత్రాంగం పనితీరు ఎంతో మెరుగు పడిందని, చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించి లక్ష్యాలను చేరుకుంటున్నారని పునరుద్ఘాటించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

వివాద భూములకు త్వరలో పరిష్కారం

కోర్టు కేసుల్లో ఉన్న భూములు అటవీ, రెవెన్యూ శాఖల మధ్య వివాదంలో ఉన్న భూములు మినహాయిస్తే మిగతా వ్యవసాయ భూములన్నీ స్పష్టమైన సమాచారంతో ధరణి వెబ్‌సైట్‌లో ప్రజలందరికీ అందుబాటులో ఉంచే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. వివాద భూముల విషయంలోనూ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని, వాటిని కూడా త్వరలోనే పరిష్కరించి యాజమాన్య హక్కుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామన్నారు. దేశంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్ర ప్రభుత్వం సాధించని విధంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూముల రికార్డులను ప్రక్షాళన చేయడం ప్రభుత్వం గర్వంగా పరిగణిస్తోందన్నారు. ఆ దిశగా ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చి సకాలంలో ప్రక్రియను పూర్తి చేసినందుకే ఒకనెల మూల వేతనాన్ని రెవెన్యూ ఉద్యోగులకు ప్రభుత్వం బహుమతిగా అందిస్తోందన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ పనితీరు భేష్

అదే సమయంలో వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది కూడా కష్టపడి పని చేస్తున్నారని, తద్వారా ప్రజారోగ్యం మెరుగు పడిందని అన్నారు. గతంలో ప్రతియేటా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రెండు లక్షలలోపే ప్రసవాలు జరిగేవని, ప్రస్తుతం ఆ సంఖ్య అనేక రెట్లు పెరిగిందని తెలిపారు. నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో ఇంజనీర్లు, రోడ్ల నిర్మాణంలో పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి అధికారులు, ఇతర శాఖల్లోని ఉద్యోగులు ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో కష్టపడి పని చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం ప్రశంసల వర్షం కురిపించారు.

అవినీతిరహితంగా అక్రమాలకు దూరంగా ఫలితాలు సాధిస్తున్నందుకు తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరుస్తున్న ఉద్యోగులందరికీ మెరుగైన జీతభత్యాలు అందించాలన్నదే తన అభిమతమని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ వచ్చిన వెంటనే ఉద్యోగులందరికీ 42 శాతం ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ చేశామన్నారు. అలాగే ప్రత్యేక ఇంక్రిమెంట్ కూడా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగులకు మరిన్ని విధాలుగా ప్రభుత్వం ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని, మరింత మెరుగైన వేతనాలు అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఈ సమావేశంలో ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ సలహాదారు జిఆర్ రెడ్డి, సీఎంవో ఉన్నతాధికారి నర్సింగ్‌రావు, సీనియర్ అధికారులు రాజేశ్వర్ తివారి, రామకృష్ణారావు, శివశంకర్, వాకాటి కరుణ, స్మితా సబర్వాల్, కలెక్టర్లు రఘునందన్‌రావు, ఎంవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాస్‌బుక్‌ల ముద్రణ టెండర్ రద్దు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి కేసీఆర్ సీరియస్ అవడంతో మొత్తం టెండర్‌ను రద్దు చేయాలని ఆదేశించారు. తద్వారా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని సెంట్రల్ సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్‌తో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఎంఓయూను తెలంగాణ ప్రభుత్వం రద్దు చేసుకుంది. ఒప్పందంలో పేర్కొన్న ఒక్కో పాస్ పుస్తకానికి రూ.200 చాలవంటూ సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ లేవనెత్తిన అభ్యంతరాలతో మొత్తం టెండర్‌ను రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తాజాగా ఇంత పెద్ద సంఖ్యలో పాస్ పుస్తకాల ముద్రణ ఇంత తక్కువ గడువులో సాధ్యం కాదని, మరింత సమయం పెంచాలని ప్రభుత్వ ముద్రణా సంస్థ తెలంగాణ సర్కార్‌ను కోరింది. మార్చి11కు పూర్తి చేయలేమని, గడువును ఏప్రిల్ 30కి పెంచాలని ప్రభుత్వాన్ని కోరింది. వారంలోగా ప్రయోగాత్మకంగా 11వేల పాస్ పుస్తకాలను ముద్రించి అందించాల్సి ఉండగా సాంకేతిక సమాచార లోపం కారణంగా ముద్రణ చేయలేకపోయామని, కావాల్సిన సమాచారం అందని కారణంగా జాప్యమవుతోందని ప్రభుత్వానికి సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ వివరణ ఇచ్చినట్లుగా తెలిసింది. మౌలిక వసతులు, ఇతరత్రా సౌకర్యాల కల్పన కూడా సమస్యగా మారిందని, ఇందుకు మరికొంత సమయం కావాలని కూడా ప్రభుత్వానికి ఈ సంస్థ సూచించినట్లు సమాచారం. అదేవిధంగా తమకు అనుకూలంగా ముద్రణా టెండర్లనిబంధనల్లో కీలక సవరణలను కోరింది. పాస్ పుస్తకాల ముద్రణ టెండర్‌ను మూడు దఫాలుగా పొడిగించినా ఒక్కరూ ముందుకు రాలేదు. దీంతో నామినేషన్ పద్ధతిలో టెండర్‌ను ప్రభుత్వం ఖరారు చేసి సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండలోని ప్రెస్‌తోపాటు దేవాస్ (మధ్యప్రదేశ్), నాసిక్(మహారాష్ట్ర), నోయిడా(ఉత్తర్‌ప్రదేశ్)లలో ప్రింటింగ్ చేయాలని నిర్ణయించారు. రోజుకు 2.5 లక్షల పాస్ పుస్తకాలను ముద్రించేలా కార్యాచరణ చేశారు. 18భద్రతా ప్రమాణాలు, 20 పేజీలతో వీటినిముద్రించాలన్న నిర్ణయం ఇప్పుడు ఆగింది.

భూ దస్త్రాల ప్రక్షాళన తర్వాత ఎల్ఆర్‌యూపి సమాచారం అంతా ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చలేదు. ఈ ప్రక్రియకు మరికొంత సమయం పట్టనుంది. నమూనాగా స్వీకరించిన మండలాల్లో కూడా నూతన సమాచారం సిద్దంగా లేకపోవడం, తహశీల్దార్ల డిజిటల్ సంతకాలు, రైతుల ఫోటోలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆధార్ నెంబర్ జత చేయడంలో కూడా సమస్యలు రావడంతో ముద్రణా సంస్థ ప్రభుత్వానికి విన్నవించింది. ఈ ప్రభావం ధరణిపై కూడా సహజంగానే పడుతోంది. ఐఎల్ఎఫ్ఎస్ సంస్థ ధరణి ప్రాజెక్టు రూపకల్పనకు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. భూ దస్త్రాల పరిశీలన పూర్తయిన తర్వాత గ్రామాలనుంచి సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్ చేయడంలో అనేక సమస్యలు ఎదురయ్యాయి. దీనిని ఏకీకృతం చేసి టీఎల్ఆర్ఎంఎస్‌తో వెబ్‌కు ఆన్‌లైన్ చేయడం సమస్యలను సృష్టించింది. ఆధార్ అనుసంధానం, రైతు ఫోటోల సేకరణ కొత్త చిక్కులను తెచ్చిపెట్టింది. సెక్యూరిటీ ఫీచర్లతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకలు కం టైటిల్ డీడ్‌ల ముద్రణకు ప్రభుత్వం నూతన టెండర్‌నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 23న టెండర్లను పిలవగా, ఈ మెయిల్ ద్వారా క్లారిఫికేషన్లకు 24 సాయంత్రం 6గంటల వరకు గడువును పేర్కొంది. మార్చి 2, మధ్యాహ్నం 1గంటకు టెండర్ దరఖాస్తులకు చివరి తేదీగా పేర్కొంది. బిడ్లను అదేరోజు మధ్యాహ్నం 1.15కు తెరవనున్నారు. బిడ్ డాక్యుమెంట్ రుసుముగా రూ.10వేలతో రూ.20లక్షల ఇఎండిని చెల్లించాలని షరతు విధించారు.

డామన్‌కు రూ. వెయ్యి కోట్లు



- తీరప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- అహ్మదాబాద్ నుంచి డయ్యూకు విమాన సర్వీసులు
- పర్యాటక రంగ అభివృద్ధిలో కీలక ముందడుగు
- డయ్యూలో ప్రధాని

డామన్ డామన్ డయ్యూ ప్రజలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరాల జల్లు కురిపించారు. రూ.1000 కోట్లతో అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టిన ప్రధాని.. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి తీర ప్రాంత నగరం డయ్యూకు విమానయాన సర్వీసులను ప్రారంభించారు. ఉడాన్ పథకం కింద అహ్మదాబాద్ నుంచి డయ్యూకు ఎయిర్ ఒడిశా విమాన సర్వీసులను ప్రారంభించినట్లు ప్రధాని పేర్కొన్నారు. డయ్యూ, డామన్ మధ్య హెలికాప్టర్ సర్వీసులను కూడా ప్రధాని ప్రారంభించారు. ఆకాశయాన సర్వీసుల ద్వారా పర్యాటక రంగానికి ఊతమిస్తున్నట్లు స్పష్టంచేశారు. డయ్యూనుంచి గుజరాత్‌లోని సోమ నాథ దేవాలయం, గిర్ ఫారెస్ట్‌లను చూసేందుకు వచ్చే పర్యాటకులకు విమానయానం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. డయ్యూ నుంచి 80 కి.మీ దూరంలో ఉంటే సోమనాథ దేవాలయం, గిర్ అడవి లను భూమార్గం ద్వారా సందర్శించాలంటే చాలా సమయం పడు తుంది. విమానయాన సర్వీసులు ప్రారంభించడం ద్వారా ప్రయాణ సమయం దాదాపు 12 గంటలు తగ్గనుంది. కేవలం గంట సమ యంలోనే డయ్యూ నుంచి అహ్మదాబాద్‌లోని పర్యాటక ప్రదేశాలను ప్రజలు సందర్శించవచ్చు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, పాఠశాలను కూడా ప్రధాని ప్రారంభించారు. సూతర్ ఎయిర్ పోర్టుకు రాగానే డయ్యూ ప్రజలు పెద్దఎత్తున మోడీకి ఘనస్వాగతం పలికారు.

నల్లబెలూన్లతో కాంగ్రెస్ నిరసన

ప్రధానమంత్రి డయ్యూ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించతలపెట్టిన మార్చ్‌కు పోలీసులు అనుమతించలేదు. దీంతో తన నిరసనను బెలూన్ల ద్వారా తెలియజేశారు. వందలాది బెలూన్లను ఆకాశంలోకి విడిచి ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు నినాదాలు చేశారు. అయితే నిరసనకారులను నిర్బంధించలేదని పోలీసులు వెల్ల డించారు. పోలీసులు తమను గృహ నిర్బంధం చేసి బలవంతంగా అదుపులోకి తీసుకున్నారని డయ్యూ కాంగ్రెస్ అధ్యక్షుడు కేతన్ పటేల్ ఆరోపించారు. తన ఇంటిముందుకు వందలాదిగా వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారని మండిపడ్డారు. ప్రధాని కార్యక్రమాలు ముగిసేంతవరకు తమను నిరసన తెలపకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధికారానికి వస్తే మహిళా రిజర్వేషన్లు

- కర్ణాటకలో రాహుల్ విస్తృత పర్యటన
- అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకే ఎక్కువ సీట్లిస్తామని వ్యాఖ్య



టికోట : కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కర్నాటకను చుట్టేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో జిల్లాల బాట పట్టారు. కార్యకర్తల్లో నూతనోత్తేజం నింపుతూ ప్రజలకు మరింత చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. కర్నా టకలో మరోసారి అధికారమే లక్ష్యంగా రాహుల్ పర్యటన సాగుతోంది. టికోటలో పర్యటించిన రాహుల్... హామీలు గుప్పించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోక్షం కల్పిస్తామని అన్నారు. పంచాయితీల్లో మహిళలకు రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ నిర్వి రామంగా కృషి చేస్తోందన్న రాహుల్...పార్లమెంట్‌లో మహి ళలకు రిజర్వేషన్లు కల్పించాలని బిల్లు పెట్టింది కాంగ్రెస్ పార్టీయే అని గుర్తు చేశారు. తాము పెట్టిన బిల్లుకు బీజేపీ అడ్డుపడుతోందని ఆరోపించారు.మహిళలు నిర్వహించిన స్త్రీ శక్తి ర్యాలీలో పాల్గొన్న రాహుల్ గాంధీ..ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే.. లోక్ సభ,రాజ్యసభలో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. రెండోసారి కర్నా టకలో యాత్ర నిర్వహిస్తున్న రాహుల్... ఉత్తర కర్నాటకను చుట్టేస్తున్నారు. 12వ శతాబ్దంలో స్త్రీ సామాజికోద్దరణకు కృషి చేసిన రచయిత అక్కమహాదేవి, బ్రిటీష్ వారికి ఎదురొడ్డి నిలబడిన కిట్టూర్ రాణి చెన్నమ్మలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ మహిళలకు ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. చట్టసభల్లో మహిళల మెజారిటీ ఎక్కువ ఉండే రోజు త్వరలోనే వస్తుందని నేను భావిస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుంది. వచ్చే అసెంబ్లీ ఎన్ని కల్లో మహిళలకే ఎక్కువ టికెట్లు కేటాయించాలని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడికి, సీఎంకు చెప్పా. కర్నాటక విధాన సభలో ఎక్కువ మంది మహిళలు ఉండాలన్నదే నా అభిమతం. మరోసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కేబినెట్‌లో మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తాం అని రాహుల్ చెప్పుకొచ్చారు.

సుప్రీం తలుపుతట్టిన చిదంబరం



- సీబీఐ, ఈడీ వేధిస్తున్నాయి

న్యూఢిల్లీ: సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం తన ప్రాథమిక హక్కులకు భంగం కలుగు తోందని, రాజ్యాంగపరంగా తనకు లభించిన హక్కులను పరి రక్షించాలంటూ సుప్రీంకోర్టు తలుపు తట్టారు. అదేవిధంగా తన వ్యక్తిగత ప్రైవసీకి ముప్పు వాటిల్లుతోందన్నారు. సీబీఐ, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు ఎయిర్‌సెల్-మాక్సిస్, ఐఎన్ ఎక్స్ మీడియా కేసు సాకుగా చూపి తనను, తన కుమారుడు కార్తి చిదంబరాన్ని వేధిస్తున్నారని ఆరోపించారు. చిదంబరం సీనియర్ రాజకీయవేత్తగానేకాక సీనియర్ లాయర్‌గానూ ఆయనకు పేరుంది. రాజకీయ వేధింపుల్లో భాగంగానే సీబీఐ అధికారులు, ఈడీ అధికారులు పదే పదే సోదాలు, పదేపదే సమన్లు జారీ చేస్తూ వేధిస్తున్నారన్నారు. పెద్దగా కారణాలు లేకుండానే గంటల తరబడి ప్రశ్నిస్తున్నారన్నారు. అన్యా యంగా ఫిక్స్‌డ్ డిపాజిట్లను జప్తు చేస్తున్నారన్నారు. సీబీఐ, ఈడీ అధికారులు ద్వేషపూరితంగా వ్యవహరిస్తూ మీడియాకు తప్పుడు సమాచారాన్ని లీక్ చేస్తున్నారని తన పిటీషన్లో పేర్కొ న్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ,19,21 ప్రకారం తనకు లభించిన హక్కులను పరిరక్షించాలని కోరుతూ చిదంబరం సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్ దాఖలు చేశారు. తను, తన కుమారుడు కార్తి చిదంబరం విదేశీ పెట్టుబడుల విషయంలో ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు.

యూపీఏ పాలనలోనే ఆర్థికవృద్ధి

కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం శనివారం వ్యాపారవే త్తల సమావేశంలో మాట్లాడుతూ యూపీఏ పాలించిన పది సంవత్సరాలు ఆర్థికవృద్ధి శరవేగంగా జరిగిందన్నారు. యూపీఏ పాలించిన దశాబ్ద కాలం స్వర్ణయుగమని, జీడీపీ రేటు నాలుగు రెట్లు పెరిగిందన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ పాలనలో రూపాయి విలువ అనూహ్యంగా పెరిగిం దన్నారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉన్న యూపీఏ హయాంలో చిదంబరం ఆర్థికమంత్రిగా పని చేశారు. కాగా ఎకనమిక్ టైమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన సంగతి విదితమే.

మహిళా సాధికారతకు పెద్దపీట



చెన్నై : మహిళా సాధికారతే కుటుంబ సంక్షేమానికి భద్రత కల్పి స్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. మహిళలు తలెత్తుకుని జీవించేలా ఎన్డీఏ ప్రభుత్వం గత నాలుగేళ్లుగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత జయంతి సందర్భంగా ఆమె కలల ప్రాజె క్టుకు శ్రీకారం చుట్టిన ప్రధాని... జయను పొగడ్తలతో ముంచెత్తారు. సామాన్యుల పాలిట అమ్మగా కీర్తించబడిన జయలలిత.. ద్విచక్ర వాహనాలను సబ్సిడీ కింద అందజేయాలని కలలగన్నారని.. ఆమె కల ఇన్నాళ్లకు నెరవేరించదన్నారు. ఆమె ఎక్కడున్న మీ ముఖంలోని ఆనందం చూసి ఎంతో సంతోషపడతారు అని జయను గుర్తుచేసు కున్నారు. కుటుంబంలోని ఒక్క మహిళకు సాధికారత కల్పిస్తే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి బాటలో పయనిస్తుందని... మహిళా విద్యకు ప్రాధాన్యమిస్తే కుటుంబం మొత్తానికి విద్యను అందించగలు గుతామని మోడీ చెప్పుకొచ్చారు. తమిళంలో తన ప్రసంగాన్ని ప్రారంభించిన మోడీ..తమిళ వారసత్వానికి, తమిళ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరించారు. తమిళ రచయిత్రి సుబ్రమణ్య భారతి తన రచనలతో విప్లవాత్మకమైన మార్పును తీసుకువచ్చారని చెప్పారు. మహిళలకు అవసరమైన సదుపాయాలు కల్పించి.. ఆరోగ్య భద్రతనిస్తే ఆమె మొత్తం కుటుంబాన్ని కంటికిరెప్పలా కాపాడుకుంటుంద న్నారు. రైతులకు సులభపద్ధతుల్లో రుణాల కల్పనకు ఎన్డీఏ ప్రభుత్వం గత నాలుగేళ్లలో 11 కోట్లు మంజూరు చేసిందన్న ప్రధాని.. ముద్రా యోజన కింద నాలుగు కోట్ల 60 లక్షల మందికి ఎలాంటి బ్యాంక్ గ్యారంటీ లేకుండా రుణాలు ఇప్పించామన్నారు. ముద్రా యోజ నలో70 శాతం రుణాలు మహిళలకే కేటాయించడం ద్వారా దేశంలో మహిళా సాధికారతను పెంపొందిస్తున్నామని చెప్పారు. కొత్తగా ఉ ద్యోగాల్లో చేరే మహిళలకు ఎంప్లాయి కాంట్రిబ్యూషన్ కింద 12 శా తం ఈపీఎఫ్ చెల్లించి ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. స్టాండప్ ఇండియా పథకం కింద మహిళా పారిశ్రామిక వేత్తలకు రూ. 10 లక్షల నుంచి కోటి రూపాయల వరకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు ప్రధా ని వెల్లడించారు. ప్రసవ సెలవులను 12 నుంచి 26 వారాలకు పెంచడం ద్వారా మహిళలు తమ పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకునేలా అవ కాశం కల్పించామని చెప్పారు. ఉజ్వల యోజన పథకం కింద తమిళ నాడులో 9.5 కోట్ల మంది మహిళలకు లబ్దిచేకూరిందని చెప్పారు.

2025 నాటికి క్షయరహిత భారత్



సోనిపట్ (హర్యానా) : భారత్ నుంచి టీబీని తరిమికొట్టేందుకు ప్ర భుత్వం చర్యలను వేగవంతం చేసిందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. 2025 నాటికి భారత్‌ను టీబీ రహిత దేశంగా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపట్టామని చె ప్పారు. 2030 నాటికి క్షయను పూర్తి గా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టు కున్నామన్నారు. హర్యానాలోని సోనిపట్‌లో నిర్వహించిన జాతీయ సదస్సులో పాల్గొన్న నడ్డా... దేశం లోని ప్రతీ జిల్లాలోని ప్రైవేట్ ఆస్ప త్రుల్లోనూ టీబీ నివారణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నా మని చెప్పారు. అన్ని మెడికల్ కాలే జీల విద్యార్థులను కూడా క్షయ నివా రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరామన్నారు.

భారత్, చైనాలే కారణం

- పారిస్ ఒప్పందం నుంచి తప్పుకోవడంపై ట్రంప్ వ్యాఖ్య



వాషింగ్టన్ : భూతాపం తగ్గింపునకు పారిస్‌లో రెండేళ్ళ క్రితం కుదిరిన ఒప్పందంనుంచి తప్పుకోవాలన్న తమ నిర్ణయానికి భారత్, చైనాలే కారణమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ఈ ఒప్పందం వల్ల లబ్ధి పొందే దేశాలకు అమెరికా సాయం అందిం చాల్సి వస్తుందనీ, ఈ ఒప్పందం వల్ల అమెరికాపై అదనపు భారం పడు తుందని ఆయన అన్నారు. ఈ ఒప్పందం వల్ల అమెరికాకు ట్రిలియన్ల కొద్దీ డాలర్ల నష్టం కలగడమే కాకుండా,చమురు,గ్యాస్ పరిశ్రమలకు తీరని నష్టం కలుగుతుందని ఆయన అన్నారు.అంతేకాక, తయారీ రంగం బాగా దెబ్బతింటుందని ఆయన అన్నారు.

పారిస్ ఒప్పందాన్ని 200 పైగా దేశాలు ఆమోదించిన దృష్ట్యా, దీనిపై తిరిగి సంప్రదింపులు జరపడానికి తాము సిద్ధమేనని ఆయన కన్సర్వేటివ్ పొలిటికల్ యాక్షన్ కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. పారిస్ ఒప్పందం వల్ల చైనా, భారత్‌లు ఎక్కువ లబ్ధి పొందు తాయని ఆయన అన్నారు. అమెరికన్లనుద్దేశించి ఆయన మనకు చమురు, బొగ్గు, గ్యాస్ నిక్షేపాలు అపారంగా ఉన్నాయి. వాటిని విని యోగించి ట్రిలియన్ల కొద్దీ డాలర్లను ఆర్జించేందుకు అవకాశాలు పుష్క లంగా ఉన్నాయి. అయినప్పటికీ, వీటిల్లో దేనినీ వినియోగించవద్దని ఒప్పంద దేశాలు అంటున్నాయి. ఇదిఎలా సాధ్యం? పైగా ఈ ఒప్పం దం వల్ల లబ్ధి పొందే దేశాలకు అమెరికా ఎదురు చెల్లించాలట? ఇది ఎక్కడి న్యాయం? అందుకే, ఈ ఒప్పందం నుంచి తప్పుకోవాలని నిర్ణ యించుకున్నాం అని ట్రంప్ తనను తాను సమర్థించుకున్నారు. ఉద్గా రాల తగ్గింపు నిర్ణయం చైనాకు 2030 లోగా అమలులోకి రాదు,అదే అమెరికాకు వెంటనే అమలులోకి వస్తుంది ఇది కూడా అన్యాయమే అని ట్రంప్ అన్నారు.పారిస్ ఒప్పందం ఆకర్షణీయంగా కనిపించ వచ్చు, కానీఅందులో ఎన్నో వివక్షలు ఉన్నాయని ట్రంప్ అన్నారు.

చైనా మా వాణిజ్యాన్ని దెబ్బతీస్తోంది

చైనాతో ఇటీవల కాలంలో సంబంధాలు మెరుగయ్యాయని అమె రికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.అదే సందర్భంలో చైనా అమె రికా వాణిజ్యాన్ని దెబ్బతీస్తుండటం వల్ల ఇరుదేశాల మధ్య సంబం ధాలు పక్కదారి పట్టే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు.చైనాపై కఠినమైన టారిఫ్‌లను విధించడానికి వెనకాడబోమని ఆయన ఇక్కడ ఒక సమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించారు. అమెరికాతో వాణి జ్యంలో చైనా 275బిలియన్ డాలర్ల మిగులును నమోదు చేయడం అమెరికా ఆగ్రహానికి కారణం.చైనాతో వాణిజ్య లోటును తగ్గించాలని ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రయత్నిస్తున్నారు.

చైనాతో మనకు వైరం ఏమీ లేదు. మంచి సంబంధాలు ఉన్నాయి. అదే సందర్భంలో మనవాణిజ్యాన్ని చైనాదెబ్బతీస్తుంటే చూస్తూ ఊరు కోలేం కదా అని ఆయన అన్నారు.చైనాతో సంబంధాలకు వాణిజ్యం ఒక్కటే అడ్డుగా నిలుస్తోందని ఆయన అన్నారు. చైనాలో అమెరికన్ కంపెనీలకు కాంట్రాక్టులు లభించడం లేదు.అదేచైనీస్ కంపెనీలు మాత్రం ప్రపంచంలోని అన్ని దేశాల్లో తిష్ఠవేయడానికి ప్రయత్నిస్తుం టాయి అని ఆయన అన్నారు. వాణిజ్యం విషయంలో చైనా తన వైఖరి మార్చుకోకపోతే తీవ్రమైన చర్యలు తప్పవు అని ఆయన హెచ్చరిం చారు. వాణిజ్యం విషయంలో చైనా ఇచ్చిపుచ్చుకునే ధోరణిని అనుస రించడంలేదనీ, అంతా ఏకపక్షంగానే సాగిస్తోందని ఆయన అన్నారు.

నేరాన్ని ఒప్పుకున్న ట్రంప్ మాజీ సలహాదారు

అమెరికా అధ్యక్షపదవికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పోటీ చేసినప్పుడు ఆయన తరపున ఉన్నత సలహాదారుగా పని చేసిన రిక్‌గేట్ తన నేరాన్నిఅంగీకరించాడు. ఈ ఎన్నిక ప్రచారంలో రష్యా జోక్యం ఉందని అంగీకరించాడు.తప్పుడు ప్రకటనలు ఇవ్వడం,కుట్ర పన్నడంవంటి నేరాలకు పాల్పడినట్టు ఆయన అంగీకరించాడు.రిక్ గేట్స్ వయస్సు45 సంవత్సరాలు. వర్జీనియాలోని రిచ్ మండ్‌కి చెందిన వాడుయ.రష్యాకు చెందిన రాబర్ట్ ముల్లర్ దర్యాప్తు కమిషన్ ఎదుట గేట్స్ తన నేరాన్ని అంగీకరించాడు.మొదట్లో గేట్స్ తనకు ఎటువంటి ప్రమేయం లేదని బుకాయించాడు.ఆయనపై చార్జిషీట్ దాఖలు అయిన తర్వాత నేరాన్ని అంగీకరించాడు.అమెరికా అధ్యక్ష పదవి ఎన్నిక ప్రచారం సందర్భంగా రష్యా జోక్యం చేసుకుందనీ, నకిలీ సామాజిక ఖాతాల ద్వారా తప్పుడు సమాచారాన్ని అందించిందని ఆరోపణలు వచ్చాయి. మాన్‌ఫోర్ట్ అనే మరో వ్యక్తిపై కూడా చార్జిషీట్ నమోదు చేశారు. అయితే, మాన్ ఫోర్ట్ మాత్రం తాను అమయాకు డినని ఇప్పటికీ పేర్కొంటున్నారు.

రసగుల్లాపై పట్టువీడని ఒడిశా

భువనేశ్వర్: రసగుల్లాపై పశ్చిమ బెంగాల్‌కు భౌగోళిక గుర్తిపు లభించినా ఒడిశా మాత్రం పట్టినపట్టు వీడటం లేదు. తాజాగా ఒడిశా ప్రభుత్వం రసగుల్లాపై భౌగోళిక గుర్తింపు కోసం మరోసారి తన తుది వాదన వినిపించిందని అధికారులు వెల్లడిం చారు. రసగుల్లాపై ఒడిశాకు మాత్రమే పూర్తి హక్కు ఉందని తమ వాదన వినిపించిం దన్నారు. కాగా మూడునెలల క్రితమే పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలు రసగుల్లాపై జీఐ తమదంటే తమదని పోటీపడగా రసగుల్లా భౌగోళిక గుర్తింపు పశ్చిమ బెంగా ల్‌కు లభించిన సంగతి విదితమే. తాజాగా ఒడిశా అధికారులు రసగుల్లా వివాదాన్ని మరోసారి తెరపైకి తీసుకొచ్చారు. చెన్నైలో ఉన్న జీఐ రిజిస్ట్రీకి రసగుల్లా భౌగోళిక గుర్తింపు (జీఐ) తమకే లభిస్తుందని ఒడిశా అధికారులు దరఖాస్తు చేశారు. ఈ విష యాన్ని ఒడిశా స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (ఓఎస్ఐసీ) మేనేజింగ్ డైరెక్టర్ రత్నా కర్ రౌత్ వెల్లడించారు. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రసగుల్లా ఒడిశా ప్రాంతంలోనే తొలిసారి తయారు చేశారని, 12వ శతాబ్దం నుంచి పూరీ జగన్నాథ్ టెంపుల్‌లో ప్రసాదంగా వినియోగిస్తున్నారని తెలి పారు. రసగుల్లాపై జీఐ సాధించేందుకు తమ ప్రభుత్వ ప్రయత్నిస్తోందని తెలిపారు.

జేఎంబీ ఉగ్రవాది అరెస్టు

కోల్‌కత: జమాతుల్ ముజాహిదిన్ బంగ్లాదేశ్ (జె ఎంబి)కు చెందిన ఉగ్రవాదిని కోల్‌కతా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టైన ఉగ్రవాదికి బోధ్‌గయ బాంబు కేసులో సంబంధం ఉన్నట్టు అనుమానిస్తున్నామని సీని యర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. అరెస్టైన వ్యక్తి పేరు నూర్ ఆలాంగా గుర్తించామన్నారు. పశ్చిమ బెం గాల్లోని ముర్షిదాబాద్ జిల్లా దులియాన్ వద్ద అరెస్ట్ చేశా మన్నారు. ఆలాం కామత్ గ్రామానికి చెందినవాడ న్నారు. ఇతనికి పలు ఉగ్రవాద చర్యలతో సంబంధం ఉందన్నారు. గత జనవరి 19న బీహార్ బోధ్‌గయలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దలైలామా పర్యటన సందర్భంగా పోలీసులు రెండు శక్తిమంతమైన బాంబులను స్వాధీనం చేసుకున్నారన్నారు. తొలుత పేలుడు శబ్దం వినిపించినా పోలీసులు దాన్ని బాంబు పేలుడుగా గుర్తించలే దన్నారు. అనంతరం దర్యాప్తులో చాలా విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అలాం మరో నలుగురు ఉగ్రవాద కార్యకలాపాల్లో భాగంగా హైదరాబాద్ సంద ర్శించాడని తెలిసిందన్నారు. నవంబర్‌లో హైదరాబద్‌లో జెఎంబి సీనియర్లను కలిసి వెళ్లాడన్నారు. జనవరిలో కోల్‌కతాకు చెందిన స్పెషల్ టాస్కోఫోర్స్ (ఎస్టీఎఫ్) పోలీ సులు బోధ్‌గయ బాంబుకేసుతో సంబంధమున్న నలుగురిని అరెస్టు చేశారన్నారు.

పాఠశాలలోకి దూసుకెళ్లిన వాహనం

- 9 మంది విద్యార్థులు మృతి, 24 మందికి గాయాలు

బీహార్: ముజఫరాపూర్‌లో ఓ పాఠశాలలోకి వాహనం దూసుకెళ్లి బీభత్సం సృష్టించిన ఘటన చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన బొలిరో వాహనం శనివారం అదుపుతప్పి స్కూలు బిల్డింగ్‌లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో 24 మందికి తీవ్ర గాయాల య్యాయి. పాఠశాల యాజమాన్యం వెంటనే వారిని ఆస్పత్రికి తరలించారు. విష యం తెలుసుకుని సంఘటనా స్థలికి పోలీసులు ప్రమాదాన్ని పర్యవేక్షిస్తున్నారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ స్పందిస్తూ, తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే చనిపోయిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

హెరాల్డ్ ఎడిటర్ కన్నుమూత



చెన్నై: సీనియర్ జర్నలిస్ట్, నేషనల్ హెరాల్డ్ ఎడిటర్-ఇన్-చీఫ్ నీలబ్ మిశ్రా(57) కన్నుమూశారు. చెన్నైలోని అపోలో ఆస్ప త్రిలో శనివారం తుదిశ్వాస విడిచారు. మిశ్రా గత కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడ్డారు. శనివారం ఉదయం కొన్ని అవయవములు పనిచేయలేదని ఆయన కుటుంబీకులు వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక రీలాంచ్ సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారు. మిశ్రాతో చాలా కాలం నుంచి ప్రముఖ భాగస్వాములుగా కవితా శ్రీవాత్సవ్, సోద రుడు శైలోజ్ కుమార్, వదిన సుధ, నవాషా కొనసాగారని నేషనల్ హెరాల్డ్ వెబ్‌సైట్ ద్వారా సమాచారం అందింది. మిశ్రా బీహార్‌లో 'నవభారత్ టైమ్స్' లో మూడు దశా బ్దాల క్రితం రిపోర్టర్‌గా కెరీర్ మొదలెట్టారు. ఆ తర్వాత రాజస్థాన్, జైపూర్ కరస్పాం డెంట్‌గా 'న్యూస్ టైమ్'కు పనిచేశారు. 1998లో రాజస్థాన్‌లో ఈనాడు టీవీని మిశ్రా ఆధ్వర్యంలో ఏర్పాటు జరిగిందని, 'నేషనల్ హెరాల్డ్', 'అవుట్‌లుక్ హిందీ'లకు ఎడిట ర్‌గా కొన్నేళ్లుగా పనిచేశారు. మిశ్రా మృతిపట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సంతాపం ప్రకటించారు. మిశ్రా సత్యం కోసం పోరాటం చేసిన వ్యక్తని రాహుల్ కొనియాడారు. తమిళ రాజకీయ నాయకులు, ఆయన తోటి ఉద్యోగులు, స్నేహి తులు ఆయన మృతికి ఆయన కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం తెలిపారు.

హెచ్-1బి వీసాకు కొత్త మార్గదర్శకాలు

- థర్డ్‌పార్టీ సైట్ ఉద్యోగులు పూర్తి వివరాలు సమర్పించాల్సిందే
- కంపెనీలకు కఠిన నిబంధనలు



వాషింగ్టన్: అమెరికా కార్మికులు, ఉద్యోగులకు భద్రత కల్పించే ఉద్దేశంతో ట్రంప్ సర్కారు తీసుకొచ్చిన నూతన హెచ్ వన్ -బి వీసా విధానానికి సంబంధించిన మార్గదర్శకాల జాబి తా విడుదలైంది. అమెరికా పౌర, వలసల సేవల విభాగం (యూఎస్‌సిఐఎస్) ఈ జాబితాను విడుదల చేసింది. కొత్త విధానం ప్రకారం థర్డ్ పార్టీ సైట్ లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ వీసాను పొడిగంచుకోవాలంటే అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని మార్గదర్శకాల్లో పేర్కొ న్నారు. విదేశాలకు చెందిన ఉద్యోగులు ఎన్నేళ్లుగా అమెరికా లోని కంపెనీల్లో పనిచేస్తున్నారో కూడా తప్పనిసరిగా చెప్పా ల్సిందే. థర్డ్ పార్టీ వర్క్ సైట్ లో హెచ్ వన్ బి వీసాదారుల ము గింపు ఎంతవరకు అవసరముందో తెలియజేస్తూ ప్రత్యేక వృత్తిలో ప్రత్యేక అసైన్‌మెంట్‌లు చేపట్టనున్నట్లు రుజువుచేసేం దుకు సదరు కంపెనీకూడా ఆధారాలను సమర్పించాల్సి ఉం టుంది. కొత్త పాలసీ ద్వారా అమెరికా ఉద్యోగులు, హెచ్ వన్ బీ నాన్ ఇమ్మిగ్రెట్ వర్కర్ల పనిరోజులు, వారి జీతాలు సంక్షిం చేందుకు ఉపయోగపడుతుంది. థర్డ్ పార్టీ సైట్‌లో నియామ కాలు జరిపే సంస్థలకు ఈ కఠిన మార్గదర్శకాలు వర్తిస్తాయని యూఎస్‌సిఐఎస్ అధికారులు వెల్లడించారు. ఏదైనా కంపెనీ ఒక ఉద్యోగిని నియమించుకున్న ఆ ఉద్యోగిని వేరే సంస్థలకు పంపిస్తే థర్డ్ పార్టీ సైట్ అవుతుంది.భారత ఐటీ సంస్థలు అమెరికాలోని థర్డ్ పార్టీసైట్ లో తమ ఉద్యోగులను ఎక్కువగా నియమిస్తుంటాయి.

వలసదారులకు కష్టాలే

అమెరికాలో అర్హులైన అమెరికన్ వర్కర్ల కొరత నివారిం చేందుకు హెచ్-1బి తాత్కాలిక వీసాలను అందిస్తున్నారు. ఆయా రంగాల్లో అత్యధిక నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునేందుకు ఆయా కంపెనీలను అనుమతిస్తూ ఈ వీసాలు జారీ చేస్తారు. అయితే హెచ్-1బి వీసాల ద్వారా అత్య ధిక లబ్ది పొందిన కంపెనీల్లో ఉన్న భారతీయ ఐటీ కంపెనీలు థర్డ్ పార్టీ వర్క్‌సైట్ల వద్ద పెద్ద సంఖ్యలో తమ ఉద్యోగులను నియమించాయి.

ఎన్‌కౌంటర్‌లో మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది హతం



షిల్లాంగ్: మేఘాలయలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిని పోలీసులు ఎన్ కౌంటర్‌లో మట్టుబెట్టారు. గారో నేష నల్ లిబరేషన్ ఆర్మీ (జిఎన్‌ఎల్‌ఏ) చీఫ్ సోహన్ డి షిరా ఈస్ట్ గారో హిల్స్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మర ణించాడన్నారు. ఇతడిపై 10లక్షల రివార్డు ఉంది. ఫిబ్రవరి 18న ఎన్సీపీ అభ్యర్థి జోనాథోన్ ఎన్ సంగ్మాపై దాడి చేసి హతమార్చాడన్నారు. జిఎన్‌ఎల్ ఏ ఉగ్రవాద సంస్థను స్థాపించి దానికి అతనే అధినేతగా ప్రకటించుకున్నాడ న్నారు. సంగ్మా హత్య తరువాత పోలీ సులు ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లు సౌత్, అండ్ ఈస్ట్ గారోహిల్స్ జిల్లాలో ముమ్మరం చేశారన్నారు. సాయుధ జిఎన్‌ఎల్‌ఏ క్యాడర్ డోబు ఏరియాలో చురుకుగా సంచరిస్తుందని తెలియ డంతో సీనియర్ పోలీస్ అధికారి రం గంలోకి దిగారన్నారు. ఎన్ కౌంటర్ శనివారం 11గంటలకు డోబు సమీ పంలోని అచాక్ పెక్ గ్రామంలో జరి గిందన్నారు.

మైనర్ బాలికపై అత్యాచారం

భాదోహి (ఉత్తరప్రదేశ్): గోపీగంజ్ గ్రామం పోలీసు స్టేషన్ పరిధిలో 12 ఏళ్ల మైనర్ బాలికపై 30 ఏళ్ల యువకుడు శనివారంనాడు అత్యాచారానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. బాధితురాలు ఇంటికి తిరిగివస్తుండగా యువకుడు మారు మూల ప్రదేశానికి తీసుకువెళ్లి అత్యాచారం చేసినట్టు పోలీసులకు తెలిపినట్టు ఎస్పీ సచింద్ర పాటిల్ చెప్పారు. అయితే, ఘటనా స్థలానికి ఆమె తీసుకువెళ్లిచూపిందని ఆయన తెలిపారు. ఘటన గురించి ఆమె వారి కుటుంబానికి తెలిపిందని, యువ కుడు గ్రామం విడిచి పారిపోయాడని, అతడి పట్టుకొనేందుకు గాలిస్తున్నట్టు వెల్ల డించారు. బాధితురాలిని ఆమె కుటుంబసభ్యులు వైద్య చికిత్స కోసం ఆస్పత్రికి తీసుకువెళ్లినట్టు పటేల్ ఎస్పీ పేర్కొన్నారు.



గంజాం జిల్లాలోని రషికుల్యా వద్ద గుడ్లు పెట్టేందుకు సిద్ధమవుతున్న ఆలివ్‌రెడ్లీ తాబేలు

lifepage2012@gmail.com
ఆంధ్రప్రభ
లైఫ్
ఆదివారం 25 ఫిబ్రవరి 2018
I



తానుండే పాత్రను బట్టి రూపం మార్చుకుంటుంది నీరు. గొప్ప నటుడు ఆ నీటిలాగే ఉండాలంటారు. తెలుగు తెరపై అలాంటి నటుడే శ్రీకాంత్. అతనికి ఇమేజ్ తో పని లేదు. ఇలాంటి సినిమాలే చేయాలన్న గిరి గీసుకోలేదు. చిన్న పాత్రలతో తెరంగేట్రం చేసిన శ్రీకాంత్... ప్రతినాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. కథానాయకుడిగా ఎదిగారు. మల్టీస్టారర్ సినిమాలు చేశారు, ఇప్పుడు మళ్లీ ప్రతినాయకుడిగా నటించేందుకు సిద్ధమయ్యారు. ప్రవాహం లాంటి నట జీవితం అంటే ఇదే. అందుకే శ్రీకాంత్ వందకు పైగా సినిమాలు చేయగలిగారు. మైటీ స్టార్‌గా ప్రేక్షకుల మనసుల్లో స్థిరపడ్డారు. అడుగు నుంచి అందలానికి శ్రీకాంత్ ఎదిగిన క్రమంలోని విశేషాలు ఆంధ్రప్రభ లైఫ్‌లో చూద్దాం...

నటుడిగా కూడలిలో ఉన్నా...

-మైటీ స్టార్ శ్రీకాంత్

తెలుగువాడినే...

నేను పుట్టి పెరిగింది కర్నాటకలోని గంగావతి అనే ఊరిలో. అక్కడ స్థిరపడిన తెలుగు కుటుంబం మాది. నాన్న భూస్వామి. నేను పాఠశాలలో ఉండగా స్నేహితులు హీరోగా ఉన్నావు అనేవారు. అలా నాకు సినిమాలపై ఆసక్తి మొదలైంది. ఓ వారం పాటు చెన్నై వెళ్లి చిత్ర పరిశ్రమ వాతావరణం చూశాను. ఆ కొద్ది అనుభవంతో ఇక్కడ అవకాశాలు రావడం అంత సులువు కాదని అనిపించింది. బుద్ధిగా చదువుకుంటూ బీకాం పూర్తి చేశాను. అయితే నటుడిని కావాలనే ఆలోచన మార్చుకోలేదు.

హీరో కాకుంటే ఇంటికొస్తానని చెప్పి...

ఉన్నత విద్య పూర్తయ్యాక....ఇంట్లో వాళ్లకు సినిమాల్లోకి వెళ్తానని నా మనసులో మాట చెప్పాను. అంతకు ముందు అభ్యంతర పెట్టిన వాళ్లు...ఈసారి అంతగా అడ్డు చెప్పలేదు. అవకాశాలు రాకుంటే తిరిగి ఇంటికొచ్చి ఉద్యోగం చూసుకుంటానని మాటిచ్చాను. అలా హైదరాబాద్ వచ్చి నటనలో శిక్షణ తీసుకున్నాను. ఉషా కిరణ్ మూవీస్ పీపుల్స్ ఎన్‌కౌంటర్ సినిమా కోసం నూతన నటీనటులు కావాలని ప్రకటన ఇచ్చారు. అది చూసి ఆడిషన్‌కు వెళ్లాను. సినిమాలో నక్సలైట్ నాయకుడి పాత్రకు ఎంపిక చేశారు. అలా నా తెరంగేట్రం జరిగింది. ఈ పాత్రలో నా నటనకు మంచి పేరొచ్చింది.

ప్రతి నాయకుడిగా 13 సినిమాలు...

పీపుల్స్ ఎన్‌కౌంటర్ తర్వాత మధురానగరిలో అనే చిత్రంలో అవకాశం వచ్చింది. ఇందులో నలుగురు హీరోల్లో ఒకరిగా నటించాను. ఈ సినిమా బాగా ఆడింది. ఆ తర్వాత చేస్తే కథానాయకుడిగానే చేయాలి అని నిర్ణయించుకున్నాను. అనుకున్నా గానీ హీరోగా అవకాశాలు రాలేదు. ఇంతలో ఈవీవీ గారు సీతారత్నంగారి అబ్బాయి చిత్రానికి పిలిపించారు. నువ్వు తప్పకుండా హీరో అవుతావు. ఇంతలో నటుడిగా నిలదొక్కుకో అని చెప్పారు. ఆయన మాటలు నాపై ప్రభావం చూపించాయి. అలా విలన్‌గా నటించాను. ఇక వరుసగా ప్రతినాయకుడి అవకాశాలు వచ్చాయి. ప్రెసిడెంట్ గారి పెళ్లాం, వారసుడు, అబ్బాయిగారు...ఇలా 13 చిత్రాల్లో ఈ తరహా పాత్రల్లో నటించాను.

ఆమె.. పెళ్లి సందడి...

వన్ బై టూ చిత్రంతో హీరోగా అవకాశం దక్కింది. ఈవీవీ గారు దర్శకత్వం వహించిన ఆమె బాగా పేరు తీసుకొచ్చింది. రామానాయుడు గారి నిర్మాణంలో తాజ్ మహల్ కథానాయకుడిగా నిలబెడితే....దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు రూపొందించిన పెళ్లి సందడి తిరుగులేని విజయాన్ని అందించింది.పెళ్లి సందడి నా జీవితంలో మర్చిపోలేని సినిమా. ఎన్నో అనుభూతులు మిగిల్చింది. ఆ సినిమా చిత్రీకరణ అంతా నాకొక అభ్యాసమే. ఎంతో నేర్చుకున్నాం, నటించడాన్ని ఆస్వాదించాం. ముఖ్యంగా ఆ పాటలు ఇప్పటికీ వింటూనే ఉంటాను.

ఆ రోజులు ఇక రావు...

ఈవీవీ సత్యనారాయణ, ఎస్వీ కృష్ణారెడ్డి...ఈ ఇద్దరు దర్శకులు నటుడిగా నన్ను తీర్చిదిద్దారు. ఒక శిల్పంలా రూపకల్పన చేశారు. కుటుంబమంతా చూడదగిన సినిమాలను తెరకెక్కించారు. మా కలయికలో సినిమా అంటే పండగలా ఉండేది. తాళి, ఆహ్వానం, వినోదం, ఊయల, ఎగిరే పావురమా, కన్యాదానం, మా నాన్నకు పెళ్లి, చాలా బాగుంది....ఇలా గర్వంగా చెప్పుకునే సినిమాలు ఎన్నో. ఈ చిత్రాలన్నీ వంద రోజుల పాటు ప్రేక్షకులకు వినోదాన్ని అందించాయి. అప్పట్లో ప్రేక్షకాదరణ పొందిన సినిమాలు అర్ధ శత, శత దినోత్సవాలు, సిల్వర్ జూబ్లీలు జరుపుకునేవి. ఇప్పుడా సందర్భాలు చూద్దామన్నా కనిపించడం లేదు. సినిమా బాగుంది అనే స్పందన రాక ముందే థియేటర్ నుంచి చిత్రాన్ని తీసేస్తున్నారు. కొత్తగా వచ్చినది ప్రదర్శిస్తున్నారు. ఇక ఆ రోజులు రావు.



నా విజయ రహస్యం అదే...

నటుడిగా నా ప్రయాణం మొదలు పెట్టాక...వచ్చిన ఏ అవకాశాన్నీ వద్దనలేదు. ప్రతి చిత్రాన్నీ చేసుకుంటూ వెళ్లాను. కొన్ని సినిమాలు ఆడవని తెలిసినా అంగీకరించాను. కారణం...ఏమీ కాని స్థానం నుంచి కథానాయకుడిగా ఎదిగాను. ఈ ప్రయాణాన్ని ప్రతి చిత్రంతో ఆస్వాదించాలనుకున్నాను. అందుకే హీరోగా సినిమాలు చేస్తున్న సమయంలోనే వెంకటేష్, నాగార్జున, బాలకృష్ణ, చిరంజీవి లాంటి పెద్ద కథానాయకులతో కలిసి తమ్ముడిగా, స్నేహితుడిగా సినిమాల్లో నటించాను.

విజయాలు శాశ్వతం కాదు...

ఇక్కడ విజయాలు ఎవరికీ శాశ్వతం కాదనేది నా వ్యక్తిగత నమ్మకం. సినిమా జీవితం ఒక వృత్తం లాంటిది. పైకి ఎదిగే రోజులు, కిందకు దిగే రోజులూ ఉంటాయి. సినిమాలు ఆడలేదని కుంగిపోకూడదు. నాకు ఒక సమయంలో వరుసగా ఫ్లాప్స్ వచ్చాయి. అప్పుడు చిరంజీవి గారు పిలిచి మాట్లాడారు. ధైర్యం చెప్పారు. ఇప్పుడు నా స్నేహితుల్లో ఎవరికైనా వరుస అపజయాలు ఎదురైతే...సానుకూలంగా ఉండమని చెబుతాను. వాళ్లు వృత్తిపరంగా ఎలా ఉన్నా...వాళ్ల పట్ల నా స్నేహం మారదు.

అవకాశాలు లేకుంటే కుంగిపోవద్దు..

ఇటీవల కొందరు నటులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వాళ్లకా పరిస్థితి రావడానికి అవకాశాల లేమి కారణం అవునో కాదో తెలియదు. ఒకవేళ ఆర్థిక ఇబ్బందులే కారణమైనా ఆత్మహత్యలు పరిష్కారం కాదు. కష్టాలను ఎదుర్కొని నిలబడాలి. వాళ్లకు వీలైనంత సహాయం చేసేందుకు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సిద్ధంగా ఉంది.

ప్రస్తుతం కూడలిలో ఉన్నా...

ఇటీవల యుద్ధం శరణం చిత్రంలో మళ్లీ ప్రతి నాయకుడిగా నటించాను. ఆ సినిమాకు ఆశించినంత ఆదరణ దక్కలేదు. ఆ తర్వాత చాలా మంది విలన్‌గా చేయమని అడిగారు. నేనే ఒప్పుకోలేదు. ఇంతలో నాకు కథానాయకుడిగా అవకాశాలు వచ్చాయి. ప్రస్తుతం వాటిమీద ఏకాగ్రత పెట్టాను. ప్రతి నాయకుడిగా పూర్తిస్థాయిలో సిద్ధమయ్యేందుకు ఇంకా సమయముంది. ఇప్పుడు నటుడిగా నేను కూడలిలో ఉన్నాను. ఎటు వెళ్లాలి అనేది రెండు మూడేళ్ల తర్వాత నిర్ణయం తీసుకుంటా..

తొందరపడ్డామేమో...!

మా అబ్బాయి రోషన్ పదో తరగతి చదువుతున్న సమయంలో నిర్మలా కాన్వెంట్ చిత్రంలో నటించాడు. నాగార్జున గారి నిర్మాణ సంస్థ కాబట్టి ఆయన మీద అభిమానంతో అంగీకరించాను. రోషన్‌ను చాలా త్వరగా హీరోను చేశాం. ఇంకాస్త సమయం తీసుకోవాల్సింది. అయితే నిర్మలా కాన్వెంట్‌లో నటించడం వల్ల రోషన్ బాగా పరిపక్వత తెచ్చుకున్నాడు. నటన మీద ఆసక్తి మరింత పెంచుకున్నాడు. మానసికంగా ఎదిగాడు. ప్రస్తుతం అతను లాస్ ఏంజెల్స్‌లో నటనలో శిక్షణ తీసుకుంటున్నాడు. చిన్న బాబు రోహన్‌కు కూడా నటనలో ఆసక్తి ఉంది. పాప మేధ చిత్రరంగంలోకి రాదు. ఆమె క్రీడల్లో రాణిస్తోంది.

నిర్మాతగా సరిపోను...

నిక్కచ్చిగా ఉండి, నిర్మొహమాటంగా వ్యవహరించే వాళ్లే నిర్మాత పని చేయగలుగుతారు. అది నాలాంటి వాళ్లతో కాదు. నేను నటించిన విరోధి అనే చిత్రాన్ని మా సోదరుడు నిర్మించాడు. ఆ సినిమాతో ఇక నిర్మాణరంగంలో అడుగు పెట్టొద్దని నిర్ణయించుకున్నాం.

ఊహ నటించదు...

నా భార్య ఊహ మళ్లీ నటిస్తుందనే వార్తల్లో నిజం లేదు. ఇప్పుడు నటించడం ఆమెకు ఇష్టం లేదు. గృహిణిగా సంతోషంగా ఉంది.

క్రికెట్ చాలా ఇష్టం...

చదువుకునేప్పటి నుంచి నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. విద్యార్థిగా ఉన్నప్పుడు బాగా ఆడేవాడిని. ఇప్పుడు కూడా సీసీఎల్, టాలీవుడ్ తరుపున ఆడే పోటీల్లో ఆసక్తిగా పాల్గొంటుంటాను. నేను, తరుణ్ కలిసి క్రికెట్ సాధన చేస్తుంటాం.

✍ రమేష్ గోపిశెట్టి




మంచి అమ్మాయిలు కాకున్నా... మంచిదే!

అమ్మాయిలు మంచిగా ఉండాలి....కుటుంబానికి మంచి పేరు తేవాలి....ఇది ప్రతి తల్లిదండ్రుల మనసుల్లోని ఆశ. అయితే అసలు మంచి అంటే ఏంటి? నిజానికి ఈ పదానికి నిర్దిష్టమైన అర్థమే లేదు. ఎందుకంటే ఒకరికి మంచి అనిపించేది...మరొకరికి చెడుగా కనిపించవచ్చు. ముఖ్యంగా మహిళల విషయంలో ఇది మరింతగా వర్తిస్తుంది. ఒక భర్తకు తన భార్య ఉద్యోగం చేయటం నచ్చలేదనుకోండి...ఆమె అతను చెప్పినట్టు వింటే మంచి ఇల్లాలు అనిపించుకుంటుంది. కానీ...నిజానికి ఆమె ప్రతిభకు గుర్తింపులేకుండా చేసి...ఆర్థికంగా ఆమె ఇతరులపై ఆధారపడేలా చేసే ఈ 'మంచి' అనేది ఆమె పాలిట చెడే అవుతుంది. ఇలాంటి ఎన్నో అంశాలు భారతీయ మహిళల జీవితాల్లో ఉంటాయి. అలాగని అన్నింటికీ ఎదురు తిరుగుతూ ఉండాలా? అంటే..అదీ కరెక్ట్ కాదు. ఏ లక్షణాలైతే మంచి మహిళకు తప్పనిసరి అని చెప్పారో...వాటిని సందర్భాన్ని బట్టి పాటించలేని పరిస్థితులు కూడా ఉంటాయనేది అర్థం చేసుకోవాలి. అలాగే...వాటిని పాటించలేకపోయినా ఆమె మంచికి వచ్చే నష్టమేమీ లేదని తెలుసుకోవాలి. పరస్పర విరుద్ధంగా ఉన్న ఈ రెండు అంశాలూ....
మంచి మహిళకు నిర్వచనాలే మరి-

★సాధారణంగా విదేశాలలో స్థిరపడిన భారతీయులు...తమ కొడుకుల పెళ్లిళ్లు మాత్రం భారత్‌కి చెందిన అమ్మాయిలతోనే చేస్తుంటారు. ఎందుకంటే భారతీయ స్త్రీలకి కుటుంబమంటే ప్రేమ ఉంటుందని, జీవితాంతం కుటుంబానికి కట్టుబడి ఉంటారనే స్థిర అభిప్రాయం అందరిలోనూ ఉంటుంది. విదేశీయులు సైతం భారతీయ అమ్మాయిలను గురించి ఇలాగే అనుకుంటారు. కుటుంబం పట్ల ప్రేమతో ఉండటం... కుటుంబానికి కట్టుబడి ఉండటం మంచి విషయమే. స్త్రీలలోని ఈ అంకితభావమే భారతదేశంలో కుటుంబ వ్యవస్థ నిలబడి ఉండటానికి మొదటి కారణం. అయితే అదే కుటుంబంలో స్వార్థం పెరిగి ఆమెని అదనపు కట్నం కోసం పీడిస్తుంటే...చాకిరీ చేసే యంత్రంగా మాత్రమే వాడుతుంటే...కూడా నోరు మూసుకుని ఉంటే... అది ఆమె ఉనికికే ప్రమాదం. కాబట్టి కుటుంబ పట్ల ఆమె చూపించాల్సిన ప్రేమకు సైతం షరతులు వర్తిస్తాయి. దానిని వదిలేసినా...ఆమె మంచి స్త్రీ కాకుండా పోదు.

★భారతీయ మహిళ మల్టీ టాస్కింగ్‌లో దిట్ట అనే పేరుంది. ఇంట్లో వందరకాల పనులుఉంటే...అన్నీ తామే చేయాలని చాలామంది మహిళలు అనుకుంటారు. ఆడవాళ్లు ఎక్కువ పనిచేయడానికి కూడా ఈ మనస్తత్వమే కారణం. వరల్డ్ ఎకనమిక్ ఫోరం...29దేశాల్లో జండర్ గ్యాప్‌పై నిర్వహించిన అధ్యయనం ప్రకారం...రోజుకి మగవారి సగటు పనికాలం 7గం.47 నిముషాలు ఉంటే...ఆడవారి సగటు పనికాలం (ఆదాయం వచ్చే రాని పనులు కలిపి) 8గం.39నిముషాలుగా ఉంది. ఎక్కువ పనిచేస్తేనే, ఇంటెడు చాకిరి చేస్తేనే తమకు ఉత్తమ ఇల్లాలు అనే పేరొస్తుంది...అనే భ్రమ వారికి చిన్నతనం నుండీ ఏర్పడిపోతుంది. అయితే దీనివలన చాలామంది... తరువాత కాలంలో ఆరోగ్యం దెబ్బతిని మానసిక ఒత్తిడికి గురయి ఇబ్బందులు పడుతుంటారు. పైగా మల్టీ టాస్కింగ్ మెదడుకి మంచిది కాదని మానసిక పరిశోధనలు సైతం చెబుతున్నాయి. అవసరమైనప్పుడు తమలోని మల్టీ టాస్కింగ్‌ని వినియోగించుకోవడం మంచిదే కానీ...తప్పనిసరిగా అలాచేస్తేనే మంచి మహిళ అవుతుందనే అభిప్రాయాన్ని మాత్రం సమర్థించలేము మరి.

★ భారతీయ మహిళలు చాలా విషయాల్లో సర్దుకుపోతారనే అభిప్రాయం ఉంటుంది. ఈ సర్దుకుపోవటం అనే గుణాన్ని కూడా మంచి లక్షణంగా చెబుతుంటారు. కానీ ఎల్లప్పుడూ ఇది మంచి అనిపించుకోదు. పోలీస్ అధికారి కావాలని కోరుకుంటున్న అమ్మాయిని...ఆడపిల్లవు నీకది అక్కర్లేదు.. సర్దుకుపోయి టీచరు ఉద్యోగం చేసుకో...అని ఇంట్లోవాళ్లు అన్నారనుకోండి..ఆమె జీవితాంతం కల్లలైన తన కలలను గుర్తుచేసుకుని బాధపడాలి. అత్తగారు మాటలంటున్నా, రోడ్డుపై ఆకతాయిలు అల్లరిపెడుతున్నా, పని ప్రదేశంలో వేధింపులు ఎదురవుతున్నా...ఇవి మామూలే సర్దుకుపో...అని చెప్పటం సరైన సలహా కాదు. కనుక మంచి అనే ముద్రతో ఉన్న ఈ లక్షణాన్ని సైతం కొన్నిసార్లు వదిలేయాలి...తప్పదు



ఒక ప్రశ్న... రెండు సమాధానాలు..!
వరల్డ్ ఉమెన్స్ డే -2018


★మంచి ఆడవాళ్లు మనసు విప్పి త్వరగా ఏ విషయాన్ని చెప్పరని, ఎంతో కష్టమొస్తే తప్ప పెదవి విప్పరని మన కవులు రచయితలు చెబుతుంటారు. కానీ నిజానికి ఏ కష్టమైనా, సమస్య అయినా నోరువిప్పి చెబితేనే పరిష్కారం దొరుకుతుంది. అలా చెప్పకపోతే శారీరక మానసిక వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇది కూడా సందర్భానుసారంగా మారాల్సిన లక్షణమే. నాకీ బాధ ఉంది...అని చెప్పటం వలన..మనసువిప్పి ఉన్నది ఉన్నట్టు మాట్లాడటం వలన..మంచి స్త్రీ కాకుండా పోరు.

ఇంకా మంచి ఆడవాళ్లకు చిహ్నాలుగా చాలా అంశాలు చలామణిలో ఉన్నాయి. మంచి అమ్మాయిలకు పెళ్లి పిల్లలే జీవిత పరమావధి, ఉద్యోగం కెరీర్ లాంటివి అంత ముఖ్యం కాదు...ఆడవాళ్లు వంటింటి మహారాణులు, ఇంట్లో అందరి గురించి ఆలోచించిన తరువాతే తమ గురించి చూసుకోవాలి, తనకంటూ సొంత ఇష్టాలు ఉండకూడదు....భర్త ఇష్టాలే తన ఇష్టాలుగా మలచుకోవాలి, పుట్టింటికంటే అత్తింటికి విలువ ఇవ్వాలి.. ..ఇలాంటివి ఎన్నో చెబుతుం టారు. ఇవన్నీ పూర్తిగా చెడు అని కాదు...కానీ వీటిని అధిగమిస్తే...ఆ మహిళ... మంచి స్త్రీ...అనే పేరుని కోల్పోతుంది అనటం మాత్రం సరికాదు. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు.. ...అమావాస్యరోజు చీకటిగా ఉంటుంది.. .లాంటివి ఎల్లకాలం నిలిచి ఉండే సత్యాలు. అంతేకానీ కాలాన్ని దేశాన్ని నాగరికతని బట్టి మారిపోయే జీవితాల్లో కూడా... ఇలాంటి సత్యాలు ఉంటాయని అనుకోవటం పొరబాటు. అందుకే...ఇవి పాటిస్తేనే మంచి ఆడవాళ్లు...అనే ముద్ర ఉన్న లక్షణాలను అన్నింటినీ ఆడవాళ్లు ఆచరిం చాల్సిందేనా ...అనే ప్రశ్నవేసుకుంటే పాటించ వచ్చు...పరిస్థితులను బట్టి పాటించక పోయినా...వారి మంచితనానికి వచ్చే ఢోకా ఏమీ లేదని రెండు సమాధానాలు చెప్పాల్సివస్తుంది.

✍ వి. దుర్గాంబ

మగువలకెంతో ఉపయోగం!

పాద ప్రసార్ పశ్చిమోత్తానాసనం!



ముందుగా నేలపై కూర్చుని రెండుకాళ్లను ఇరుపక్కలకు చాపాలి. ఎంత వీలయితే అంతగా కాళ్లను చాపాలి. చేతులను వెనక్కు తీసుకు వెళ్లి...వేళ్లను కలిపి ఉంచాలి. ఇప్పుడు నడుముని కుడివైపుకి తిప్పి... చేతులను కలిపే ఉంచి పైకి లేపుతూ...తలని కుడిమోకాలికి దగ్గరగా తీసుకురావడానికి ప్రయత్నించాలి. ఇలా ఉండగలిగినంత సేపు ఉండాలి. శ్వాస సాధారణంగా ఉండాలి. శ్వాస తీసుకుంటూ పైకి లేచి...తరువాత ఇలాగే ఎడమవైపు చేయాలి. దీని తరువాత శరీరాన్ని నిటారుగా ఉంచి...చేతులను అలాగే వెనుకే ఉంచి...ఇంతకుముందులాగే చేతులను పైకి తెస్తూ...నడుము భాగం ముందుకు వంచి... తలను నేలకు తాకించే ప్రయత్నం చేయాలి. ఈ భంగిమకోసం మొదట దీర్ఘంగా శ్వాసని తీసుకోవాలి. తరువాత శ్వాస వదులుతూ ముందుకు వంగాలి. ఆసనంలో ఉన్నపుడు సాధారణ శ్వాసలో ఉండాలి.

ఫలితాలు-


♦పిక్కల కండరాలు పట్టేసే సమస్యని నివారిస్తుంది.

♦పొత్తికడుపు భాగానికి రక్తప్రసరణను పెంచి ఆరోగ్యంగా ఉంచుతుంది.

♦ హెర్నియా రాకుండా నివారిస్తుంది.

♦రుతుస్రావాన్ని క్రమబద్ధం చేసి అండాశయాలను ఉత్తేజితం చేస్తుంది.

అందుకే ఇది మహిళలకు మరింత మంచి ఆసనంగా చెప్పవచ్చు.



మోడల్
యోగాట్రైనర్
గాయత్రి

గమనిక-

ఇంతకుముందు యోగాసనాలు అలవాటు ఉన్నవారు, శరీరం చక్కగా ఎలాంటి ఇబ్బంది లేకుండా వంచగలిగినవారు మాత్రమే ఈ ఆసనాన్ని వేయాలి. నడుం నొప్పులు ఉన్నవారు దీనిని సాధన చేయరాదు.

ప్రేమ అంటే ఏమిటి?



మనిషి తన జీవితంలో ఏ మెట్టులో ఉన్నా సరే, అతను ఏమైనా సరే, అతను ఏమి సాధించినా సరే, ఎక్కడో ఏదో ఒక లేమి అన్నది ఉంది. అతను ఏవిధంగా ఉన్నా సరే, అది అతనికి సరిపోదు. ప్రస్తుతం ఉన్నదానికంటే మరొకదానిని, అతనిలో భాగంగా చేర్చుకుందామనుకుంటాడు. ఇది అతనిలో మరింత సంపూర్ణ అనుభవం కలగడం కోసం చేయాలనుకుంటాడు. మరొకరిని మీలో భాగంగా ఇముడ్చుకోవాలనే పెద్ద ఆకాంక్షే ప్రేమ.



ప్రేమ ఎన్నో రకాలు. మాతృ ప్రేమ, పుత్ర ప్రేమ, యువతీ యువకుల మధ్య ప్రేమ, భగవంతుని పట్ల ప్రేమ ఇలా ఎన్నో ఉన్నాయి. రాధాకృష్ణులను ప్రేమకు ప్రతి రూపాలుగా భావిస్తారు. సద్గురు జగ్గీ వాసుదేవ్ ప్రేమ గురించి తమ అమూల్యమైన అభిప్రాయం తెలిపారు.


సద్గురు: ప్రేమ ఎన్నో రూపాల్లో అభివ్యక్తం అవుతుంది. చాలామందికి, ఈ ప్రపంచంలో ప్రేమ అంటే ఒక మ్యూచువల్ బెనిఫిట్ స్కీమ్ లాంటిది. అవునా? ప్రజలకి, ఎన్నో రకాల అవసరాలుంటాయి. శారీరకం, మానసికం, భావపరమైనవి, సామాజికం, ఆర్థికరపరమైనవి ఇలా ఎన్నో రకాల అవసరాలు. ఈ అవసరాలన్నీ నెరవేర్చుకోవడానికి ''నిన్ను ప్రేమిస్తున్నాను'' అనేది ఒక మంచి మంత్రం. ఈ మంత్రం లేకపోతే, మీకు తలుపులు తెరుచుకోవు. సరే ఇది ఒక స్థాయిలోని విషయం. కానీ, మౌలికంగా, మనం ప్రేమ అని దేనిని పిలుస్తున్నాము?

మనిషి తన జీవితంలో ఏ మెట్టులో ఉన్నా సరే, అతను ఏమైనా సరే, అతను ఏమి సాధించినా సరే, ఎక్కడో ఏదో ఒక లేమి అన్నది ఉంది. అతను ఏవిధంగా ఉన్నా సరే, అది అతనికి సరిపోదు. ప్రస్తుతం ఉన్నదానికంటే మరొకదానిని, అతనిలో భాగంగా చేర్చుకుందామనుకుంటాడు. ఇది అతనిలో మరింత సంపూర్ణ అనుభవం కలగడం కోసం చేయాలనుకుంటాడు. మరొకరిని మీలో భాగంగా ఇముడ్చుకోవాలనే పెద్ద ఆకాంక్షే ప్రేమ.

మరొకరిని మీలో భాగంగా ఇముడ్చుకోవాలనే ఆకాంక్ష భావపరంగా వ్యక్తమైనప్పుడు, మనం దానినే ప్రేమ అని పిలుస్తున్నాం. ఒకవేళ మరొకరిని మీలో భాగంగా ఇముడ్చుకోవాలనే ఆకాంక్ష శారీరికంగా వ్యక్తమైతే, దానిని మనం లైంగికత అంటున్నాం. ఇది మానసికంగా వ్యక్తమైతే, దానిని మనం ఆశయం అనో, దురాశ అనో లేదా మరేదైనా అంటాం. ఈ కృషి అంతా కూడా, మరొకదానిని మీలో భాగంగా చేర్చుకోవడానికే. ఇప్పుడు ప్రస్తుతం మీరు ఏదైతే కాదో, అది కూడా మీరు అవ్వాలని మీ కోరిక. ఇది అదే ఆకాంక్షకు, భావపరమైన అభివ్యక్తి. మానవుడు ఎల్లప్పుడూ దేనినో, తనలో భాగంగా ఇముడ్చుకోవాలని ఆకాంక్షిస్తూనే ఉన్నాడు. ఇది మీ చుట్టూరా ఉన్న చిన్నచిన్న విషయాలను పోగుజేసుకోవడం దగ్గర నుంచి ఆధ్యాత్మికత వరకూ వర్తిస్తుంది. ఆకాంక్ష అదే, మరొకదానిని మీలో భాగంగా చేసుకోవాలని. ఈ ప్రాథమికమైన ఆకాంక్ష, ప్రస్తుతం మీరు అనుభూతి చెందుతున్న దానికంటే మరింత పెంపొందించుకోవడానికి ఇదే, మీ ఆకాంక్ష.. .కదూ..??ఇప్పుడున్న జీవితం మీకు నిండుగా అనిపించడం లేదు. ఇప్పుడు ఉన్నదానికంటే మీరు జీవితాన్ని మరికొంచెం అనుభూతి చెందాలను కుంటున్నారు. మరొకరిని మీలో భాగం చేసుకోవాలనుకుంటున్నారు. భావపరంగా మీరు ఎంత ప్రయత్నం చేసినా సరే, (ఏకత్వానికి)మీరు చివరిదాకా వెళ్లినట్లే అనిపిస్తుంది. అటువంటి క్షణాలు ఎన్నో ఉంటాయి. కానీ ఆ మరుక్షణమే మీరు అక్కడి నుంచి జారిపోతారు. మీరు దానిపట్ల ఎంత తీవ్రతతో ఉన్నా సరే, అది నిలవలేదు. మీరు దాని దగ్గర దాకా వెళ్తారు. కానీ, అది జారిపోతుంది. ఇది మీకు అన్నిటితో ఏకం అయిన అనుభూతి కలిగిస్తుంది. కానీ, మిమ్మల్ని అక్కడ స్థిరంగా ఉండ నివ్వదు.

ప్రేమ అనేది, అన్నింటితో ఏకత్వం పొందడానికి ఒక వాహనం లాంటిది. మీరు దేనికోసం అయితే కాంక్షిస్తున్నారో, అది ఏకత్వం. అక్కడికి చేరుకోవడానికి భావాలూ లేదా ప్రేమ అన్నది కేవలం ఒక రకమైన వాహనం. ఈవాహనం మిమ్మల్ని ఒడ్డుదాకా తీసుకువెళ్తుంది. కానీ అక్కడి నుంచి వెనుతిరిగిపోతుంది. ఇది మిమ్మల్ని ఆవలి ఒడ్డుకి చేర్చదు. ఎప్పటికీ చేర్చదు. అందుకని, ఈ ప్రక్రియలో మీరు చాలాసార్లు దెబ్బ తిన్న తరువాత, అప్పుడు మీరు అనుగ్రహానికి సంసిద్ధమవుతారు.

- సద్గురు జగ్గీవాసుదేవ్



సద్గురుబోధ

భగవద్గీత

సీతారామ కల్యాణం



సంక్షిప్త రామాయణం

జనకుడు తన తమ్ముడు కుశధ్వజుని పిలిపించాడు. వసిష్ఠుడు బ్రహ్మ, మరీచి, కశ్యప, సూర్య, వైవస్వత మనువుల వంశక్రమాన్ని తెలిపాడు. 'ఇక్ష్వాకు వంశంలో అజ మహారాజు ప్రాశస్త్యాన్ని వివరించాడు. అజ మహారాజు ప్రియసుతుడు దశరథుడు. దశరథుని కుమారులు శ్రీరామ లక్ష్మణులకు సీతా, ఊర్మిళులను ఇచ్చి వివాహం జరిపించడం శుభప్రదం, ఉభయ తారకం' అని చెప్పాడు. జనకుడు నిమి నుంచి తన వంశ క్రమాన్ని వివరించాడు. 'నా పెద్దకూతురు సీతను రామునికి, చిన్న కూతురు ఊర్మిళను లక్ష్మణునికి ఇచ్చి పెండ్లి చేయగలను' అని మాట ఇచ్చాడు.

విశ్వామిత్రుడు రెండు వంశాల కీర్తి ప్రతిష్ఠలను ప్రశంసించాడు. 'సీతారాములు, ఊర్మిళా లక్ష్మణులు, ఈ రెండు జంటలకు ఈడుజోడు చక్కగా కుదిరింది. చూడ ముచ్చటగా ఉంటారు. అయితే నా కోరిక వినండి. జనక మహారాజా! నీ తమ్ముడు కుశధ్వజుని పుత్రికలు మాండవి, శ్రుతకీర్తులను, మా భరత శత్రుఘ్నులకు ఇచ్చి వివాహం జరిపిస్తే, ఈ సంతోషం ఇనుమడిస్తుంది కదా!' అన్నాడు. విశ్వామిత్రుని మాటలు వియ్యంకులు ఇరువురికీ, వసిష్ఠునికీ సంతోషాన్ని కలిగించాయి.

'ఇక్ష్వాకు వంశీయులతో సంబంధ బాంధవ్యాల వల్ల మా విదేహ వంశం ధన్యమయింది. విశ్వామిత్ర మహర్షి సూచన ఆమోదయోగ్యం. హర్షదాయకం కూడా! మా తమ్ముడు కుశధ్వజుని పుత్రికలు మాండవి, శ్రుతకీర్తులను భరత శత్రుఘ్నులకు ఇవ్వడం మాకు సమ్మతమే!' అన్నాడు జనకుడు. ఈ విధంగా నాలుగు జంటలకు వివాహం చేయడానికి నిశ్చయించారు. నిశ్చయ తాంబూలాలను స్వీకరించారు. నలుగురు సోదరులు, నలుగురు సోదరీమణుల పాణిగ్రహణం చేస్తారని మహర్షులు నిర్ణయించారు. జనకుడు, దశరథుని చూసి, 'నాకు కన్యాదానం చేసే మహాభాగ్యాన్ని కల్పించినందుకు నేను సంతోషిస్తున్నాను. మీకు ధన్యవాదాలు. మిథిలను అయోధ్య వలె భావించండి' అన్నాడు. వసిష్ఠ విశ్వామిత్రులకు వినయ పూర్వకంగా కృతజ్ఞతాంజలి సమర్పించాడు. దశరథుడు జనకుని మాటలు విని ఆనందించాడు. వసిష్ఠ విశ్వామిత్రులతో తమ విడిదికి చేరుకున్నాడు.

జనకుడు విధ్యుక్తంగా లౌకిక సంప్రదాయానుసారంగా నాందీ కార్యక్రమాలను జరిపాడు. గోదాన కార్యక్రమాన్ని పూర్తిచేశాడు. కేకయ రాజపుత్రుడు, భరతుని మేనమామ యుధాజిత్తు మిథిలా నగరం చేరుకున్నాడు. అతనిని సాదరంగా అహ్వానించి, దశరథుడు మామ గారి కుశల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నాడు. దశరథుడు వసిష్ఠుని మార్గదర్శకత్వంలో విధ్యుక్త కర్మలన్నింటిని శాస్త్రోక్తంగా జరిపించాడు. సర్వాలంకార భూషితులైన రామలక్ష్మణ భరత శత్రుఘ్నులతో వివాహమహోత్సవ భవనం చేరుకున్నాడు.

జనకుడు వసిష్ఠునికి నమస్కరించి, 'మునీంద్రా! మా పుత్రికలు నవ వధువులుగా నిర్వర్తింపవలసిన శుభకార్యాలన్నిటిని నిర్వహించారు. వివాహ వేదిక వద్దసన్నద్ధంగా ఉన్నారు. మేము మీ రాక కోసం నిరీక్షిస్తున్నాం. శుభముహూర్తం సమీపిస్తున్నది' అన్నాడు. దశరథుడు వసిష్ఠుని అనుమతిని పొంది కొత్త పెండ్లి కొడుకులను వివాహ మంటపానికి కొని వచ్చాడు. వివాహ కార్యాన్ని నిర్వహింపుమని జనకుడు వసిష్ఠుని కోరాడు. వసిష్ఠుడు విశ్వామిత్ర శతానందుల సాయంతో కల్యాణ మంటపంలో వేదికను ఏర్పాటు చేశాడు. ధాన్యపు మొలకలతో కూడిన కడవలను, మూకుళ్లను, ధూప పాత్రలను ఉంచారు. వేదికను సుగంధ ద్రవ్యాలతో, పుష్పాలతో అలం కరించారు. శంఖం ఆకారంలో ఉన్న పాత్రలను, స్రుక్ స్రువాలను, అర్ఘ్య జలాలతో కూడిన పాత్రలను, పేలాలతో కూడిన పాత్రలను, పసుపు కలిపిన అక్షతలను ఉంచారు. వేదమంత్రాలను పఠిస్తూ దర్భలను పరచి హోమాగ్నిని ప్రేల్చాడు.

జనకుడు నవవధువు సీతను కొని వచ్చి అగ్ని సమక్షంలో రామునికి ఎదురుగా కూర్చుండబెట్టాడు. 'ఈ సీత మా వంశ గౌరవానికి ప్రతీక. నేటి నుంచి నీకు సహధర్మచారిణి. ఈమె పాణిగ్రహణం చేయి. నిత్యం నీడ వలె నిన్ను అనుసరిస్తుంది' అన్నాడు. వేద మంత్రాలతో అభిమంత్రించిన పవిత్ర జలాన్ని వదులుతూ కన్యా దానం చేశాడు. కన్యాదానం చేస్తున్నపుడు దేవదుందుభులు మోగాయి. పుష్ప వృష్టి కురిసింది. తరువాత ఊర్మిళను లక్ష్మణునికి కన్యాదానం చేశాడు. కుశధ్వజుడు మాండవిని భరతునికి కన్యాదానం చేశాడు. తరువాత శ్రుతకీర్తిని శత్రుఘ్నునికి కన్యాదానం చేశాడు. వరులు నలువురూ నలుగురు వధువుల పాణిగ్రహణం చేశారు.

నూతన వధూవరులు అగ్నికి, వేదికకు, జనకునికి, దశరథునికి, ఋషులకు అందరికీ నమస్కరించారు. ఆకాశం నుంచి పూలవాన కురిసింది. మంగళ వాద్యాలు మ్రోగాయి. గంధర్వులు గానం చేశారు. అప్సరసలు నాట్యం చేశారు. కమనీయం రమణీయమై వివాహం వేడుకలు కన్నుల పండువు చేశాయి. మంగళవాద్య ధ్వనుల మధ్య నూతన వధూవరులు అగ్నికి మూడు మార్లు ప్రదక్షిణం చేశారు. దశరథుడు కొడుకులు కోడండ్రతో విడిది గృహం చేరాడు.

- కె ఓబులేశు
9052847742



శాస్త్ర ప్రమాణానుసారం భగవంతుని ధ్యానించాలి

అధ్యాయం 8
శ్లోకం 9

కవిం పురాణమనుశాసితారమ్
అణోరణీయాంసమనుస్మరేద్యః।
సర్వస్య ధాతారమచింత్యరూపమ్
ఆదిత్యవర్ణం తమసః పరస్తాత్॥

తాత్పర్యం

నియమించువాడు, సూక్ష్మము కన్నను సూక్ష్మమైనవాడు, సమస్తమును పోషించువాడు, భౌతిక భావనలకు పరమైనవాడు, అచింత్యుడు, రూపరహితుడు అగు పరమ పురుషుని, సర్వజ్ఞునిగా, ప్రాచీనునిగా ప్రతిఒక్కరు ధ్యానం చేయాలి. సూర్యుని వలె తేజోసంపన్నుడు, దివ్యుడు అగు అతడు భౌతిక ప్రకృతికి అతీతుడు.

భాష్యం


శ్రీకృష్ణుణ్ని ఏవిధంగా స్మరించవచ్చో ఈ శ్లోకములో తెలియజేయటమైనది. మొట్టమొదట తెలుసుకోవలసినది ఆయన ఒక వ్యక్తి అని. మనము రాముణ్ని గాని, కృష్ణుణ్ని గాని తలచుకున్నప్పుడు ఒక వ్యక్తి రూపంతో భావిస్తాము. వారిని ఏవిధంగా స్మరించవచ్చునో, వివరాలు ఈ శ్లోకములో ఇవ్వబడినవి. 'కవి' అనగా భూత భవిష్యత్ వర్తమానాలు తెలిసినవాడని, అనగా సర్వమూ ఎరుగునని అర్థము. అంతేకాక సర్వానికి మూలం కనుక పురాణుడు అని, మానవాళిని పోషించువాడని, వారికి తగిన శాసనాలను చేయువాడని, ప్రతి అణువులోను ప్రవేశించు పరమాత్మగా, అణువుకన్నా, ఆత్మకన్నా సూక్ష్మమైన వాడని, మనము చూచు గ్రహాలన్నింటినీ గాలిలో తేలునట్లు ఏర్పాటు చేయువాడని, అలాగే అచింత్యుడని, అనగా మన తర్కమునకు, వాదనలకు అందని వాడని అర్థం చేసుకోవాలి. కాబట్టి తెలివిగలవాడు శాస్త్ర ప్రమాణం ఆధారంగా భగవంతుణ్ని స్వీకరించినట్లయితే అతనికి సరైన అవగాహన సాధ్యమవుతుంది.

అంతర్జాతీయ కృష్ణ చైతన్యసంఘ సంస్థాపకాచార్యులు కృష్ణ కృపామూర్తి శ్రీశ్రీల ఎసి భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు రచించిన 'భగవద్గీత' యధాతథము ఆధారంగా సమర్పిస్తున్నాము.

చింతన

శ్రీ రమణాశ్రమ లేఖలు, స్మృతులు

ఉపనయనం



21-6-47

రెండు మూణ్ణాళ్ళ క్రిందట ఒక దినం ఉదయాన కొత్తగా ఉపనయనమైన పిల్లవాణ్ణి వెంటపెట్టుకొని, కొందరువచ్చి, భగవానునకు నమస్కరించి వెళ్లారు. వారటుపోగానే ''ఉపనయన తత్త్వమేమి?'' అని ఒక భక్తుడడిగితే, భగవాన్ మందహాసంతో ఇట్లా సెలవిచ్చారు.

''చూడండి, ఉపనయనమంటే కేవలం మూడు పోగుల నూలు మెడలో వేయుట మాత్రమే కాదు. ఈ రెండు కళ్లే కాదోయ్, మూడవ కన్నున్నది, అది జ్ఞాననేత్రం, దానిని తెరచి స్వస్వరూపాన్ని గుర్తించు అని బోధిస్తారన్నమాట. ఉపనయనం అంటే, ఇంకొక కన్ను. ఆ కన్ను తెరవాలని బోధిస్తూ, అందుకు గాను, ప్రాణాయామం నేర్పుతారు. ఆ వెనుక బ్రహ్మోపదేశం చేసి, జోలెగట్టి భిక్ష మెత్తమంటారు. మాతృభిక్షే ప్రథమ భిక్ష. తండ్రి బ్రహ్మోపదేశం చేస్తే, తల్లి మూడు పిడికెళ్ళ బియ్యం భిక్షపెడుతుంది. అంటే తండ్రి చేసిన ఉపదేశం మననం చేసే నిమిత్తం భిక్షాటన వల్ల కుక్షి నింపుకొని, గురుకులవాసం చేసి, జ్ఞాన నేత్రం తెరచి ఆత్మానుభూతినందవలెనని ఉపనయనం తాత్పర్యం. ప్రస్తుతం ఆ విషయం మరచి ప్రాణాయామమంటే, వేళ్లతో ముక్కు మూసి అభినయించుట గానూ, బ్రహ్మోపదేశమంటే, క్రొత్త ధోవతి ముసుగు కప్పి, చెవులో గుసగుసలాడటం గానూ, భిక్షంటే రూకలతో జోలె నింపుటగానూ పరిణమించింది. ఉపదేశం చేసే తండ్రికీ, చేయించే గురువుకూ, ఉపనయన తత్త్వం తెలియనప్పుడు బిడ్డలకేం చెప్తారు. అదేకాదు, గురుకుల వాసం వల్ల, విజ్ఞాన మార్జించిన పిమ్మట, మనస్సు విషయాల్లో చిక్కునో, లేదో పరిశీలించేందుకు స్వగృహానికి పంపేవారట గురువులు. స్వగృహంలో కొన్నాళ్లుండి, విరాగులై కావడి గట్టి కాశీయాత్రకు బయలుదేరేవాళ్లు. అప్పుడు కన్యాదాతలు పట్టి నిచ్చి, 'పాణిగ్రహణం చేస్తాం, పరిగ్రహింపు'మని కబురంపితే, విరాగియైన వాడు వినక వెళ్లేవాడు, రాగమున్నవాడు తిరిగి వచ్చి, కన్యాదానం గ్రహించేవాడు. ఇప్పుడదంతా మరచి, కాశీయాత్ర, కాశియాత్రంటూ సరిగంచు పట్టుధోవతి కట్టి, కళ్లకు కాటుక, నుదుట తిలకం దిద్ది, పాదాలకు పసుపూ పారాణి పెట్టి, ఒళ్లంతా గంధం పూసి, మెడలో పూలమాలలూ, నెత్తిన గొడుగూ, పాదాలకు పాంకోళ్లూ ధరించి, ఒయ్యారంగా నడుస్తూ బాజా భజంత్రీలతో బయలుదేరుతారు. బావమరది వచ్చి, బాలికనిస్తామని బ్రతిమలాడితే రిస్టువాచీ కావాలి, మోటారు సైకిలు కావాలి, అది కావాలి, ఇది కావాలి, ఇస్తే వస్తాం, లేకుంటే లేదని పేచీ పెడతారు. పీటల మీద పెళ్లి తప్పిపోతుందని, అడిగిందల్లా అర్పిస్తారు కన్యాదాతలు. ఇక వారూ, వీరూ కలిసి ఫొటో తీయించుకోటాలూ, విందుభోజనాలూ, బట్టలిచ్చుకోటాలూ ఇదీ కాలక్షేపం. భిక్షంటే రూపాయలతో జోలె నింపుకోటానికీ, కాశీ యాత్రంటే కట్నాలు లాగటానికీ ఉపయోగిస్తున్నదిప్పుడు''

- సూరినాగమ్మ

శ్రీ రమణాశ్రమము, తిరువణ్ణామలై వారి సౌజన్యంతో

Facebook page https://www.facebook.com/ Sri Ramana Telugu
website http://www.sriramanamaharshi.org/ tel/

దినఫలాలు

మేష రాశి: నూతన కార్యక్రమాలు ఆర్థికంగా ప్రారంభించగలుగుతారు. దూరప్రయాణాలు అనుకూలం. విద్యావిషయంలో సూక్ష్మత పెరుగుతుంది. మంచి కార్యాలలో పేరు, ప్రఖ్యాతులు లభిస్తాయి. ఆరోగ్యంలో ప్రతికూలత తగ్గుతుంది. ప్రభుత్వ వ్యవహారాల్లో వ్యతిరేకత ఉంటుంది. ఆదాయ మార్గాలు సులభతరమవుతాయి.

వృషభ రాశి: ఆర్థిక విషయాల్లో జాగ్రత్తలు పాటించాలి. స్థిరాస్తి విక్రయాలు వంటివి ఉపకరిస్తాయి. విద్యావిషయాల్లో ఆటంకాలను అధిగమించగలుగుతారు. ఆరోగ్య విషయంలో ఖర్చులు పెరుగుతాయి. ఆదాయవృద్ధిలో ఆటంకాలు కొనసాగుతాయి.

మిథున రాశి: వాహన విషయాల్లో చిరాకులు ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలత ఉంటుంది. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. పనులలో వేగం పెరుగుతుంది. ఆదాయంలో గట్టి ప్రయత్నాలు లాభిస్తాయి.

కర్కాటక రాశి: శ్రమ అధికమవుతుంది. మానసిక ధైర్యం పెరుగుతుంది. శుభవార్తలు వింటారు. పిల్లల విషయంలో శ్రద్ధ తప్పనిసరి. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. శత్రుభీతిపోతుంది. ఆదాయమార్గాలు అనుకూలం.

సింహ రాశి: ఆందోళనకర పరిస్థితులు ఆర్థికంగా కొనసాగుతాయి. ఆర్థిక క్రమశిక్షణ తప్పనిసరి. పెట్టుబడుల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ తప్పనిసరి. వ్యాపార అంచనాలు ఆశించినంతగా పొందలేకపోతారు. ఆదాయంలో అయోమయ పరిస్థితులున్నా అధిగమించగలుగుతారు.

కన్యా రాశి: విదేశీ లావాదేవీలు కలసి వస్తాయి. ఆహ్లాద పరిస్థితులు గృహ రీత్యా ఉంటాయి. వ్యాపార విజయాలు కొనసాగుతాయి. ఆరోగ్య ప్రతికూలత తగ్గుతుంది. స్థిరాస్తి విషయాల్లో చిరాకులు పరిష్కరింపబడతాయి. ఆదాయ మార్గాలు సులభతరమవుతాయి.

తులారాశి: మానసిక రుగ్మతలు కొనసాగుతాయి. కోర్టు వ్యవహారాలు లాభిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. మెరుగైన పరిస్థితులు ఆరోగ్య రీత్యా ఆనందాన్ని కలిగిస్తాయి. అతి తొందర ద్వారా కార్యక్రమాల్లో పొరపాట్లు దొర్లుతాయి. ఆదాయంలో మంచి లాభాలను కూడగట్టుకొనే ప్రయత్నాలు అనుకూలిస్తాయి.


వృశ్చిక రాశి: శ్రమ ఉన్నా ఫలితాలు కూడా అనుకూలం. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ప్రయాణాలు అనుకూలం. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అసహన పరిస్థితులు వ్యాపారపరంగా ఉంటాయి. ఆదాయం పర్వాలేదు.

ధనూ రాశి: స్థిరాస్తి సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన స్నేహాలు ద్వారా లబ్ది చేకూరుతుంది. వ్యాపార ప్రతిబంధకాలను ఎదుర్కోగలుగుతారు. ఆరోగ్యంలో ప్రతికూలత తగ్గుతుంది. గతంలోని తప్పులు సరిదిద్దుకొనే అవకాశాలు లభిస్తాయి. ఆదాయంలో మెరుగైన అవకాశాలు దగ్గరవుతాయి.

మకర రాశి: ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. కోర్టు వ్యవహారాల్లో ఏకాగ్రత తప్పనిసరి. శ్రమ అధికమవుతుంది. బాధ్యతలు పెరుగుతాయి. ఆదాయం గట్టి ప్రయత్నాలతో మాత్రమే సాధ్యం.

కుంభరాశి: శుభపరిణామాలు ప్రారంభమవుతాయి. విద్యాప్రయత్నాలు లాభిస్తాయి. శుభవార్తలు వింటారు. ఆకస్మిక వ్యయం లేకపోలేదు. ఆరోగ్య విషయంలో ప్రతికూలత ఉంటుంది. ప్రత్యర్థుల ద్వారా చిరుసమస్యలు ఉంటాయి. ఆదాయంలో ప్రోత్సాహ పరిస్థితులు మాత్రం ఆనందాన్ని కలిగిస్తాయి.

మీనరాశి: ఆర్థికసమస్యలు వేధిస్తాయి. వాహన విషయాల్లో జాగ్రత్తలు పాటించాలి. కోర్టు వ్యవహారాల్లో ప్రతికూల పరిస్థితులు విస్మయాలని కలిగిస్తాయి. ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యమైన పనులు విషయంలో ఏకాగ్రత తప్పనిసరి. ఆదాయంలో జాగ్రత్తతో కూడిన నిర్ణయాలు ఉపకరిస్తాయి.



శ్రీ నూకల సూర్యనారాయణ
nookalasuryanarayana@gmail.com



సంస్కృతి

ప్రపంచంలోని అతి పురాతన నాగరికతలలో గ్రీకు నాగరికత ఒకటి. ఇక్కడి పురాణాల ఆధారంగా అనేక పరిశోధనలు జరిగాయి. వీరి నాగరికత, సంస్కృతి, కళలు, ఆచార కర్మ కాండలు వంటివి వారి పురాణాల వల్ల తెలుస్తాయి. ఇక్కడి పరిశోధకులకు గ్రీకు పురాణాలను ఆధార గ్రంథాలుగా భావించి పరిశోధనలు గావిస్తుంటారు. ఈ పురాణాలలో పూలకుండీలపై చిత్రీకరణల వంటివి మొదలుకొని ప్రాతినిధ్యపు కళల వరకు నిక్షిప్తమై ఉన్నాయి. ఇక్కడి కళాకారులు ఈ పురాణాలను ఆధారంగా చేసుకొని అనేక కళారూపాలను చిత్రీకరించారు.



గ్రీకుల నిత్యజీవితంపై ప్రాచీన పురాణాల ప్రభావం

గ్రీకు పురాణాలలో దేవతలు, కథానాయకులు, కథానాయికలు, ఇతర పురాణ సంబంధ జీవులు, ప్రపంచం పుట్టుక, జీవుల సాహస కృత్యాలు వంటి విషయాలు తెలుస్తాయి. ఒకనాడు ఈ పురాణాలన్నీ మౌఖికంగా ఒక తరం నుండి మరో తరానికి వారసత్వంగా వస్తూ విస్తరించాయి. ప్రాచీన గ్రీకు సాహిత్య మూలమైన ఈ పురాణ సాహిత్యంలోని ఇలియాద్, ఒడిస్సీ, ట్రోజన్ యుద్ధం చుట్టూ జరిగిన సంఘటనలపై దృష్టి కేంద్రీకరించాయి. హోమరిక్ సమకాలికుడైన హిసియోడ్ రచించిన థీయోగోనీ, 'వర్క్స్ అండ్ డేస్' అనే రెండు కవితలలో, ప్రపంచం యొక్క ఉద్భవం, దైవపాలకుల అనుక్రమం, మానవకాలాల యొక్క అనుక్రమం, మానవ దుఃఖం యొక్క ఉద్భవం, త్యాగం చేసే అలవాటు మొదలైన విషయాలు ఉన్నాయి. హోమరిక్ దైవస్తుతులలో పురాణ చక్రం యొక్క పురాణ కవితల విభాగాలలో ఐదవ శతాబ్దం బి.సి.కి చెందిన రచనలో, పరిశోధనలలో, రోమన్ సామ్రాజ్య కాలపు రచనలో గ్రీకు సంస్కృతి, ఆచార వ్యవహారాలు, కళలు వంటివి కనిపిస్తాయి.



పురాతత్వ శాఖ తవ్వకాలలో కళాఖండాల అలంకరణలు, దేవుళ్ళకు సంబంధించిన విషయాలు వంటివి బయటపడ్డాయి. ఈ రచనలలో పురాణ శాస్త్రం యొక్క మతాలను అందిస్తాయి. ఎనిమిదవ శతాబ్దం బి.సి.నాటి కుండలపై ఉన్న రేఖా గణిత నమూనాలు, ట్రోజన్ చక్రం, హెరిక్లెస్ సాహసకృత్యాలు, ఇలా అనేక దృశ్యాలు ఇక్కడి రచనలలో కనిపిస్తాయి. అరియాక్, క్లాసికల్, హెల్లెనిస్తిక్ కాలాల అనుక్రమంలో నాడు మనుగడలో ఉన్న సాహిత్య సాక్ష్యాలలో వాటి అనుబంధాలలో హోమరిక్ అలాగే ఇతర పౌరాణిక దృశ్యాలు కనిపిస్తాయి.



గ్రీకు సంస్కృతి, కళలు, పశ్చిమ నాగరికతా సాహిత్యం, వారసత్వం భాష వంటి వాటిపై గ్రీకు పురాణ శాస్త్రం విస్తృతమైన ప్రభావాన్ని చూపింది. ప్రాచీన కాలం నుండి నేటి వరకు కూడా అక్కడి కవులపైన కళాకారులపైనా గ్రీకు పురాణ శాస్త్రం గొప్ప ప్రభావాన్ని చూపించింది. ఒక రకంగా చెప్పాలంటే కవులు, కళాకారులు గ్రీకు పురాణాల ద్వారా స్ఫూర్తి పొందారని చెప్పవచ్చు. పౌరాణిక వర్ణన అనేది దాదాపుగా గ్రీకు సాహిత్యం యొక్క ప్రతి తరంలోనూ ఒక ముఖ్య పాత్ర పోషించింది.

దేవతలు, దయ్యాలు, వంశ వృక్ష జాబితాలు, జానపదుల జీవితాలు, వ్యవసాయక జీవనం ఇలా అనేక విషయాలు ఇక్కడి సాహిత్యంలో కనిపిస్తాయి. వీరు తమ కళామయ జీవితాన్ని అందంగా ఆవిష్కరిస్తారు. ఇక్కడి నాటకాలలో కూడా ఇవే ప్రతిబింబిస్తాయి.

19వ శతాబ్దంలో పురాతత్వ శాస్త్రవేత్త అయిన హేన్రిచ్ స్క్మన్‌చే కనుగొనబడిన మిసేనియన్ నాగరికత, ఇరవయ్యవ శతాబ్దపు బ్రిటన్ పురాతత్వ వేత్త అయిన సర్ ఆర్థర్ ఎవాన్స్ చే 'క్రెటే'లో కనుగొనబడిన మనోవన్ నాగరికతలు హోమర్ యొక్క పురాణాలకు సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలిచ్చాయి. సాహిత్య మూలాల కంటే ముందు గ్రీకు పురాణాలు పూలకుండీలపై చెక్కబడ్డాయి. పూర్వం బాల్కన్ పెనిన్సులలో అనిమిజంను వినియోగిస్తూ వ్యవసాయాన్ని ప్రజలు చేసేవారు. ప్రకృతి యొక్క ప్రతి విషయానికి ఒక ఆత్మను అందించింది. బాల్కన్ పెనిన్సుల యొక్క ఉత్తర భాగం నుండి వచ్చి బల ప్రయోగంతో ప్రవేశించారు. వారు తమ దేవతల యొక్క దేవాలయాలను నిర్మించారు. విజయం ఆధారంగా వారు తిరుగులేని అధికారాన్ని సాధించారు. వ్యవసాయ ప్రపంచానికి చెందిన పురాతన దేవుళ్ళు తమకంటే ఎక్కువ బలవంతులయిన ఆక్రమితులతో కలిసిపోయారు. గ్రీకు సంప్రదాయంలో వేడుకలు, శుద్ధులు, రహస్య వేడుకలు వంటివి ప్రత్యేకంగా కనిపిస్తాయి. మత సంబంధమైన వేడుకలు, వారి నమ్మకాలు పురాణాలలో ప్రత్యేకంగా కనిపిస్తాయి. నమ్మకాలు కలిగి ఉన్న సమాజంలోని సభ్యులచే ఆ సంస్కృతి యొక్క స్వభావాన్ని నివేదించబడింది. పరిశోధకులు మట్టిపాత్రలపై ఉన్న చిత్రాలను వారి కళాత్మకతను అంచనా వేశారు. ప్రపంచ నాగరికతలలో ఒక ప్రత్యేక స్థానం గ్రీకు నాగరికత కలిగి ఉందని అంచనా వేశారు. ఖగోళ శాస్త్రవేత్తలు కొంతకాలం పాటు గ్రీకు ప్రపంచాన ఉన్న పౌరాణిక విధానాలు వ్యతిరేకించారు.



హోమర్‌పురాణాలలో భూమి ఒషనస్ నదిపై తేలియాడుతున్న ఒక చదునైన డిస్క్ వలె చూపబడింది. సూర్యుడు, చంద్రుడు మరియు నక్షత్రాలతో ఉన్న అర్ధగోళాకారపు ఆకాశంచే ఉన్నదనే దాన్ని ఖగోళ శాస్త్రవేత్తలు అంగీకరించలేదు.


హోమర్‌లో సూర్యుడు స్వర్గాలకు ఆరాధకుడిగా, రాత్రిసమయంలో ఒక బంగారు పాత్రలో ఉండి భూమి చుట్టూ తిరుగుతాడు. వీరి ప్రార్థనలో సూర్యుడు, భూమి, స్వర్గం, నదులు, వాయువులు కనిపిస్తాయి. హదేస్ యొక్క పాతాళ గృహాన్ని, అతని పూర్వీకులను, మరణం యొక్క గృహద్వారాలను గురించి హోమర్‌లో కనిపిస్తుంది.

ఇతర సంస్కృతుల ప్రభావాలు కూడా గ్రీకు సంస్కృతిలో కనిపిస్తాయి. గ్రీకు పురాణాలలో చాలామంది దేవుళ్లు కనిపిస్తారు. ప్రతి దేవుడు ఒక నిర్దుష్టమైన విషయంలో శక్తి గలిగి ఉంటారు. 'అప్రోడైట్' అనే దేవుడు ప్రేమ, అందం విషయంలో దేవుడు. హదేస్ అనే దేవుడు మన యముడిలాగా మరణం యొక్క దేవుడు. అతడే జ్ఞానం, ధైర్యం వంటి వాటికి కూడా దేవుడే. అపోలో, డయానిసాస్ వంటి దేవుళ్ళు ఆపద సమయంలో ఆదుకునే దేవుళ్ళు. ఇలాంటి దేవుళ్ళు గాక గ్రామాలలో గ్రామదేవతలు, అలాగే వ్యక్తిగతమైన దేవుళ్లు వంటివారు కూడా ఉంటారు. ఇక్కడ జరిగే వేడుకలు, సంబురాలు ఆ దేవుళ్ళు పేరు మీద జరుగుతుంటాయి. చాలా పట్టణాలలో కూడా ఇలాంటి దేవుళ్లకు వేడుకలు జరిపిస్తారు. ప్రపంచంలో మరెక్కడా కనిపించని వింతైన పురాణాలు గ్రీకుల స్వంతం. దేవుళ్లకు, మనుషులకు కలిపి పుట్టిన వారు కూడా ఈ పురాణాలలో కనిపిస్తారు.

ట్రోజన్ యుద్ధం వైవిధ్యమైన నేపథ్యాలనందించింది. ఇది పురాతన గ్రీకు కళాకారులకు స్ఫూర్తినిచ్చింది. ట్రోజన్ చక్రం అనే దానికి పురాతన గ్రీకు నాగరికతలో ప్రత్యేక స్థానముంది. ఇది ఒక కళాత్మకత కలిగినదనే వర్ణనలు కనిపిస్తాయి. ప్రాచీన గ్రీసులో పురాణశాస్త్రం ప్రజల రోజువారీ జీవితంలో ఒక ముఖ్య భాగం. గ్రీకులు పురాణ శాస్త్రాన్ని తమ చరిత్రలో ఒక భాగం చేసుకున్నారు. ఒక దేవుడు, మరియు కథానాయకుని యొక్క వంశ క్రమాన్ని తెలుసుకోవడంలో ప్రజలు ఆసక్తి చూపిస్తారు. సహజ అంశాలు, సాంస్కృతిక వైవిధ్యాలు, సంప్రదాయక వైరాలు, స్నేహాలు వంటి విషయాలు వివరించడానికి కూడా వారు పురాణాలను ఉపయోగిస్తారు. వారి నిత్య జీవితం కూడా పురాణాల ప్రభావానికి లోనయిందని చెప్పవచ్చు.

నియోగి
9553097319

చీకటిలోనే రోషనార నాటకం



'రోషనార' చారిత్రాత్మక నాటకం. ఈమె ఔరంగజేబు సోదరి. ఛత్రపతి శివాజీని ప్రేమిస్తుంది. ఆయన సోదరభావం ప్రకటిస్తాడు. రోషనారగా స్థానం నరసింహారావుగారు ఎంతో అద్భుతంగానే ఉండేవారు. శివాజీగా మాధవపెద్ది వేంకట రామయ్యగారు ఆ పాత్రకు పెట్టింది పేరుగా ఉండేది. ఆరోజులలో చాలా ప్రదర్శనలు అయిన నాటకం ఇది. హిందూ మహమ్మదీయ వైషమ్యాన్ని లేవదీస్తుందనే నెపంతో ఈ మహానాటకాన్ని బ్రిటీషు ప్రభుత్వం నిషేధించింది. దానితో ఈ నాటకానికి పురిటిలో సంధి కొట్టినట్లైంది. 'రోషనార' నాటకం రాసింది కొప్పరపు సుబ్బారావుగారు. ఆయన సంగీతజ్ఞులు కూడా. మహాకవులూ. మరో పేరు పొందిన 'తారా శశాంకం' రాసినవారు.

1962 ఆ ప్రాంతంలో స్థానం వారు హైదరాబాద్ చిక్కడపల్లిలో వేంకటేశ్వరస్వామి



గుడివద్ద ఉండేవారు. ఆయన ప్రతి ఆదివారం అభిమానులతో గోష్ఠి జరిపేవారు. నన్ను చూసి ఆయన నిలబడమన్నారు. నేను నిలబడ్డాను. ఆయన పెదవి విరిచారు. "ఎందుకు! అన్నాను. నీతో రోషనారలో శివాజీ వేయిద్దామనుకున్నాను. ఎత్తు తక్కువ ఉన్నావన్నారు. నేను సాహసించి అన్నాను" ఎవరు చెప్పారు. శివాజీ పొడుగు అని. శివాజీ పొట్టివాడే. మీకు మాధవపెద్ది వారి శివాజీ అలవాటైంది అన్నా.

ఆయన నవ్వి ఔనవును. తరువాత వెళ్లినప్పుడు ఆయనగారి వద్ద ఆ ప్రస్తక్తి రాలేదు. 1972లో వంగరవారు హైదరాబాద్ సీతాఫల్ మండిలో ఉండగా తరచూ నన్ను కలిసేవారు. ఆయన ప్రోద్బలంతో నేను 'శ్రీకృష్ణతులాభారం'లో కృష్ణుడుగా వేశా. సి.ఎస్.ఆర్. కళామందిరం స్థాపించా. వంగరవారి 'రోషనార' కుదించిన ప్రతి తీసుకువచ్చి వేస్తే బాగుంటుందన్నాను. కారణాంతరాల వల్ల అది 'సావిత్రి' ప్రదర్శనకి దారితీసింది. 'రోషనార' నాటకాన్ని ఎవరూ ప్రదర్శించటానికి సాహసం చేయలేకపోతున్నారు. బంగారం బూడిద కప్పిపోయింది. వెలుగులోకి వచ్చే రోజుకోసం ఎదురు చూద్దాం.


- అయ్యదేవర పురుషోత్తమరావు
9290448444

వీరూ చిత్రకారులే!

చర్చిల్ బ్రిటీష్ రాజకీయవేత్త. ఇతడు చిత్రకళారంగంలో తీవ్రకృషి చేసినవాడు. తన 40 ఏళ్ల వయస్సులో కుంచె చేతపట్టాడు. 1915లో చర్చిల్ ఫస్ట్ లార్డ్ ఆఫ్ అడ్మిరాలిటీ పదవికి రాజీనామా చేశాడు. తరువాత సర్రె ప్రాంతంలో అద్దె ఇంట్లో నివసించాడు. అక్కడ చర్చిల్ సోదరుడు జార్ చర్చిల్, వదిన గూనీల సహకారం లభించింది. ముఖ్యంగా గూనీ నీటి రంగుల చిత్రాలు వేస్తుండేది. అలా తీరికలో చర్చిల్ కూడా నీటిరంగుల చిత్రాల పట్ల ఆసక్తి కనబరిచాడు. అనంతరం జాన్ లేవరీ, హజెల్ సహచర్యంలో చర్చిల్ నూనె రంగుల చిత్రాలకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నాడు. ఇంకా రిచర్డ్ చర్చిల్ తన చిత్రకళా జీవితంలో దాదాపుగా ఐదు వందల చిత్రాలను వేయగలిగాడు. తన చిత్రకళ గురించి చర్చిల్ రెండు వ్యాసాలు రాశాడు. అవి 1921లో వచ్చిన 'హాబీస్' 1922లో వచ్చిన 'పెయింటింగ్ ఈజ్ ఎ పాస్ టైం' అన్నవి.

అమెరికా దేశానికి 34వ రాష్ట్రపతిగా ఉన్న ఐసన్ హోవర్ కూడా గొప్ప చిత్రకారుడు. 1890లో జన్మించి 1969లో మరణించిన హోవర్ కూడా దాదాపుగా 260 చిత్రాలు గీయగలిగాడు. 1948లో హోవర్ కుంచె చేత పట్టాడు. తన తీరికలో చిత్రకళను అభ్యసించాడు. తన జీవితంలో చివరి ఇరవై ఏళ్ల కాలంలో చిత్రకళను అమితంగా ఇష్టపడ్డాడు. అతను వేసిన చిత్రాలు బంధువులు, మిత్రుల ఇళ్లలోఅలంకార చిత్రాలుగా గోడలపై నిలిచి ఉండేవి. ప్రెసిడెంట్‌గా ఉన్న కాలంలో క్రిస్‌మస్ బహుమతిగా వైట్‌హౌస్ సిబ్బందికి కార్డుల రూపంలో అందుతుండేవి.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో పాల్గొన్న హిట్లర్, చర్చిల్, ఐసన్ హోవర్‌లు ముగ్గురూ మంచి చిత్రకారులే. ప్రకృతి దృశ్యాల పట్ల ముగ్గురికీ అమితాసక్తి ఉండేది. కానీ వీరి చిత్రకళను బేరీజు వేసినప్పుడు హిట్లర్ అత్యంత ప్రతిభావంత చిత్రకారుడని విమర్శకుల భావన.



మనదేశ ప్రధానిగా పనిచేసిన విశ్వనాథ ప్రతాప్‌సింగ్ గొప్ప చిత్రకారుడు, కవి. వాటర్ కలర్స్, ఆయిల్ కలర్స్ చిత్రాలు ఎన్నో చిత్రించారు. వీరి జీవిత చరమాంకంలో హాస్పిటల్ పడక మీద ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అప్పుడూ కవిగా కవితలల్లారు. ప్రతి రంగంలోనూ తనదైన, తనదే అనిపించుకునే ముద్రవేయగలిగిన విశిష్ట మహోన్నత మానవతావాది రవీంద్రనాథ్ టాగూర్ కవిత్వం, కథలు, నాటకాలు, నవలలు ఇలా అన్ని ప్రక్రియలను సృజించిన చిత్రకారుడు ఈయన. రవీంద్రుని చివరి మజిలీలో చిత్రకళ ఎంచుకున్నారు. ఎన్నో ప్రక్రియలో ప్రవేశమున్న రవీంద్రుని అభిప్రాయ ప్రకారం ఇతర ప్రక్రియల కన్నా చిత్రకళ శాశ్వతమైనది"అంటారు. దాదాపుగా మూడువేల చిత్రాలను చిత్రించాడు. సిరాతో వేసినవి, నీటి రంగులు, పేస్టల్స్ చిత్రాలను చిత్రించాడు. కవితలు రాస్తూ చెరిపిన ముద్రలను చిత్రాలుగా మలిచాడు. ఇవే తరువాత చిత్రాలుగా రూపుదాల్చాయి.



1757లో జన్మించి 1827లో మరణించిన కవి, చిత్రకారుడు ప్రింట్ మేకర్ 'విలియం బ్లేక్'. 'నగ్న సత్యాలను కళ ఆవిష్కరిస్తుంది' అన్నది బ్లేక్ సిద్ధాంతం. కళను జీవమున్న వృక్షంతోనూ, శాస్త్రాన్ని నిర్జీవమైన వృక్షంతోనూ పోల్చాడు. జ్ఞానానికి ప్రయోగం అన్నది పరమావధి కావాలని పేర్కొన్నాడు. చిత్రకారుని ఆలోచనలు స్వర్గం వైపు నడవలేకపోతే అతని కళే అశాశ్వతం అన్నాడు.

బ్లేక్ పదకొండు సంవత్సరాల వయసులోనే పార్ డ్రాయింగ్ పాఠశాలలో చేరాడు. తరువాత జేమ్స్ బిసైరీ వద్ద ఎన్‌గ్రేవింగ్‌లో శిక్షణ పొందాడు. 1784లో జేమ్స్ పార్కర్‌తో కలిసి ప్రింట్ షాపును ఆరంభించాడు. ఇక్కడ విజయం సాధించలేకపోయాడు. తరువాత బ్లేక్ జోసెఫ్ జాన్సన్‌తో కలిసి పనిచేశాడు. ఇతడు బ్లేక్‌కు ఆనాటి ప్రముఖులతో పరిచయాలు కల్పించాడు. వారిలో ఆక్సిజన్‌ను తయారుచేసిన జోసెఫ్ ప్రిస్ట్లీ, తాత్వికుడు థామస్ పైనీ మొదలైనవారున్నారు.

బ్లేక్ 1788లో "సాంగ్స్ ఆఫ్ ఇన్నోసెన్స్", 1790లో "మేరేజ్ ఆఫ్ హెవన్ అండ్ హెల్", 1794లో "సాంగ్స్ ఆఫ్ ఎక్స్‌పీరియెన్స్" తెచ్చాడు. 1791లో "ఫ్రెంచ్ విప్లవం", 1793లో "అమెరికా ఎ ప్రాఫసీ", 1793లో "విజన్స్ ఆఫ్ ది డాటర్స్ ఆఫ్ ఆల్బియన్" తీసుకువచ్చాడు. 1827లో చనిపోయాడు.

డాంటే గేబ్రియల్ రోసెట్టీ (1829-1882). ఇతడు ప్రసిద్ధ ఆంగ్ల కవి, చిత్రకారుడు, అనువాదకుడు. ఇతడు ప్రీరాఫలైట్ బ్రదర్ హుడ్ ఉద్యమాన్ని 1848లో విలియం హోల్‌మన్, హంట్ మరియు జాన్ ఎవర్ట్ మిల్లియస్‌తో కలిసి లేవదీశాడు. విలియం బ్లేక్‌తోనూ, విశ్వకవి రవీంద్రునితోనూ పోల్చదగిన కవి, చిత్రకారుడు.

ఎల్.ఆర్. వెంకట రమణ



ప్రభాస్



పాటల రికార్డింగ్ నాగ్-నాని మల్టీస్టారర్

నాగార్జున - నాని మల్టీస్టారర్ సినిమా నిర్మాణ కార్యక్రమాలు మొదలయ్యాయి. మణిశర్మ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్ర పాటల రికార్డింగ్ హైదరాబాద్ మహతి స్టూడియోలో ప్రారంభమైంది. నాని పుట్టిన రోజు సందర్భంగా పాటల రికార్డింగ్ మొదలుపెట్టారు. వైజయంతీ మూవీస్ పతకంపా సి.అశ్వనీదత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భలే మంచి రోజు, శమంతకమణి చిత్రాలతో ప్రతిభ చాటుకున్న దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వైజయంతీ మూవీస్‌లో నాగార్జున గతంలో చాలా చిత్రాల్లో నటించగా....నానికి ఇది తొలి సినిమా. ఈ మల్టీస్టారర్ సినిమా గురించి నిర్మాత అశ్వనీదత్ మాట్లాడుతూ...నాగార్జున నాని కలయికలో ఒక ఆసక్తికరమైన కథాంశంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. ఆద్యంతం వినోదాత్మకంగా సినిమా సాగుతుంది. మా సంస్థలో ఉండే భారీ విలువలు ఈ చిత్రంలో కనిపిస్తాయి. వైజయంతీ మూవీస్ పతాకంపై వచ్చిన ఎన్నో మల్టీస్టారర్ ప్రేక్షకులను అలరించాయి. ఈ సినిమా కూడా ఆ జాబితాలో చేరుతుందనే నమ్మకం ఉంది. మణిశర్మ మా ఆస్థాన సంగీత దర్శకుడు. మార్చిలో చిత్రీకరణ ప్రారంభిస్తాం. ప్రస్తుతం నటీనటుల ఎంపిక జరుగుతోంది. అన్నారు. దర్శకుడు శ్రీ రామ్ ఆదిత్య మాట్లాడుతూ...నాగార్జున, నాని సినిమాకు దర్శకత్వం వహించడం ఆనందంగా ఉంది. నాకొక ప్రతిష్ఠాత్మక చిత్రమవుతుంది. అన్నారు. ఈ చిత్రానికి సంగీతం - మణిశర్మ, కథా సలహాదారు - సత్యానంద్, ఛాయాగ్రహణం - శ్యామ్ దత్, కూర్పు - ప్రవీణ్ పూడి, మాటలు - వెంకట్, శ్రీరామ్

పాతిక కోట్లతో పోరాట సన్నివేశాలు

భారీ పోరాట సన్నివేశాలకు సిద్ధమవుతున్నారు యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్. ఆయన నటిస్తున్న తాజా చిత్రం సాహో నాలుగో షెడ్యూల్‌లో అడుగుపెడుతోంది. ఈ షెడ్యూల్‌లో మొత్తం పోరాట సన్నివేశాలనే చిత్రీకరించనున్నారు. అబుదాబి, బుర్జ్ ఖలీఫా దగ్గర భారీ యాక్షన్ సన్నివేశాలు రూపొందించేందుకు సన్నాహాలు పూర్తయ్యాయి. గతంలో ఒకసారి అనుమతులు దొరకక..హైదరాబాద్‌లో చిత్రీకరణ జరిపారు. ప్రస్తుతం అన్ని అనుమతులు రావడంతో పాటు స్టంట్స్ కోసం ప్రభాస్ పూర్తిగా సన్నద్ధమయ్యారు. నీటి అడుగున జరిగే పోరాటాల కోసం స్కూబా డైవింగ్ తో పాటు కార్డియో వాస్కులర్, వెయిట్, పాలీమెట్రిక్ అబ్‌స్టాకిల్ తదితర అంశాల్లో శిక్షణ తీసుకున్నారు. పూర్తి సన్నద్ధతతో ప్రభాస్ సాహో పోరాటాల కోసం వెళుతున్నారు. సమాచారం ప్రకారం ఆదివారం నుంచి దుబాయ్‌లో చిత్రీకరణ ప్రారంభం కానుంది. ఇప్పటిదాకా చూడని సుదీర్ఘ పోరాట భాగాలు సాహోలో ఉండబోతున్నాయి. హాలీవుడ్ స్టంట్ కొరియోగ్రాఫర్ కెన్నీ బేట్స్ ఆధ్వర్యంలో చిత్రీకరణ జరగనుంది. ఈ పోరాటాల రూపకల్పన కోసమే పాతిక కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మొత్తం 150 కోట్ల రూపాయల భారీ నిర్మాణ వ్యయంతో యూవీ క్రియేషన్స్ సంస్థ సాహో చిత్రాన్ని నిర్మిస్తోంది. సుజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రద్ధా కపూర్ నాయిక కాగా...నీల్ నితిన్ ముఖేష్, మందిరా బేడీ, అరుణ్ విజయ్, జాకీ ష్రాఫ్, మహేష్ మంజ్రేకర్, టినూ ఆనంద్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.



తమన్నా

తారలంటే ఎక్కడ లేని సుఖాలన్నీ అనుభవిస్తారనే అపోహ ఉంది కానీ...రాత్రీ పగలు అనకుండా జరిగే చిత్రీకరణలతో ఎవరూ పడని ఒత్తిడికి గురవుతుంటారు. క్షణం తీరిక లేకుండా శ్రమించే సందర్భాలు ఉంటాయి. పలు భాష సినిమాలతో పరుగులు, ప్రయాణాలు నాయిక నట ప్రయాణంలో భాగమే. ఇన్ని పనుల్లో వ్యక్తిగత విషయాలకు సమయం ఉండదు. కుటుంబ సభ్యులతో గడిపే అవకాశం దొరకదు. ఇలాంటి బాధనే వ్యక్తం చేస్తోంది తమన్నా. దక్షిణాది అంతా పేరు తెచ్చుకున్న ఈ మిల్క్ బ్యూటీ....నాయికలుగా మేమేం కోల్పోతున్నామో ఎవరికీ తెలియదని బాధపడుతోంది. ఈ దశాబ్దంన్నర తన నట ప్రయాణంలో వదిలేసుకున్న అనుభవాలు ఎన్నో

కొన్ని వదులుకోక తప్పదు...

అంటోంది. తమన్నా మాట్లాడుతూ...మా జీవితాలను అందాల ప్రపంచంలో భాగంగా చూస్తారు కానీ మేము కోల్పోయేవి ఎన్నో ఉంటాయి. ఎప్పుడూ ప్రయాణాలు చేయడం, కోరుకున్న ఆహారం తీసుకోకపోవడం, కుటుంబ సభ్యులతో సమయాన్ని వెచ్చించకపోవడం ఇలాంటివెన్నో ఉంటాయి. నన్ను, నా స్టార్‌డమ్ చూసినప్పుడు అందరికీ ఎంత అదృష్టం అనిపిస్తుంది. నేను బయట అమ్మాయిలను చూసినప్పుడు ఎంత స్వేచ్ఛగా ఉన్నారు. ఎంత సంతోషంగా ఉన్నారు అనుకుంటా. ఏదైనా నా జీవితం సంతోషంగా, సుస్థిరంగానే ఉంది. అని చెప్పింది.



నితిన్, మేఘ ఆకాష్

చల్ మోహన్ రంగ తొలిగీతం

నితిన్, మేఘ ఆకాష్ కలిసి నటిస్తున్న చిత్రం ఛల్ మోహన్ రంగ. పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్, త్రివిక్రమ్, శ్రేష్ట మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి కృష్ణచైతన్య దర్శకుడు.

గ ఘ మేఘ... నింగి మనకు నేడు పాగ అనే పల్లవిగల గీతాన్ని తొలిపాటగా విడుదల చేశారు. ఇటీవలే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్‌కు మంచి స్పందన లభించిందని యూనిట్ వర్గాలు తెలిపాయి. థమన్ స్వర రచన చేస్తున్నారు.

ఎంతో సరదాగా, చలాకిగా సాగిపోయే హీరో, హీరోయిన్ల ప్రయాణం లాగే, కె.కె. సాహిత్యం అందించిన ఈ పాట శ్రోతలను ఆకట్టుకుంటోంది.

అమెరికాలో గల కీవెస్టన్, అమిష్ విలేజ్ లాంటి అందమైన ప్రదేశాల్లో తొలి గీతాన్ని చిత్రీకరించారు. ఈ చిత్రానికి ఎన్. నటరాజన్ సుబ్రహ్మణ్యన్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. చిత్ర నిర్మాత ఎన్. సుధాకరరెడ్డి ఏప్రిల్ 5న ఛల్ మోహన్ రంగ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఇది హీరో నితిన్‌కు 25వ సినిమా. త్రివిక్రమ్ ఈ చిత్రానికి కథను అందించారు.

9న విజయ్ ఏ మంత్రం వేశావే

యువ కథానాయకుడు విజయ్ దేవరకొండకు అర్జున్ రెడ్డి సినిమా విజయంతో స్టార్ హోదా వచ్చింది. యువ ప్రేక్షకుల్లో మంచి ఫాలోయింగ్ ఉన్న ఆయన నటిస్తున్న తాజా చిత్రం ఏ మంత్రం వేశావే. నాయికగా శివానీసింగ్ నటిస్తోంది. గోలీసోడా ఫిలిమ్స్ నిర్మాణంలో మల్కాపురం శివకుమార్ సమర్పణలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. శ్రీధర్ మర్రి దర్శక, నిర్మాత. ఈ చిత్రాన్ని మార్చి 9న రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

సమర్పకుడు మాట్లాడుతూ గేమ్ నేపథ్యంలో నడిచే భిన్నమైన కథ ఇది. విజయ్ పాత్ర వైవిధ్యంగా, కొత్తగా ఉంటుంది. యువతరానికి ప్రతినిధిగా కనిపిస్తాడు. ఆయన కెరీర్‌లో గుర్తుండిపోయే చిత్రం అవుతుంది. విదేశాల్లో చిత్రీకరించిన సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మార్చి 9న సినిమాను విడుదల చేస్తాం అని తెలిపారు.

ఈ చిత్రానికి సంగీతం అబ్బుత్ సమత్, ఛాయాగ్రహణం శివారెడ్డి.



అర్జున్ రెడ్డి శివానీసింగ్

థియేటర్ల బంద్‌కు మద్దతు



ప్రతాని రామకృష్ణ గౌడ్

నిర్మాతలకు, డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో దక్షిణాదిసినీ వాణిజ్య మండలి మార్చి 2 నుండి థియేటర్లు మూసివేయాలని నిర్ణయించింది. దీంతో నాలుగు రాష్ట్రాల్లో (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక) థియేటర్లలో సినిమాల ప్రదర్శన ఉండదు. ఈ నిర్ణయానికి తాము మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తెలిపింది. చైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ డిజిటల్ చార్జీలు ఐదేళ్ళకు మించి ఉండకూడదు. కానీ పదమూడేళ్ళుగా డిజిటల్ సర్వీస్ సంస్థలు వసూలు చేస్తున్నాయి. హాలీవుడ్, బాలీవుడ్‌లో ఈ విధానమే లేదు. ఇప్పటికీ అత్యధిక రేట్లు వసూలు చేస్తున్నందున చాలా సినిమాలు విడుదలకు నోచుకోకుండా ఆగిపోయాయి. క్యూబ్, యుఎఫ్ఓ, పిఎక్స్‌డి సంస్థలో ఒప్పందాలను రద్దు చేసుకుంటే, తక్కువ రేట్లకే సర్వీస్ అందించే సంస్థలు ముందుకువస్తాయని ఆయన చెప్పారు.

సినిమాలను పూర్తిచేసే పనిలో



కమల్ హాసన్

రాజకీయాల్లోకి రావాలని కమల్‌హాసన్ నిర్ణయించుకోవడంతో ఇప్పుడాయన మరోవైపు తన సినిమాలను పూర్తిచేసే పనిలో కూడా నిమగ్నమయ్యారట. ఎప్పుడో ఆగిపోయిన విశ్వరూపం-2ను తెరపైకి తీసుకుని రావాలన్న ప్రయత్నాలు కొంతకాలంగా ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో అవి ఇప్పుడు మరింత వేగవంతమయ్యాయని అంటున్నారు. ఆ మేరకు చివరిదశ పనులకు శ్రీకారం చుట్టారని సమాచారం. ఇక చెన్నైలో తన కార్యాలయం మెట్లు దిగుతుండగా కాలుజారి పడటంతో కొద్దిరోజుల పాటు కమల్ విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చిన సంగతి తెలిసిందే. ఆ కారణంగా అప్పట్లో అర్థాంతరంగా ఆగిపోయిన శభాష్‌నాయుడు చిత్రం చిత్రీకరణ ఎట్టకేలకు తిరిగి మొదలుపెట్టినట్లు తెలిసింది. ఇందులో కమల్ కుమార్తె శ్రుతిహాసన్, హాస్యనటుడు బ్రహ్మానందం తదితరులు నటిస్తున్న విషయం గుర్తుండే ఉంటుంది. హాస్యప్రధానంగా ఈ చిత్రాన్ని మలుస్తున్నారు. ఈ రెండు చిత్రాలు కాకుండా ప్రతిష్టాత్మకమైన భారతీయుడు-2 చిత్రంలో నటించేందుకు కూడా కమల్ అంగీకరించారు. శంకర్ దర్శకత్వంలో గతంలో వచ్చిన భారతీయుడు చిత్రం సంచలన విజయం సాధించిన నేపథ్యంలో మళ్లీ ఇన్నేళ్ల తర్వాత భారతీయుడు-2 చిత్ర నిర్మాణానికి సంకల్పించారు. ఓ వైపు రాజకీయాల పట్ల మక్కువ చూపుతూనే ఈ మూడు చిత్రాలను పూర్తిచేసే పనిలో కమల్ తలమునకలై ఉన్నారట.



మహిళా సేన అద్భుతం

● మొన్న వన్డే సిరీస్ నేడు టీ20 సిరీస్ కైవసం

● చివరి టీ 20లో 54 పరుగుల తేడాతో గెలుపు

కౌర్ సేన ఇంతవరకు ఏ భారత మహిళా క్రికెట్ జట్టు సాధించని అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఒక పర్యటనలో భాగంగా దక్షిణాఫ్రికాలో రెండు సిరీస్‌లు గెలిచి చరిత్ర సృష్టించింది. తొలుత వన్డే సిరీస్‌ను 2-1 ఆధిక్యంతో గెలుపొందింది అనంతరం, టీ20 సిరీస్‌ను 3-1 తేడాతో సొంతం చేసుకుని రికార్డు సృష్టించింది

కేప్‌టౌన్: భారత మహిళా క్రికెట్ జట్టు మరపురాని విజయాన్ని సొంతం చేసుకుంది. శనివారం జరిగిన ఐదవది చివరిదైనా టీ20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను 54 పరుగుల తేడాతో ఓడించింది. ఈ విజయంతో భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-1తో సొంతం చేసుకుంది. ఈ పర్యటనలో అద్భుతంగా రాణిస్తున్న మిథాలి రాజ్ ఈ మ్యాచ్‌లో కూడా విజృంభించింది. 50 బంతుల్లో 62 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందుకోవడమేకాక, సిరీస్‌లో కూడా అద్భుతంగా రాణించిన మిథాలి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును కైవసం చేసుకుంది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా భారత్‌ను తొలుత బ్యాటింగ్ చేయాలని కోరింది. భారత్ ఓపెనర్లు మిథాలిరాజ్, స్మృతి మంధానలు ఇన్నింగ్స్‌ను దాటిగా ప్రారంభించారు. భారత్ తొలివికెట్ 5వ ఓవర్లో పడింది. స్మృతి మంధాన 13 పరుగులు చేసి మారిజన్నె క్యాప్ బౌలింగ్‌లో మసాబతాకు క్యాచిచ్చి వెనుదిరిగింది. ఐదు ఓవర్లు ముగిసేసరికి భారత స్కోరు వికెట్ నష్టానికి 39 పరుగులు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన జెమిమా రోడ్రిగ్స్ దూకుడుగా ఆడుతూ స్కోరును ఉరకలెత్తించింది. 16 ఓవర్లో రెండవ వికెట్ రూపంలో మిథాలి(62) ఇస్మాయిల్ బౌలింగ్‌లో లీకు క్యాచిచ్చి వెనుదిరిగింది. హర్మన్ ప్రీత్ కౌర్ వచ్చి రోడ్రిగ్స్‌తో కలిసి దాటిగా బ్యాటిం గ్‌చేస్తున్న దశలో 17వ ఓవర్లో రోడ్రిగ్స్ 34 బంతుల్లో 44పరుగులు చేసి ఆయబొంగా బౌలింగ్‌లో ఆమెకే క్యాచిచ్చి మూడో వికెట్‌గా ఔటయింది. అనంతరం వేదా కృష్ణ మూర్తి(8) బ్యాటింగ్ వచ్చి ఇన్నింగ్స్ చివరి బంతికి రనౌట్ అయింది. 20 ఓవర్లలో భారత్ నాలుగు వికెట్లు కోల్పోయి 166 పరుగులను దక్షిణాఫ్రికా ముందు ఉంచింది. హర్మన్‌ప్రీత్ కౌర్ 27పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. 18 ఓవర్లలో 112 పరుగులు చేసి ఆలౌట్ అయింది. భారత పేస్ బౌలర్లు పూజా వస్త్రాకర్, శిఖా పాండే, రుమేలి దార్‌లు ప్రత్యర్థులకు ఏమాత్రం అవకా శమివ్వకుండా కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. పూజా వికెట్లు తీయకున్నప్పటికి 3 ఓవర్లలో ఒక మెయిడిన్‌తో 14 పరుగులు ఇచ్చింది. శిఖా 16 పరుగులిచ్చి 3 వికెట్లు తీయగా, రుమేలి 26 పరుగులకు 3 వికెట్లు కూల్చింది. స్పిన్నర్ రాజేశ్వరి కూడా అద్భుతంగా రాణించి 26 పరుగులకు 3 వికెట్లు తీసింది. లెగ్ స్పిన్నర్ పూనం ఒక వికెట్‌ను చేజిక్కించుకుంది. మొత్తానికి దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 18 ఓవర్లలో ముగిసిపోయింది. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్లలో 25 పరుగుల మార్కును తాకిన వారిలో ఛ్లోయి ట్రైయాన్ 25 పరుగులు చేయగా, మారిజన్నె క్యాప్ 27 పరుగులు చేసింది.



స్కోర్లు:

భారత్ **ఇన్నింగ్స్:** మిథాలి రాజ్ (సి) లీ (బి)ఇస్మాయిల్ 62, స్మృతి మం ధాన (సి) మస్తాబా క్లాస్ (బి)మారిజన్నె క్యాప్ 13, జెమీ మా రోడ్రిగ్స్ (సి) అండ్ (బి) అయబొంగా ఖాక 44, హర్మన్‌ప్రీత్ కౌర్ నాటౌట్27, వేదా కృష్ణమూర్తి రనౌట్(మారిజన్నె క్యాప్) ఎక్స్ట్రాలు 12, **(మొత్తం:** 166/4 20 ఓవర్లలో) **బౌలింగ్:** మారిజాన్నె క్యాప్ 4-1-22-1, అయ బొంగా ఖాక 4-0- 41-1, షబ్నం ఇస్మాయిల్ 4-0-35-1,మస్తాబా క్లాస్ 2-0-21-0, డేన్ వ్యాన్ నెయ్‌కెర్క్ 4-0-22-0, రెయిసబి ఎన్టోజాకె 2-0-21-0దక్షిణాఫ్రికా **ఇన్నింగ్స్:** లీ (సి) పూనం (బి) రుమేలి 3, నెయ్‌కెర్క్ (సి) శిఖాపాండే (బి) రుమేలి10, సునే ల్యూస్ (బి) శిఖా పాండే5, డు ప్రీజ్ (సి)మిథాలి (బి)శిఖా పాండే 17, ట్రైయాన్ (సి) కౌర్ (బి)రాజేశ్వరీ25, నదీనే డిక్లెర్క్ (బి) శిఖా పాండె 4, మారిజాన్నె క్యాప్(సి) రోడ్రిగ్స్ (బి)రుమేలి27,బి)పూనం యాదవ్ 8, మసబతా క్లాస్ స్టంప్డ్ తానియా బాటి యా(బి) రాజేశ్వరీ9, అయబొంగా (బి) రాజేశ్వరీ 1, ఎన్టోజాకె నాటౌట్0, ఎక్స్ట్రాలు 3 (మొ త్తం 112/ ఆలౌట్,18 ఓవర్లలో)**బౌలింగ్:** పూజా వస్త్రాకర్ 3-1-14-0, శిఖా పాండే 3-0- 16-3, రుమేలి దార్ 4-0-26-3, పూనంయాదవ్ 4-0-25-1, రాజేశ్వరీ గ్వైక్వాడ్ 3-0-26-3 హర్మన్‌ప్రీత్ కౌర్ 1-0-5-0

క్రీడాప్రభ

భారత్ భళా

● దక్షిణాఫ్రికాపై 7 పరుగుల తేడాతో విజయం

● సిరీస్ 2-1 తో టీమిండియా కైవసం

కేప్‌టౌన్: ఆద్యంతం ఉత్కంఠ.. ఎవరు గెలుస్తారో చెప్పలేని పరిస్థితి సఫారీలు భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ తేలిగ్గా పరుగులు చేయడంతో తొలుత నిరాశ... అనంతరం వికెట్లు ఒక్కటొక్కటి పడిపోతుంటే భారత జట్టులో ఉత్సాహం పొంగింది. విజయానికి చేరువలో ఉన్నామన్న భావనతో సఫారీలను 165/6 పరుగులకే పరిమితం చేసి విజయం భారత్ విజయం సాధించింది. ఇక్కడి న్యూలాండ్స్ మైదానంలో దక్షిణాఫ్రికా, భారత్‌ల మధ్య జరుగుతున్న సిరీస్ నిర్ణాయక చివరి టీ20 మ్యాచ్ లో భారత్ 7 పరుగుల తేడాతో గెలిచింది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బౌలింగ్‌ను ఎంచుకుంది. భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. కాగా బదులుగా బ్యాటింగ్ ప్రారంభించిన సఫారీలకు తొలి ఓవర్లోనే దెబ్బ తగిలింది. హెన్రిక్స్ 7 పరుగులు చేసి భువీ బౌలింగ్‌లో ధావన్‌కు క్యాచిచ్చి వెనుదిరిగాడు. డుమిని బ్యాటింగ్‌కు వచ్చి మిల్లర్‌తో కలిసి స్కోరును ముందుకు పోనిచ్చారు. 10వ ఓవర్లో రైనా బౌలింగ్‌లో అక్సర్‌కు క్యాచిచ్చి మిల్లర్(24) ఔటవడంతో భారత్ ఊపిరి పీల్చుకుంది. క్లాసెన్ బ్యాటింగ్ వచ్చి 7 పరుగులు చేసి పాండ్యా బౌలింగ్‌లో భువీకి క్యాచిచ్చి ఔటయ్యాడు. నాలుగో వికెట్‌గా క్రిస్టియన్ జొంకర్ వచ్చి కెప్టెన్ డుమినికి జతకలిశాడు. 15 ఓవర్లు ముగిసే సరికి సఫారీలు మూడు వికెట్లకు 101 పరుగులు చేశారు. గెలవడానికి 30 బంతుల్లో 72 పరుగులు చేయాల్సి ఉంది. ఇరు పక్షాల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ దశలో ఠాకూర్ బౌలింగ్‌కు దిగాడు. ఠాకూర్ 16వ ఓవర్ చివరి బంతికి డుమిని(55) రోహిత్‌కు క్యాచిచ్చి ఔటయ్యాడు. మోరిస్ బ్యాటింగ్‌కు వచ్చాడు. బౌలింగ్ మార్పు.. బుమ్రా బౌలింగ్‌కు వచ్చి మూడో బంతికి మోరిస్(4) క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. స్టేడియంలో హర్ష ద్వానాలు మిన్నంటయ్యాయి. బెహ్రాదీన్ బ్యాటింగ్ వచ్చాడు. క్రమంగా చేయవలసిన పరుగులు 35బంతులు 12 మిగిలిఉన్నాయి. బుమ్రా బౌలింగ్ తొలి బంతిని ఫోర్, రెండో బంతి సింగిల్, మూడో బంతికి సిక్సర్, ఆందోళన, 19 ఓవర్లు ముగిసేసరికి 19 పరుగులు సఫారీలు చేయాలి... భువనేశ్వర్ బౌలింగ్ తొలిబంతికి సింగిల్ సింగిల్. రెండో బంతిని బెహ్రాదీన్ ఫోర్‌గా మలిచాడు. మూడో బంతికి సింగిల్ ఇచ్చాడు. నాలుగో బంతిని వైడ్‌గా వేశాడు. మళ్లీ బంతికి రెండు పరుగులు ఇచ్చాడు. ఐదో బంతికి రెండు పరుగులు ఇవ్వడంతో భారత్ విజయం ఖాయమైంది. ఇన్నింగ్స్ చివరి బంతికి 7 పరుగులు చేయాల్సిన దశలో క్రిస్టియాన్ జొంకర్ 49పరుగుల వద్ద రోహిత్‌కు క్యాచిచ్చి ఔటయ్యాడు. దీనితో భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. అంత కు ముందు బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ ఓపెనర్లు రోహిత్ శర్మ, శిఖర్ ధావన్‌ల జంట త్వరగానే విడిపోయింది. రెండో ఓవర్లోనే రోహిత్ శర్మ 11 పరుగులు చేసి జూనియర్ డ్యాలా బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యుగా వెనుదిరిగాడు. అనంతరం బ్యాటింగ్ వచ్చిన సురేష్ రైనా, ధావన్‌తో కలిసి సఫారీ బౌలర్లకు పరీక్షపెట్టారు.

రైనా దూకుడు

రైనా రావడంతోనే సిక్సర్‌తో తన పరుగుల ఖాతాను ప్రారంభించాడు. వీరిద్దరి జోడీని విడదీయడానికి డుమిని బౌలర్లను మార్చి మార్చి ఉపయోగించాడు. డ్యాలాతో పాటు తాను బౌలింగ్‌చేసినా ఫలితం కన్పించకపోవడంతో మోరిస్, పెహ్లుక్‌వాయో, చివరికి షమ్సితో బౌలింగ్ వేయించాడు. ఎట్టకేలకు డుమిని ఆశ 10వ ఓవర్లో నెరవేరింది. షమ్సి వేసిన బంతిని రైనా ఫోర్ కొట్టాలని లాఫ్ట్ చేయగా అది నేరుగా బెహ్రాదీన్



చేతుల్లో పడింది. రైనా 27 బంతుల్లో43 పరుగులుచేసి పెవిలియన్ చేరాడు. మనీష్ పాండే బ్యాటింగ్‌కు వచ్చి ధావన్‌కు జత కలిశాడు. 14వ ఓవర్లో మళ్లీ బౌలింగ్‌కు దిగిన డ్యాలా వేసిన తొలి బంతిని పాండే13(10బంతులు) భారీ షాట్ కొట్టబోయి మిడ్ వికెట్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న మిల్లర్‌కు క్యాచిచ్చి అవుటయ్యాడు. హార్దిక్ పాండ్యా వచ్చాడు. భారత్ 15 ఓవర్లు ముగిసేసరికి మూడు వికెట్లకు 125 పరుగులు చేసింది.

ధోని బ్యాటింగ్‌కు వచ్చి 11 బంతుల్లో 12 పరుగులు చేసి డ్యాలా బౌలింగ్‌లో మిల్లర్‌కు క్యాచిచ్చి ఔటయ్యాడు. దినేష్ కార్తీక్ బ్యాటింగ్‌కు వచ్చాడు. మోరిస్ వేసిన 20వ ఓవర్లో రెండో బంతిని లెగ్ సైడ్ ఆడబోయి పాయింట్‌లో క్లాసెన్‌కు క్యాచిచ్చి ఔటయ్యాడు. అక్సర్ పటేల్ బ్యాటింగ్ వచ్చాడు. మరోపక్క దినేష్ కార్తీక్13(6) అదే ఓవర్ నాల్గవ బంతికి ఎల్బీడబ్ల్యుగా వెనుదిరిగాడు. భువనేశ్వర్ బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇన్నింగ్స్ ముగిసేసరికి భారత్ 7 వికెట్లు నష్టానికి 172 పరుగులు చేసింది. భువనేశ్వర్ 3 పరుగులతో, ఆక్సర్ ఒక పరుగుతో నాటౌట్‌గా నిలిచారు.

స్కోర్లు: భారత్ బ్యాటింగ్: రోహిత్ శర్మ ఎల్బీడబ్ల్యు (బి) జూనియర్ డ్యాలా 11, శిఖర్ ధావన్ రనౌట్(డ్యాలా)47, సురేష్ రైనా (సి) బెహ్రాదీన్(బి)షమ్సి43,మనీష్ పాండే(సి)మిల్లర్(బి) జూనియర్ డ్యాలా13, పాండ్యా(సి) క్లాసెన్(బి)మోరిస్21, ధోని(సి) మిల్లర్(బి)డ్యాలా12, దినేష్‌కార్తీక్ ఎల్బీడబ్ల్యు (బి) మోరిస్13, అక్సర్ పటేల్ నాటౌట్ 1, భువనేశ్వర్ నాటౌట్ 3, ఎక్స్ట్రాలు 8, మొత్తం: 172/7(20 ఓవర్లు)

బౌలింగ్: క్రిస్ మోరిస్ 4-0-43-2, జూనియర్ డ్యాలా4-0-35-3,జెపి డుమిని 3-0-22-0,ఆండిలే పెహ్లుక్‌వాయో 3-0-26-0,తాబారిజ్ షమ్సి 4-0-31-1, ఫాంగిసో 2-0-13-0,దక్షిణాఫ్రికా బ్యాటింగ్: హెంద్రిక్స్ (సి)ధావన్(బి) భువనేశ్వర్7,మిల్లర్ (సి)అక్సర్ (బి)రైనా 24,డుమిని (సి)రోహిత్(బి) ఠాకూర్ 55,క్లాసెన్ (సి)భువనేశ్వర్ (బి) పాండ్యా7,క్రిస్టియన్ జొంకర్ (సి) రోహిత్ (బి) భువనేశ్వర్ 49,బెహ్రాదీన్ నాటౌట్ 15

ఎక్స్ట్రలు 4, మొత్తం(165/6 20 ఓవర్లలో),బౌలింగ్: భువనేశ్వర్ 4-0-24-2,బుమ్రా 4-0-39-1,శార్ధూల్ ఠాకూర్ 4-0-35-1,హార్దిక్ పాండ్యా 4-22-0-1,అక్సర్ పటేల్1-0-16-0,సురేష్ రైనా3-0-27-1

విజయ్ హజారే ట్రోఫీ

ఫైనల్లో కర్నాటక

● సెమీ ఫైనల్లో మహారాష్ట్రపై 9 వికెట్ల తేడాతో విజయం



న్యూఢిల్లీ: బ్యాట్స్‌మన్ మయాంక్ అగర్‌వాల్ అద్భుత ఆటతో కర్నాటక జట్టు విజయ్ హజారే ట్రోఫీ క్రికెట్ టోర్నీలో ఫైనల్‌కు చేరింది. శనివారం జరిగిన తొలి సెమీ ఫైనల్ మ్యాచ్‌లో మహారాష్ట్రపై కర్నాటక 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహారాష్ట్ర కేవలం 44.3 ఓవర్లలోనే 160 పరుగులు చేసి ఆలౌట్ అయింది. మహారాష్ట్ర బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమయింది. ఓపెనర్ శ్రీకాంత్ ముండే 50 పరుగులు చేసి ఔటవ్వగా, మరో ఓపెనర్ 1పరుగు మాత్రమే చేయగలిగాడు. చెప్పుకోదగ్గ స్కోరుచేసిన మిగతా బ్యాట్స్‌మన్లలో నౌషాద్ షేక్ 42 పరుగులతో మెరిశాడు. కర్నాటక బౌలర్లలో కృష్ణప్ప గౌతం 26 పరుగులకు 3 వికెట్లు తీయగా, ప్రసాద్ కృష్ణ 26 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. ప్రదీప్, రోనిత్ మోరే, శ్రేయాస్ గోపాల్ తలో వికెట్ తీశారు. లక్ష్య ఛేదనలో కర్నాటక 30.3 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి విజయం సాధించింది. ఓపెనర్ మయాంక్ 81 పరుగులు చేసి బచ్చావ్ బౌలింగ్‌లో నికిల్ నాయక్‌కు క్యాచ్‌ఇచ్చి వెనుదిరిగాడు. కరుణ్ నాయర్ 70 పరుగులతో, రవికుమార్ సామ్రాట్ 3 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. నేడు జరుగనున్న మరో సెమీఫైనల్లో ఆంధ్రప్రదేశ్, సౌరాష్ట్రను ఢీకొననుంది. విజయం సాధించిన జట్టు మంగళవారం జరిగే ఫైనల్లో కర్నాటకతో తలపడుతుంది.

సంక్షిప్త స్కోర్లు

మహారాష్ట్ర 160 ఆలౌట్(44.3 ఓవర్లు), (శ్రీకాంత్ ముండే 50, కృష్ణప్ప గౌతం 3/26)

కర్నాటక 164/1(30.3 ఓవర్లు), మయాంక్ అగర్‌వాల్ 81, కరుణ్ నాయర్ 70 నాటౌట్)



మూడో టీ 20కి కోహ్లీ దూరం



కేప్‌టౌన్: భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ ఈ సిరీస్‌లో మూడో టీ20 మ్యాచ్‌లో ఆడలేకపోయాడు. వెన్నులో పట్టేయడంతో మ్యాచ్‌కు దూరమయినట్లు జట్టు వర్గాలు ప్రకటించాయి. కోహ్లీ ఈ టూర్‌లో బాగా రాణించాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి నాలుగు సెంచరీలు చేశాడు. ఈ సిరీస్‌లో విజయవంతంగా కొనసాగుతున్న కోహ్లీ చివరి టీ20కి దూరకావడం అభిమానులకు మింగుడుపడని విషయమే. కోహ్లీ అబ్సెన్సీలో రోహిత్ శర్మ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. త్వరలో శ్రీలంకలో ఆడనున్న ముక్కోణపు టోర్నీలో భారత్ జట్టుకు రోహిత్ కెప్టెన్‌గా వ్యవహిరిస్తాడని వార్తలు వస్తున్న నేపథ్యంలో రోహిత్ ఈ చివరి మ్యాచ్ కెప్టెన్సీగా బాధ్యతలు అప్పజెప్పటం జరిగిందని సమాచారం. ఈ టోర్నీలో మూడో జట్టుగా బంగ్లాదేశ్ పాల్గొంటున్నది.

ఇంగ్లండ్ జట్టులోకి తిరిగి బెన్ స్టోక్స్



వెల్లింగ్టన్: వివాదంలో చిక్కుకొని అంతర్జా తీయ క్రికెట్‌కు దూరమైన ఇంగ్లండ్ స్టార్ క్రికెటర్ బెన్ స్టోక్స్ తిరిగి క్రికెట్ ఆడనున్నాడు. న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా ఇంగ్లండ్ ఆడే తొలి వన్డే మ్యాచ్‌కు బెన్ స్టోక్స్ అందుబాటులో ఉండనున్నాడు. గత ఏడాది సెప్టెంబర్‌లో బెన్ నైట్‌క్లబ్ వద్ద జరిగిన గొడవ నేపథ్యంలో అరె స్టయ్యాడు. అనంతరం బెన్‌ను ఎలాంటి చార్జి మోపకుండానే పోలీసులు విడిచిపె ట్టారు. ఈ గొడవలో బెన్ చేయికి తీవ్ర గాయమయింది. అనంతరం సెలక్టర్లు అతన్ని జట్టు నుంచి తప్పించారు. గత వారంలో బ్రిస్టల్ మెజిస్ట్రేట్ ఎదుట తాను అమాయకుడనని తాను నేరం చేయలేదని మొరపెట్టుకున్నాడు. అయితే ఇంగ్లండ్ సెలక్టర్లు తొలి వన్డేకోసం బెన్ పేరును ప్రకటించలేదు. అయితే జట్టు కెప్టెన్ మోర్గన్ మాత్రం బెన్‌ను టీంకు అందుబాటులో ఉండమని సందేశం పంపుతూ ప్రాక్టీస్ చేయాలని పేర్కొన్నాడు. 'బెన్‌పై చిన్న మచ్చ పడింది. పరుగెత్తుతూ కింద పడ్డాడు. తిరిగి తనకుతానే లేచాడు. అతడు మరిన్ని మ్యాచ్‌లాడతాడు. తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వస్తున్నాడు. దీర్ఘకాలం తర్వాత బెన్ ఆడుతున్న తొలి మ్యాచ్ ఇది ' అని మోర్గన్ వ్యాఖ్యానించాడు. బెన్‌తో పాటు జో రూట్, మొయిన్ అలీ, క్రిస్ వోక్స్, జోన్ని బెయిర్‌స్టోలు కూడా తిరిగి ఇంగ్లండ్ జట్టులోకి వస్తున్నారు.

చరిత్ర సృష్టించిన జిమ్నాస్ట్

● ప్రపంచకప్‌లో భారత్‌కు తొలి పతకం



మెల్‌బోర్న్: ప్రపంచ కప్ జిమ్నాస్టిక్స్ పోటీల్లో భారత జిమ్నాస్ట్ చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు ఏ భారతీయ జిమ్నాస్ట్ సాధించని ఘనతను హైదరాబాద్‌కు చెందిన అరుణా బుద్ధా రెడ్డి సాధించింది. ఈ పోటీల్లో వ్యక్తిగత విభాగంలో తొలిసారిగా అరుణ కాంస్యం గెలిచి తొలి పతకంను భారత్‌కు అందించింది. మెల్‌బోర్న్‌లోని హిసెన్సీ ఎరినాలో జరిగిన పోటీలో అరుణ 13.649 పాయింట్లు సాధించింది. స్లొవేనియాకు చెందిన జిమ్నాస్ట్ జాసా కీస్సెలెఫ్ 13.800 పాయింట్లతో స్వర్ణ పతకం గెలుచుకోగా, ఆస్ట్రేలియాకు చెందిన ఎమిలీ వైట్‌హెడ్ 13.699 పాయింట్లతో రజత పతకాన్ని గెలుచుకుంది. ఈ ఫైనల్ పోటీల్లో పాల్గొన్న మరో భారతీయ జిమ్నాస్ట్ ప్రణతి నాయక్ 13.416 పాయింట్లతో ఆరవ స్థానం పొందింది. ఈ జిమ్నాస్టిక్స్ పోటీలు ఏడాదిలో ప్రపంచకప్ ఈవెంట్లలో భాగంగా సిరీస్‌లా నిర్వహిస్తారు. ఇవి ప్రపంచ ఛాంపియన్ షిప్ పోటీల తర్వాత రెండో ప్రాధాన్యత పొందుతా యి. అరుణ గెలుపు పట్ల జిమ్నాస్టిక్స్ ఫెడరేషన్‌ఆఫ్ ఇండియా ఒక విభాగం కార్యదర్శి శాంతికుమార్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ కప్‌లో పతకం సాధించిన తొలి జిమ్నాస్ట్ అరుణ అని ప్రశంసించా రు. భారత్‌కు చెందిన జిమ్నాస్ట్ దీపా కర్మాకర్ 2016 రియో ఒలింపిక్స్‌లో మహిళా వాల్ట్ ఈవెంట్‌లో నాల్గవ స్థానం, 2014 కామన్వెల్త్ గేమ్స్, ఆసియన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కాంస్య పతకాలను గెలుచుకుంది కాని ప్రపంచ కప్‌లో పతకం సాధించలేకపోయింది. అంతర్జాతీయ పోటీల్లోకి 2013లో దిగిన అరుణకు ఇదే తొలి పతకం. అరుణ గతంలో 2013 ప్రపంచ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్, 2014 కామన్వెల్త్ గేమ్స్, 2014 ఆసియన్ గేమ్స్, 2017 ఆసియన్ ఛాంపియన్‌షిప్ క్రీడల్లో పాల్గొంది. 2017 ఆసియన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అరుణ ఆరవ స్థానం పొందింది. పురుషుల వాల్ట్ ఈవెంట్‌లో 2010 ఢిల్లీ కామన్వెల్త్ గేమ్స్, 2104 ఆసియన్ గేమ్స్ కాంస్య పతక విజేత ఆశిష్ కుమార్ ఫైనల్‌కు చేరాడు. నేడు జరుగనున్న ఫైనల్లో ఆశిష్ తన ప్రతిభ చూపనున్నాడు. ఈవెంట్‌లో 16 దేశాలు పాల్గొంటున్నాయి. రెండు రోజుల పాటు క్వాలిఫైయింగ్ పోటీలు జరిగాయి. మొదటి 8 స్థానాల్లో నిలిచిన అథ్లెట్లు ఫైనల్స్‌కు అర్హత సాధించారు. ఆశిష్ క్వాలిఫైయింగ్ పోటీల్లో ఆరవ స్థానం పొందాడు.



భారతదేశ పర్యటనకు వచ్చిన కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రుడో ఆయన సతీమణి సోఫీ గ్రెగరీ ట్రుడో వారి కుమారుడు గ్జేవియర్, కెనడియన్ ఐస్ హాకీ క్రీడాకారుడు హేలే విక్‌హెన్‌హెసెర్‌లు శనివారం న్యూఢిల్లీలో భారత మహిళా ఐస్ హాకీ జట్టుతో కలిసి హాకీ ఆడుతున్న దృశ్యం



న్యూఢిల్లీలో భారత మహిళా ఐస్ హాకీ జట్టుతో కలిసి జెర్సీని ప్రదర్శిస్తున్న కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రుడో



ప్యాంగ్‌చాంగ్ శీతాకాల ఒలింపిక్స్ పోటీల్లో పురుషుల బైత్లాన్ 47.5 కి.మి రిలేలో పతకాలు అందుకున్న జట్లు.. ఎడమనుంచి రజత పతక విజేత నార్వే, స్వర్ణ పతక విజేత స్వీడన్, కాంస్య పతక విజేత జర్మనీ

Printed & Published by **MOOTHA GOUTAM** on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.